
అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
గురువారం 09-01-2025 సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 11 సంచిక : 10 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



బీఆర్ఎస్, బీజేపీ విమర్శల్ని
తిప్పికొట్టండి
సర్కారు విజయాలను ప్రజలకు చెప్పండి

- స్థానిక సమరానికి సిద్ధమవ్వండి
- ఏడాది పాలనపై ముఖ్యమంత్రి జనంలోకి... అమాత్యుల పని తీరుపై పీఏసీ అసంతృప్తి
- రిలాక్స్ కావద్దు
- మిగతా గ్యారంటీల అమలుపై ఆరా
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలకు చెప్పండి
- నూతన కార్యవర్గానికి గ్రీన్ సిగ్నల్
- కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీలో చర్చ
- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ హాజరు

6లో..



పండగ పేర ప్రజలపై చార్జీల భారం మోపేందుకు ఆర్టీసీ సిద్ధమైంది. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక బస్సుల్ని నడిపేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రయాణికులను సురక్షితంగా వారి వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా 6432 ప్రత్యేక బస్సులను నడపాలని ఆర్టీసీ సంస్థ నిర్ణయించింది. అయితే ప్రత్యేక బస్సుల్లో 50శాతం అదనపు చార్జీలు వసూలు చేయనున్నట్టు వెల్లడించింది. అందులో 557 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్నిచ్చింది. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు కేటాయించిన బస్సుల్లో ఉచిత సర్వీసు కొనసాగుతుందని తెలిపింది.

స్పెషల్ బాదుడు
సంక్రాంతికి 50 శాతం అదనపు చార్జీల మోత

ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు వసూళ్లు

2003లో ఇచ్చిన జీవో 16ను అనుసరించనున్నట్టు ప్రకటన

పండుగ రోజుల్లో ప్రయాణికుల జేబుకు చిల్లులు!



నవతెలంగాణ-కరీంనగర్, మెదక్ ప్రాంతీయ ప్రతినిధులు

ఈనెల 7 నుంచే స్పెషల్ బస్సులను ప్రారంభించిన టీజీ ఆర్టీసీ 22వ తేదీ వరకు హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ జిల్లాలు, ప్రధాన నగరాలు, ఇతర రాష్ట్రాలకు, ప్రాంతాలకు నడుపుతోంది. స్పెషల్ బస్సులని సంబరపడ్డా.. సాధారణ టికెట్ ధరలపై అదనంగా 50శాతం చెల్లించాలని చెప్పడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. పండగలొచ్చినప్పు డల్లా 'స్పెషల్' ప్రయాణంలో జనం జేబులకు చిల్లులు తప్పడం లేదు. ఈ సమయాల్లో రెగ్యులర్ సర్వీసుల సంఖ్యను తగ్గిస్తూనే ఆన్‌లైన్ బుకింగ్‌లో సర్వీసుచార్జీల పేరుతోనూ బాదుతుండటంపై ప్రయాణికులు పెదవి విరుస్తున్నారు. కాగా 2003లో ఇచ్చిన జీవో 16 ప్రకారం కిలోమీటర్‌కు రూ.1.50 మాత్రమే అదనంగా వసూలు చేస్తున్నామని ఆర్టీసీ చెబుతోంది.

రాష్ట్ర వ్యాప్తంగా 6432 స్పెషల్ బస్సులకు ప్లాన్

ఈ నెల 7 నుంచి 13వరకు హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు, తిరిగి ఈనెల 16 నుంచి 22వరకు ఆయా ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు ఆర్టీసీ సంస్థ అదనపు బస్సులను తిప్పుతుంది. ఇందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 6432 ప్రత్యేక బస్సులు నడపబోతున్నట్టు తెలిపింది. వీటిలో కేవలం 557 సర్వీసులకు మాత్రమే రిజర్వేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. ఉదాహరణకు కరీంనగర్ రీజియన్ పరిధిలో పరిశీలిస్తే జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు ఈనెల 7 నుంచి 13వ తేదీవరకు 770బస్సులు, తిరిగి కరీంనగర్ నుంచి జేబీఎస్‌కు ఈనెల 16 నుంచి 22వ తేదీ వరకు 970 అదనపు బస్సులను ఏర్పాటు చేసింది. అలాగే, మెదక్ రీజియన్ పరిధిలోని 8 డిపోల నుంచి 295 బస్సుల్ని ప్రత్యేక సర్వీసులుగా నడపనున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అమలాపురం, గుంటూరు, విజయవాడ, కాకినాడ, కందుకూరు, నెల్లూరు, ఒంగోలు వంటి పట్టణాలకు ప్రత్యేకంగా బస్సులు నడుపుతున్నారు. ...5లో

బస్సులు పెంచకుండా భారాలు సరికాదు



ప్రజా రవాణా వ్యవస్థ ఆర్టీసీ ఎంతో కీలకమైంది. ఇప్పటికే ఉచిత ప్రయాణం వల్ల సరిపడా బస్సులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పండగ పేర పది రోజుల పాటు ప్రత్యేక సర్వీసులు నడిపితే మరింత ఇబ్బంది తప్పదు. బస్సులు పెంచకుండా ఉన్న వాటిని పండగ పేర తిప్పడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడతారు. అదనపు చార్జీల భారాన్ని కూడా తగ్గించాలి. ప్రత్యేక బస్సులనేవి ప్రయాణికుల సౌకర్యార్థం తప్ప అదనపు డబ్బులు వసూలు చేసేందుకు వెసులుబాటు కాదు.

- జి.సాయిలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి, సంగారెడ్డి

50 శాతం అదనపు చార్జీలు

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక బస్సుల్లో వసూలు చేయాల్సిన బస్ చార్జీల పట్టికను ఆర్టీసీ సంస్థ ఆయా రీజియన్ అధికారులకు అందజేసింది. ప్రస్తుతం ఉన్న చార్జీలకు అదనంగా 50 శాతం వసూలు చేయాలని నిర్ణయించింది. సాధారణ రోజుల్లో రూ.100 ఉన్న చార్జీని రూ.150కి పెంచి వసూలు చేస్తారు. రూ.50 చార్జీకి రూ.75 చొప్పున వసూలు చేస్తారు. పది రోజుల వరకు ప్రత్యేక బస్సుల్ని నడపడం ద్వారా మెదక్ రీజియన్‌లో సుమారు రూ.20 కోట్ల మేర ఆదాయాన్ని రాబట్టాలని అధికారులు యోచిస్తున్నారు. అలాగే, సాధారణ రోజుల్లో కరీంనగర్ నుంచి (172కిలోమీటర్ల దూరం) జేబీఎస్‌కు సూపర్‌లగ్జరీ బస్సుల్లో చార్జీ ఒక వ్యక్తికి రూ.340గా ఉంటుంది. అదే ఇప్పుడు స్పెషల్ బస్సులో ప్రయాణిస్తే కిలోమీటర్‌కు రూ.1.50 చొప్పున రూ.250 వరకు అదనంగా చెల్లించాల్సిందే. ఇక మహాలక్ష్మి స్కీం కింద మహిళలకు ఉచిత ప్రయాణమందించే ఎక్స్‌ప్రెస్ సర్వీసులు తగ్గాయి. వాటిస్థానంలో డీలక్స్ ఎలక్ట్రికల్ బస్సుల సంఖ్య పెరిగింది.

కేటీఆర్ వెంట న్యాయవాదికి అనుమతి

ఆడియో, వీడియో రికార్డుకు నిరాకరణ

విచారణ తర్వాత అభ్యంతరాలుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించండి

ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫార్ములా ఈ కార్ రేస్ పేరిట అక్రమాలు జరిగాయంటూ ఏసీబీ దాఖలు చేసిన కేసులో తొలి నిందితుడు మాజీ మంత్రి కేటీఆర్ తన వెంట న్యాయవాదిని తీసుకువెళ్లవచ్చునని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం జరిగే విచారణకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాననీ, ఈ దశలో తన వెంట లాయర్‌ను తీసుకువెళ్లేందుకు పోలీసులు అనుమతించాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌ను బుధవారం హైకోర్టు విచారించింది. లాయర్‌ను వెంట తీసుకువెళ్లేందుకు కేటీఆర్‌కు అనుమతి ఇచ్చింది. అయితే, ఆ లాయర్ విచారణలో జోక్యం చేసుకోవడంగానీ, ఏసీబీ దర్యాప్తు చేసే గదిలోకి వెళ్లడంగానీ చేయరాదని ఆదేశించింది. దర్యాప్తు చేసేటప్పుడు లాయర్‌కు కనబడే విధంగా ఏసీబీ ఏర్పాట్లు చేయాలని ఆదేశాలను జారీ చేసింది. ఉదయం విచారణ సమయంలో లంచ్‌మోషన్ పిటిషన్‌పై విచారణ చేపట్టాలని కేటీఆర్ తరపు సీనియర్ అడ్వొకేట్ ప్రభాకర్‌రావు కోరారు. అందుకు న్యాయమూర్తి ...5లో

అమరుల త్యాగాలతో పోలిస్తే ప్రస్తుత పరిస్థితి ఇబ్బందేం కాదు

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టండి : కేటీఆర్ 5లో..

ప్రభుత్వ భూముల్ని గుర్తించండి

జిల్లాకు 150 ఎకరాలు - రాష్ట్రవ్యాప్తంగా 4వేల ఎకరాలు

- మహిళా సంఘాల 'సోలార్'కు ఏర్పాట్లు చేయండి
- 'రెడ్కో' ద్వారా టెండర్లు

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మహిళా స్వయం సమృద్ధి సంఘాల (ఎస్‌హెచ్‌జీ)కు కేటాయించిన వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాల కోసం ప్రభుత్వ భూములను గుర్తించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క కలెక్టర్లను ఆదేశించారు. ఒక మెగావాట్ సోలార్ విద్యుదుత్పత్తికి నాలుగు ఎకరాల భూమి అవసరమనీ, ప్రతిజిల్లాలో కనీసం 150 ఎకరాలు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 4వేల ఎకరాలను సేకరించాలని చెప్పారు. ఎస్‌హెచ్‌జీల గుర్తింపు, టెండర్ల ...13లో

తిరుపతిలో విషాదం

తోపులాటలో ఆరుగురి మృతి

వీరిలో ముగ్గురు మహిళలు

పలువురికి గాయాలు

బాధితుల సంఖ్య పెరిగే అవకాశం

వైకుంఠద్వార సర్వదర్శనం టోకెన్ల జారీ నేపథ్యంలో ఘటన



ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

తిరుపతిలో తొక్కిసలాట జరిగి భక్తులు మరణించిన ఘటనపై ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యసాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు.

తిరుపతి : తిరుపతిలో విషాదం చోటు చేసుకున్నది. వైకుంఠ ద్వార సర్వదర్శనం టోకెన్ల జారీ సందర్భంగా టోకెన్ల కోసం భక్తుల మధ్య తీవ్ర తోపులాట జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఈ ఘటనలో ఆరుగురు భక్తులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నట్టు గుర్తించారు. ఈ తోపులాట ఘటనలో మరికొంతమంది అస్వస్థతకు గురికావడంతో రుయా ఆస్పత్రికి తరలించి చికిత్స ...14లో



బ్యాంక్ అధికారుల బెదిరింపులు

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-సిర్పూర్(టి)

బ్యాంకు అధికారుల బెదిరింపులు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన కుమురం భీం జిల్లా సిర్పూర్(టి) మండలంలో జరిగింది. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని శివపూర్ గ్రామానికి చెందిన కారేం సంతోష్(33) కూలీ పని చేసుకుంటూ జీవించేవాడు. ఏడు సంవత్సరాల కిందట దుకాణం కోసం జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంక్ సిర్పూర్(టి) శాఖలో రూ.30 వేల రుణం తీసుకున్నాడు. కొంత రుణం కట్టిన తరువాత ఆర్థిక పరిస్థితులు సహకరించక కట్టలేదు. లోన్ డబ్బులు కట్టాలని బ్యాంకు వారు గతంలో నోటీసులు ఇచ్చారు. అయినా రుణం చెల్లించకపోవడంతో మంగళవారం ఉదయం సంతోష్ ఇంటికి బ్యాంకు అధికారులు వచ్చి డబ్బులు కట్టాలని బెదిరించారు. దీంతో మనస్తాపానికి గురైన సంతోష్ మంగళవారం రాత్రి బయటకు వెళ్తున్నట్టు చెప్పి సమీపంలో పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన చుట్టుపక్కల వారు ఆస్పత్రికి ...5లో

విద్యార్థులను చితకబాదిన ఫిజికల్ డైరెక్టర్

సుమారు 30 మంది విద్యార్థులకు ఆస్పత్రిలో చికిత్స

దెబ్బలు చూసి తల్లిదండ్రుల కంటతడి

బాధ్యులను సస్పెండ్ చేయాలని డిమాండ్

సిద్దిపేట జిల్లా దుద్దెడ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఘటన

3లో..



సివిల్ సర్వెంట్‌గా ఇలా చేయొచ్చా?

అరవింద్ కుమార్‌ను నిలదీసిన ఏసీబీ

బీఎల్ఎన్ రెడ్డిని సుదీర్ఘంగా విచారించిన ఈడీ

6లో..



ఏపీ అక్రమ ప్రాజెక్టులపై అమీతుమీ

నీటిపారుదల శాఖ రంగం సిద్ధం

బనకచర్లపై దృష్టి

21, 22 తేదీల్లో కేఆర్ఎంబి భేటీ

శాటిలైట్ చిత్రాలతో నిలదీసే అవకాశం

త్వరలో కేంద్రానికి లేఖ

13లో..



'పోస్ట్'...ఈ కేక వినగానే ఒకప్పుడు ఇంట్లోంచి పరుగెత్తుకొచ్చి, ఉత్తరాల్ని గుండెలకు హత్తుకొని తీసుకొనేవారు. మనీఆర్డర్ వస్తే దాన్లోంచి రూ.ఐదో, పదో సంతోషంగా పోస్ట్‌మ్యాన్ చేతిలో పెట్టేవాళ్లు. ఎవరికైనా ప్రభుత్వోద్యోగం వచ్చినట్టు పోస్టులో అపాయింట్‌మెంట్ లెటర్ వస్తే, ఆ సంతోషాన్ని ఫస్ట్ షేర్ చేసుకొనేది పోస్ట్‌మ్యాన్‌తోనే... నోరు తీపి చెయ్యందే పంపించేవారు కాదు. తపాలాశాఖ (పోస్టల్) ప్రజల జీవితాలతో అంత మమేకమై పోయింది. ఇప్పుడు సాంకేతికత పెరిగింది. వాట్సాప్‌ల్లో మెసేజీలు పెట్టడం, వెంటనే రిప్లయ్‌లు వస్తుండటంతో ఉత్తరాలు రాసేవారి సంఖ్య క్రమేణా తగ్గిపోయింది. ఫోన్‌పే, గూగుల్ పే అంటూ ఆన్‌లైన్ పేమెంట్స్ అందుబాటులోకి వచ్చాక మనీఆర్డర్లు చేసేవారూ కరువయ్యారు. దీనితో తపాలాశాఖ రూపురేఖలు మారాయి. పాత తరం సేవల్ని కొనసాగిస్తూనే, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ మరింత వేగంగా ప్రజలకు చేరువ అవుతోంది.

విస్తరిస్తున్న పోస్టల్ సేవలు

విద్యాసంస్థల్లో ఆధార్ కేంద్రాల నిర్వహణ

- సద్వినియోగం చేసుకుంటున్న విద్యార్థులు
- గ్రామీణ ప్రాంతాల్లో పాస్‌పోర్టులకు పెరుగుతున్న డిమాండ్
- పోస్టల్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల్లో స్లాట్ల సంఖ్య పెంపు
- సుకన్య సమృద్ధి యోజనలో నెంబర్‌వన్‌గా తెలంగాణ సర్కిల్
- పోస్టల్ ఇన్సూరెన్స్‌కు విశేష ఆదరణ
- గ్రూప్ ఇన్సూరెన్స్‌లపై సంస్థల ప్రత్యేక దృష్టి
- కొరియర్, పార్సిల్ సేవలకు ప్రాధాన్యత
- సామాన్యులకు చేరువగా పోస్టల్ బ్యాంకింగ్



ఆధార్‌తో మొదలు..

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఇప్పుడు ఆధార్‌తోనే అన్ని లింక్ అయ్యి ఉన్నాయి. పిల్లలు పుట్టగానే మొదట చేయాల్సింది ఆధార్ నమోదే! ఒకసారి ఆ నెంబర్ వచ్చాక, ఇక మన జీవితంలో ప్రతిఒక్కటీ దానితోనే ముడిపడి ఉండటం గమనార్హం. అంతటి ప్రాధాన్యత ఉన్న ఆధార్‌తో పోస్టల్ శాఖ కలిసి పనిచేస్తున్నది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆధార్‌లో తప్పులు ఉంటే వాటిని సరిదిద్దుకోవడానికి నానా యాతన పడాల్సి వస్తుంది. ఒక్కసారి ఎడ్యుకేషన్ రికార్డుల్లో ఆ తప్పు దొర్లితే, ఇక జీవితాంతం దాన్ని అలాగే కొనసాగించుకోవాల్సిందే. ఈ నేపథ్యంలోనే పోస్టల్ శాఖ ఆధార్‌తో అనుసంధానమై పని చేసేందుకు ముందుకు వచ్చింది. ప్రజలు ఆధార్ సెంటర్లకు రావడం కాకుండా, తామే ప్రజల వద్దకు వెళ్లి సేవలు అందించాలని తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ పీవీఎస్ రెడ్డి నిర్ణయించారు. రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు, అపార్ట్‌మెంట్లు, కాలనీల్లో ఆధార్ నమోదు, ...13లో

ప్రజల నుంచి విస్తృత ఆదరణ



పోస్టాఫీసుల సేవలకు ప్రజల నుంచి విస్తృత ఆదరణ లభిస్తుంది. గ్రామీణ ప్రాంతాలకు పోస్టల్ బ్యాంకింగ్ సేవల్ని అందుబాటులోకి తెచ్చాం. గ్రూప్ ఇన్సూరెన్స్‌ల కోసం ప్రయివేటు సంస్థల నుంచి డిమాండ్ పెరుగుతుంది. ఇన్సూరెన్స్ గడవు తీరితే 15 రోజుల్లో మొత్తం సొమ్ము తిరిగి ఇచ్చేస్తాం. డెత్ క్లెయిమ్ అయితే 30 రోజుల్లో పరిష్కరిస్తాం. అన్ని సేవలకు నిర్ణీత గడువును నిర్ణయించాం. ఆ గడువులోపు వాటిని పరిష్కరించాల్సిన బాధ్యతను స్థానిక పోస్టల్ అధికారులకే అప్పగించాం. మంచి ఫలితాలు వస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మేం పెట్టుకున్న లక్ష్యాలను అధిగమించి, ప్రజలకు మరింత మెరుగైన సేవల్ని అందుబాటులోకి తెచ్చాం. తపాలాశాఖపై ప్రజలకు ఉన్న నమ్మకం, సిబ్బంది నిరంతర శ్రమ, అధికారుల కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయి.

- పీవీఎస్ రెడ్డి, తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్

సృజనాత్మక నైపుణ్యాల ప్రదర్శనకు వేదిక 'మెట్రో'

- మెట్రో స్టేషన్లలో సంక్రాంతి సంబురాలు
- ముఖ్యమైన స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు : ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మెట్రో ప్రయాణికులు సృజనాత్మక నైపుణ్యాలను ప్రదర్శించుకునేందుకు వేదికగా మెట్రో స్టేషన్లు నిలవనున్నాయని హెచ్ఎంఆర్ఎల్, హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. బుధవారం నుంచి ఈనెల 10వరకు ముఖ్యమైన మెట్రో స్టేషన్లలో సంక్రాంతి సంబురాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎల్అండ్టీ మెట్రో రైల్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన 'మీ టైం ఆన్ మై మెట్రో' అనే ప్రత్యేక వినూత్న కార్యక్రమాన్ని ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్‌లో బుధవారం ఎల్అండ్టీ మెట్రో రైల్ సీఎండీ కేవీబీరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్మార్ట్‌కార్డు, వీడియోలు, ప్రచార కార్యక్రమాలను ప్రతిబింబించేలా రూపొందించిన మెట్రో రైలును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మెట్రో ఎండీ మాట్లాడుతూ.. మెట్రో అంటే కేవలం కాంక్రీట్, గోడల నిర్మాణాలతో కూడిన ఒక రవాణా వ్యవస్థ మాత్రమే కాదని, ఇది హైదరాబాద్ జనం జీవితాలతో ముడిపడి ఉన్న ఆత్మ వంటిదని చెప్పారు. ప్రయాణికుల్లో దాగివున్న వివిధ కళ, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లోని అభిరుచిని ప్రదర్శించుకునే గొప్ప అవకాశాన్ని కల్పిస్తున్నట్టు వివరించారు. హైదరాబాద్‌ని ఒక అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దాలన్న సీఎం రేవంత్ రెడ్డి సూచనలను దృష్టిలో పెట్టుకొని మెట్రో ద్వారా మరింత అభివృద్ధి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. కొన్ని ముఖ్యమైన స్టేషన్ల జంక్షన్లను, విశాలమైన స్థలాలను ప్రత్యేక హబ్‌లుగా, అంతర్జాతీయ కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.

అదనపు కోచ్‌ల కొనుగోలుకు ప్రయత్నాలు..: ఎల్అండ్టీ సీఎండీ కేవీబీ రెడ్డి

మెట్రో రైళ్లలో పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నామని ఎల్అండ్టీ మెట్రో రైల్ సీఎండీ కేవీబీ రెడ్డి తెలిపారు. ఆర్డర్ ఇచ్చిన 18 నెలల్లో కొత్త కోచ్‌లు వస్తాయన్నారు. ప్రయాణికులు ఇంకా క్రమశిక్షణను అలవర్చుకుంటే రద్దీ సమస్య చాలా వరకు తగ్గుతుందని చెప్పారు.

కొత్త కారిడార్లకు మెగా జంక్షన్

మెట్రో ఫేజ్-2 పార్ట్-'బి'లోని ప్రతిపాదిత జేబీఎస్-శామీర్ పేట(22 కి.మీ), ప్యారడైజ్ - మేడ్చల్ (23 కి.మీ) మార్గాలకు ఉమ్మడిగా ఒక మెగా జంక్షన్‌ను ఏర్పాటు చేయాలన్న సీఎం సూచనల మేరకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మెట్రో ఎండీ తెలిపారు. సెకండ్ ఫేజ్ 'ఏ' అయిదు కారిడార్లకు సంబంధించి ఇప్పటికే కేంద్రానికి పంపిన డీపీఆర్‌లను త్వరలో ఆమోదింపజేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. వాటి అనుమతులు రాగానే ఆ పనులు త్వరితగతిన ప్రారంభిస్తామన్నారు. ఈలోగా పాతనగరంలో భూసేకరణ చేస్తూనే, రోడ్డు విస్తరణకు, మెట్రో నిర్మాణానికి కూల్చివేతల పనులు త్వరలోనే చేపట్టనున్నట్టు తెలిపారు.

విద్యుత్ సంస్థల్లో అక్రమ పదోన్నతులను సమీక్షించాలి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో అక్రమ పదోన్నతులను సమీక్షించాలని విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం మహాసభ డిమాండ్ చేసింది. బుధవారం హైదరాబాద్ విశ్వేశ్వరయ్య భవన్‌లో ఆ సంఘం 19వ రాష్ట్ర మహాసభ జరిగింది, దీనికి ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్ హాజరయ్యారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోడెపాక కుమారస్వామి, ముత్యం వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అక్కడే సంఘం నూతన సంవత్సర వాల్, టేబుల్ క్యాలెండర్లు, డైరీని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థల్లో అక్రమ పదోన్నతులను సమీక్షించాలని కోరుతూ మహాసభ తీర్మానం చేసింది. త్వరలో బీసీ అండ్ ఓసీ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఈ అంశంపై ఆందోళనలు చేయనున్నట్టు నాయకులు తెలిపారు. సుప్రీంకోర్టు ధిక్కరణ కేసును సాకుగా చూపి 2022లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగులకు షరతులతో కూడిన పదోన్నతులు ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ షరతులను సమీక్షించకుండా, అడహక్ పద్ధతిలో కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా ఇటీవల పదోన్నతులు ఇచ్చారని వివరించారు. వేలాదిమంది బీసీ ఉద్యోగులకు అన్యాయం జరిగిందనీ, ఈ పదోన్నతుల్ని తప్పనిసరిగా సమీక్షించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా మహాసభ పలు తీర్మానాలను ఆమోదించింది.



పారిశుధ్య నిర్వహణలో సింగరేణికి అవార్డు

- ఢిల్లీలో స్వీకరించిన సీఎమ్‌డీ ఎన్ బలరాం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ఎక్కువ ప్రదేశాలను పరిశుభ్రం చేసినందుకు సింగరేణి కాలరీస్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్పెషల్ క్యాంపెయిన్‌లో సింగరేణికి అవార్డు లభించింది. ఢిల్లీలో బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన చింతన్ శివిర్‌లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ ఈ అవార్డును స్వీకరించారు. స్వచ్ఛతా కార్యక్రమాల్లో భాగంగా సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో 157 చోట్ల పరిసరాలను పరిశుభ్రం చేయాలని స్వీయం లక్ష్యం నిర్దేశించుకుని, 216 ప్రదేశాల్లో పరిశుభ్రతా కార్యక్రమాలను చేపట్టినట్టు సింగరేణి సంస్థ తెలిపింది. ఈ సందర్భంగా సీఎమ్‌డీ ఎన్ బలరాం మాట్లాడుతూ దేశ ఇంధన అవసరాలకు బొగ్గు ఎంత అవసరమో, ఆరోగ్య భారతావనికి పరిశుభ్రత కూడా అంతే అవసరమన్నారు. కార్యక్రమంలో బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్‌దత్, బొగ్గు శాఖ అదనపు కార్యదర్శులు రూపేందర్ బ్రార్, విస్మితా తేజ్, సింగరేణి జీఎం బీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



త్వరలోనే నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

నీటిపారుదల శాఖలో జనవరినెలాఖరుకు పదోన్నతులతో పాటు బదిలీల ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎస్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు.

నీటిపారుదల శాఖా సలహాదారు ఆదిత్య దాస్ నాథ్,ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ జెనరల్ అనిల్ కుమార్, ఈఎన్సీ యం విజయభాస్కర్ రెడ్డి తో వేసిన ఫైవ్ మెన్ కమిటీ సిఫార్సుల మేరకే ఈ ప్రక్రియ ఉంటుందని ఆయన చెప్పారు. ఇప్పటిదాకా న్యాపరమైన అడ్డంకులు ఉన్న నేపథ్యంలో జాప్యం జరిగిందన్నారు.

ఇప్పుడు వాటిని అధిగమించేందుకు ఫైవ్‌మెన్ కమిటీ ఏర్పాటు చేసినట్టు వివరించారు. బుధవారం ఎర్రమంజిల్ కాలనీలోని జలసౌధలో తెలంగాణా ఏ.ఇ.ఇల అసోసియేషన్ రూపొందించిన 2025 డైరీని మంత్రి ఆవిష్కరించారు.తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ద కాలంగా నీటిపారుదల రంగం గాడి తప్పిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యానికి గాను నీటిపారుదల శాఖా అప్పులకుగాను ఏడాదికి వడ్డీలకే రూ. 11,000 వేల కోట్లు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. గడిచిన ప్రభుత్వం ఎక్కువ ఖర్చుచేసి తక్కువ ప్రయోజనం పొందిందనీ, ఆ ఫలితం ఇప్పుడు రాష్ట్ర పర్సభుత్వానికి భారంగా పరిణమించిందన్నారు నీటిపారుదల శాఖను సంవత్సరకాలంగా గాడిలో పెడుతున్నామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. మానవవనరులు, మౌలిక సదుపాయాల మీద ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఏడాది వ్యవధిలోనే 700 ఏ.ఇ. ఇ లను నియమించడంతో పాటు 1800 మంది లష్కర్ లకు పోస్టింగ్‌లు ఇచ్చినట్టు తెలిపారు. మరో 1300 ఉద్యోగాల నియమాకాలకై పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు అనుమతిచ్చామన్నారు.

వ్యంగ్య చిత్రాలపై కన్నెర్ర

విమర్శలు, ఆరోపణలు, వ్యంగ్యాస్త్రాలు అంటేనే పాలకులకు కంటగింపు. ప్రతిపక్షాలు, పౌర సమాజ సంస్థలు, హక్కుల కార్యకర్తల గొంతు నొక్కడం, వారిని అణచివేయడం అధికారంలో ఉన్న వారికి వెన్నతో పెట్టిన విద్య. తన చెప్పుచేతల్లో ఉన్న దర్యాప్తు సంస్థలను ప్రయోగించి, ప్రతిపక్ష నేతలను భయపెట్టి వారిని తన గూటికి చేర్చుకుంటున్న కమలదళం కన్ను తాజాగా కార్టూనిస్టులపై కూడా పడింది. భారతీయ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టాన్ని ఉల్లంఘించేలా చిత్రాలు గీస్తున్నారంటూ ఇద్దరు చిత్రకారులపై పోలీసులు చేసిన ఫిర్యాదు మేరకు సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్ వారికి నోటీసులు జారీ చేసింది.

• తగ్గేదేలే అంటున్న చిత్రకారులు • విమర్శించడం మా హక్కంటూ స్పష్టీకరణ


భారతీయ కార్టూనిస్టులకు 'ఎక్స్' నోటీసులు


న్యూఢిల్లీ : 'మీ కార్టూన్లు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నాయి' అంటూ ఇద్దరు భారతీయ చిత్రకారులకు గత వారం ఎలన్ మస్క్ నేతృత్వంలోని సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్ నోటీసులు జారీ చేసింది. అదే సమయంలో పులిట్జర్ అవార్డు గ్రహీత అన్ టెల్‌నాయస్ 'ది వాషింగ్టన్ పోస్ట్' పత్రికకు రాజీనామా చేశారు. బిలియనీర్లు అయిన జెఫ్ బేజాస్, మార్క్ జూకర్‌బర్గ్‌లు అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టబోతున్న డొనాల్డ్ ట్రంప్ ముందు మోకరిల్లుతున్నట్లు ఆమె ఓ కార్టూన్ గీశారు. అయితే దానిని ప్రచురించేందుకు ఆ పత్రిక అంగీకరించకపోవడంతో ఆమె ఆ సంస్థ నుండి వైదొలిగారు. ఇక మన దేశంలో జరిగిన పరిణామం విషయానికి వస్తే భారతీయ చిత్రకారులైన సతీష్ ఆచార్య, మంజుల్‌లకు ఎక్స్ నోటీసులు పంపుతూ 'మీ చిత్రాలపై ముంబయి పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు' అని తెలిపింది. కానీ దానికి కారణమేమిటో వివరించలేదు.

ఇక్కడ ముంబయి నగరాన్ని గురించి కొంత చెప్పుకోవాల్సి ఉంది. దివంగత శివసేన నేత బాల్ థాకరేతో ముంబయికి అనుబంధం ఉంది. ఆయన ఒకప్పుడు కార్టూనిస్టే. ఆ తర్వాత రాజకీయ నాయకుడై శివసేనను బలీయమైన పార్టీగా నిలిపారు. కార్టూనిస్ట్ అసీమ్ త్రివేదీ ఓ చిత్రాన్ని గీస్తే ఆయనపై మహారాష్ట్ర ప్రభుత్వం రాజద్రోహం ఆరోపణలు మోపింది. దీనిని బాంబే హైకోర్టు తప్పుపట్టింది. జాతీయ చిహ్నంలో సింహాలకు బదులు తోడేళ్లను ఆయన చిత్రీకరించారు. కోర్టు అక్షింతలు వేయడంతో త్రివేదీపై మోపిన ఆరోపణలన్నింటినీ మహారాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకొని అనాలోచితంగా వ్యవహరించానని అంగీకరించింది.

నోటీసులో ఏముంది?

తనకు ఎక్స్ నుండి అందిన నోటీసులపై ఆచార్య స్పందిస్తూ 'ముంబయి ప్రశాంతంగా ఉంది. శాంతి భద్రతల పరిస్థితి గొప్పగా ఉంది. అందుకే ఇప్పుడు పోలీసులు కార్టూన్లపై దృష్టి సారించారు' అంటూ వ్యంగ్యోక్తులు విసిరారు. తనకు అందిన నోటీసులపై ఆయన ఎక్స్‌లోనే స్పందించి ఓ ఎమోజీని జత చేశారు. ఎక్స్ నుండి అందిన సందేశాల స్క్రీన్‌షాట్లను పోస్ట్ చేశారు. ఇంతకీ ఆ నోటీసుల్లో ఏముంది? 'పారదర్శకత ప్రయోజనాల దృష్ట్యా మేము మీకు ఓ విషయాన్ని తెలియజేస్తున్నాము. మీ ఎక్స్ ఖాతాకు సంబంధించి ముంబయి పోలీసుల నుండి మాకు ఓ అభ్యర్థన అందింది. మీ చిత్రాలు భారతీయ ఐటీ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నాయని వారు తెలిపారు. దానిపై ఈ దశలో ఎలాంటి చర్య తీసుకోవడం లేదు. ఖాతా నుండి దానిని తొలగించాలంటూ ప్రభుత్వ సంస్థ నుండి మాకు ఏదైనా చట్టపరమైన అభ్యర్థన అందితే దానిని సంబంధిత యూజర్‌కు తెలియజేయాలన్నది మా విధానం. అభ్యర్థన వచ్చిన దేశంలో అతను ఉన్నా లేకున్నా నోటీసు ఇస్తాము' అని అందులో తెలియజేశారు.





భయానక వాతావరణాన్ని సృష్టిస్తాయి

'ఇలాంటి నోటీసులు భావ ప్రకటనా స్వేచ్ఛ, జర్నలిజంపై ప్రభావం చూపుతాయి. స్వీయ సెన్సార్‌షిప్ విధించుకునే వాతావరణాన్ని కల్పిస్తాయి. రాబోయే పరిణామాలకు భయపడి అనేక మంది చిత్రకారులు, పాత్రికేయులు సున్నితమైన అంశాల జోలికి పోరు. గతంలో ఇలాంటి నోటీసే వచ్చినప్పటికీ నేను కార్టూన్లను ఆపలేదు. అయితే కొందరు క్లయింట్లను కోల్పోయాను. ప్రభుత్వాన్ని విమర్శించే వారితో సంబంధాలు కొనసాగించడానికి కొన్ని సంస్థలు భయపడతాయి' అని మంజుల్ తెలిపారు. నోటీసుపై ఎక్స్‌ను వివరణలు కోరానని, అయితే ఇప్పటి వరకూ వారి నుండి ఎలాంటి స్పందన లేదని అన్నారు. తన కార్టూన్‌ను తొలగించకపోవడంపై ఆయన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అయితే భావ ప్రకటనా స్వేచ్ఛకు కళ్లెం వేయాల్సిందిగా ప్రభుత్వం నుండి సామాజిక మాధ్యమ వేదికలపై ఒత్తిడి వస్తుందని తెలిపారు.

'పోలీసుల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకొని మీ ప్రయోజనాల పరిరక్షణ కోసం సరైన చర్య తీసుకుంటారని భావిస్తున్నాము. మీరు న్యాయ సలహా కోరవచ్చు. అభ్యర్థనను కోర్టులో సవాలు చేయవచ్చు. సంబంధిత పౌర సమాజ సంఘాలను సంప్రదించవచ్చు. మీ కార్టూన్లను స్వచ్ఛందంగా తొలగించవచ్చు. లేదా ఇతర పరిష్కారాన్ని కనుగొనవచ్చు' అని కూడా ఆ నోటీసుల్లో సూచించారు.

వ్యంగ్య చిత్రాలు ఇవే

సతీష్ ఆచార్య గీసిన కార్టూన్లు ఎలా ఉన్నాయో చూద్దాం. పారిశ్రామికవేత్త అదానీకి సెబీ, గోడీ మీడియా, ఐటీ విభాగం, బీజేపీ, ప్రభుత్వం, పోలీసులు, సీబీఐ, ఈడీ, ఐటీ రక్షణ కవచంలా నిలిచాయని, ఆయనపై న్యాయస్థానాలు చర్యలు తీసుకోకుండా అవి కాపు కాస్తున్నాయని అర్థం వచ్చేలా ఓ చిత్రాన్ని గీశారు. మరో కార్టూన్‌లో 2014లో స్వేచ్ఛ ఉన్నదని, 2024లో పోయిందని చూపారు. మోడీ తీసుకునే ఏ నిర్ణయాన్ని అయినా అంగీకరిస్తానంటూ ఏక్‌నాథ్ షిండే సాగిలపడినట్లు ఇంకో చిత్రాన్ని గీశారు.



అది మా హక్కు

మరో కార్టూనిస్ట్ మంజుల్‌కు కూడా ఇదే తరహా నోటీసులు అందాయి. అయితే ఆచార్య కానీ, మంజుల్ కానీ పోలీసుల నుండి ఎలాంటి ఫిర్యాదును అందుకోలేదు. తమ చిత్రాలు ఎలా చట్టాన్ని ఉల్లంఘిస్తున్నాయని ఎక్స్‌ను ఆరా తీయలేదు. ఈ నోటీసులకు తాము భయపడడం లేదని వారు స్పష్టం చేశారు. 'వర్తమాన పరిణామాలపై కార్టూన్ల ద్వారా నా అభిప్రాయాన్ని తెలియజేసే హక్కును భారత రాజ్యాంగం నాకు కల్పించింది. అధికారంలో ఉన్న వారు కార్టూన్లను అంగీకరించవచ్చు. అంగీకరించకపోవచ్చు, కానీ చిత్రాల ద్వారా ప్రశ్నించేందుకు, విమర్శించేందుకు, అభిప్రాయాన్ని తెలియజేసేందుకు కార్టూనిస్టులకు ఉన్న హక్కును వారు హరించలేరు' అని సతీష్ ఆచార్య చెప్పారు. కాగా తాను వెనకడుగు వేసే సమస్యే లేదని మంజుల్ అన్నారు. 'అయితే ఈ నోటీసులు పారదర్శకత, ప్రక్రియపై ఆందోళనలు రేకెత్తించాయి. కొన్ని సంవత్సరాల క్రితం అస్పష్టమైన, పారదర్శకత లోపించిన నోటీసు ఇచ్చారు. ఈ సారి కనీసం ముంబయి పోలీసుల పేరును ప్రస్తావించారు. అయితే నా కార్టూన్ చట్టాన్ని ఎలా ఉల్లంఘించిందో అర్థం చేసుకోలేకపోతున్నాను' అని చెప్పారు.

తిరోగమన వైఖరే

అంతర్జాతీయ మీడియా స్వేచ్ఛ సూచికలో భారత్ స్థానం దిగజారుతుండడాన్ని ఆచార్య, మంజుల్ ఎత్తిచూపారు. అసమ్మతి గళాన్ని అణచివేయడం ఆందోళన కలిగిస్తోందని, నోటీసులు లేదా సెన్సార్‌షిప్ ద్వారా విమర్శల గొంతు నొక్కడం తిరోగమన వైఖరిని సూచిస్తోందని మంజుల్ చెప్పారు. ప్రభుత్వాన్ని, అధికార యంత్రాంగాన్ని, విధానాలను, నేతలను ప్రశ్నించడమే సంపాదకీయ కార్టూనిస్ట్ బాధ్యత అని, ఒక ప్రొఫెషనల్ కార్టూనిస్టుగా తాను గత రెండు దశాబ్దాలుగా అదే పని చేస్తున్నానని సతీష్ ఆచార్య తెలిపారు. అధికారంలో ఉన్న పార్టీకి, అధికారంలో ఉన్న వారికి మధ్య తేడా ఏమీ ఉండదని అంటూ 'ఆ పార్టీలు, వ్యక్తులు మారుతూ ఉండవచ్చు. కానీ ప్రభుత్వాన్ని ప్రశ్నించే చిత్రకారుడి వైఖరిలో ఎలాంటి మార్పు ఉండదు' అని అన్నారు. యాజమాన్యాన్ని ధిక్కరించి ఉద్యోగాన్ని వదిలేసిన అన్ టెల్‌నాయస్ ను వారిద్దరూ అభినందించారు. 'తన పని ద్వారా తాను పనిచేస్తున్న పత్రిక అధిపతిని విమర్శించడం ధైర్యాన్ని ఇస్తుందని, అలాంటి చర్యను భారత్‌లో ఊహించడం సాధ్యం కాదని ఆమె అన్నారు' అని మంజుల్ గుర్తు చేశారు.

అది మా హక్కు

మరో కార్టూనిస్ట్ మంజుల్‌కు కూడా ఇదే తరహా నోటీసులు అందాయి. అయితే ఆచార్య కానీ, మంజుల్ కానీ పోలీసుల నుండి ఎలాంటి ఫిర్యాదును అందుకోలేదు. తమ చిత్రాలు ఎలా చట్టాన్ని ఉల్లంఘిస్తున్నాయని ఎక్స్‌ను ఆరా తీయలేదు. ఈ నోటీసులకు తాము భయపడడం లేదని వారు స్పష్టం చేశారు. 'వర్తమాన పరిణామాలపై కార్టూన్ల ద్వారా నా అభిప్రాయాన్ని తెలియజేసే హక్కును భారత రాజ్యాంగం నాకు కల్పించింది. అధికారంలో ఉన్న వారు కార్టూన్లను అంగీకరించ వచ్చు. అంగీకరించకపోవచ్చు, కానీ చిత్రాల ద్వారా ప్రశ్నించేందుకు, విమర్శించేందుకు, అభిప్రాయాన్ని తెలియజేసేందుకు కార్టూనిస్టులకు ఉన్న హక్కును వారు హరించలేరు' అని సతీష్ ఆచార్య చెప్పారు. కాగా తాను వెనకడుగు వేసే సమస్యే లేదని మంజుల్ అన్నారు. 'అయితే ఈ నోటీసులు పారదర్శకత, ప్రక్రియపై ఆందోళనలు రేకెత్తించాయి. కొన్ని సంవత్సరాల క్రితం అస్పష్టమైన, పారదర్శకత లోపించిన నోటీసు ఇచ్చారు. ఈ సారి కనీసం ముంబయి పోలీసుల పేరును ప్రస్తావించారు. అయితే నా కార్టూన్ చట్టాన్ని ఎలా ఉల్లంఘించిందో అర్థం చేసుకోలేకపోతున్నాను' అని చెప్పారు.

గ్రూప్-3 ప్రాథమిక కీ విడుదల

• 12 వరకు అభ్యంతరాల స్వీకరణ : టీజీపీఎస్సీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించిన రాతపరీక్షలు ప్రాథమిక కీని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) విడుదల చేసింది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతేడాది నవంబర్ 17,18 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా 1401 పరీక్షా కేంద్రాల్లో గ్రూప్-3 రాతపరీక్షలను నిర్వహించామని తెలిపారు. మాస్టర్ ప్రశ్నాపత్రం టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో ఈనెల 12 వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 12న సాయంత్రం ఐదు గంటల వరకు ప్రాథమిక కీపై అభ్యంతరాలను స్వీకరిస్తామని వివరించారు. అభ్యర్థులు ఇంగ్లీష్‌లోనే అభ్యంతరాలను సమర్పించాలని కోరారు. ఈమెయిల్, వ్యక్తిగతంగా అభ్యంతరాలను స్వీకరించబోమని స్పష్టం చేశారు. ఇతర వివరాల కోసం షఘ్.ంజూంఎ.స్ర్తీజ.ఱఅ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. తెలంగాణ తొలి గ్రూప్-3 ద్వారా 1,388 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ 2022, డిసెంబర్ 30న నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-3కి రాష్ట్రవ్యాప్తంగా 5,36,400 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారిలో 2,69,483 (50.24 శాతం) మంది పరీక్షలకు హాజరయ్యారు. గ్రూప్ -2 ప్రాథమిక కీ కూడా శుక్రవారం విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ చైర్మెన్ బుర్రా వెంకటేశం ప్రకటించారు.

మనువాదుల మూకదాడులను ఉపేక్షించం

- వీడియో ఫుటేజ్ ద్వారా మతోన్మాదులను కఠినంగా శిక్షించాలి : కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్‌బాబు
- దళిత టీచర్ అయినందుకే దాడి :బాధిత హెడ్మాస్టర్ కంబాలపల్లి రాములు

నవతెలంగాణ-ముషీరాబాద్



మనువాదుల మూక దాడులను ఉపేక్షించేది లేదని, తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భక్తి ముసుగులో ప్రభుత్వ ప్రధానోపాధ్యాయునిపై దౌర్జన్యం చేశారని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు అన్నారు. దళిత హెడ్మాస్టర్‌పై దాడి చేసిన, ఆయనతో విద్యార్థి కాళ్లు మొక్కించిన వారిని వీడియో ఫుటేజ్ ఆధారంగా గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం కేవీపీఎస్ రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఘటనపై డీజీపీకి ఫిర్యాదు చేయాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని, విద్యార్థి సంఘాలు జేఏసీగా ఏర్పడి పాఠశాలలను సందర్శించాలని, ఉపాధ్యాయ సంఘాలు నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలపాలని సమావేశం తీర్మానించింది. ఈ సందర్భంగా స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ.. పాఠశాల హెడ్మాస్టర్‌తో విద్యార్థి కాళ్లు మొక్కించడం కూడా హిందూ ధర్మమేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుని విధులకు ఆటంకపరిచి హత్యాయత్నానికి ప్రయత్నించారని, కులం పేరుతో దూషించారని మూడు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ కూడా స్పందించాలని కోరారు. సంఘటన జరిగి రెండు వారాలైనా రాజకీయ పార్టీలు నేటికీ ఖండించకపోవడం శోచనీయమన్నారు. జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించాలని, దళిత మంత్రులుగా ఉన్న మల్లు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ ఈ ఘటనపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు.

గురువుతో విద్యార్థి కాళ్లు మొక్కించడం హిందూ ధర్మమా?

బాధిత ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు మాట్లాడుతూ.. తనపై మూకుమ్మడిగా దౌర్జన్యం చేసి చొక్కా, బనియన్ చింపేశారని చెప్పారు. తలపై, వీపుపై పిడుగుద్దులు గుద్దుతూ జైశ్రీరామ్.. స్వామియే శరణమయ్యప్ప అంటూ దౌర్జన్యం చేశారంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన చేత విద్యార్థి కాళ్లు మొక్కించడంతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నానని తెలిపారు. తనకు జరిగిన ఈ అవమానం ఉపాధ్యాయ లోకంతోపాటు తెలంగాణ సమాజానికి జరిగినట్టేనని అన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటప్ప, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు టి.నాగరాజు, పుట్ట లక్ష్మణ్ మహేష్, విజయ్, సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడమంచి రాంబాబు, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర నాయకులు జె.చక్రవర్తి, తెలంగాణ ప్రజా సంస్కృతిక మండలి నాయకులు మేకల వీరన్న యాదవ్, గడ్డం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ సర్కార్‌ను గద్దె దించే వరకూ పోరాటం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ పెన్షనర్ల పట్ల అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు వివరించి ప్రభుత్వాన్ని దించేవరకు పోరాటం కొనసాగిస్తామని ఏఐసీసీపీఎఫ్ ప్రధాన కార్యదర్శి అతుల్ దీగే అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈపీఎస్ పెన్షనర్ల రాష్ట్ర సదస్సు రాష్ట్ర అధ్యక్షులు పి. నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సవరణలతో దేశంలోని 78 లక్షల మంది పెన్షనర్లు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షనర్లకు చెందిన రూ.7.8లక్షల కోట్లు కేంద్రం వద్ద మూలుగుతున్నా, వాటిని పంచకుండా కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెడుతున్నారని విమర్శించారు. పెన్షనర్ల నిధుల నుంచి గతంలో 38 శాతం వడ్డీ చెల్లింపును 25 శాతానికి తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలనీ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కరువు భత్యం పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రం పెన్షనర్ల పట్ల అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా పీఎఫ్ కార్యాలయాల ముందు ఆందోళన చేయడంతో పాటు రైల్‌రోకో, రాస్తారోకో చేపట్టనున్నట్టు ప్రకటించారు. పెన్షన్ అనేది ఉద్యోగ విరమణ చేశాక, గౌరవప్రదమైన జీవితం గడిపేలా ఉండాలనీ, అప్పటిదాకా ఐక్యంగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. జాతీయ కమిటీ అధ్యక్షులు ధర్మజన్ మాట్లాడుతూ పీఎఫ్ కార్యాలయాలు హయ్యర్ పెన్షన్ మంజూరులో చేస్తున్న జాప్యాన్ని వ్యతిరేకిస్తూ వాటిని ముట్టడించాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ పెన్షనర్లు చేస్తున్న పోరాటాలకు తమ సంఘం సంపూర్ణ మద్దతివ్వడంతో పాటు ప్రత్యక్ష కార్యాచరణలో పాల్గొంటామని హామీ ఇచ్చారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు మాట్లాడుతూ ప్రావిడెంట్ ఫండ్‌లో ఉద్యోగులు దాచుకున్న సొమ్మును కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెప్పడాన్ని దుయ్యబట్టారు. టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యం మాట్లాడుతూ పెన్షనర్లు నిర్వహిస్తున్న పోరాటం 78 లక్షల మంది పెన్షనర్ల ది మాత్రమే కాదనీ, దేశవ్యాప్తంగా 6 కోట్ల మంది పోరాటమని అన్నారు. కార్మికుల కడుపులు కొట్టి కార్పొరేట్ల కడుపులు నింపడం కేంద్రం మానుకోవాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయూ నాయకులు ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ పెన్షనర్లతో పాటు ఉద్యోగులు, కార్మికుల సమస్యలకు ప్రధాన మూలం ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు అనుసరిస్తున్న విధానాలేనని అన్నారు. వాటిని అడ్డుకోకపోతే భవిష్యత్ తరాలు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం రాష్ట్ర నాయకులు ఎం జనార్దన్ రెడ్డి, ఎస్ బ్రహ్మచారి, ఎం నరహరి, కె వైకుంఠరావు, ఎం క్రిష్టారావు, జి. అశోక్, రాధాకృష్ణ, శంకర్ రావు, రామారావు, బిజెఎం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను చితకబాదిన ఫిజికల్ డైరెక్టర్



నవతెలంగాణ-కొండపాక

సుమారు 30 మంది విద్యార్థులకు ఆస్పత్రిలో చికిత్స

- దెబ్బలు చూసి తల్లిదండ్రుల కంటతడి
- బాధ్యులను సస్పెండ్ చేయాలని డిమాండ్
- సిద్దిపేట జిల్లా దుద్దెడ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఘటన

విద్యార్థులకు క్రమశిక్షణ, సంస్కారం నేర్పాల్సిన ఫిజికల్ డైరెక్టర్.. విద్యార్థులపై విరుచుకుపడిన ఘటన సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో జరిగింది. ఆలస్యంగా నిద్రలేచారని స్టడీ అవర్‌కు ఆలస్యంగా వచ్చారని ఊగిపోయి దొరికిన వారిని దొరికినట్టుగా కట్టెలతో చితకబాదాడు ఫిజికల్ డైరెక్టర్. వివరాల్లోకి వెళ్తే.. దుద్దెడలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఇంటర్‌తో పాటు పదో తరగతి విద్యార్థులకు ఉదయం స్టడీ అవర్స్ కొనసాగుతున్నాయి. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయి. అందులో భాగంగా విద్యార్థులను వాచ్‌మెన్ భరత్ 5.20 గంటలకు వచ్చి నిద్ర లేపాడు. ఆలస్యమైందని విద్యార్థులంతా స్నానానికి వెళ్లారు. కొంతమంది గదిలోనే ఉన్నారు.

విద్యార్థులు రావడం ఆలస్యమైందని పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న వాసు కోపంతో ఊగిపోయి స్పెషల్ క్లాస్‌కు వెళ్తున్న 20 మందికి పైగా ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులను, పది మంది పదో తరగతి విద్యార్థులను వరుసగా నిలబెట్టి దొడ్డు కర్రలతో పిరుదులపై, చేతులపై చితకబాదాడు. దాంతో విద్యార్థులందరికీ పెద్దపెద్ద వాతలు వచ్చాయి. కూర్చోవడం కూడా కష్టంగా ఉంది.

ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న 20 మందిలో హర్షవర్ధన్, అజయ్ అనే ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో అజయ్‌ని సిద్దిపేట ఆస్పత్రిలో చికిత్స చేయించినట్టు సమాచారం. హైదరాబాద్ రామంతపూర్‌కు చెందిన హర్షవర్ధన్ అనే విద్యార్థికి తీవ్ర గాయాలు కావడంతో తట్టుకోలేక ఈ విషయాన్ని తన తల్లిదండ్రులు సాంబయ్య, రజితకు సమాచారం ఇచ్చాడు. దాంతో వారు పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

పశువులను బాదినట్టుగా కొట్టడం ఏమిటని ప్రశ్నించారు. పిల్లలను చితకబాదిన ఫిజికల్ డైరెక్టర్‌ను, దొడ్డు కర్రలను తీసుకువచ్చిన వాచ్‌మెన్ భరత్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఔ

కుమారునిపై వాతలు చూసిన హర్షవర్ధన్ తల్లి కంటతడి పెట్టింది. తప్పు చేస్తే మందలివ్వాలి కానీ పశువులను బాదినట్టు కొట్టడం ఏమిటని కన్నీరుమున్నీరయింది. ఈ విషయంలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణ మాట్లాడుతూ.. సంఘటన విషయమై సంబంధిత ఉన్నతాధికారులకు నివేదించనున్నట్టు తెలిపాడు.

ఉద్రిక్తతల నడుమ 'చిన్న కాళేశ్వరం'

- నిన్న పెట్రోల్ పోసుకొని.. నేడు పురుగుల మందు తాగి..
- ఇద్దరు బాధిత మహిళలు ఆత్మహత్యాయత్నం
- భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం ఎలికేశ్వరం గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులు నష్టపరిహారం ఇచ్చాకే పనులు కొనసాగించాలని మూడు రోజులుగా పనులను అడ్డగిస్తున్నారు. అయినా అధికార యంత్రాంగం.. పోలీసుల పహారా మధ్య పనులు చేపడుతున్నది. ఈ క్రమంలో మంగళవారం ఓ బాధిత మహిళా రైతు ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేయగా పోలీసులు అడ్డుకుని ఆమెను ఆదుపులోకి తీసుకున్నారు. బుధవారం కూడా తమ భూములు లాక్కుంటున్నారని పురుగుల మందు తాగి జేసీబీ కిందపడి రైతులు పనులు అడ్డగించే ప్రయత్నం చేశారు. రైతులను వారి పొలాల వద్దకు కూడా రానివ్వకుండా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, పోలీసులు అడ్డుకున్నారు. అన్యాయంగా తమ భూములను లాక్కుంటున్నారని పురుగుల మందు తాగి, కెనాల్ గోతిలో పడుకొని రైతులు నిరసన వ్యక్తం చేశారు. చిన్న కాళేశ్వరం గ్రావిటీ కెనాల్ కోసం గతంలో చేసిన సర్వే కాకుండా ఇప్పుడు కొత్తగా సర్వే చేసి, తమ భూములను లాక్కుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి : సీపీఐ(ఎం)

చిన్న కాళేశ్వరంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. భూమి కోల్పోతున్న మహిళా రైతు పురుగు మందు తాగి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆమెను పరామర్శించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపుతున్న రైతులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు తక్షణమే న్యాయం చేయాలని, ఎలికేశ్వరం రైతులపై పోలీసుల దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. వాళ్ళకి కావాల్సిన నష్టపరిహారం ఇప్పిస్తే స్వతంత్రంగా భూములు ఇస్తామని రైతులు చెబుతున్నారని అన్నారు. 167 సర్వే నెంబర్‌లో ఉన్న భూమిని పోరంబోకు అంటూ ప్రభుత్వ అధికారులు చెబుతున్నారని తెలిపారు. 2012కు ముందు వాళ్లకు పట్టాలు ఉన్నాయని, గత 40 నుంచి 50 ఏండ్ల వరకు వాళ్ల కాస్తులో ఉన్నారని అన్నారు. సాగు చేస్తున్న భూములను ఇప్పుడు వచ్చి అధికారులు తమ భూములంటూ దౌర్జన్యానికి దిగడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అరెస్టు చేస్తూ పనులను కొనసాగిస్తున్నారన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ చేసి, భూములు కోల్పోయే రైతులకు నష్టపరిహారం ఇచ్చి భూములను స్వాధీనం చేసుకొని అభివృద్ధి చేస్తే ఎవరూ వ్యతిరేకించరని అన్నారు. ప్రజాపాలన అంటూనే ఆర్ల ప్రసాద్, రాళ్ల బండి కోమలపై పోలీసులతో దాడి చేయించి మందు తాగిందని అపోహ సృష్టించారని అన్నారు. తక్షణమే ఎలికేశ్వరం రైతులకు నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆత్మకూరు శ్రీకాంత్, నాయకులు కుమ్మరి రాజు, బొడ్డు స్మరణ, ఆతుకూరి శ్రీధర్, బాధిత రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సామాజిక స్పృహలేని కవిత్వంలో నాగరిక లక్షణాలుండవు.
సామాజిక చైతన్యం, శ్రమజీవన సౌందర్యం కవిత్వంలో భాగం కావాలి - శ్రీశ్రీ

గురువారం 09 జనవరి 2025
www.navatelangana.com

సంపాదకీయం

నిగ్గు తేల్చాల్సిందే



రాష్ట్రంలో రాజకీయ, పరిణామాలు సంచలనం రేపుతున్నాయి. నాయకులు వార్తల్లో వ్యక్తులవుతున్నారు. ఎక్కువ భాగం అవినీతి, క్రిమినల్ కేసుల్లో ఇరుక్కుని జెండాకెక్కుతున్నారు. తెలంగాణ మాజీ మంత్రి కె.తారక రామారావుపై ఫార్ములా ఈ-రేసు కేసు ప్రకంపనలు సృష్టిస్తున్నది. హెచ్ఎండీఏ నిధులను మంత్రిమండలితో పాటు ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే గ్రీన్‌కో కంపెనీకి తరలించారనే ఆరోపణలతో కేటీఆర్ అయన అనుచర అధికారగణంపై ఎఫ్ఐఆర్ నమోదైంది. దీనిపై కేటీఆర్ కోర్టు కెళ్లడం, పది రోజుల మధ్యంతర రక్షణ తర్వాత క్వాష్ పిటిషన్‌ను కొట్టేసింది.నిధుల దుర్వినియోగం జరిగిందనడానికి ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నాయని హైకోర్టు కుండబద్దలు కొట్టింది. ఒకవైపు హైకోర్టు ఈ తీర్పును చెబుతుండగానే, మరోవైపు ఏసీబీ గ్రీన్‌కో, ఇతర కంపెనీల్లో సోదాలు నిర్వహించి ఫైళ్లను స్వాధీనం చేసుకుంది. ఇంకో వైపు కేటీఆర్ 'సుప్రీం'లో స్పెషల్ లీవ్ పిటిషన్‌ను వెంటనే దాఖలు చేయగా, తమ వాదనలూ వినాలంటూ సర్కారు కేవియట్ వేసింది. దీంతో తెలంగాణ రాజకీయాలు చలికాలంలోనూ వేడెక్కాయి.

> విమర్శలతో తుడిచేసుకోవడానికి ఇది రాజకీయఆరోపణకాదు. ఈ కేసు విలువైన ప్రజాధనాన్ని అక్రమార్కుల బొక్కసం నింపిన అవినీతి వ్యవహారం. హెచ్ఎండీఏ నిధులను దారి మళ్లించిన వారిలో కేటీఆర్‌తోపాటు అప్పటి పురపాలక శాఖ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, హెచ్ఎండీఏ సీఈ బీఎల్ఎన్ రెడ్డిని సైతం నిందితులుగా చేర్చి ఎఫ్ఐఆర్ ఫైల్ చేసిన సంగతి తెలిసిందే. అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతగా ఉండకపోతే, పారదర్శకతతో పాలన చేయకపోతే, ఆ శాపం అధికారం కోల్పోయాక యమపాశంలా వెంటాడుతున్నదనే దానికి ఇది ఓ ఉదాహరణ.

రాష్ట్రానికి మంత్రిగా ఉన్న వ్యక్తి ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా ఉండాలని వాదనల సందర్భంగా హైకోర్టు వ్యాఖ్యానించడం గమనార్హం. ఎఫ్ఐఆర్‌ని ప్రాథమిక దశలోనే కొట్టివేయాలన్న కేటీఆర్ అభ్యర్థనను నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. ఎఫ్ఐఆర్‌లో ఏసీబీ చేసిన ఆరోపణలకు తొలిదశలో సాక్ష్యాలు, ఆధారాలు దొరకవనీ, దర్యాప్తు సంస్థకు తగిన సమయం, అవకాశం ఇవ్వాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. కేటీఆర్‌కు విచారణకు సహకరించడం మినహా మరో మార్గం లేదిప్పుడు. సందట్లో సడేమియలా ఏసీబీ ఎఫ్ఐఆర్‌ను పట్టుకుని ఎన్‌ఫోర్స్‌మెంటు డైరెక్టరేట్(ఈడీ)సైతం రంగంలోకి దిగి కేటీఆర్‌కు తాఖీదులు పంపింది. ఇక విచారణల పర్వం కొనసాగుతూనే ఉంటుంది. కేటీఆర్‌ను అరెస్ట్‌చేసే అవకాశం లేకపోలేదు. అనవసర రాద్ధాంతం చేయకుండా నిందితులు, చట్టాన్ని తన పని తాను చేసుకోనివ్వాలి. లొట్టపీసు కేసంటూ బీఆర్ఎస్ గుంపంతా సర్కారుపై విరుచుకు పడుతున్నది. ఒకవేళ అదేనిజమైతే, భయ పడాల్సిన పనేముంది? న్యాయ పోరాటంతో తన సచ్ఛీలతను నిరూపించు కోవాల్సిందే. మరక మంచిదే అని మురవాల్సిందే.

విమర్శలతో తుడిచేసుకోవడానికి ఇది రాజకీయ ఆరోపణకాదు. ఈ కేసు విలువైన ప్రజాధనాన్ని అక్రమార్కుల బొక్కసం నింపిన అవినీతి వ్యవహారం. హెచ్ఎండీఏ నిధులను దారి మళ్లించిన వారిలో కేటీఆర్‌తోపాటు అప్పటి పురపాలక శాఖ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ సీఈ బీఎల్ఎన్ రెడ్డిని సైతం నిందితులుగా చేర్చి ఎఫ్ఐఆర్ ఫైల్ చేసిన సంగతి తెలిసిందే. అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతగా ఉండకపోతే, పారదర్శకతతో పాలన చేయకపోతే, ఆ శాపం అధికారం కోల్పోయాక యమపాశంలా వెంటాడుతున్నదనే దానికి ఇది ఓ ఉదాహరణ.ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.55 కోట్లు గ్రీన్‌కో సంస్థకు చెల్లించేశారు. విలువైన ప్రజాధనాన్ని అప్పనంగా సరిహద్దులు దాటించేశారు. దీనికి హెచ్ఎండీఏ కమిషనర్ వాంగ్మూలమే సాక్ష్యం. పాలకులకైనా, ప్రతిపక్షమైనా చట్టం అందరికి సమానమనేలా విచారణ సాగాలి. ప్రజాప్రతినిధులు అవినీతికి దూరంగా ఉన్నామంటూ మాటలు చెప్పడం కాదు. ఉండాలి కూడా. ఆదర్శమవ్వాలి. అంతేకాని మాటలతో నీతిమంతులు కాలేరు.

ఇప్పటికే కూతురు ఐదునెలలు జైల్లో ఉన్న కాలమంతా కేసీఆర్‌కు కునుకు పట్టలేదన్నది వాస్తవం. ఈలోగా మరో కేసు కేటీఆర్ కుటుంబం ఖాతాలో వచ్చి చేరింది. కాగా అర్వింద్‌కుమార్ అప్రూవర్‌గా మారడానికి అంగీకరించినట్టు వార్తలు. అదేగనక జరిగితే ఫార్ములా ఈ-రేసు కేసు భాగోతం మెడకు చుట్టుకుంటుంది. ఏదీఏమైనా కేసు విచారణను కేటీఆర్ ఎదుర్కోవాల్సిందే, సహకరించాల్సిందే. ఒకవేళ ఆయన చెప్పినట్టుగానే తప్పులేదనుకుంటే గొడవేలేదు. "నిజం నిలకడ మీద తేలుతుంది. కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకొస్తారు" అని హరీశ్‌రావు, "నా మాటలు రాసిపెట్టుకోండి.ఈ ఎదురుదెబ్బల నుంచి బలంగా పుంజుకుంటా..సర్కార్ అబద్ధాలు నన్ను దెబ్బతీయలేవు" అని కేటీఆర్ వ్యాఖ్యానించినట్టు జరుగుతుందో,లేదో కాలమే సమాధానం చెప్పాలి.ఈ కేసులు, జైళ్లు రాజకీయంగా ఎవరికి లాభిస్తాయి, ఎవరికి నష్టం కలిగిస్తాయనే విషయాల చుట్టూ తిరగడం కాదు. ఎవరు నిజంగా దోషులో నిగ్గుతేలాలి ! అంతేకాని కక్షలు, దృష్టి మళ్లింపు రాజకీయాలుగా వ్యవహారం నడవకూడదు.

'పెట్టుబడి'కి పుట్టిన అవినీతి మొలకలు



ఎస్.వీరయ్య

ఫార్ములా-ఈ-రేస్, కేటీఆర్‌ల బంధం వివాదంతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. పుష్ప2 సినిమా బెనిఫిట్ షో తొక్కిసలాట వివాదం జనం ఇంకా మరచిపోలేదు. ఇలాంటి సంచలన వార్తల వెనుక పన్నుల విధానం ప్రజలకు కనిపించ కుండా పోతున్నది. వీటి మూలాలేమి టన్నదే అసలు ప్రశ్న. విధివిధానాలు పాటించ కుండానే, కేవలం కేటీఆర్ ఫోన్‌కాల్‌తో హెచ్ఎండీఏ అధికారులు ప్రైవేటు కంపెనీకి డబ్బు ఇవ్వటం చట్ట విర్ధుమన్నదొక్కటే సమస్య కాదు. ఒక మంత్రి ఫోన్ కాల్‌తో రూ.45.7కోట్లు ప్రజల డబ్బును ఏ సంబంధం లేని ప్రయివేటు కంపెనీకి హెచ్ఎండీఏ ఎట్లా పంపిందన్నది అనేక అనుమానాలకు అవకాశమిస్తున్నది. ఇది బయటకు పొక్కింది. ఇలాంటివి ఎన్ని జరిగి ఉంటాయి? వ్యక్తుల ప్రయోజనాలు లేకుండానే, ఇంత పెద్ద మొత్తాలు, అవలీలగా చేతులు మారుతాయా? ఇలాంటివే అనేక ప్రశ్నలు. ఇది కేవలం నిబంధనలు పాటించకపోవటం లేదా కొందరు వ్యక్తుల అవినీతికి అవకాశాలున్న ఘటనగానే కాదు... అంతకన్నా లోతుగా అర్థం చేసుకోవాలంటే మరికొన్ని ఘటనలు గుర్తు చేసుకోవాలి. 1971లో నగర్‌వాలా అనే వ్యక్తి, నాటి ప్రధాని ఇందిరాగాంధీ గొంతుతో ఫోన్ చేసి ఒక బ్యాంకు నుంచి రూ.60లక్షలు పొందిన ఘటన 'నగర్‌వాలా కుంభకోణం'గా చరిత్రలో నిలిచింది. 2001లో బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా ఉన్న బంగారు లక్ష్మణ్, తెహెల్కా డాట్ కామ్ స్టింగ్ ఆపరేషన్‌లో లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ దొరికిపోయారు. ఒక రక్షణ సంబంధమైన ఆయుధాల డీలర్ నుంచి థర్మల్ బైనాక్యులర్స్ రక్షణ శాఖకు సరఫరా జరిగేటట్టు చూస్తానని ఈ లంచం స్వీకరించారు. భద్రతకు సంబంధించిన సరఫరాలు కూడా నాణ్యత, చట్టపరమైన జాగ్రత్తలు లేకుండా, లంచం తీసుకుని చేయవచ్చా అన్న విషయం తీవ్ర చర్చనీయాంశమైంది. స్టింగ్ ఆపరేషన్ ఇంత సులభంగా జరిగిందంటే, ఇలాంటి అవినీతి చర్యలు నిత్యకృత్యమే అయి ఉండవచ్చునన్నదే అందరి ఆందోళన. అధికారంలో ఉన్నవారు ఎంతటి అవినీతికైనా పాల్పడే అవకాశాలున్నాయనీ ఎవరికైనా సులభంగానే అర్థమవుతుంది.

అటల్ బిహారీ వాజ్‌పేయి నిజాయితీగల నాయకుడన్న పేరుంది. ఆయన మంత్రివర్గంలోని మంత్రే బంగారు లక్ష్మణ్. మన్మోహన్ సింగ్ విషయంలో కూడా నిజాయితీకి తిరుగులేని నాయకుడని చాలామంది ప్రశంసించారు. ఆయన ప్రధానిగా ఉండగానే 2జి స్పెక్ట్రమ్, బొగ్గు కుంభకోణాలు దేశాన్ని కుదిపివేశాయి. ఆయన మంత్రివర్గ సహచరులు ముద్దాయిలుగా నిలబడవల్సి వచ్చింది. ఇప్పుడు మోడీ గురించి కూడా నిజాయితీకి నిలువుటద్దమన్నట్టు ఆయన సమర్థకులు పొగడ్తల వర్షం కురిపిస్తారు. మోడీ మంత్రివర్గంలో 19మంది మీద అవినీతి, హత్యాయత్నంతో సహా అనేక క్రిమినల్ కేసులున్నాయని ఏడీఆర్ (అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రైట్స్) ప్రకటించింది.

> అటల్ బిహారీ వాజ్‌పేయి నిజాయితీగల నాయకుడన్న పేరుంది. ఆయన మంత్రివర్గంలోని మంత్రే బంగారు లక్ష్మణ్. మన్మోహన్ సింగ్ విషయంలో కూడా నిజాయితీకి తిరుగులేని నాయకుడని చాలామంది ప్రశంసించారు. ఆయన ప్రధానిగా ఉండగానే 2జి స్పెక్ట్రమ్, బొగ్గు కుంభకోణాలు దేశాన్ని కుదిపివేశాయి. ఆయన మంత్రివర్గ సహచరులు ముద్దాయిలుగా నిలబడవల్సి వచ్చింది. ఇప్పుడు మోడీ గురించి కూడా నిజాయితీకి నిలువుటద్దమన్నట్టు ఆయన సమర్థకులు పొగడ్తల వర్షం కురిపిస్తారు. మోడీ మంత్రివర్గంలో 19మంది మీద అవినీతి, హత్యాయత్నంతో సహా అనేక క్రిమినల్ కేసులున్నాయని ఏడీఆర్ (అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రైట్స్) ప్రకటించింది.

పెట్టుబడిదారులు, రాజకీయ నాయకులు, ఉన్నతాధికారుల అపవిత్ర బంధమే అనేక అవినీతి కుంభకోణాలకు పునాదిగా బట్టబయలవుతున్నది. ఉద్యోగులలో అవినీతి పిచ్చుకల స్థాయిదేననీ, అసలు ఘనకార్యాల బాధ్యులంతా బడాబాబులేనని తేలుతున్నది. పెట్టుబడితో పెన వేసుకున్న బంధమే అసలు మూలంగా తేలిపోయింది. పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధితో పాటు అవినీతి కూడా పెరిగింది. అందుకే సరళీకృత ఆర్థిక విధానాల కాలంలోనే విచ్చలవిడిగా అన్ని రంగాలకు విస్తరించింది. పైనుంచి కిందకు పాకింది. లాభం కోసం ఏం చేసినా రైటేనన్న భావన బలపడుతున్నది. చట్టం, న్యాయం స్థానంలో 'లాబీయింగ్' చేరింది. పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యున్నత స్థాయికి చేరిన అమెరికాలో 'లాబీ యింగ్' కూడా ఉన్నతస్థాయికి చేరింది. లైసెన్స్‌లు, అనుమతులు, కాంట్రాక్టుల కోసం లంచం ప్రయోగించటం పెట్టుబడిదారీ వ్యవస్థ లక్షణం. ఇది మరింత ముందుకు సాగి పాలకులకు సన్నిహితులైన పెట్టుబడిదారులకు వడ్డించిన విస్తరిగా మారింది. దీనినే ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం అంటున్నారు. మరింత ఆధునికంగా మోడీ పాలనలో ఎలక్టోరల్ బాండ్స్ రూపం దాల్చింది. ఏ కంపెనీ ఏ పార్టీకి ఎంత విరాళం ఇస్తుందో కూడా గోప్యంగా ఉంచుతూ అధికార పార్టీ లాభం పొందే విధానమిది. బలమైన ఆశ్రిత పెట్టుబడి బంధం ఇది.



పుష్ప2 బెనిఫిట్ షో ఘటన కూడా ఈ కోణం నుంచే చూడాలి. తొక్కిసలాటలో మహిళ చనిపోయింది. బాలుడు చావుబతుకుల్లో ఉన్నాడు. కిందపడిన మహిళను కాపాడాలన్న స్పృహ ఎవరికీ లేదు. అదొక మాస్ హిస్టీరియా. మాస్ హిస్టీరియాలో మానవత్వానికి చోటు లేదు. మరి హిస్టీరియాను ఎవరు, ఎందుకు సృష్టించారు. పోలీసుల పాత్ర ఏమిటి? పెద్దఎత్తున పెట్టుబడి పెట్టారు కదా లాభమే పరమావధి. ప్రమోట్ చేసి బాగా లాభం గడించాలనుకున్నారు. పెట్టుబడికి, లాభతృష్ణకు మానవత్వం ఉండదు కదా? మనిషికి అవసరమైన సరుకుని ఉత్పత్తి చేసి అమ్మకానికి పెట్టడం ఒక పద్ధతి. ఇప్పుడు సరుకును ఉత్పత్తి చేసి కొనుగోలుదారులను సృష్టించుకుంటున్నారు. సరుకును సృష్టించి దానికి మార్కెట్ సృష్టించుకుంటారు. కొత్త మోడల్ కారు, ఫ్రిజ్, నగలు ఏవైనా కావచ్చు. ఫలానా ఫలానా లక్షణాలతో కూడిన సరుకు నాకోసం ఉత్పత్తి చేయండి అని వినిమయదారులు అడగరు. ఫలానా ఫలానా లక్షణాలున్న సరుకు మీకు బాగా ఉపయోగమని మిరుమిట్లు గొలిపే వ్యాపార ప్రకటనలతో కొనుగోలుదారులను ఆకర్షిస్తారు. ఇది పెట్టుబడిదారీ వ్యవస్థ లక్షణం. పుష్ప2 సినిమా కూడా అట్లా నిర్మించిందే. చూసేవారిని ఆకర్షించేందుకు బెనిఫిట్ షో పేర ఆ సినిమా హీరోనే పిలిచారు. కిక్కిరిసిన జనంతో రాష్ట్రమంతా వార్త కావాలి కదా! అది మాస్ హిస్టీరియా అయినా పెట్టుబడికి బాధ లేదు. దానికి వినిమయదారులు (ఇక్కడ ప్రేక్షకులు) కావాలి. లాభం కోసం ఏమైనా చేయటం పెట్టుబడిదారీ వ్యవస్థ లక్షణం. మరి పోలీసుల నిర్లక్ష్యం మాటేమిటి? పోలీసు అనుమతి లేదని చెపుతున్నారు. తొక్కిసలాటకు అవకాశమున్నదని పోలీసులకు తెలుసు. సాధారణ ప్రజల నిరసన ప్రదర్శనల సందర్భంగా అనుమతులిచ్చి కూడా జనం రాకుండా గ్రామాల్లోనే అరెస్టులు చేస్తున్నారు. జనం కదలిక ఎక్కువగా ఉన్నదని ఇంటలిజెన్స్ రిపోర్టులు ఉన్నాయని కారణం చెపుతారు. పుష్ప2 బెనిఫిట్ షో సందర్భంగా వస్తున్న జనం పోలీసులకు కనిపించలేదా? తమ నిఘా వ్యవస్థ నిద్రపోయిందా? సినిమా హీరో ఇంటిదగ్గర బయలుదేరినపుడే ఆపి ఉండాలి కదా? నిఘా వ్యవస్థ నిద్ర పోవడం కాదు. పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం కూడా పెట్టుబడి సేవలోనే తరిస్తారు. ప్రజల సమస్యలు, పెట్టుబడి ప్రయోజనంలో ఏదో ఒకటి ఎంచుకోవలసి వచ్చినపుడు వీరు పెట్టుబడి ప్రయోజనాన్నే ఎంచుకుంటారు.

విద్య, వైద్యం కూడా సరుకులుగా మారాయి. కార్పొరేట్ సంస్థల హస్తగతమైనాయి. ఒకప్పుడు విద్యాసంస్థలు, వైద్యశాలల వ్యాపార ప్రకటనలంటే జనం ఆశ్చర్యపోయేవారు. సామాజిక ప్రయోజనంతో పని చేయవలసిన ఈ సంస్థలు వ్యాపార ప్రకటనలు ఇవ్వటమేమిటన్న ప్రశ్న వేసేవారు. ఒకప్పుడు లంచం అడిగినవారిని లంచావతారులుగా ఈసడించుకునేవారు. క్రమంగా లంచం తిన్నా పని చేశారులే అని సర్దుకుపోయే ధోరణి వచ్చింది. అక్కడనుంచి లంచం తింటే తప్పేముంది? లంచం తీసుకోనివారెవరు? అని సమర్ధించేవరకూ చేరింది. లాబీయింగ్‌కు గౌరవప్రదమైన స్థానం వచ్చేసింది. చివరకు ఎలక్టోరల్ బాండ్స్ పేరుతో లంచం కూడా చట్టబద్ధమైంది. అవినీతికి, పెట్టుబడికి మధ్య ఉన్న బంధం అలాంటిది. ఓటు, ఎమ్మెల్యే టిక్కెట్టు, ఎంపీ టిక్కెట్టు, మంత్రి పదవి కూడా సరుకులుగానే మారాయి. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీఆర్ఎస్ శాసనసభ్యులతో బీజేపీ చేసిన బేరసారాలు కూడా ఇలాంటివే. జనసేన పార్టీ ప్రారంభించిన పవన్‌కళ్యాణ్ వారం రోజుల్లోనే మోడీ దగ్గర పార్టీని బేరం పెట్టారు. రాజకీయ నాయకులు హోర్డింగుల ద్వారా ప్రకటనలు ఇవ్వటం కూడా ఇలాంటివే. ప్రజల కోసం పని చేస్తూ, ప్రజా ఉద్యమాలు నిర్మిస్తూ ప్రజలకు నాయకులు కావాలి. ఈ పని చేయనపుడు ప్రజల్లో గుర్తింపు ఉండదు కదా. పెట్టుబడి పెట్టి లాభం సంపాదించడం కోసం రాజకీయాలలోకి వస్తున్నపుడు ఇలాంటి ప్రకటనల ద్వారా తమను తాము ప్రచారం చేసుకుంటారు. గుర్తింపుకు తాపత్రయపడతారు. ఇదంతా భవిష్యత్తు లాభాలకు పెట్టుబడి. రాజకీయాలలో కూడా పెట్టుబడి పెట్టి అధికారానికి వచ్చేవారు పెట్టుబడిదారుల ప్రయోజనాలు కాకుండా ప్రజల ప్రయోజనాలు చూడరు కదా. రూ.లక్షల కోట్లు ఎగవేతకు పాల్పడుతున్న పెద్దపెద్ద పెట్టుబడిదారుల అప్పులను రద్దు చేయటం లేదా మొండి బకాయిలుగా చూపటం ఇందులో భాగమే.

> ఒకప్పుడు లంచం అడిగినవారిని లంచావతారులుగా ఈసడించుకునేవారు. క్రమంగా లంచం తిన్నా పని చేశారులే అని సర్దుకుపోయే ధోరణి వచ్చింది. అక్కడనుంచి లంచం తింటే తప్పేముంది? లంచం తీసుకోనివారెవరు? అని సమర్ధించేవరకూ చేరింది. లాబీయింగ్‌కు గౌరవప్రదమైన స్థానం వచ్చేసింది. చివరకు ఎలక్టోరల్ బాండ్స్ పేరుతో లంచం కూడా చట్టబద్ధమైంది. అవినీతికి, పెట్టుబడికి మధ్య ఉన్న బంధం అలాంటిది. ఓటు, ఎమ్మెల్యే టిక్కెట్టు, ఎంపీ టిక్కెట్టు, మంత్రి పదవి కూడా సరుకులుగానే మారాయి. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీఆర్ఎస్ శాసనసభ్యులతో బీజేపీ చేసిన బేరసారాలు కూడా ఇలాంటివే. జనసేన పార్టీ ప్రారంభించిన పవన్‌కళ్యాణ్ వారం రోజుల్లోనే మోడీ దగ్గర పార్టీని బేరం పెట్టారు.

అవినీతి రొంపిలో కూరుకుపోయిన వైసీపీ అధినేత పాలనలో జరిగిన అదానీ సోలార్ విద్యుత్తు కుంభకోణం ఇప్పుడు బయటపడింది. ఆశ్చర్యకరంగా చంద్రబాబు ప్రభుత్వం ఆ కుంభకోణం సంగతి తేల్చడానికి సిద్ధంగా లేదు. జగన్-అదానీ, చంద్రబాబు- అదానీల బంధం మర్మమేమిటి? బడాబడా పారిశ్రామిక వేత్తలకన్నా సాధారణ, మధ్యతరగతి ప్రజలు చెల్లించే పన్నులే ఎక్కువ కావటం కూడా ఇందులో భాగమే. అయోధ్య కేసు చూసిన ప్రజలకు న్యాయం కూడా సరుకుగా మారిందన్న భయం మొదలైంది. ఆ తీర్పునిచ్చిన కొందరు న్యాయమూర్తులు రిటైర్ అయిన తర్వాత కేంద్ర ప్రభుత్వం నుంచి పొందిన ప్రయోజనాలే ఈ భయాందోళనలకు కారణమైనాయి. రాజ్యాంగ ప్రాతిపదికను పక్కనపెట్టి విశ్వాసాల ప్రాతిపదికన తీర్పునివ్వటం చర్చనీయాంశమైంది. ప్రతిదీ సరుకుగా మారటమే పెట్టుబడిదారీ వ్యవస్థ లక్షణం కదా! అదే జరుగుతున్నది. సరుకు స్థానంలో మానవీయ విలువలు చేరాలంటే పెట్టుబడికి పట్టం కట్టే విధానం అంతం కావల్సిందే! పెట్టుబడిదారీ వ్యవస్థ మీద పోరాడవల్సిందే.

మెయిల్ @ నవతెంగాణ

20 24 సంవత్సరం ముగిసి వారం రోజులైంది. ప్రస్తుతం 2025 వర్తమానంలో మనం నడుస్తున్నాం. కొత్తగా మారిందేమీ లేదు. నూతన సంవత్సరం అనగానే ఒక్కరోజు హడావిడి చేసి మళ్లీ ఎవరిపని వారే చేసుకుంటున్నారు. ఇందులో ప్రత్యేకత ఏముంది? సాధించిన విజయాలు కావచ్చు, లేదంటే ఓటమికి గల కారణాలు కావచ్చు, ఏవైనా విశ్లేషించుకున్నామా? జీవన గమనం ఇలానే ఉండాలనే దిశానిర్దేశం చేసుకున్నామా? వినియోగదారి సంస్కృతిలో న్యూ ఇయర్ కూడా ఒక భాగమాయే! కానీ, మనం సమాజాన్ని అర్థం చేసుకుంటున్నామా? పరిస్థితులకు అనుగుణంగా మారుతున్నామా? దేశంలో జరుగుతున్న పరిస్థితుల్ని గమనిస్తున్నామా? ఒకసారి ఆలోచించాలి, పరిశీలించాలి. కేంద్ర ప్రభుత్వ విధానాలు కార్మిక, కర్షకులపైనే కాదు మధ్యతరగతి ప్రజలపై కూడా పడి తల్లడిల్లుతున్నారు. నిత్యజీవితంలో అత్యంత ముఖ్యమైనవి విద్య, వైద్యం, ఆహారం. కానీ మానవ జీవన విధానంలో ఖర్చయ్యేది వీటికే ఎక్కువ. ఆహార ద్రవ్యోల్బణం ప్రభావంగా కూరగాయలు 28శాతం, పప్పులు 17, తృణధాన్యాలు 8.6, మాంసహారం 8.2, గుడ్లు 7.1, టమాట 42.4, ఉల్లి 62.2, బంగాళ దుంపలు 65.3శాతం పెరుగుతున్నాయి. మరో పక్క కేంద్ర ప్రభుత్వం ఆహార సబ్సిడీపై బడ్జెట్‌లో రూ.7,082కోట్లు తగ్గించింది.

ఐక్య ఉద్యమ సంవత్సరం

ద్రవ్యోల్బణం గతేడాది నవంబర్ నెలలో గ్రామీణ ప్రాంతంలో 5.3శాతం నుండి డిసెంబర్‌లో 5.6శాతంగా పెరిగింది. పట్టణ ద్రవ్యోల్బణం 4.2 శాతం నుండి 4.4శాతానికి పెరిగింది. భారతదేశ ద్రవ్యోల్బణం రేటు 2023లో 14 శాతంగా ఉంది. దేశ మధ్య తరగతి కుటుంబాలు దిగువ తరగతికి, దిగువ తరగతి మరింత పేదరికంలో పడిపోతున్నవి. ఆరోగ్య ఖర్చుల కారణంగా 6.3 కోట్ల మంది ప్రజలు పేదరికంలోకి నెట్టబడుతున్నారు. దీనికి ఆహార, వైద్య ద్రవ్యోల్బనం ప్రధాన కారణాలుగా ఉన్నవి. ఈ రెండు రంగాలను వాణిజ్యకరించి తమ లాభాలను ఇబ్బడి ముబ్బడిగా కార్పొరేట్ శక్తులు పెంచుకుంటున్నాయి. ప్రజలు 62శాతంమంది తమకు వచ్చే కొద్ది ఆదాయాల నుంచే వైద్యానికి ఖర్చు పెట్టుకోవాల్సి వస్తుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉబ్బసం, గ్లూకోమా, తలసేమియా, క్షయ, మానసిక ఆరోగ్యం రుగ్మతలకు చౌకగా వచ్చే ఔషధాల ధరలను ఏకంగా 50శాతానికి పెంచింది.అంటే కార్పొరేట్లు నడిపే ఫార్మా రంగానికి లాభాలు కట్టబెట్టి, సామాన్య ప్రజల్ని పీల్చిపిప్పి చేయడమే కదా. జాతీయ ఆరోగ్య సర్వే ప్రకారం ప్రతి రోజు 19 కోట్ల మంది ఆకలికి గురవుతున్నారు. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ సూచిలో భారతదేశం 111వ స్థానంలో ఉంది. నిరుద్యోగ రేటు, లేబర్ పార్టిసిపేషన్ రేట్ చూస్తే 2014లో 5.44శాతం ఉంటే 2024 జూన్ నాటికి 9.2 కి చేరుకుంది. ఇదిఇలా ఉంటే కార్పొరేట్లకు పన్నుల వాటాను కంపెనీలకు 32శాతం నుంచి 22శాతానికి, తయారీ రంగానికి 25శాతం నుంచి 15శాతం తగ్గించడం జరిగింది. ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాల వలన ఒక శాతం ఉన్న సంపన్నుల చేతుల్లోనే 40శాతం దేశ సంపద కలిగి ఉండటం ఆందోళనాకరం. ప్రపంచ అత్యంత సంపన్నుల జాబితా ఫోర్బ్స్ మ్యాగజైన్ 2023 ప్రకారం 83.4 బిలియన్ డాలర్ల సంపదతో ముఖేష్ అంబానీ 9వ స్థానంలో ఉన్నాడు. ఆదానీ 82.53 బిలియన్ డాలర్ల సంపద కలిగి ఉన్నాడు. నిజంగా దేశ ప్రజలందరూ 2025లో సంతోషంగా ఉండాలంటే సంపన్నులకు అప్పనంగా దోచిపెడుతున్న డబ్బును పేదల సంక్షేమానికి ఉపయోగించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అందుకుగాను పోరాటాలే ఏకైక మార్గంగా ఎన్నుకోవాలి. సంపన్నులకు రాయితీలిస్తూ పేదలపై వేస్తున్న భారాలపై ప్రశ్నించాలి. అవసరమైన చోటల్లా నిలదీయాలి. 2025ను ఐక్య ఉద్యమాల సంవత్సరంగా రూపొందించుకోవాలి. అప్పుడే మనకు ఈ మాత్రమైనా సంతోషం, ఆనందం మిగులుతాయి. లేదంటే గతేడాదిలాగే ఈ ఏడాది ఉంటుంది.కొత్తగా మారేదేమీ ఉండదు.


- కొండపల్లి శ్రీధర్, 8639295777

చిత్తశుద్ధి లేని క్షమాపణలు

-సత్య

మణిపూర్‌లో 2023 మే మూడవ తేదీన రెండు సామాజిక తరగతుల మధ్య పరస్పర అనుమానాలతో ప్రారంభమైన ఘర్షణ 2024లో కొనసాగి మూడో ఏడాదిలో ప్రవేశించింది. ఎప్పుడు ముగుస్తుందో తెలియటం లేదు. పరిస్థితిని చక్కదిద్దటంలో విఫలమైనందుకు విచారంగా ఉందంటూ ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పారు. అయితే ఒక్క రోజు కూడా గడవక ముందే విమర్శకులపై ఎదురు దాడికి దిగటాన్ని బట్టి విచార ప్రకటనలో చిత్తశుద్ధి లేదని స్వయంగా వెల్లడించుకున్నారు. మెయితీ-కుకీ, జో తెగల మధ్య ప్రారంభమైన ఘర్షణల్లో కొందరు మహిళలపై అత్యాచారాలు, నగ్నంగా ఊరేగింపులు జరిగాయి. 260 మంది ప్రాణాలు కోల్పోయారు. అరవై వేల మంది నెలవులు తప్పారు. బాధితుల్లో ఎక్కువ మంది గిరిజనులైన కుకీలే ఉన్నారు. మెయితీలం దరినీ గిరిజనులుగా పరిగణించాలంటూ హైకోర్టు పెట్టిన చిచ్చు అక్కడ జరుగుతున్న దారుణ మారణకాండకు మూలం. రెండింజన్ల పాలన సాగిస్తున్న బీజేపీ ఆదిలోనే దానికి తెర దించి ఉంట్టే ఇంత జరిగేది కాదు.

మణిపూర్‌లో బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడటంలో ఘోరంగా విఫలమైంది. అదే ఏ ప్రతిపక్ష పార్టీనో అధికారంలో ఉంటే అలా ఉపేక్షించేదా? అల్లకల్లోల పరిస్థితి ఏర్పడిన కారణంగా రాష్ట్రం మొత్తాన్ని మిలిటరీకి అప్పగించారు. అక్కడ బీజేపీకి చెందిన ముఖ్యమంత్రి, మంత్రులు రాజభోగాలు అనుభవించటం తప్ప చేసేదేమీ లేదు. ప్రపంచమంతటా, మణిపూర్ చుట్టూ ప్రధాని నరేంద్రమోడీ విమానాల్లో తిరుగుతారు, సుభాషితాలు చెప్పి వస్తున్నారు తప్ప మణిపూర్ వెళ్లి భరోసా ఇచ్చేందుకు ఎలాంటి చొరవ లేదు.ప్రతిపక్షాలు ముందుకు తెచ్చిన అనేక అంశాల మీద మోడీ మౌనంగా ఉన్నట్లుగానే ఆయన ప్రథమగణంలోని బీరేన్ సింగ్ మౌనంగా ఉంటే అదొక తీరు. కానీ ఎదురుదాడికి దిగారు. గతంలో కూడా మణిపూర్‌లో అనేక ఉదంతాలు జరిగాయి కదా వాటన్నింటికీ నాడు ప్రధానులుగా ఉన్న పివి నరసింహారావు, ఐకె గుజ్రాల్ క్షమాపణలు చెప్పారా?అని ప్రశ్నించారు. ఆ నాడు రాష్ట్ర ముఖ్యమంత్రులుగా ఉన్నవారు కూడా క్షమాపణలు చెప్పిన దాఖలా లేదు, మరి బీరేన్ సింగ్ ఎందుకు చెప్పినట్లు? నాడు మణిపూర్‌లో జరిగిన ఉదంతాలను పాలకులు మూసిపెట్టలేదు, మోడీ ఏలుబడిలో ఎందుకు పాచిపోయేట్లు చేసినట్లు?



మణిపూర్ అంశం ప్రస్తావనకు వచ్చినపుడల్లా బీజేపీ నేతలు గతంలో కాంగ్రెస్ అనుసరించిన వైఖరి, విదేశీ జోక్యం గురించి చెబుతూ తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకొనేందుకు చూస్తారు. సరిహద్దుల భద్రత, అక్రమ చొరబాట్లను అరికట్టాల్సింది కేంద్ర ప్రభుత్వం. పదేళ్ల నుంచి ఏం చేస్తున్నట్లు? 2017 నుంచి ఇదే బీరేన్ సింగ్ సీఎంగా ఉన్నారు. ఈ పెద్దమనిషి ఏం చేస్తున్నట్లు? అంతా చేసి నేరం నుంచి తప్పించు కోవటం తప్ప క్షమాపణలో చిత్తశుద్ధి లేదని మణిపూర్ గిరిజన సంఘాల ఐక్యతా కమిటీ బీరేన్ సింగ్ ప్రకటన మీద వ్యాఖ్యానించింది. ఒక మైనారిటీ తరగతి మీద జరిపిన మారణకాండ బాధ్యత నుంచి తప్పించుకొనేందుకు సీఎం చూశారని పేర్కొన్నది. కుకీ-జో గిరిజనుల పట్ల వివక్ష నిలిపివేయాలని మరో గిరిజన సంఘాల కమిటీ డిమాండ్ చేసింది. మణిపూర్‌లో సాయుధ బృందాలపై భద్రతా దళాలు జరిపిన దాడులలో స్టార్ లింక్ ఉపగ్రహ యాంటెన్నా, రౌటర్‌తో పాటు ఆధునిక రైఫిళ్లు దొరికినట్లు ప్రకటించారు. మారుమూల ప్రాంతాలలో ఇంటర్నెట్ సేవలను అందించే ఈ ఉపగ్రహం సేవలను పొందటం మన దేశంలో నిషిద్ధం, అయినప్పటికీ అవి దొరికాయంటే అనధికారికంగా సమాచారం అందుకున్నట్లు స్పష్టమౌతోంది. వీటిని మెయితీలు అధికంగా నివసించే ప్రాంతాలపై జరిగిన దాడుల సమయంలో సాయుధులు వదలివేసి పారిపోయినట్లు పోలీసులు ప్రకటించారు.

అయితే తమ ఉపగ్రహం నుంచి భారత్‌కు సంకేతాలు అందకుండా చేసినట్లు ఎలన్ మస్క్ చెప్పుకున్నాడు. తమ దాడుల సందర్భంగా మయన్మార్‌లో తయారైన ఆయుధాలు, ఇతర పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు కూడా పోలీసు అధికారులు చెప్పారు. వాటిలో మయన్మార్ సైనికులు వాడే ఎంఏ4 రైఫిల్, ఎకె47 కూడా ఉంది. గత ఐదారు నెలల నుంచి సాయుధ బృందాలు తల దాచుకున్న ప్రాంతాల్లో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, మిలిటరీ యూనిఫారాలు తదితరాలను కూడా పట్టుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. మయన్మార్ సరిహద్దులను దాటి ఉగ్రవాదులు రాకపోకలు సాగిస్తున్నా, ఆయుధాలు అక్రమ రవాణా జరుగుతుంటే సరిహద్దు భద్రతలను చూడాల్సిన కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నట్లు? స్టార్ లింక్ ఉపగ్రహం నుంచి ఉగ్రవాదులు, సాయుధ మూకలకు సంకేతాలు, సందేశాలు అందుతుంటే అడ్డుకోవాల్సిన బాధ్యత కూడా కేంద్రానిదే. భద్రమైన చేతుల్లో దేశం ఉందని నరేంద్ర మోడీ గురించి గొప్పలు చెప్పుకోవటం తప్ప ఉపయోగం ఏముంది?

తాజా ఘర్షణలు, దాడులకు 2023 ఏప్రిల్ 14న మణిపూర్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలే మూలం! మెయితీ సామాజిక తరగతికి గిరిజన హోదా కల్పించాలని కేంద్రానికి సిఫార్సు చేయాలంటూ తనకు లేని అధికారంతో హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తరువాత సుప్రీంకోర్టు ఈ చర్యను తప్పు పట్టింది. ఒక పెద్ద కుట్రలో భాగంగా అక్కడ పరిణామాలు జరిగినట్లు భావిస్తున్నారు. హైకోర్టు ఆదేశాన్ని నిరసిస్తూ మే 3వ తేదీన గిరిజన విద్యార్థులు నిరసన తెలిపారు. నాటి నుంచి నేటి వరకు ఏదో ఒక వైపు నుంచి హింసాకాండ జరుగుతూనే ఉంది.

> గత ఐదారు నెలల నుంచి సాయుధ బృందాలు తల దాచుకున్న ప్రాంతాల్లో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, మిలిటరీ యూనిఫారాలు తదితరాలను కూడా పట్టుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. మయన్మార్ సరిహద్దులను దాటి ఉగ్రవాదులు రాకపోకలు సాగిస్తున్నా, ఆయుధాలు అక్రమ రవాణా జరుగుతుంటే సరిహద్దు భద్రతలను చూడాల్సిన కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నట్లు? స్టార్ లింక్ ఉపగ్రహం నుంచి ఉగ్రవాదులు, సాయుధ మూకలకు సంకేతాలు, సందేశాలు అందుతుంటే అడ్డుకోవాల్సిన బాధ్యత కూడా కేంద్రానిదే. భద్రమైన చేతుల్లో దేశం ఉందని నరేంద్ర మోడీ గురించి గొప్పలు చెప్పుకోవటం తప్ప ఉపయోగం ఏముంది?

మెయితీ-గిరిజనుల మధ్య పరస్పరం అనుమానాలు కొనసాగుతూనే ఉన్నాయి. మయన్మార్‌లో 2021 మిలిటరీ తిరుగుబాటు సమయంలో అక్కడి నుంచి శరణార్థులుగా వచ్చిన వారి గురించి మెయితీలు అభ్యంతరం తెలిపారు. ఇవన్నీ కూడా బీజేపీ డబులింజన్ల పాలనలోనే జరిగాయి. అందువలన గత కాంగ్రెస్ పాలనే కారణం అనటం తప్పించుకోచూడటం తప్ప మరొకటి కాదు. తాజా లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అక్కడ నాగా పీపుల్స్ ఫ్రంట్ అనే ఒక ప్రాంతీయ పార్టీతో జతకట్టి చెరో సీటులో పోటీ చేసింది. రెండు సీట్లలో కాంగ్రెస్ గెలిచింది. అందుకే వచ్చే అసెంబ్లీ ఎన్నికలను గమనంలో ఉంచుకొని క్షమాపణల పర్వానికి తెరతీశారని చెప్పాల్సి వస్తోంది. మెయితీలను గిరిజనులుగా గుర్తించాలా లేదా అన్నది బీజేపీ తేల్చటం లేదు. తమకు అన్యాయం చేస్తారని కుకీ, ఇతర గిరిజనులు అనుమానంగా చూస్తుంటే తమకు రిజర్వేషన్ల ఆశ చూపి ఓటు బ్యాంకుగా మార్చుకోవాలని చూసి ఎటూ తేల్చటం లేదని మెయితీలు అసంతృప్తితో ఉండటమే బీజేపీ ఓటమికి కారణం.

ఏకీకృత సర్వీస్ నిబంధనలు రూపొందించాలి

- పాఠశాలల పర్యవేక్షణ వ్యవస్థ లేక సంక్షోభంలో విద్యారంగం : టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి



నవతెలంగాణ-బోనకల్

ఏకీకృత సర్వీస్ నిబంధనలను రూపొందించి అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూర్వ ప్రాథమిక పాఠశాల తరగతులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీరినప్పటికీ, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా పూర్వ ప్రాథమిక పాఠశాల తరగతులను ప్రారంభించాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీని ఇంగ్లీష్ మీడియంలో ప్రారంభించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ తరగతులను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఐదు సంవత్సరాలు అంగనవాడీ కేంద్రాల్లో ఉండాలని, ఆరో సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని ప్రభుత్వం విధించిన నిబంధనల వల్ల ప్రాథమిక పాఠశాలలకు నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పర్యవేక్షణ వ్యవస్థ లేకపోవటం వల్ల విద్యా వ్యవస్థ కుంటుపడుతోందని, సంక్షోభంలో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 33 డిఈఓ పోస్టులను, ఎంఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏకీకృత సర్వీస్‌కు ఏమైనా ఆటంకాలు ఉంటే ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలన్నారు. రెండు సంవత్సరాల నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఉపాధ్యాయులు దాచుకున్న (జీపీఎఫ్) డబ్బులు కూడా అవసరానికి ఉపయోగపడటం లేదని తెలిపారు. మార్చి 2000 నుంచి ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు బిల్లులు చెల్లించడం లేదన్నారు. ఈ నెలలో.. వచ్చే నెలలో అంటూ ప్రభుత్వం కాలం గడుపుతోందని విమర్శించారు. డీఏ, పీఆర్‌సి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలి

ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలని చావ రవి ఉపాధ్యాయులను కోరారు. అలుగుబెల్లి నర్సిరెడ్డి తన ఆరేండ్ల కాలంలో అనేక సమస్యల పరిష్కారంలో కీలకపాత్ర నిర్వహించారన్నారు. రూ.4కోట్లను సీఎం సహాయనిధి నుంచి మంజూరు చేయించి పేద ప్రజలకు అందజేశారన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో కృషి చేస్తారన్నారు. నర్సిరెడ్డి రోల్ మోడల్‌గా నిలిచారని అభినందించారు. విలేకరుల సమావేశంలో టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, మండల అధ్యక్షులు గార్లపాటి చిన్న రంగారావు, జిల్లా కమిటీ సభ్యులు సద్దా బాబు, నాయకులు కూచిపూడి లక్ష్మణరావు, నరసింహ ఆచార్యులు, ఏ.అంజయ్య కవిత, సౌభాగ్య లక్ష్మి, కె.వెంకటేశ్వర్లు, బి.నరసింహారావు పాల్గొన్నారు.

నుమాయిష్‌లో ఎల్ఐసీ స్టాల్ ఏర్పాటు



నవ తెలంగాణ - హైదరాబాద్

నాంపల్లిలో జరుగుతున్న ఆల్ ఇండియా ఇండస్ట్రీయల్ ఎగ్జిబిషన్‌లో ప్రభుత్వ రంగంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) తన స్టాల్ ఏర్పాటు చేసింది. నుమాయిష్‌లోని ఈ స్టాల్‌ను బుధవారం ఎల్ఐసీ జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఇక్కడ పలు పాలసీలకు సంబంధించిన వివరాలను ఖాతాదారులు పొందవచ్చన్నారు. అదే విధంగా ఇటీవల మహిళలు ఎల్ఐసీ ఏజెంట్లుగా మారడం కోసం ఉద్దేశించి ఆవిష్కరించిన బీమా శక్తి సమాచారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ సెక్రటరీ బి సురేందర్ రెడ్డి, ఎల్ఐసి అధికారులు ఆర్ సతీష్ బాబు, ఉతుప్ జోసెఫ్, సరస్వతి గోపకుమార్, జిబివి రామయ్య, ప్రమోద్ కుమార్ సాహు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సజావుగా టెట్ పరీక్షలు

- విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాతపరీక్షలు సజావుగా సాగుతున్నాయని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, టెట్ చైర్మెన్ ఈవి నరసింహారెడ్డి తెలిపారు. బుధవారం పరీక్షలను విజయవంతంగా నిర్వహించామని ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం పేపర్-1 రాతపరీక్షలను ఉదయం 50 కేంద్రాల్లో 12,654 మందికి కేటాయించగా, 9,759 (77.12 శాతం) మంది హాజరయ్యారని వివరించారు. 2,895 (22.88 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 49 కేంద్రాల్లో 12,582 మందికి కేటాయిస్తే 9,290 (73.84 శాతం) మంది పరీక్ష రాశారని తెలిపారు. 3,292 (26.16 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. ఈనెల రెండో తేదీన టెట్ రాతపరీక్షలు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానం (సీబీఆర్టీ)లో ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈనెల 20వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి.

బ్యాంక్ అధికారుల బెదిరింపులు వ్యక్తి ఆత్మహత్య

(మొదటిపేజి తరువాయి)

తరలించారు. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. సంతోష్ భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు బ్యాంకు మేనేజర్‌తో పాటు సిబ్బందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ కమలాకర్ తెలిపారు.

స్పెషల్ బాదుడు

(మొదటిపేజి తరువాయి)



రద్దీని బట్టి బస్సుల్ని నడుపుతాం : ప్రభులత, ఆర్ఎం, మెదక్ రీజియన్

సంక్రాంతి పండగ సందర్భంగా రీజియన్ పరిధిలో ప్రత్యేక బస్సుల్ని నడిపేందుకు ఏర్పాట్లు చేశాం. ప్రయాణికుల రద్దీ, అవసరాన్ని బట్టి బస్ సర్వీసులను పొడిగిస్తాం. పది రోజుల వరకు పండగ రద్దీ ఉండే అవకాశముంది. ప్రత్యేక బస్సుల్లో అదనపు చార్జీలు ఉంటాయి. స్థానిక అవసరాల కోసం కూడా కొన్ని బస్సులు నడుస్తాయి.

సీసీఐ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలి

- కోర్టు కేసులపై అలర్ట్‌గా ఉండండి : తెలంగాణ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ సీహెచ్. హరికిరణ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వ ఏర్పాటు చేసిన కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) నిబంధనలను బెవరీస్ కార్పోరేషన్ అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ చెవ్వూరు హరికిరణ్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని అబ్కారీ భవన్‌లో సీసీఐ నిబంధనలపై స్టేట్ రీసోర్స్ పర్సన్ ఆర్.సి.కుమార్ ఉద్యోగులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.కంపెనీల మధ్య పోటీ ఉంటేనే వినియోగదారులకు మేలు జరుగుతుందనీ, సిండికేట్‌గా మారితే వారికి నష్టం జరుగుతుందని హరికిరణ్ అన్నారు. అనంతరం జరిగిన కోర్టు కేసుల రివ్యూపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కోర్టులిచ్చిన నోటీసులకు వెంటనే స్పందించి గడువులోగా సమాధానమివ్వాలని సూచించారు. కోర్టులో వేసే రిట్లు, పిల్స్‌పై కంటెంట్ ఆఫ్ కోర్టు కేసులపై సీరియస్‌గా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ అజయ్‌రావు ఎక్సైజ్ జాయింట్ కమిషనర్లు ఖురేషి, కేఏబీ శాస్త్రీ, సురేష్‌లు పాల్గొన్నారు.

జైళ్ల ఆధునీకరణపై ప్రత్యేక దృష్టి

ఖైదీల పరివర్తన పైనా శ్రద్ధ

- గతేడాది కంటే పదివేలు పెరిగిన ఖైదీల సంఖ్య
- ఎన్డీపీఎస్ ఖైదీల సంఖ్య కూడా పెరిగింది
- అల్లు అర్జున్ విడుదల నిబంధనల మేరకే జరిగింది
- ఖైదీలలో నైపుణ్యాన్నిభివృద్ధికి కృషి
- జైళ్ల డీజీపీ దాక్టర్ సౌమ్యామిశ్రా వెల్లడి
- 2023-24 వార్షిక నివేదికను విడుదల



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో జైళ్ల ఆధునీకీకరణపై ప్రత్యేక దృష్టిని పెట్టటమేగాక ఖైదీలలో మానసిక పరివర్తనను తీసుకురావటానికి నూతన సంవత్సరంలో పలు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర జైళ్ల శాఖ డీజీపీ డాక్టర్ సౌమ్యామిశ్రా తెలిపారు. శిక్షణు పూర్తి చేసుకున్నాక సభ్యసమాజంలోకి ఖైదీలు గౌరవప్రదంగా అడుగిడేలా వారిలో నైపుణ్యాభివృద్ధిని పెంచే శిక్షణను కూడా ఇస్తున్నామని ఆమె చెప్పారు. బుధవారం చంచల్‌గూడలోని తన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 2023-24 వార్షిక నివేదికను విడుదల చేశారు. 2023 కంటే 2024లో ఖైదీల సంఖ్య పదివేలకు పైగా పెరిగి 41,450కి చేరుకున్నదని తెలిపారు. ఇందులో మాదక పదార్థాల నిరోధక చట్టం(ఎన్డీపీఎస్) కింద ఆరు వేల మందికి పైగా ఖైదీలు, పోక్సో చట్టం కింద మూడు వేల మందికి పైగా ఖైదీలు, హత్యా నేరం కింద 2750 మంది ఖైదీలు, డ్రగ్స్ చట్టం కింద 120 మంది ఖైదీలు జైళ్లలో చేరారనీ, గతేడాది కంటే ఈ నేరాల కింద వచ్చిన ఖైదీల సంఖ్య ఎక్కువని ఆమె చెప్పారు.

డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించిన నేపథ్యంలో జైళ్లలో సైతం డ్రగ్స్ బారిన పడి వచ్చిన ఖైదీలను సైతం సంస్కరించటానికి నాలుగు డీఅడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని డీజీపీ తెలిపారు. జైళ్లలో ఉన్న ఖైదీలలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించటానికి గానూ కొత్త పరిశ్రమలను తెరిచే యోచనలో ఉన్నామని అన్నారు. ప్రస్తుతం స్టీల్ ఇండస్ట్రీ, సబ్బులు, ఫినైల్, కార్పెంటరీ, టవల్స్, బెడ్‌షీట్స్ తదితర తయారీలలో ఖైదీలకు శిక్షణనివ్వటమేగాక వారు చేసిన ఉత్పత్తులను మార్కెట్‌లకు తరలించి ఆదాయాన్ని గడిస్తున్నామని ఆమె తెలిపారు. ముఖ్యంగా, జైళ్ల శాఖ తరఫున ప్రస్తుతం 29 పెట్రోల్ బంకులను నిర్వహిస్తున్నామనీ, త్వరలోనే మరో నాలుగు తెరిచి ఖైదీలతో పాటు శిక్ష పూర్తి చేసుకొని బయటకు వచ్చినవారికి సైతం ఉపాధిని కల్పిస్తున్నామని సౌమ్యామిశ్రా వివరించారు.

గతేడాది క్షమాభిక్షపై 213 మంది ఖైదీలను విడుదల చేయటం జరిగిందనీ, ఇందులో 205 మంది యావజ్జీవ శిక్షకు గురైన వారేనని ఆమె తెలిపారు. ఈ విధంగా విడుదలైన ఖైదీలలో కొందరికి ప్రయివేటు సంస్థలలో ఉపాధిని కూడా కల్పించటం జరిగిందన్నారు. నటుడు అల్లు అర్జున్‌ను హైకోర్టు ఆదేశాల మేరకు విడుదల చేసే క్రమంలో నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారని వచ్చిన ఆరోపణల్లో నిజం లేదని ఆమె ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. జైళ్లలో గంజాయిని తీసుకొచ్చిన అభియోగంపై ఇద్దరు అధికారులను సస్పెండ్ చేయటం జరిగిందని అన్నారు. జైళ్లలో ఉన్న ఖైదీలలో 715 మంది డిగ్రీలు, మరో 215 మంది పీజీలు పూర్తి చేశారనీ, వీరంతా అంబేద్కర్, ఇందిరాగాంధీ ఓపెన్ యూనివర్సిటీల ద్వారా ఈ పట్టాలను పొందారని తెలిపారు.ఆలిండియా జైల్స్ డ్యూటీ మీట్‌ను నిర్వహించాలనే ప్రతిపాదన కేంద్ర హోం శాఖ నుంచి తమకు వచ్చిందనీ, దానిపై రాష్ట్ర ప్రభుత్వ అనుమతి కోసం నిరీక్షిస్తున్నామని చెప్పారు. జైళ్లలో వీఐపీ, ఇతర ఖైదీలంటూ విభజన ఉండదనీ, అందరితో జైలు మ్యాన్యువల్ ప్రకారమే వ్యవహరించటం జరుగుతుందని ఆమె మరో ప్రశ్నకు జవాబిచ్చారు. 1884 నాటి పాత జైళ్ల చట్టాల స్థానాల్లో నల్సార్ యూనివర్సిటీతో కలిసి 2024 కొత్త జైళ్ల చట్టాలను అమల్లోకి తీసుకొచ్చినట్టు ఆమె తెలిపారు. అలాగే, కొత్త జైలు మ్యాన్యువల్‌ను కూడా తీసుకురావటానికి ఒక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. జైళ్లలోని పరిశ్రమలలో పని చేసే ఖైదీలకు ఇచ్చే వేతనాన్ని కూడా భారీగా పెంచామని ఆమె చెప్పారు. గతేడాది జైళ్ల నుంచి ఒక్క ఖైదీ కూడా పారిపోలేదనీ, అలాగే ఒక్క ఆత్మహత్య ఘటన కూడా చోటు చేసుకోలేదని తెలిపారు. రాజైలులో ఉన్న ఫోన్‌ట్యాపింగ్ కేసు నిందితులకు వైద్య సౌకర్యాలను నిబంధనల మేరకే కల్పిస్తున్నామని మరో ప్రశ్నకు ఆమె జవాబిచ్చారు. ఖైదీల సంక్షేమంతో పాటు జైలు అధికారులు, సిబ్బంది సంక్షేమం పట్ల కూడా తగిన శ్రద్ధ వహిస్తున్నామని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో జైళ్ల అధికారులు సంపత్‌కుమార్, శ్రీనివాస్, శివకుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

అమరుల త్యాగాలతో పోలిస్తే ప్రస్తుత పరిస్థితి ఇబ్బందేం కాదు

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టండి : కేటీఆర్

బీఆర్ఎస్ పార్టీ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పార్టీ ఆవిర్భావ సమయంలో తెలంగాణ ఉద్యమకారులు పడిన ఇబ్బందులు, అమర వీరులు చేసిన త్యాగాలతో పోలిస్తే ప్రస్తుత పరిస్థితి ఇబ్బందేం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎస్ పార్టీ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ తయారు చేసిన సైనికుడినీ, కేసీఆర్ రక్తం పంచుకుని పుట్టిన కొడుకుని ఈ-రేస్ అక్రమ కేసుకు బయపడతానా? అని ప్రశ్నించారు. లగచర్ల రైతులు తమ భూమి లాక్కోవద్దన్నందుకు 40 రోజులు జైల్లో అక్రమంగా పెట్టిన దానితో పోలిస్తే మనకున్న ఇబ్బంది పెద్దదేమి కాదనీ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధైర్యం నూరిపోశారు. ఈ కేసు ఒక పనికిమాలిన కేసు అనీ, రేవంత్ రెడ్డి అత్యంత పనికిమాలిన ముఖ్యమంత్రి అని విమర్శించారు. ఇబ్బందుల్లో ఉన్నామని అనుకోకుండా కాంగ్రెస్ మోసాలను ప్రజల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. రేవంత్ సర్కార్ ప్రతి రైతుకు ఎకరాకు రూ.17 వేలు బాకీ ఉందనీ, రైతు రుణమాఫీ, కౌలు రైతులకిచ్చిన హామీలపై ప్రశ్నించాలని సూచించారు. అక్రమ కేసుపై మాట్లాడే అవసరం లేదనీ, దానిపై చట్టప్రకారం పోరాడుతామని స్పష్టం చేశారు. తాను తప్పు చేయలేదనీ, హైదరాబాద్, తెలంగాణ కోసమే నిర్ణయాలు తీసుకున్నాననీ, అలాంటప్పుడు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. తెలంగాణ మహిళలకు రూ.2,500 ఇచ్చినట్టు కాంగ్రెస్ నేతలు ఢిల్లీలోనూ అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త ఒక కేసీఆర్‌లా పోరాటం చేయాలన్నారు. కాంగ్రెస్ చేసిన అప్పులు-తప్పులు, సాగునీటి ప్రాజెక్టులపై చేస్తున్న దుష్ప్రచారంపై మాట్లాడాలని సూచించారు. రానున్న సంవత్సర కాలంలో నూతన కమిటీలు, సభ్యత్వ నమోదు, పార్టీ అధ్యక్షుని ఎన్నిక వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు.

ప్రతి కార్యకర్త వద్ద బీఆర్ఎస్ డైరీ ఉండాలి: హరీశ్ రావు

ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త బీఆర్ఎస్ డైరీని తప్పనిసరిగా తమ దగ్గర ఉంచుకోవాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. 14 ఏండ్ల ఉద్యమ ప్రస్థానంతో పాటు, పదేండ్ల బీఆర్ఎస్ సర్కారు చేసిన ప్రగతిని ఈ డైరీ కండ్ల ముందుంచిందని తెలిపారు. రేవంత్ సర్కార్ ఏడాది పాలనలో బీఆర్ఎస్ సంక్షేమ పథకాలకు కోతలు విధిస్తూ, కాంగ్రెస్ మ్యానిఫెస్టో హామీలను ఎగ్గొడుతూ, అల్లు అర్జున్, కేటీఆర్, లగచర్ల రైతుల అరెస్టు అంటూ డైవర్షన్ పాలిటిక్స్‌తో గడిపేశారని విమర్శించారు. ఎగవేతలపై ప్రశ్నిస్తే కుట్రలతో అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క వర్గానికి ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదని తెలిపారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ హాస్టళ్లలో 60 మంది పిల్లలు చనిపోయారని తెలిపారు. వారికి సరిగ్గా అన్నం పెట్టకుండా ఆస్పత్రుల పాలు చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. సామాజిక మాధ్యమాల్లో ప్రశ్నించే వారిపైనా కేసులు పెడుతున్నారని తెలిపారు. ఆసరా పెన్షన్లకు డబ్బుల్లేవంటూనే హైడ్రాకు రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కేటీఆర్‌పై పెట్టిన కేసు ప్రశ్నించే గొంతుకపై, ఉద్యమకారునిపై పెట్టిన కేసు అని మండిపడ్డారు. పార్టీ మొత్తం కేటీఆర్ వెంట ఉంటుందని స్పష్టం చేశారు.

టెన్త్ పరీక్షల తత్కాల్ ఫీజు చెల్లింపు గడువు 22

- ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు కృష్ణారావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈ ఏడాది మార్చి 21 నుంచి జరిగే పదోతరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తత్కాల్ పద్ధతిలో ఫీజు చెల్లించేందుకు గడువు ఈనెల 22వ తేదీ వరకు ఉన్నది. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఆలస్య రుసుం రూ.వెయ్యితో ఈనెల 22 వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశముందని తెలిపారు. రెగ్యులర్‌తోపాటు ఫెయిలైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర సమాచారం కోసం www.bse.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

జమిలీపై ప్రతిపక్షాలు అభ్యంతరం

తీవ్ర నిరసన వ్యక్తం చేసిన సభ్యులు

- సమర్థించిన బీజేపీ, ఎన్డీఏ ఎంపీలు
- రెండు బిల్లులపై జేపీసీ మొదటి భేటీ
- బీజేపీ ఎంపీ పిపి చౌదరి నేతృత్వంలో సమావేశం
- హాజరైన 39 మంది సభ్యులు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

జమిలీ ఎన్నికలపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఒకే దేశం-ఒకే ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులను పరిశీలించేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) తొలి సమావేశం బుధవారం జరిగింది. బీజేపీ ఎంపీ పిపి చౌదరి నేతృత్వంలోని 39 మంది సభ్యుల కమిటీ పార్లమెంట్ భవనంలో సమావేశమైంది. బిల్లుల్లోని నిబంధనలను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ అధికారులు సభ్యులకు వివరించారు. సీపీఐ(ఎం) సభ్యుడు కె. రాధాకృష్ణన్‌తో సహా ప్రతిపక్ష సభ్యులు బిల్లులపై తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. సమావేశం అనంతరం ఒక పెద్ద సూట్‌కేస్‌లో 18వేలకు పైగా పేజీల పత్రాలను కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సమావేశంలో బిల్లుపై ప్రతిపక్ష, బీజేపీ నేతల మధ్య తీవ్ర చర్చ జరిగింది.

రాజ్యాంగ ఉల్లంఘనలను ఎత్తి చూపిన ప్రతిపక్ష పార్టీలు

కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా, సీపీఐ(ఎం) నేత రాధాకృష్ణన్, ఆప్ నాయకుడు సంజయ్ సింగ్, టీఎంసీ నేత కళ్యాణ్ బెనర్జీతో సహా ప్రతిపక్ష ఎంపీలు ఖర్చును తగ్గుతుందనే అంశాన్ని ప్రశ్నించారు. బిల్లుల్లోని నిబంధనలను బీజేపీ ఎంపీలు సమర్థించారు. కాంగ్రెస్, సీపీఐ(ఎం), టీఎంసీ, డీఎంకే, ఆప్ తదితర పార్టీలు బిల్లుల్లోని రాజ్యాంగ ఉల్లంఘలను ఎత్తి చూపాయి. "నిబంధనలు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్నాయి. అలాగే ఫెడరలిజంపై దాడి చేసే విధంగా ఉన్నాయి" అని ఆందోళన వ్యక్తం చేశారు. "డబ్బు ఆదా చేయడం కంటే ప్రజల ప్రజాస్వామ్య హక్కులను సమర్థించడం చాలా ముఖ్యం" అని స్పష్టం చేశారు. బిల్లులు రాష్ట్రాల హక్కులకు భంగం కలిగిస్తున్నాయని విమర్శించారు.ప్రతిపాదన విస్తృత పరిధిని ఉటంకిస్తూ బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించడానికి జేపీసీకి కనీసం ఒక సంవత్సరం సమయమివ్వాలని కొంతమంది ప్రతిపక్ష ఎంపీలు సూచించారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్ని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎం) అవసరమని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు.

అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది : బీజేపీ, ఎన్డీఏ ఎంపీలు

'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' అభివృద్ధిని ప్రోత్సహిస్తాయని వాదిస్తూ, ఎన్నికల నిరంతర చక్రం అభివృద్ధిని అడ్డుకుంటుందని బీజేపీ, ఎన్డీఏ ఎంపీలు తెలిపారు. శివసేనకు చెందిన శ్రీకాంత్ శిండే ఒకే ఎన్నికలు అభివద్ధికి అవసరమన్నారు. బీజేపీ ఎంపీ వి.డి శర్మ ఈ ప్రతిపాదనను సమర్థిస్తూ, 'ఏకకాల ఎన్నికల ఆలోచన ప్రజా సంకల్పానికి ప్రతిబింబం' అని చెప్పారు. బీజేపీ ఎంపీ సంజయ్ జైస్వాల్ మాట్లాడుతూ.. 1957లో ఏకకాలంలో ఎన్నికలు జరిగేలా ఏడు రాష్ట్రాల అసెంబ్లీలను రద్దు చేశారనీ, అప్పటి భారత రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్, ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వంలో రాజ్యాంగాన్ని ఉల్లంఘించేలా వ్యవహరించారా అని అడిగారు.

ఆచరణ సాధ్యం కానిది : సీపీఐ(ఎం) సభ్యుడు కె.రాధాకృష్ణన్

జమిలీ ఆచరణ సాధ్యం కానిదనీ, ఈ అంశంపై అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాన్ని తెలుసుకోవాలని కె. రాధాకృష్ణన్ డిమాండ్ చేశారు. బిల్లులు రాష్ట్రాల అధికారాలను లాక్కుంటూ, సమాఖ్య సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. 'ఒకే దేశం-ఒకే ఎన్నికలు'తో డబ్బు ఖర్చు, అధికారుల మోహరింపు తగ్గుతుందన్నవి అర్థరహితమైన సమర్థనలని రాధాకృష్ణన్ సమావేశంలో విమర్శించారు. బుధవారం ప్రాథమిక చర్చలు మాత్రమే జరిగాయన్నారు. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు తదితర వివిధ వ్యక్తులు, సంస్థల అభిప్రాయాలను జేపీసీ వింటుందని పిపి చౌదరి తెలియజేశారు.

పెండింగ్ బిల్లులిచ్చాకే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం అసిస్టెంట్ కమిషనర్‌కు సర్పంచుల సంఘాల జేఏసీ వినతి



నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

పెండింగ్ బిల్లులిచ్చాకే సర్పంచి ఎన్నికలను నిర్వహించాలని తెలంగాణ సర్పంచుల సంఘా జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఎన్నికల కార్యాలయం ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల సంఘం అసిస్టెంట్ కమిషనర్ అశోక్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి తాజా మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదని వాపోయారు. బిల్లులు చెల్లించకపోతే ఎన్నికలను అడ్డుకుంటామనీ, ఆ పోరాటంలో ప్రాణాలు పోయినా వెనుకడుగు వేయబోమని హెచ్చరించారు. తాము గ్రామాలను అభివృద్ధి చేసేందుకు అప్పులు చేశామనీ, ఇప్పుడు అప్పు ఇచ్చిన వారు వేధింపులకు గురిచేస్తున్నారని వాపోయారు. ఆ బాధలు పడలేక ఇప్పటికే పలువురు సర్పంచులు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. కులగణన పూర్తిచేసి కొత్త రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షులు కేశబోయిన మల్లయ్య, మేడబోయిన గణేష్, బిళ్ళం శారద, షానబోయిన శ్రీనివాస్, పూర్ణ చందర్ గౌడ్, బట్కీర్ బీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ వెంట న్యాయవాదికి అనుమతి

(మొదటిపేజీ తరువాయి)

అనుమతిచ్చి మధ్యాహ్నం 2.15 గంటలకు విచారణ చేపట్టారు. లాయర్‌ను అనుమతిస్తే దర్యాప్తు సీన్ కనబడే విధంగా ఏసీబీ ఆఫీసులో వసతుల గురించి తెలుసుకుని చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. తిరిగి సాయంత్రం 4 గంటలకు విచారణ చేపట్టారు. కేటీఆర్ న్యాయవాది వాదిస్తూ, సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్, ఏపీ ఎంపీ అవినాష్‌రెడ్డి కేసులో ఇదే హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు కేటీఆర్‌ను ఏసీబీ దర్యాప్తు చేసేప్పుడు లాయర్‌ను అనుమతించాలని కోరారు. న్యాయవాదిని అనుమతించాల్సిన అవసరం లేదని ప్రభుత్వం తరపు అదనపు ఏజీ రజనీకాంత్‌రెడ్డి చెప్పారు. లాయర్‌ను కేటీఆర్ వెంట అనుమతిస్తే అభ్యంతరం ఏముంటుందనీ, దర్యాప్తు జరిగే గదిలోకి లాయర్ వెళ్లడానికి వీల్లేనప్పుడు, దర్యాప్తు జరిగే సన్నివేశాన్ని చూసేందుకు మాత్రమే అనుమతి ఇస్తున్నప్పుడు అభ్యంతరం ఎందుకని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఏసీబీ ఆఫీసులో దర్యాప్తు జరిగే రూమ్ పక్కనే మరో గది ఉందని చెప్పారు. దర్యాప్తు జరిగే గది పక్కన ఉండే మరో గదిలోకి న్యాయవాదిని అనుమతించాలని న్యాయమూర్తి ఆదేశించారు. విచారణ ముగిసే దశలో కేటీఆర్ లాయర్ కల్పించుకుని, కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు దర్యాప్తు చేసేప్పుడు ఆడియో, వీడియో రికార్డింగ్ చేయాలని, ఈ మేరకు ఏసీబీకి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఆడియో, వీడియో రికార్డింగ్ కావాలో లేక న్యాయవాది వెంట ఉండేలా కావాలో ఏదో ఒకటే చెప్పాలని న్యాయమూర్తి అన్నారు. ఎంపీ అవినాష్‌రెడ్డిని వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ విచారణ చేసేప్పుడు ఆడియో, వీడియో చిత్రీకరణకు ఇదే హైకోర్టు పర్మిషన్ ఇచ్చిందని న్యాయవాది చెప్పారు. అవినాష్‌రెడ్డి స్టేట్‌మెంట్‌లో సీబీఐ అధికారి మార్పులు చేర్పులు చేస్తున్నారనే అభియోగాల కారణంగా ఆ తరహా ఉత్తర్వులు ఇచ్చామని న్యాయమూర్తి చెప్పారు. ఈ నెల 9న గురువారం జరిగే విచారణకు కెటిఆర్ హాజరయ్యాక ఏమైనా అనుమానాలు ఉంటే అప్పుడు కోర్టుకు రావచ్చునని చెప్పారు. విచారణను ఈ నెల 20కి వాయిదా వేశారు.

రజక వృత్తిదారులకు అధునాతన లాండ్రీలు

- మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మండల, పట్టణ ప్రాంతాలలో అధునాతన లాండ్రీలు ఏర్పాటు చేసి రజక వృత్తిదారులకు అందిస్తామని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రజక వృత్తిదారుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య రజకుల సమస్యలను మంత్రికి వివరించారు. ఉచిత విద్యుత్తు పథకం బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలనీ, విద్యుత్ అధికారుల వేధింపులు ఆపాలని ఈ సందర్భంగా కోరారు. దీనితోపాటు, రాబోయే బడ్జెట్లో రజక వృత్తిదారుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రజక వృత్తి ఆధునీకరణ ఉపాధి కల్పనకై రజక ఫెడరేషన్ ద్వారా సంక్షేమ పథకాలను రూపొందించి వృత్తిదారులను ఆర్థికంగా బలోపేతం చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.మల్లేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మరియాల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బిగ్‌సి లో సంక్రాంతి వినూత్న ఆఫర్లు



నవ తెలంగాణ - హైదరాబాద్

ప్రముఖ మొబైల్ రిటైల్ చెయిన్ బిగ్‌సి సంక్రాంతి పండుగ సందర్భంగా ఆకర్షణీయ ఆఫర్లను అందిస్తున్నట్లు బుధవారం ప్రకటించింది. ప్రతీ మొబైల్ కొనుగోలుపై రూ.10,000 వరకు మొబైల్ ప్రొటెక్షతో పాటు రూ.5,999 విలువ గల స్మార్ట్ వాచ్ లేదా రూ.1,799 విలువ గల ఇయర్ బడ్స్‌ను ఉచితంగా అందిస్తున్నామని బిగ్ సి వ్యవస్థాపకులు, సిఎండి ఎం బాలు చౌదరి తెలిపారు. కొత్తగా ఆవిష్కరించిన ఒప్పో రెనో 13 మొబైల్స్ తమ అన్ని స్టోర్లలో లభిస్తుందన్నారు. ఈ స్మార్ట్‌ఫోన్‌పై రూ.7,999 విలువ గల స్విస్ మిలిటరీ స్పీకర్‌తో పాటు ఏడాది పాటు మొబైల్ ప్రొటెక్షన్, రూ.5వేల వరకు ఇన్‌స్టాంట్ క్యాష్‌బ్యాక్ అందిస్తున్నామన్నారు. అదే విధంగా ప్రతీ మొబైల్ కొనుగోలుపై రూ.15,000 వరకు తక్షణ క్యాష్‌బ్యాక్ అందుకోవచ్చన్నారు. బ్రాండెడ్ పరికరాలపై 51 శాతం వరకు డిస్కౌంట్ కల్పిస్తున్నామన్నారు. ఎలాంటి వడ్డీ, డౌన్‌పేమెంట్ లేకుండానే కొనుగోలు చేసే ఆకర్షణీయమైన సదుపాయం అందుబాటులో ఉందన్నారు. ఐఫోన్, వివో, ఒప్పో, వన్‌ప్లస్, రియల్‌మీ, ఎంఐ ఫోన్ల కొనుగోలుపై రూ.5వేల వరకు డిస్కౌంట్ పొందవచ్చన్నారు. మొబైల్, స్మార్ట్‌టివి, ల్యాప్‌టాప్, ఎయిర్ కండీషనర్లను తక్కువ ధరలకు లభిస్తాయని.. ఈ సదావకాశాన్ని వినియోగదారులు ఉపయోగించుకోవాలన్నారు.

బీఆర్‌ఎస్, బీజేపీ విమర్శల్ని తిప్పికొట్టండి

- సర్కారు విజయాలను ప్రజలకు చెప్పండి
- స్థానిక సమరానికి సిద్ధమవ్వండి
- ఏడాది పాలనపై ముఖ్యమంత్రి జనంలోకి...
- రిలాక్స్ కావద్దు
- మిగతా గ్యారంటీల అమలుపై ఆరా
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలకు చెప్పండి
- నూతన కార్యవర్గానికి గ్రీన్ సిగ్నల్
- కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీలో చర్చ
- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ హాజరు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను కూడా సమర్థవంతంగా చెప్పుకోలేకపోతున్నట్టు కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ తేల్చింది. ఈ బలహీనతను ఆసరా చేసుకుని బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలు ప్రభుత్వంపై తీవ్రమైన దాడి చేస్తున్నాయని అభిప్రాయపడింది. అలాంటి విమర్శలను తిప్పికొట్టేలా పార్టీ కౌంటర్ ఎటాక్ చేయాలని సూచించింది. ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు వివరించడంలో నిర్లక్ష్యం తగదని పార్టీ నాయకులకు పరోక్ష హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికైనా ఆరుగ్యారంటీలు అమలు చేసిన తీరును ప్రజలకు విడమరిచి చెప్పాలని సూచించింది. పార్టీ, ప్రభుత్వం ముందున్న లక్ష్యం స్థానిక సంస్థల ఎన్నికలని, అందులో కాంగ్రెస్ పైచేయి సాధించాలని నిర్ణయించింది. నాయకులు, కార్యకర్తలు చాలా మంది అధికారం వచ్చింది కదా? అని చాలా రిలాక్స్ అవుతున్నట్టు అభిప్రాయపడింది. దీనిపై అధిష్టానం చాలా సీరియస్‌గా ఉన్నట్టు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ హెచ్చరించారు. అమాత్యులు కూడా ఆయా జిల్లాలకు వెళ్లడం లేదనీ, దీనికి కారణాలను చెప్పాలని ఆయన నిలదీసినట్టు సమాచారం. కొంత మంది ఎమ్మెల్యేలు కూడా ప్రజలకు అందుబాటులో ఉండటం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. వీటన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వంపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలని ఆయన సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఈనెల 26 నుంచి జనంలోకి పోవాలని నిర్ణయించారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షీ అధ్యక్షతన జరిగింది. తొలుత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సమావేశానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తోపాటు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎంపీలు రేణుకాచౌదరి, బలరాంనాయక్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రంలో ఏడాది కాంగ్రెస్ పాలన, ఆరు గ్యారంటీల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు తదితరాంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం, పార్టీ పనితీరుపై, ప్రజలకు జరుగుతున్న మంచిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 26 నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనంలోకి పోనున్నారు. చాలా మంది మంత్రులు తమ శాఖలు, తమ జిల్లాలు, నియోజకవర్గాలకే పరిమితమవుతున్నారు తప్ప, పూర్తిగా ప్రభుత్వాన్ని భుజాన వేసుకునే పని చేయడం లేదనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేసి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపామని చెప్పారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలంటూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసినట్టు గుర్తు చేశారు. పాతబస్తీలో కొత్తగా నిర్మించిన ఫ్లైఓవర్‌కు మన్మోహన్‌సింగ్ పేరు పెట్టినట్టు తెలిపారు. జనవరి 26 నుంచి రైతు భరోసా అందించబోతున్నట్టు వివరించారు. వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.12వేలు ఇస్తామన్నారు. కొత్తరేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని తెలిపారు. మొదటి ఏడాదిలోనే 55143 ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేశామనీ, రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని వివరించారు. ఏడాదిలో రూ.54వేల కోట్లు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేసినట్టు తెలిపారు. రూ.500లకే సిలిండర్ ఇస్తున్నామనీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రూ.4వేలకోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించబోతున్నట్టు చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఆరు గ్యారంటీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని చెప్పారు. ప్రియాంక గాంధీ పై బీజేపీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తూ నిరసనలు వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విషయంలో విషయంలో అమిత్‌షా చేసిన అవమానకర మాటలు దేశ వ్యాప్తంగా నిరసనలు తెలిపామన్నారు. రాష్ట్రంలో రైతులకు రుణ మాఫీ, రైతు భరోసా, రూ. 500లు బోనస్ లాంటి అనేక పథకాలు అమలు చేశామన్నారు.

ఐనవోలు మల్లన్న బ్రహ్మోత్సవాలకు రండి

- సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి కొండా సురేఖ ఆహ్వానం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఈ నెల 13 నుంచి జరిగే ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి కొండా సురేఖ ఆహ్వానపత్రికను బుధవారం అందజేశారు. ఆలయ ఈవో, సిబ్బంది స్వామి వారి తీర్థప్రసాదాలను అందించి, శేష వస్త్రాలతో సీఎంను సత్కరించారు. జానపదుల జాతరగా ఖ్యాతికెక్కిన ఐనవోలు మల్లన్న బ్రహ్మోత్సవాల వైభవాన్ని, దేవాలయ చారిత్రక నేపథ్యాన్ని, ఆలయ ప్రాశస్త్యాన్ని సీఎంకు అర్చకులు వివరించారు. కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, టెస్కాబ్ చైర్మెన్ మార్నేని రవీందర్ రావు, ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు, ఏఈఓ కిరణ్‌కుమార్, ప్రధాన అర్చకులు రవీందర్ శర్మ, అర్చకులు నరేశ్ శర్మ, భానుప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలకు దేవాదాయ, పోలీస్, విద్యుత్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, అగ్నిమాపక, ఆర్టీసి తదితర శాఖలు చేపడుతున్న పనుల వివరాలను అధికారులు మంత్రి కొండా సురేఖకు వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ జాతరను విజయవంతం చేయాలని సూచించారు. భక్తులకు సౌకర్యాల కల్పనలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటం

- మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని నిర్ణయించినట్టు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశానంతరం సీనియర్ నేతలు షబ్బీర్ అలీ, వి. హనుమంతరావు, మధుయాష్కీగౌడ్, సంపత్‌కుమార్, బలరాంనాయక్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు.

అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా నిరసనలు తెలిపిందన్నారు. మహాత్మ గాంధీ ఆలోచనలను కొత్త తరానికి తెలియజేసేందుకే (జనవరి 2025-జనవరి 2026) ఏడాదిపాటు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కుల గణనపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కేసీ వేణుగోపాల్ అభినందించారని తెలిపారు. పార్టీ కోసం పని చేసిన వారికే పదవులు ఇవ్వాలని సూచించారని తెలిపారు. త్వరలోనే పార్టీ పదవులు, కార్పొరేషన్ చైర్మెన్‌లు భర్తీ చేస్తామన్నారు. కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు.

సివిల్ సర్వెంట్‌గా ఇలా చేయొచ్చా?

- అరవింద్ కుమార్‌ను నిలదీసిన ఏసీబీ
- బీఎల్ఎన్ రెడ్డిని సుదీర్ఘంగా విచారించిన ఈడీ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి


(ఫైల్)

సివిల్ సర్వెంట్‌గా మీరు ఈ విధంగా చేయొచ్చా' అంటూ ఏసీబీ అధికారులు హెచ్ఎండీఏ మాజీ కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను నిలదీసినట్టు తెలిసింది. బుధవారం ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కేసులో రెండో నిందితుడైన అరవింద్ కుమార్‌ను ఏసీబీ అధికారులు ప్రశ్నించారు.

ఉదయం పది గంటల నుంచి సాయంత్రం వరకు ఆయనపై ఏసీబీ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు. ముఖ్యంగా, 'ఫార్ములా-ఈ కార్ రేసింగ్ నిర్వహణలో హెచ్ఎండీఏ పాత్ర వహించటం వెనక ఎవరి హస్తముంది?, ఎఫ్ఈఓ వంటి విదేశీ కంపెనీకి నిర్వహణ కోసమని రూ.55 కోట్లను బదిలీ చేయటం వెనక ఎవరి ఆదేశాలున్నాయి? లేక, ఏకపక్షంగా మీరే నిర్ణయం తీసుకున్నారా?' అని అధికారులు ఆయనను ప్రశ్నించినట్టు తెలిసింది. 'రూ.10 కోట్లు మాత్రమే వ్యయం చేసే అధికారమున్న హెచ్ఎండీఏ అకౌంట్ నుంచి ఏకంగా రూ.55 కోట్లను విదేశీ కంపెనీకి చెల్లింపులు జరపటానికి మీకున్న అధికారమేమిటి? ఇందుకు ఎవరు అనుమతి ఇచ్చారు?' అని ఆయనను అధికారులు ప్రశ్నించగా.. అప్పటి పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ఇచ్చిన మౌఖిక ఆదేశాల మేరకే తాను నడుచుకున్నానని అరవింద్‌కుమార్ సమాధానమిచ్చినట్టు తెలిసింది. 'ఫార్ములా-ఈ కార్ రేసింగ్ మొదటి సెషన్ తర్వాత రెండో సెషన్ నుంచి భాగస్వామిగా విదేశీ కంపెనీ తప్పుకోవటం, ఆ స్థానంలో హెచ్ఎండీఏ భాగస్వామి కావటం వెనక మీ స్వంత నిర్ణయం తీసుకున్నారా?' అని కూడా ఏసీబీ ప్రశ్నించినట్టు సమాచారం. సాయంత్రం వరకు సాగిన ఈ విచారణానంతరం అరవింద్ కుమార్ బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయం నుంచి వెళ్లిపోయారు. అరవింద్ కుమార్ నుంచి కొన్ని కీలకాంశాలను ఈ-కార్ రేసింగ్‌కు సంబంధించి ఏసీబీ అధికారులు సేకరించినట్టు తెలిసింది.ఇదే కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు హెచ్ఎండీఏ అప్పటి చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిని కూడా సుదీర్ఘంగా విచారించారు. హెచ్ఎండీఏకు చెందిన రూ.55 కోట్లను ఐఓబీ బ్యాంకు నుంచి ఎఫ్ఈఓ విదేశీ కంపెనీకి బదిలీ చేయటానికి బీఎల్ఎన్ రెడ్డికి ఎవరు అనుమతించారనే విషయమై ఈడీ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించినట్టు తెలిసింది. తాను అప్పటి హెచ్ఎండీఏ కార్యదర్శి అరవింద్ కుమార్ ఇచ్చిన ఆదేశాల మేరకే ఈ ప్రక్రియను సాగించినట్టు బీఎల్ఎన్ రెడ్డి.. అధికారులకు తెలియజేసినట్టు సమాచారం. 'విదేశీ కంపెనీకి డబ్బు బదలాయింపు జరిగే క్రమంలో ఆర్బీఐ అనుమతిని ముందుగా తీసుకున్నారా?' అని కూడా ఈడీ ప్రశ్నించినట్టు తెలిసింది. ఫార్ములా -ఈ కార్ రేసింగ్ నిర్వహణలో బీఎల్ఎన్ రెడ్డి పోషించిన పాత్రపై ఈడీ అధికారులు పలు ప్రశ్నలు కురిపించినట్టు సమాచారం.

నేడు(గురువారం) సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు.

నేడు కేటీఆర్ విచారణ

రాష్ట్రంలోనే సంచలనం రేపిన ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ప్రధాన నిందితుడైన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను నేడు (గురువారం) అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు సర్వం సిద్ధం చేసుకున్నారు. బుధవారం ఏసీబీ డెరెక్టర్ జనరల్ విజయ్ కుమార్ తమ శాఖకు చెందిన డైరెక్టర్ తరుణ్ జోషితో పాటు మరికొందరు సీనియర్ అధికారులు, న్యాయ నిపుణులతో సమావేశమై కేటీఆర్‌కు వేయాల్సిన ప్రశ్నావళిని రూపొందించినట్టు తెలిసింది. అదే సమయంలో, కేటీఆర్ వెంట ఆయన న్యాయవాదులను కూడా ఏసీబీ కార్యాలయంలోకి రావటానికి హైకోర్టు అనుమతినిచ్చిన నేపథ్యంలో తాము తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా చర్చించినట్టు సమాచారం. తాము ప్రశ్నించే సమయంలో కేటీఆర్.. అతని న్యాయవాదికి కనిపించేలా ఏర్పాట్లను కూడా చేసినట్టు తెలిసింది. మొత్తమ్మీద, ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌లో చోటు చేసుకున్న నిధుల దుర్వినియోగ అభియోగాన్ని పూర్తిగా కేటీఆర్‌పై కేంద్రీకృతం చేసి ఏసీబీ అధికారులు ప్రశ్నించే అవకాశమున్నదని సమాచారం. బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కూడా అయిన కేటీఆర్‌ను విచారించే సమయంలో బంజారాహిల్స్‌లోని ఏసీబీ ప్రధాన కార్యాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నగర పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు

- పది రోజుల్లో పనులు ప్రారంభించి ..ఏడాదిలోపు పూర్తి చేస్తాం :రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-చేవెళ్ల



అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులను వారం పది రోజుల్లో ప్రారంభించి ఏడాదిలోపు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకటరెడ్డి తన సొంత నిధులు రూ.40 లక్షలతో నిర్మించిన కో ఆపరేటివ్ సొసైటీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం మండలంలోని ముడిమ్యాల స్టేజీ వద్ద ముడిమ్యాల నుంచి మేడిపల్లి వరకు రూ.24 కోట్లతో రోడ్డు పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు 46.5 కిలోమీటర్ రోడ్డు విస్తరణ పనులను 10 రోజులకు ఒకసారి పనులను, అదేవిధంగా ఆర్ అండ్‌బీ రోడ్లను పర్యవేక్షిస్తామని తెలిపారు. డబ్బుపోతే సంపాదించుకోవచ్చు కానీ మనిషి ప్రాణం పోతే తిరిగిరాదని, ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని దృష్టిలో పెట్టుకుని వెంటనే రోడ్డు పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధే ఇప్పటికీ ఉందని, ఆయన ఈ ప్రాంతాన్ని సెంటిమెంట్‌గా తీసుకుని పనిచేశారన్నారు. ఎన్ని కోట్లు ఖర్చుపెట్టయినా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ముందుంటామని చెప్పారు.

అనంతరం స్పీకర్ మాట్లాడుతూ.. వికారాబాద్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ. 150 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సుపరిచితులని, అందుకే వికారాబాద్ నియోజకవర్గం నుంచి వెళ్తున్న నాలుగు రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా గుర్తించి రూ. 10 వేల కోట్లతో అభివృద్ధి చేయాలని ఆయన్ని కలిసి వినతిపత్రం ఇచ్చినట్టు చెప్పారు.

జిల్లాలో గత ప్రభుత్వం పదేండ్ల పాలనలో ఎక్కడా రోడ్ల అభివృద్ధి జరగలేదన్నారు. నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డుతోనే రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి పరుగులు మొదలయ్యాయని తెలిపారు. శంషాబాద్ విమానాశ్రయం నిర్మాణంతో ఈ ప్రాంతంలోని భూములకు మంచి ధరలు వచ్చాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం.. అభివృద్ధి, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు.

ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారనీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పరీక్షలు నిర్వహించి నియామక ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, బలవంత్ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి భీమ్ భరత్, డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి, కాంగ్రెస్ మత్స్యకారుల విభాగం రంగారెడ్డి చైర్మెన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్, పీఏసీ ఎస్ చైర్మెన్ గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచులు కేసారం శ్రీనివాస్ యాదవ్, గోపాల్‌రెడ్డి, భీమయ్య, జంహగీర్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్, ఆర్‌డీ శాఖకు అదనంగా రూ.వెయ్యి కోట్లివ్వండి

- రూ.600 కోట్లు పెంచాలని కోరిన స్త్రీ,శిశు సంక్షేమ శాఖ
- ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి వద్ద ప్రతిపాదన
- మిషన్‌భగీరథ పెండింగ్ కరెంటు బిల్లుల చెల్లింపుపైనా చర్చ
- ఆ శాఖలు కోట్లాది మంది జీవితాలతో ముడిపడినవి : డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు ఈసారి బడ్జెట్‌లో గతానికంటే వెయ్యి కోట్ల రూపాయలను అదనంగా పెంచాలని ఆ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) ప్రతిపాదించారు. అదే సమయంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు అదనంగా మరో రూ.600 కోట్లు కేటాయించాలని విన్నవించారు. మిషన్‌భగీరథలో పెండింగ్‌లో ఉన్న రూ.6 వేల కోట్ల కరెంటు బిల్లుల క్లియర్ చేసేలా చూడాలని కోరారు. మిషన్‌భగీరథ కరెంటు బిల్లులను వీలైనంత త్వరగా క్లియరెన్స్ చేయాలనీ, వేసవిలో తాగునీటి సరఫరాకు ఆటంకం రాకుండా చూడాలని ఆర్థిక శాఖ అధికారులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్. అంబేదర్కర్ సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలకు కావాల్సిన నిధుల ప్రతిపాదనపై ప్రీ బడ్జెట్ సమావేశాన్ని ఆ శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆ రెండు శాఖలు కోట్లాదిమంది జీవితాలతో ముడిపడి ఉన్నాయనీ, ఆ శాఖల ద్వారా మెరుగైన సేవలు రాష్ట్ర ప్రజలకు అందేలా చూడాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నతనంలోనే మంచి పోషక ఆహారాన్ని అందించడం ద్వారా వారికి ఉజ్వలమైన భవిష్యత్తును ప్రసాదించే అవకాశం ఉంటుందన్నారు. వారిపై పెట్టే పెట్టుబడి రాష్ట్ర భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని అన్నారు. జువైనల్ హోమ్స్ లోని పిల్లల మానసిక పరిపక్వతకు క్రీడలు దోహదం చేస్తాయనీ, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నుంచి స్పోర్ట్స్ కిట్స్‌ను వారికి అందించాలని క్రీడా ప్రాధికార సంస్థ చైర్మెన్ శివసేనారెడ్డికి సూచించారు. శిశు విహార్ లో శిశువుల సంఖ్య, వారికి అందుతున్న సౌకర్యాలు, వైద్య సహాయం తదితర అంశాలపై మంత్రులు సమ్మె అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఉన్న మహిళా ప్రాంగణాల పరిస్థితిపైన డిప్యూటీ సీఎం, మంత్రి సీతక్క ఆరా తీశారు. ప్రస్తుతం అవి నిరుపయోగంగా ఉన్నట్టు అధికారులు తెలియజేయడంతో వాటిని పూర్తిగా సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆ కేంద్రాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు పెద్ద వ్యాపారాలకు పనికొచ్చే విధంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. దివ్యాంగులకు స్వల్పకాలిక శిక్షణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ జెండర్ల సేవలను ప్రస్తుతం హైదరాబాద్ ట్రాఫిక్ కూడళ్లలో వినియోగిస్తున్నారనీ, ఆ ప్రయోగం విజయవంతమైతే మండల కేంద్రాల్లోనూ ట్రాన్స్ జెండర్ల సేవలు వినియోగిస్తామని మంత్రి సీతక్క చెప్పారు. ట్రాన్స్ జెండర్ల క్లినిక్ సెంటర్లు దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అందుబాటులో ఉన్నాయని మంత్రులు వివరించారు. కేంద్ర సౌజన్యంతో కొనసాగుతున్న పథకాలు, నిధుల విడుదల, భవిష్యత్తులో ఈ పథకాలకు సంబంధించిన ప్రణాళికలపై చర్చించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా పేదల జోలికెళ్లదు

- ఆ పేరు చెప్పి భయపెట్టేందుకు ప్రయత్నిస్తే నమ్మొద్దు : హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్
- తుర్కయంజాల్ చెరువు పరిశీలన

నవతెలంగాణ-సిటీబ్యూరో/తుర్కయంజాల్



హైడ్రా పేదల జోలికెళ్లదని, కొందరు కావాలని హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. ఎవరైనా హైడ్రా పేరు చెప్పి భయపట్టేందుకు ప్రయత్నిస్తే నమ్మొద్దన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ చెరువును హైడ్రా కమిషనర్ పరిశీలించారు. చెరువు తూములు మూసేసి అలుగు పెంచడంతో చెరువు పైభాగంలో పంటపొలాలు, ఇండ్లు నీట మునుగుతున్నాయని స్థానికులు ఈ నెల 6న హైడ్రా నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కమిషనర్ నేరుగా క్షేత్ర స్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. తుర్కయంజాల్ చెరువు ఎఫ్‌టీఎల్‌పై వచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలించామని కమిషనర్ తెలిపారు. ఇరిగేషన్ ఇంజినీర్లు, రెవెన్యూ అధికారులతో చర్చిస్తామన్నారు. అంతేకాకుండా ఐఐటీ, బిట్స్ పిలానీ, జేఎన్‌టీయూ విద్యాలయాల ఇంజినీరింగ్ నిపుణులతో కూడా అధ్యయనం చేయిస్తామని తెలిపారు. ఎన్‌ఆర్ఎస్‌సీ ఇమేజీలు, గ్రామాలకు చెందిన మ్యాప్స్‌తో పరిశీలించి రెండు మూడు నెలల్లో శాస్త్రీయ పద్ధతుల్లో చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారిస్తామన్నారు. నగరంలో కొన్ని చెరువులు మాయమైతే, మరికొన్ని చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధి పెరుగుతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి వాటిని పరిశీలించి నిష్పక్షపాతంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

చెరువులోకి మురుగు నీరు వచ్చి చేరుతోందని, ఆ నీరు కిందకు పోవడం లేదని తుర్కయంజాల్ చెరువుపై భాగంలో ఉన్న ఆదిత్య నగర్ నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. స్థానికంగా పరిశీలించిన కమిషనర్ ఆదిత్య నగర్‌లో ఇంటి స్థలాలు కొన్నప్పుడు ఈ స్థలంలో నీరు నిలువలేదని తెలిపారన్నారు. చెరువుకు సంబంధించిన అన్ని వివరాలూ తెలుసుకొని శాస్త్రీయ పద్ధతిలో ఎఫ్‌టీఎల్‌ను నిర్ణయిస్తామని కమిషనర్ చెప్పారు. ఇక్కడున్న నివాసితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రామానికి చెందిన మ్యాప్స్, రెవెన్యూ రికార్డులతోపాటు ఎన్‌ఆర్‌సీఎస్ ఇమేజీలను పరిశీలించి అన్ని శాఖల అధికారులతో సంప్రదించి త్వరలో చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారిస్తామని కమిషనర్ తెలిపారు. పేదలను హైడ్రా ఇబ్బంది పెట్టదని, హైడ్రా పేరు చెప్పి మిమ్ములను భయపెట్టేందుకు ప్రయత్నిస్తే నమ్మొద్దని కమిషనర్ స్పష్టం చేశారు. తుర్కయంజాల్ చెరువు విస్తరణ 495 ఎకరాల్లో ఉందని, మొత్తం విస్తీర్ణం 522 ఎకరాలని ఇలా పలు లెక్కలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటామన్నారు.

సీడీపీవో పరీక్ష ప్రాథమిక కీ విడుదల

- 11 వరకు అభ్యంతరాల స్వీకరణ : టీజీపీఎస్సీ


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ (సీడీపీవో) పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) విడుదల చేసింది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల మూడు, నాలుగు తేదీల్లో సీడీపీవో పరీక్షలు జరిగాయని తెలిపారు. రెస్పాన్స్ షీట్లను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. వచ్చేనెల ఏడో తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఆ తర్వాత అందుబాటులో ఉండబోవని తెలిపారు. ప్రాథమిక కీపై అభ్యంతరాలను గురువారం నుంచి ఈనెల 11వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరిస్తామని పేర్కొన్నారు. టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో లింకు ఇచ్చామనీ, దాని ద్వారా ఇంగ్లీష్‌లోనే అభ్యంతరాలను పంపాలని కోరారు. ఇతర వివరాల కోసం ఞఞఞ.ఎఞబంఎ.్ఞీఔ.అఅ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. సీడీపీవో పోస్టులకు రాష్ట్రవ్యాప్తంగా 19,812 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారిలో 15,910 (80.30 శాతం) మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. 23 సీడీపీవో పోస్టుల భర్తీకి 2022 సెప్టెంబర్ ఐదున టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే.

సర్కారు జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం?

- ప్రభుత్వానికి ఇంటర్ విద్యాశాఖ ప్రతిపాదన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేసే అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. ఇంటర్ విద్యాశాఖ కమిషనరేట్ ఇందుకోసం తీవ్ర కసరత్తు చేస్తున్నట్టు తెలిసింది. ఈ పథకం అమలు విషయమై ప్రతిపాదనలను సిద్ధం చేసి ఈనెలలోనే రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనుంది. రాష్ట్రంలో 424 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సుమారు లక్షన్నరకు పైగా విద్యార్థులు చదువుతున్నారు. వారిలో ఎక్కువ మంది పేదలే ఉంటారు. అందులోనూ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు చెందిన వారు ఎక్కువగా ఉంటారు. వారు ఉదయం కాలేజీకి వచ్చి సాయంత్రం ఉండాలి. కొందరు ఉదయం అల్పాహారం తినకుండానే వచ్చే వారు లేకపోలేదు. చాలా మంది మధ్యాహ్న భోజనం తినేందుకు ఇంటి నుంచి టిఫిన్ తెచ్చుకోవడం లేదు. దీంతో ఒక పూట పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఉదయం తిని వస్తే సాయంత్రం వరకు కాలేజీల్లో విద్యార్థులు ఉండలేని పరిస్థితి ఉన్నది. ఆకలికి ఓర్చుకోలేక మధ్యాహ్నమే కొందరు ఇంటిబాట పడుతున్నారు. మరికొందరు మధ్యలోనే చదువు ఆపేస్తున్నారు. దీంతో ఏటా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్నది. సర్కారు కాలేజీలను బలోపేతం చేయడం, డ్రాపౌట్స్‌ను నివారించేందుకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలన్న ఆలోచనలో అధికారులున్నారు. ఇందుకు ప్రభుత్వ అనుమతి కోరనున్నట్టు తెలిసింది. అధ్యాపక సంఘాలు కూడా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఎప్పటి నుంచో కోరుతున్నాయి. ఇంకోవైపు పక్కనున్న ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియెట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఇటీవలే ప్రభుత్వం అమలు చేస్తున్నది. అదే విధంగా తెలంగాణలో కూడా అమలు చేస్తే బాగుంటుందన్న అభిప్రాయం వినిపిస్తున్నది.

పాటలు మనుషులను మారుస్తాయి

- కఠిన మనసులను కరిగిస్తాయి
- మంచి సందేశంతో అలీ, రమణారెడ్డి పాట చిత్రీకరణ అభినందనీయం
- నిన్ను నన్ను కన్నది ఆడది రా..చిన్నచూపు చూడకన్నది రా పాట ఆవిష్కరణలో మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



పాటలు మనుషులను మారుస్తాయనీ, కఠిన మనసులను కరిగిస్తాయని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) చెప్పారు. మంచి సందేశంతో సినీ నటుడు అలీ, డైరెక్టర్ రమణారెడ్డి పాటను చిత్రీకరించడం అభినందనీయమని కొనియాడారు. వారిద్దరూ నిర్మించిన 'నిన్ను నన్ను కన్న ఆడది రా...చిన్నచూపు చూడకన్నది రా' పాటను బుధవారం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతక్కను అలీ కుటుంబ సభ్యులు సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..మహిళల మీద జరుగుతున్న అఘాయిత్యాలు, దాడులకు వ్యతిరేకంగా వారు సామాజిక బాధ్యతగా పాట రూపొందించడం మంచి పరిణామం అన్నారు. అలీ పాటను చూసి యువతలో మార్పు రావాలని ఆకాంక్షించారు. కొందరు మృగాళ్లు మహిళలను చెడు ఉద్దేశంతో చూడటాన్ని తప్పుబట్టారు. తాగిన మత్తులో కొందరు మృగాలుగా మారుతారనీ, మన ఆలోచనల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. మహిళ రూపంలో ఉన్న తల్లిని గౌరవించలేని జీవితం వృథా అన్నారు. మన పుట్టుకకు మూలం మహిళ అనే విషయాన్ని మరువొద్దన్నారు. పురుషుని చూడగానే రక్షకుడిగా మహిళా భావించే పరిస్థితి రావాలనీ, పురుషులు అంటే భరోసా ఉండే రోజు రావాలని ఆకాంక్షించారు. మహిళా భద్రత కోసం అలీ రూపొందించిన పాటను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తమవంతు సహకారం అందిస్తామని హామీనిచ్చారు.

'గోపన్నపల్లి పెన్షనర్ల ప్లాట్ల సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తా'

- ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ ఎం.కోదండరామ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం గోపన్నపల్లిలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేటాయించిన ప్లాట్ల సమస్యను రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ చెప్పారు. తెలంగాణ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సరం-2025 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యోగులు, పెన్షనర్ల పెండింగ్ బిల్లులు, డీఏ పెంపు, హెల్త్ కార్డులు తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు కనకం కొమురెల్లి, ప్రధాన కార్యదర్శి తూము అశోక్ మాట్లాడుతూ ఉద్యోగులకు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన ప్లాట్లను గత ప్రభుత్వం తమకు దక్కనీయకుండా చేసిందని ఆరోపించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కోశాధికారి జె.ప్రకాశ్ రావు, నాయకులు కె.లక్ష్మణరావు, గోట్ల సూర్యకళ, ఎం.స్వర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

పద్మశ్రీ జగదీశ్ మిట్టల్ మరణం కళా రంగానికి తీరని లోటు



నవతెలంగాణ-అంబర్‌పేట

పద్మశ్రీ జగదీష్ మిట్టల్ మరణం కళా రంగానికి తీరనిలోటని కళాభిమానుల హృదయాల్లో హైదరాబాద్ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచి ఉంటుందనీ ప్రముఖ సినీ నిర్మాత ఫిల్మ్ మేకర్ బీ.నర్సింగ్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన నివాళులర్పించి ఆయన మాట్లాడు తూ 100 సంవత్సరాల పద్మశ్రీ జగదీశ్ మిట్టల్ ప్రాచీన కళాభిమానిగా, నిబద్ధత కలిగిన హైదరాబాద్ వాసిగా ఖ్యాతి గాంచారు. ఆయన తన సహచరురాలు శ్రీమతి కమల మిట్టల్ తో కలిసి దేశీయ కళా సంపదను సేకరించడంలో అపూర్వ కృషి చేశారు. కమల మిట్టల్ దశాబ్దం క్రితం తుది శ్వాస విడిచినా, వారి కలలు సాకారం చేసిన జగదీశ్, కమల మిట్టల్ మ్యూజియం ఆఫ్ ఇండియన్ ఆర్ట్‌లో వీరి సేకరణ, సుమారు 2,000 కళా ఖండాలుగా రూపుదాల్చింది. ఇది భారతదేశ చరిత్ర, సంస్కృతి పట్ల వారి అభిరుచి, కృషికి ప్రతీకగా నిలిచి, హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపును తీసుకువచ్చిందని ఆయన సేవలు కొనియాడారు.

ఆక్రమణలను పరిశీలించి చర్యలు..

- హైడ్రా ఇన్‌స్పెక్టర్ తిరుమలేష్



నవతెలంగాణ-ధూల్‌పేట్

గౌలిపుర కబేల ఆక్రమణలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని హైడ్రా ఇన్‌స్పెక్టర్ తిరుమలేష్ అన్నారు. గత సోమవారం హైదరాబాద్ యాకత్‌పుర నియోజకవర్గం గౌలిపుర కబేలా అక్రమార్కులపై హైడ్రా కమీషనర్‌కు స్థానిక సీపీఐ(ఎం) నాయకులు, ఆరే కటిక నాయకులు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన హైడ్రా కమిషనర్ ఆదేశాలను సారంగా ఆయన గౌలిపుర కబేల సందర్శించి పూర్తిగా అధ్యయనం చేశారు. ఆ ప్రాంతాన్ని పర్యటించి గమనించారు. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది అడ్డదారిగా మలుపుకొని ప్రయివేటు వ్యక్తులకు ప్లాట్లు చేసి అమ్ముతున్నారని సీపీఐ(ఎం) యాకత్‌పుర, మలక్‌పేట జోన్ కార్యదర్శి ఎం.బాలునాయక్, ఆరెకటిక సంఘం నాయకులు శివకుమార్ మల్లేష్‌లు అధికారుల్ని వివరించారు. దీంతో స్పందించి వెంటనే పరిశీలించి కమిషనర్‌కు పూర్తి నివేదిక ఇస్తామన్నారు. ఈ స్థలం పై ఉన్న పత్రాలను పరి శీలించి, అక్కడ ఉన్న జీహెచ్ఎంసీ స్థలం 4 ఎకరాల 22 గుంటలను కాపాడాలని అధికారులకు వారు విన్నపం చేశారు. కబేల స్లాటర్ హౌస్ వెంటనే నిర్మించాలని కోరారు. దీనిపై ప్రభుత్వానికి సూచించాలని స్థానిక నాయకులు అంద రూ కలిసి విన్నపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కోటయ్య, మల్లేష్, శుక్రు, హరిలాల్ తదితరులున్నారు.

పిల్లల ఉజ్వల భవిష్యత్తే దేశ భవిష్యత్తు

- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- శిశు సంరక్షణ కేంద్రాల్లోని పిల్లలకు ధ్రువీకరణ పత్రాల అందజేత
- 1330 మంది పిల్లలకు వివిధ రకాల సర్టిఫికెట్లు ప్రదానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

శిశు సంరక్షణ కేంద్రాల్లోని పిల్లలకు భవిష్యత్తులో విద్య, ఉపాధిపరంగా ఇబ్బందులు కలగకుండా వారికి గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశంతో వివిధ రకాల సర్టిఫికెట్లను అందించి హైదరాబాద్ జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో శిశు సంరక్షణ సంస్థలలో ఆశ్రయం పొందుతున్న పిల్లలకు ధ్రువీకరణ(సర్టిఫికెట్లను) పత్రాలను పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని 50 (6 ప్రభుత్వ, 44 ప్రయివేట్) శిశు సంరక్షణ కేంద్రాల్లో 2300 మందికిపైగా పిల్లలు ఉన్నారని, బుధవారం హైదరాబాద్ జిల్లాలోని శిశు కేంద్రాల్లో సంరక్షణ పొందుతున్న 1330 మందికి పైగా వివిధ రకాల గుర్తింపు, విద్యాపరమైన, కుల, నివాస, ఆధార్ తదితర సర్టిఫికెట్ ఇచ్చే కార్యక్రమం చేపట్టినందుకు జిల్లా కలెక్టర్ అధికారులకు అభినందనలు తెలిపారు. సర్టిఫికెట్ పొందుతున్న వారికి భవిష్యత్‌లో అంతా మంచే జరగాలని మంత్రి ఆకాంక్షించారు. జీవితంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మీకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఉపాధి, ఇతర రంగాల్లో మీకు ప్రభుత్వం సహకారం ఉంటుందని తెలిపారు. 50 శిశు సంరక్షణ కేంద్రాల్లో 6 ప్రభుత్వం నడుపుతుందనీ మిగతావాటికీ సర్కారు అన్నిరకాలుగా సహకరిస్తుందన్నారు. ఇలాంటి ప్రక్రియ దేశంలో ఎక్కడ జరగడం లేదనీ, హైదరాబాద్ రాష్ట్ర రాజధాని కాకుండా కాస్మోపాలిటన్ సిటీ అని ఇక్కడ అన్ని రకాల ప్రాంతాల ప్రజలు ఇక్కడ ఉన్నారని గుర్తుచేశారు. ఇటువంటి వ్యవస్థ లో ఉన్నవారికి ఆధారాలు ఉండాలని జిల్లా యంత్రాంగం ప్రతిష్టగా తీసుకుందని తెలిపారు. గుర్తింపు మనిషి ఐడెండిటీ మనం భవిష్యత్‌లో బయ టకు వెళ్ళినప్పుడు ఇది చాలా అవసరమన్నారు. ఈ సర్టిఫికెట్ ద్వారా మీకు వచ్చే కోటాలో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి శిశు సంరక్షణ కేంద్రాల ఇన్‌చార్జిలను సన్మానించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో 50 శిశు సంరక్షణ కేంద్రాల్లో 2300 పిల్లలు ఉన్నారనీ, వారు చిన్న వయస్సులోనే సమస్యలు ఇబ్బందులకు గురికాకుండా వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించడంతో పాటు సహాయ సహకారాలు అందిస్తున్నామనీ, వారికి హక్కు, గుర్తింపు ఇవ్వాలని ఉద్దేశంతో ప్రతి చిన్నారికి జన న, కుల, ఆధార్, ఇన్‌కమ్ తదితర 8 రకాల ధ్రువీకరణ పత్రాలను జీహెచ్ఎంసీ, రెవెన్యూ, వైద్య, శిశు సంక్షేమ శాఖల సహకారంతో వారం రోజులపాటు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి ఆయా కేంద్రాల్లోని పిల్లలకు విద్య, ఉపాధి కి ఇబ్బందులు కలగకుండా 1330 మంది పిల్లలకు సర్టిఫికెట్లను ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి, డీఆర్వో ఈ.వెంకట టా చారి, కార్పొరేటర్ విజయారెడ్డి , సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ శైలజ, యూనిసెఫ్ ప్రతినిధి సోని జార్జిరెడ్డి, డీడబ్ల్యూవో అక్కేశ్వరరావు తదితరులున్నారు.

టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షల్లో జిల్లా మెరుగైనా స్థానంలో నిలువాలి



పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో హైదరా బాద్ జిల్లా మంచి ఫలితాలు సాధించి మెరుగైన స్థానంలో నిలిచేలా కృషి చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం గోల్కొండలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల బాలురు-1ను మంత్రి ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిందనీ, ప్రతి రోజు అందించే మెనూ ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డైట్ చార్జీలు పెంచిన తర్వాత నాణ్యమైన భోజనం అందిస్తున్నా రని విద్యార్థులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న పుస్తకాలు, ట్రంక్ బాక్స్, ట్రాక్స్ తదితర వస్తువులు అన్ని వచ్చాయా అని ఆరా తీశారు. పరీక్షలు దగ్గర పడుతున్నం దున ప్రత్యేక స్టడీ అవర్స్, స్పెషల్ క్లాసులు తీసుకోవాలని మంత్రి ఉపాధ్యా యులకు సూచించారు. టెన్త్, ఇంటర్ పరీక్షల్లో హైదరా బాద్ జిల్లా మంచి ప్రదర్శన కనబర్చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియోద్దీన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరాం, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ఇలియాజ్ అహ్మద్, తదితరులున్నారు.

'జై హనుమాన్ సినిమా టీజర్‌లో హనుమంతుడిని కించపరిచే దృశ్యాలు'



- హైకోర్టు న్యాయవాది మామిడాల తిరుమల్ రావు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన జై హనుమాన్ చిత్రం పై న్యాయవాది మామిడాల తిరుమల్ రావు నాంపల్లి క్రిమినల్ కోర్టులో కేసు దాఖలు చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్, బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హైకోర్టు న్యాయవాదులు అరుంధతి, మాధవ్ బందికితో కలిసి తిరుమల్ రావు మాట్లాడుతూ జై హనుమాన్ చిత్రం టీజర్, పోస్టర్‌లో హనుమంతుడిని కించపరిచే విధంగా దృశ్యాలు ఉన్నాయన్నారు. గత సంవత్సరం 2024 అక్టోబర్ 30న విడుదలైన టీజర్‌లో హనుమంతుని ముఖ చిత్రం బదులు నటుడు రిషబ్ శెట్టి మొహం చూపించడాన్ని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో భవిష్యత్ తరాలకు హనుమంతుడు అంటే ఎవరో అని గుర్తించలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ అంశం హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉందని ఆరోపించారు. దీనికి బాధ్యులుగా చిత్ర దర్శకుడు ప్రశాంత్ వర్మ , మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్, నటుడు రిషబ్ శెట్టిలపై ఫిర్యాదు చేశామన్నారు. నాంపల్లి 14వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ (ఏసీజేఎం) కోర్టులో ఈ పిటిషన్‌ను స్వీకరించిందని, తదుపరి విచారణలో ఈ అంశంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. దీంతో పాటు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్సీ)లో చిత్ర విడుదలను నిలిపివేయాలని ఫిర్యాదు చేశామన్నారు. చిత్ర యూనిట్ వారి తప్పును సరిచేసి, రిషబ్ శెట్టికి హనుమంతుడి ముఖంతో చిత్రాన్ని విడుదల చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.

బేగంబజార్ చేపల మార్కెట్‌లో పాతవారికే షాపులు కేటాయించాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

బేగంబజార్ చేపల మార్కెట్‌లో నూతనంగా నిర్మించిన భవనంలో షాపులను పాత వారికే కేటాయించాలని గోల్కొండ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కృష్ణ గుప్తా డిమాండ్ చేశారు. బుధవారం ఆయన బేగంబజార్ ఫిషర్‌మెన్ అసోసియేషన్ జెల్ క్షత్రియ ప్రతినిధుల అభ్యర్థన మేరకు చేపల మార్కెట్‌ను సందర్శించారు, చేపల వ్యాపారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిజాం కాలం నాటి నుండి బేగంబజార్ చేపల మార్కెట్‌లో చేపలను విక్రయిస్తూ సుమారు 5 వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. 1936వ సంవత్సరం నుండి చేపల మార్కెట్‌లో చేపలను విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న వారికే నూతనంగా నిర్మించిన భవనంలో షాపులను కేటాయించాలని డిమాండ్ చేశారు. భవనం నిర్మించి రెండేళ్లు గడిచిన లబ్ధిదారులకు షాపులు నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. బేగంబజార్ చేపల మార్కెట్‌లో నూతనంగా నిర్మించిన భవనంలో షాపుల కేటాయింపుల కోసం అధికారులు జారీచేసిన నోటిఫికేషన్‌ను వెంటనే రద్దుచేసి, పాత వారికే షాపులను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. 19వ తేదీలోగా అధికారులు నోటిఫికేషన్ రద్దు చేయని పక్షంలో గోల్కొండ జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అప్పటికి అధికారులు రద్దు చేయకపోతే ఎమ్మెల్యే రాజాసింగ్, బేగంబజార్ కార్పొరేటర్ శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో గోల్కొండ జిల్లా కిసాన్ మోర్చా, బేగంబజార్ ఫిషర్‌మెన్, జల క్షత్రియ సమాజ్ ప్రతినిధులు, చేపల విక్రయ దారులతో కలిసి జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా కార్యదర్శి రాజేందర్ శర్మ, కార్వాన్ కన్వీనర్ గోదా లక్ష్మీకాంత్ యాదవ్, జల క్షత్రియ సమాజ్ అధ్యక్షులు ప్రకాష్ సింగ్, కార్యదర్శి సుధీర్ సింగ్, కోశాధికారి రాజ్ కుమార్ సింగ్, నాయకులు భజరంగ్ సింగ్, శీతల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ అమోఘమైనది



- క్రియేటివ్ మ్యూజిక్ హైదరాబాద్ ఇన్‌చార్జి విజయ్

నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యార్థుల్లో అమోఘమైనటువంటి ప్రతిభ దాగి ఉందని దానిని వెలికి తీయడమే క్రియేటివ్ మ్యూజిక్ ఒక లక్ష్యం అని హైదరాబాద్ ఇన్‌చార్జి విజయ్ అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో క్రియేటివ్ మ్యూజిక్ హైదరాబాద్ సంస్థ దాదాపు 300 మంది విద్యార్థులతో ప్రత్యేక మ్యూజిక్ ప్రతిభా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిటీ ఇన్‌చార్జి విజయ్, మేనేజర్ పాల్ ప్రదీప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఈ సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం దాదాపు 300 మంది విద్యార్థులకు ఉచితంగా మ్యూజిక్‌లో శిక్షణ అందిస్తున్నామన్నారు. శిక్షణ పొందిన విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి వారిలోని ప్రతిభను సమాజానికి తెలియజేసే విధంగా కృషి చేస్తున్నామని విద్యార్థులు ఉన్నతమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ టీచర్లు సల్మాన్ సునీల్ వైష్ణవి సుప్రియ తదితరులు హాజరయ్యారు.

పెన్షన్‌పై సీలింగ్ ఎత్తివేసి నెలకు రూ.9వేలు చెల్లించాలి

- ఈపీఎస్ పెన్షనర్ల రాష్ట్ర సదస్సులో వక్తలు



నవతెలంగాణ-ముషీరాబాద్

పెన్షన్ పై సీలింగ్ ఎత్తివేయాలని కరువుభత్యంతో కూడిన కనీస పెన్షన్ ప్రతి నెలకు రూ.9వేలు చెల్లించాలని ఈపిఎస్ పెన్షనర్ల రాష్ట్ర సదస్సులో వక్తలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈపిఎస్ పెన్షనర్ల రాష్ట్ర సదస్సు రాష్ట్ర అధ్యక్షులు పి.నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ఏఐసీసీ ఈపీఎఫ్ జనరల్ సెక్రెటరీ అతుల్ దిగే, జాతీయ కమిటీ అధ్యక్షులు ధర్మజన్ కేంద్ర కార్మిక సంఘాల నాయకులు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్, సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, టీయుసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సూర్యం, ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అతుల్ దిగే మాట్లాడుతూ రానున్న కాలంలో కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ పెన్షనర్ల విషయంలో అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు వివరించి ఈ ప్రభుత్వాన్ని అధికారంలోంచి దింపివేస్తామన్నారు. ఈ పెన్షన్ పథకం ఉద్యోగులు కార్మికులు పొదుపు చేసుకున్న సొమ్మును కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అప్పగిస్తున్న ఫలితంగా మూడు దశాబ్దాలకు పైగా పనిచేసి లక్ష రూపాలయ జీతం పొందిన ప్రభుత్వ, సహకార రంగ సంస్థల ఉద్యోగులు రూ.2 వేల లోపు పెన్షన్ పొందుతున్నారు. సుప్రీంకోర్టు ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరకపోగా ఉన్నటువంటి రాయితీలను కూడ తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయు ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ పెన్షనర్స్ సంఘ చేస్తున్న పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఇస్తామని, ప్రత్యక్ష కార్యాచరణలో కూడా పాల్గొంటామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల సంఘం డిమాండ్లు పరిష్కరించకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జాతీయ కమిటీ అధ్యక్షులు ధర్మజన్ మాట్లాడుతూ పీఎఫ్ కార్యాలయం హయ్యర్ పెన్షన్ మంజూరులో చేస్తున్న జాప్యాన్ని వ్యతిరేకిస్తూ పీఎఫ్ కార్యాలయాలయాలను ముట్టడిస్తామన్నారు.ఏఐటీయుసీ నాయకులు బాలరాజు మాట్లాడుతూ ప్రావిడెంట్ ఫండ్ లో ఉద్యోగులు దాచుకున్న సొమ్మును కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెప్పడాన్ని దుయ్యబట్టారు. టీయుసీఐ నాయకులు కె. సూర్యం మాట్లాడుతూ పెన్షనర్లు నిర్వహిస్తున్న పోరాటం 78 లక్షల మంది పెన్షనర్ల ది మాత్రమే కాదని దేశవ్యాప్తంగా ఆరు కోట్ల మంది పోరాటమనీ, ఈ పోరాటాలకు కార్మిక సంఘాల మద్దతు పూర్తిగా ఉంటుందని, కార్పొరేట్ల కడుపులు నింపడం మానుకోవాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయు ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ పెన్షనర్లే కాదు, ఉద్యోగులు, కార్మికుల సమస్యలకు ప్రధాన మూలం ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు విధానాలలో ఉన్నాయి. ఆ విధానాలను వ్యతిరేకించకుండా సమస్యలు పరిష్కరించుకోలేమని తెలిపారు. పెన్షన్ అనేది ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగి గౌరవప్రదమైన జీవితం గడిపేలా ఉండాలని అప్పటిదాకా ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈసదస్సులో రాష్ట్ర నాయకత్వం ఎం.జనార్ధన్ రెడ్డి, ఎన్ బ్రహ్మచారి, ఎం.నరహరి, కె.వైకుంఠరావు, ఎం.క్రిష్ణారావు, జి. అశోక్, రాధాకృష్ణ, శంకర్ రావు, రామారావు, బీజేఎం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు పాటు పడదాం'

- ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. ముంబై పర్యటనలో భాగంగా రెండవ రోజు ముంబాయి దాదర్ లో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాధి చైత్య భూమిని నల్గొండ జిల్లా గౌరైకాపరుల సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు మల్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ మంగ సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్రె జహంగీర్, కురుమ సంఘం ముంబై ప్రతినిధులతో కలిసి బుధవారం సందర్శించడం జరిగింది. బాబా సాహెబ్ అంబేద్కర్ సమాధి వద్ద పుష్పగుచ్చాలు ఉంచి కొవ్వొత్తులను వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మార్గదర్శకంలో నడుస్తూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం ముంబై గౌరవ అధ్యక్షులు పుప్పాల సత్తయ్య జట్ట కృష్ణ, కుండే చంద్రయ్య, జూకంటి రామ్ చందర్, అధ్యక్షులు గవ్వల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి మోటెసిద్దులు, కోశాధికారి కంచర్ల గణేష్, సలహాదారులు మలగ వెంకటేష్, గాదరి మల్లేష్, పుప్పాల చిన్న సత్తయ్య, నోముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులను మార్కుల కొలమానంతో చూడటం సరైంది కాదు'

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల ను మార్కుల కొలమానంతో మాత్రమే చూడటం విద్యా వ్యవస్థలో చెడు సంప్రదాయం ఉందని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ ఎం.కోదండ రామ్ అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు వారికి ఆసక్తి ఉన్న ఇతర అంశాలపై ప్రోత్సహించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు కృషి చేయాలని ఆయన సూచించారు. బుధవారం హైదరాబాద్ నల్లకుంట కేర్ మోడల్ హైస్కూల్ 32వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కోదండరామ్ హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నడుపుతున్న కేంద్రీయ విద్యాల యాల తరహాలో హైదరాబాద్ నగరంలో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను నడపాలని సూచించారు. ఈ విషయాన్ని సీఎం ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన చెప్పారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఆవుల పద్మ మాట్లాడుతూ తమ సంస్థ గత 32 ఏండ్లుగా చదువు ఒక్కటే కాకుండా వాల్యూ ఎడ్యుకేషన్‌పై దృష్టి పెట్టమన్నారు. ఈ వార్షికోత్సవంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వింగ్ కమెండర్ ఎ.బి.భూ షణ్, నల్లకుంట కార్పొరేటర్ అమృత, ప్రెసిడెంట్ డాక్టర్ ఆవుల రాంచందర్, టీచర్లు నిర్మల, వెన్నెల, శిరీష, విజయలక్ష్మి, మన్సీ జైన్, కీర్తి, రజిని, నిర్మల, లత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు పరిరక్షణ సమితి ప్రజలను చైతన్యం చేస్తుంది

- సమాచార హక్కు పరిరక్షణ సమితి క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

సమాచార హక్కు పరిరక్షణ సమితి ప్రజలను చైతన్యం చేస్తుందని కమిటీ జాతీయ చైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు తెలిపారు. ఈ మేరకు బుధవారం సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ 2025 సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర రహదారులు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలకు సముచిత ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి చేస్తుందన్నారు. కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేస్తున్న సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటని అభినందించారు. డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ మాట్లాడుతూ 2009లో ప్రారంభమైన సమాచార హక్కు పరిరక్షణ సమితి సమాచార హక్కు చట్టంపై, సామాజిక అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి సెక్రటరీ జనరల్, విశ్రాంత ఐఏఎస్ అధికారి డా.పి.ధర్మరాజు, హైకోర్టు న్యాయవాది లుక్మాన్ అలి, మెట్టు మధు, కలవాల హరికృష్ణ, గండెల నాగార్జున, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ కార్యవర్గానికి ఎమ్మెల్యే అభినందనలు

- పార్కు అభివృద్ధికి కృషిచేస్తా : ఎమ్మెల్యే ముఠాగోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ నూతన కార్యవర్గానికి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అభినందనలు తెలిపి సన్మానించారు. బుధవారం తన కార్యాలయంలో క్లబ్ అధ్యక్షులు పి.వి నిరంజన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్ మనోహర్‌రెడ్డి, కోశాధికారి ఎం. దశరత్, ఉపాధ్యక్షులు బి. కళ్యాణ్ నాయక్ లను ఎమ్మెల్యే ముఠా గోపాల్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్కు అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా నా దృష్టికి తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు వెంకటకృష్ణారావు, మాజీ అధ్యక్షులు ఎస్ రమేష్ , రఫీ అహ్మద్, ముచ్చ కుర్తి ప్రభాకర్, కె. నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

రన్నర్ ఆఫ్‌గా నిలిచి కప్ సాధించిన స్టేట్ సెంట్రల్ లైబ్రరీ టీం..

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

స్టేట్ సెంట్రల్ లైబ్రరీ టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో రన్నర్ ఆఫ్‌గా నిలిచి కప్పు సాధించిన స్టేట్ సెంట్రల్ లైబ్రరీ టీంకు రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ కోదండరాం, అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, టీఎన్జీవోస్ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేనిలు కప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం ముఖ్య గ్రంథ పాలకులు పీజీవి రాణి, సెంట్రల్ లైబ్రరీ టీఎన్జీవోస్ యూనిట్ అధ్యక్షుడు కేసరి హనుమాన్, క్రికెట్ కెప్టెన్ శ్రీకాంత్, వైస్ కెప్టెన్ రాకేష్, మహేందర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



వీహెచ్ కృషి వల్లనే బతుకమ్మ కుంటకు మోక్షం



నవతెలంగాణ-అంబర్‌పేట

వీహెచ్ హనుమంతరావు పోరాటంతోనే బతుకమ్మ కుంట కబ్జాదారుల నుంచి విముక్తి లభించిందని పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మీయాదవ్, మాజీ కార్పొరేటర్ నారాయణ స్వామి, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్ అన్నారు. బుధవారం వీహెచ్ హనుమంతరావు నివాసంలో హైకోర్టు తీర్పుతో బతుకమ్మ కుంటకు కబ్జాదారుల నుంచి విముక్తి లభించడంతో ఈ సందర్భంగా వీహెచ్ హనుమంతు రావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధాత్రిక్ చందులాల్ పటేల్, పోలినేని రామ్ మోహన్ రావు, తోలుపునూరి నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేచర్ లైఫ్‌స్పేస్ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి జూపల్లి



నవతెలంగాణ-ముషీరాబాద్

నేచర్ లైఫ్‌స్పేస్ నూతన సంవత్సర, ఆర్థిక సంవత్సరం 2025-2026 క్యాలెండర్‌ను బుధవారం పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నేచర్ లైఫ్‌స్పేస్ చైర్మెన్, ఫౌండర్ రమేష్ ముడు, కో-ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ మేఘన రమేష్, ప్రెసిడెంట్ వినాయక్ ముడు, నగేష్, రాజశేఖర్, రవీందర్, సుగుణ పాల్గొన్నారు.

'దాడులు ప్రతిదాడులు మంచి పద్ధతి కాదు'



నవతెలంగాణ-అంబర్‌పేట

తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత అన్నారు.ఈ మేరకు బుధవారం ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆరోపణలు చేసినప్పుడు నిరసన తెలిపేందుకు అనేక మార్గాలు ఉన్నాయని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాధ్యత మరచి ఇతర పార్టీ కార్యాలయాల పై దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.కాంగ్రెస్ భవిష్యత్తు తరాలకు ఏం సందేశమిస్తోందో చెప్పాలన్నారు. సమాజంలో దాడులు, ప్రతి దాడులు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీ కార్యాలయంపై దాడి చేసిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలతో బేషరతుగా క్షమాపణ చెప్పించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హౌస్ అరెస్ట్ చేయడం దారుణమని ఇలాంటి పద్ధతి ప్రభుత్వం మార్చుకోవాలని హెచ్చరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
గురువారం | జనవరి 09, 2025 | www.navatelangana.com



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్ భాగ్యనగర్ రైతు సేవ సహకార సంఘం బ్యాంకు చైర్మన్ మర్రి నర్సింహా రెడ్డి.. అయ్యప్ప మాల విరమణ అనంతరం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డిని బుధవారం ఉదయం ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోటగిరి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తాం : కార్పొరేటర్



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని కార్పొరేటర్ బాణోతు సుజాత నాయక్ తెలిపారు. డివిజన్ పరిధిలోని ఆర్.కే.ఆర్ ఎంక్లేవ్, దాతునగర్, నందనవనం కాలనీలో బుధవారం పర్యటించి.. కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల వాసులు కాలనీలో రోడ్లు, తాగునీటి పైప్ లైన్లు వేయాలని కోరారు. స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మమత మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మం కోసం దండోరా దరువుల మోత



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

ఎస్సీ రిజర్వేషన్ ఏబీసీడీ వర్గీకరణ అమలు కోసం మాదిగ జేఏసీ మరో పోరు యుద్ధానికి సిద్ధమవుతుందని, ఊరు, వాడల్లో జాతి ఐక్యత కోసం అడుగులేస్తుందని మాదిగ జేఏసీ రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు బోసుపల్లి ప్రతాప్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్ అన్నారు. బుధవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, గండి చెరువు, సుర్మాయి గూడ, లష్కర్ గూడ తదితరుల గ్రామాల్లో మాదిగ జేఏసీ పర్యటించి.. మండలం కేంద్రంలోని బాబుజగ్జీవన్ రాం, బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందంగా వారు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో ప్రపంచమే లికించబోతున్న మట్టి మనుషుల మహత్తర పోరాటమని గుర్తు చేశారు. ఎబిసిడి వర్గీకరణ లక్ష్యంగా ఫిబ్రవరి 7న లక్ష డప్పులు, వెయ్యి గొంతుల సమర శంకారవం సభ ఉంటుంద న్నారు. మాదిగ హక్కులు ఏబీసీడీ వర్గీకరణ సామాజిక దండోరా ద్వారానే సాధ్యమవుతుం దని, ఎస్సీ ఉపకులాలకు సమన్యాయం జరుగు తుందని చెప్పారు. మంద కృష్ణ మాదిగ పిలుపుతో లక్ష డప్పుల వెయ్యి గొంతుల పొలికేక జయప్ర దం చేయాలన్నారు. సింహం ఎప్పుడూ మేక పిల్లకు న్యాయం చేయదు అన్నది ఎంత వాస్తవమో, మాలలు వర్గీకరణకు అడ్డు తగలడం అంతే వాస్తవమని అడ్డుకోవ డం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు నియోజకవర్గ ఉపాధ్యక్షులు పల్లాటి యాదయ్య, ఎమ్మార్పీఎస్ మంచాల మండల అధ్యక్షులు పల్లాటి సుధాకర్, వంగాల శ్రీకాంత్, స్టాలిన్ మాదిగ, జర్నలిస్ట్ ఫోరం నాయకులు, జే ఏ సీ నాయకులు కొంగర రవి, గుండె యాదగిరి,చెరుకూరి యాదయ్య, గుండె నరసింహ, గుండె రవీందర్, మంగళపల్లి మహేష్, కొడితే మైసయ్య, గుండె స్వామి, దండు రాములు, అండాలు యాదమ్మ భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గంలో ఫిబ్రవరి 7న జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల నినాదంతో బుధవారం మహేశ్వరం నియోజకవర్గం కళాకారుల బృందంతో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి బోర్ర రవి మాదిగ, మస్కూర్ సుధాకర్, డీకే నరసింహన్న, జనార్దన్, చిత్రం గణేషన్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

- అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్

నవతెలంగాణ-సిటీబ్యూరో

పారిశుధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య నిర్వహణ సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో బుధవారం శానిటేషన్ నిర్వహణపై ఏ.ఎం.హెచ్.ఓలు, ఎస్.డబ్ల్యూ.ఎం డిప్యూటీ ఇంజనీర్లు, రాంకీ ఏజెన్సీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని సర్కిళ్లలో శానిటేషన్ పనులు, చెత్త సేకరణ, పారిశుధ్య పనుల ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా నగరాన్ని స్వచ్ఛమైన, ఆకర్షనీయమైన పరిశుభ్ర నగరంగా రూపొందించే లక్ష్యంతో పని చేయాలన్నారు. ప్రజలను శుభ్రత పట్ల చైతన్య పరచాలన్నారు. నగరంలోని అన్ని కాలనీలు, బస్తీలు ప్రధాన రహదారుల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వ్యాపార సముదాయల వద్ద చెత్త పడేయకుండా ప్రతి షాప్ ముందు తప్పనిసరిగా డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేసుకునేలా దుకాణదారు లను ప్రోత్సహించాలన్నారు. అట్టి చెత్త సేకరణ కు స్వచ్ఛ ఆటోలను అనుసంధానం చేయాలని సూచించారు. అదేవిధంగా కమర్షియల్ షాప్స్ ఉన్న ఏరియాలో క్రమం తప్పకుండా ఉదయం వేళలో తనిఖీలు చేయాలని ఏ.ఎం.హెచ్.ఓ లకు సూచించారు. డస్ట్ బిన్ లను ఏర్పాటు చేసుకోకుండా చెత్తను పడేస్తున్న వ్యాపారులను గుర్తించి జరిమానాలను విధించాలని సూచించారు. ప్రతి రోజు జనరేట్ అవుతున్న చెత్తను సమర్థవంతంగా సేకరించేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌పై అవగాహన కల్పించి, వ్యర్థాలను రీసైక్లింగ్ ప్లాంట్‌కు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సి అండ్ డి వేస్ట్ రీసైక్లింగ్ ప్లాంట్‌లను సందర్శించాలని తెలిపారు. నగర శుభ్రత కోసం అధికారులతో పాటు ప్రజలు భాగస్వాములయ్యేలా చైతన్య పరచాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి, సీ.ఎం.హెచ్.ఓ డా.పద్మజ, ఏ.ఎం.హెచ్.ఓలు, ఎస్.డబ్ల్యూ.ఎం అధికారులు, రాంకీ ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యం



నవతెలంగాణ-హయత్ నగర్

ఓ మహిళ అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని మునుగనూరు గ్రామంలో నివాసం ఉంటున్న దోమలపల్లి లావణ్య.. తుర్కయాంజల్ మున్సిపాలిటీలో స్వీపర్‌గా పనిచేస్తున్నది. ఈ క్రమంలో ఆమె కొడుకు శ్రీ చరణ్..నీవు పనిచేస్తున్న డబ్బులు ఏం చేస్తున్నావు, వృధా చేయకు అని అన్నాడు. దీంతో లావణ్య తన కొడుకు శ్రీ చరణ్‌తో గొడవపడి ఈ నెల 7న విధులకు వెళ్తున్నానని చెప్పి వెళ్లింది. కానీ తిరిగి ఇంటికి రాలేదు. అదేరోజు మధ్యాహ్నం 12.00 గంటలకు ఫోన్ చేయగా.. హాస్పిటల్‌కి వెళ్లిన అని చెప్పింది. ఇప్పటి వరకు తిరిగి రాలేదు. తన బంధువుల దగ్గర, తెలిసిన వారి దగ్గర వెతకగా ఎటువంటి ఆచూకీ లభించలేదు. దీంతో హయత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

హయత్‌నగర్ :



ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హయత్‌నగర్ రంగనాయకుల గుట్టకు చెందిన మొర్రబోయిన వెంకటేష్.. గత నెల 29న హైటెక్ సిటీ కంపెనీలో కార్ డ్రైవర్‌గా వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి బయలుదేరివెళ్లాడు. అదే రోజు రాత్రి 9:30కు అతను తన భార్య లావణ్యకు ఫోన్ చేసి తనకి నైట్ షిఫ్ట్ ఉన్నదని, మరుసటి రోజు ఉదయం ఇంటికి వస్తానని చెప్పాడు. కానీ ఇప్పటివరకు తిరిగి రాలేదు. తన భర్త గురించి బంధువుల దగ్గర, తన స్నేహితుల దగ్గర వెతికిన ఎటువంటి ఆచూకీ లభించలేదు. దీంతో అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఆపదలో ఆదుకునే కాంగ్రెస్ నేత జాలె వెంకట్ రెడ్డి





నవతెలంగాణ-దిల్‌సుఖ్‌నగర్

జాలి, మానవత్వం ఉన్న మనిషి కాంగ్రెస్ నేత జాలె వెంకట్ రెడ్డి అంటే అతిశయోక్తికాదు. ఆపదలో అన్న అంటే చాలు అండగా నేను ఉన్నానంటూ అభయం ఇస్తాడని వెంకట్ రెడ్డికి పేరున్నది. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన వెంకట్ రెడ్డి.. అంచెలంచెలుగా ఎదిగి నేడు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీకి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. సీనియర్ రాజకీయ నేతలు నేతి విద్యాసాగర్ రావు, పటేల్ రమేష్ రెడ్డి, మధుయాష్కీ గౌడ్‌లకు విధేయుడు గా ఉంటూ కాంగ్రెస్ పార్టీలో వెంకట్ రెడ్డి క్రియాశీలకంగా కొనసాగుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి కుటుంబం మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉన్నది. నల్గొండ జిల్లా నుంచి వచ్చిన వెంకట్ రెడ్డి హైదరాబాద్‌లో వ్యాపారవేత్తగా స్థిరపడ్డారు. అయిటిపాముల గ్రామంలో ఆపదలో ఉన్న వారిని ఆర్థికంగా ఆదుకోవడం వెంకట్ రెడ్డి కుటుంబానికి నేపథ్యం ఉన్నది. మన్సురాబాద్ డివిజన్ ప్రెస్ కాలనీలో నివాసం ఉంటున్న వెంకట్ రెడ్డి.. ప్రెస్ కాలనీలో ప్రతి ఏడాది నిర్వహించే గణేష్ ఉత్సవాలకు సుమారు 14 ఏళ్ల పాటు గణేష్ విగ్రహాన్ని స్వచ్ఛందంగా ఇచ్చారు. అదే విధంగా అనాథాశ్రమాలకు ఆర్థిక సహాయం అందజేయడం, వృద్ధులకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేస్తుంటారు. కాంగ్రెస్ పార్టీలోని కార్యకర్తలు లేదా తనకు తెలిసిన స్నేహితులు ఆపదలో ఉన్నారని తెలిస్తే తనకు చేతనైనంత సహాయం చేస్తారు వెంకట్ రెడ్డి. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీకి ప్రధాన కార్యదర్శిగా ఉన్న వెంకట్ రెడ్డి ప్రతి అసెంబ్లీ పార్లమెంటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి క్రమశిక్షణతో పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తుంటారు. కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం తన స్వంత ఖర్చులతో ఎన్నికల్లో ప్రచారాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా జాలె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందరూ అండగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. పేద మధ్యతరగతి మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఉచిత బస్ సౌకర్యాన్ని లక్షలాదిమంది సద్వినియోగం చేసుకుంటున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. గృహిణులకు ఐదు వందల రూపాయలకే సబ్సిడీ గ్యాస్ అందించడం ద్వారా ఆ వర్గాలకు ఆర్థిక భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుందన్నారు. రెండు వందల యూనిట్లు వరకు విద్యుత్ బిల్లులు చెల్లించకుండా కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏకకాలంలో రైతులకు నేరుగా రుణాలను మాఫీ చేసిన చరిత్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పది లక్షల రూపాయలు వరకు కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఉచిత వైద్య సేవలను కూడా వెంకట్ రెడ్డి గుర్తు చేశారు. హైదరాబాద్ కేంద్రంగా స్మార్ట్ సిటీ, ఫోర్త్ సిటీ, స్టేడియం, మెట్రో రైలు సేవలు విస్తరణ వంటి అంశాలను వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా ఉదహరించారు.

'రోడ్డు భద్రతా మహోత్సవాలు'





నవతెలంగాణ-చంపాపేట్

రోడ్డు ప్రమాదాల నివారణ అందరీ బాధ్యత అని హైదరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ విశ్వప్రసాద్ ఐపీఎస్ అన్నారు. బుధవారం యాకుత్‌పురా, మలక్‌పేట్ నియోజకవర్గం సంతోష్ నగర్ ఐఎస్ సదన్ డివిజన్ మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాల, ధ్రువ డిగ్రీ కళాశాల, వేద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం రోడ్డు భద్రత, ప్రమాదాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే రోడ్డు నియమ నిబంధనలపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేని ప్రయాణం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, రోడ్డు భద్రత స్టాప్ లైన్, మైనర్ డ్రైవింగ్, సైబర్ క్రైమ్ డ్రగ్స్ వాటి వలన కలిగే ప్రమాదాలు, నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ ఆర్. వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సౌత్ ఈస్ట్ జోన్ ఏసీపీ చంద్రకుమార్, ట్రాఫిక్ సౌత్ జోన్ లక్ష్మణ్, సంతోష్ నగర్ ఏసీపీ మహమ్మద్ గౌస్, సంతోష్ నగర్ ట్రాఫిక్ సీఐ ఈ. నరసింహా నాయక్, చంద్రయన్న గుట్ట ట్రాఫిక్ సీఐ శ్రీను నాయక్, మలక్‌పేట్ ట్రాఫిక్ సీఐ అశోక్ కుమార్, ఐఎస్ సదన్ సీఐ నాగరాజు, సైదాబాద్ సీఐ రాఘవేందర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ-నాగోల్

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గత వారం రోజులుగా జరుగుతున్న రోడ్డు భద్రత మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా నాగోల్ ఆర్టీవో కార్యాలయం వారి ఆధ్వర్యంలో బుధవారం చంపాపేట్‌లోని హైద రాబాద్ సైనిక్ స్కూల్‌లోని విద్యార్థులకు రోడ్డు భద్రతలు, రోడ్డు ప్రమాదాలపై తగిన జాగ్రత్తలపై అవగాహన సదస్సును నిర్వహించినట్లు నాగోల్ ఇంచార్జి ఆర్టీవో కే. అమరనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీవో అమర్నాథ్ మాట్లాడుతూ మైనర్ దశలో ఉన్న విద్యార్థులు వాహనాలు నడపవద్దని, అది ప్రమాదకరమని సూచించారు. విద్యార్థి దశలోనే రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం రోడ్డు భద్రత, జాగ్రత్తలపై విద్యార్థులకు పవర్ ప్రాజెక్టు ప్రజెంటేషన్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు శ్రీధర్, శీతల్ చౌహన్, అనిత, విష్ణు దీపక్ రెడ్డి, కమలకాంత్ ,జ్ఞానేశ్వరులతో పాటు ఏఎంవిఐలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల బృందం, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గుర్తు తెలియని వృద్ధుడు మృతి



నవతెలంగాణ -నాగోల్

ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతూ గుర్తు తెలియని ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ పరిధిలో బిక్షాటన చేసుకుంటూ జీవనం గడుపుకునే ఐలయ్య(65).. డిసెంబర్ 26న అపస్మారక స్థితిలో ఉన్నాడని నాగోల్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు వచ్చింది. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వృద్ధుడిని పరిశీలించి 108కు ఫోన్ చేశారు. అతని కుడికాలు విరిగిందని ప్రాథమికంగా 108 సిబ్బంది నిర్ధారించారు. తర్వాత 108లో మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతున్న వృద్ధుడు బుధవారం మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించి నాగోల్ పోలీసులకు తెలియజేశారు. అతడు కొన్ని రోజుల కిందట నాగోల్ వీధుల్లో బిక్షాటన చేసేవాడని, పేరు ఐలయ్య అని మాత్రమే తెలుసు అని, అతని పూర్తి వివరాలు తెలియదని పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ పేర్కొన్నారు.

నియోపోలిస్ ప్రాజెక్ట్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ హైదరాబాద్‌లోని కోకాపేట్‌లో బ్రిగేడ్ గేట్‌వే, నియోపోలిస్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. సుమారు 10 ఎకరాల్లో విస్తరించిన ఈ మిక్స్‌డ్-యూస్ డెవలప్‌మెంట్‌లో వరల్డ్ ట్రేడ్ సెంటర్, బ్రిగేడ్ రెసిడెన్సెస్, 300 కీస్ ఇంటర్ కాంటినెంటల్ హోటల్, ఓరియన్ లైఫ్‌స్టైల్ మాల్ ఉన్నాయి. హైదరాబాద్ నియోపోలిస్‌లో బ్రిగేడ్ గ్రూప్ ద్వారా అత్యంత సమగ్రమైన లైఫ్‌స్టైల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ బ్రిగేడ్ గేట్ వే. బ్రిగేడ్ రెసిడెన్సెస్ హైదరాబాద్‌లోని అత్యంత ఎత్తైన భవనాల్లో ఒకటిగా ఉండబోతుంది. ఇది భారీ స్పందనను పొందుతోంది. వరల్డ్ ట్రేడ్ సెంటర్, ఇంటర్ కాంటినెంటల్ హోటల్, బ్రిగేడ్ ఓరియన్ మాల్ హైదరాబాద్‌లో తమ ఆవిష్కరణను చేస్తున్నాయి. ఇది 58 అంతస్తులతో సుమారు 600 ప్రీమియం రెసిడెన్స్‌లను కలిగి ఉంటుంది.

భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు



నవతెలంగాణ-హయత్‌నగర్

భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు విధించింది రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్ట్.. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో అల్వాల నర్సింహ, మంగమ్మ అలియాస్ లక్ష్మమ్మ దంపతులకు ఇద్దరు సంతానం. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మణిక్యమ్మ గూడెంలో నివాసం వుండేవారు. తాగుడుకు అలవాటు పడి భార్యను తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసి హత్య చేసింది. ఫిర్యాదు స్వీకరించి కేస్ నమోదు చేసుకుని పూర్తి ఆధారులతో నిందితుడు అయిన నర్సింహకు బుధవారం రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ జీవిత ఖైదుతో పాటు 5వేల రూపాయల జరిమానా విధించినట్లు మహేశ్వరం ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు వెల్లడించారు.

'మామిడిపల్లి' సమస్యలు పరిష్కరించండి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజక వర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ పరిధిలోని మామిడిపల్లిలో నివసిస్తున్న ప్రజల సమస్యలను పరిష్కరించాలని పలువురు కేఎల్ఆర్‌ను కోరారు. ఈ మేరకు బుధవారం ఆ ప్రాంత నిరు పేదలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాల్ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వితంతు పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ సమస్యలపై కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించినట్టు పేర్కొన్నారు. ఆ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి..పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు లాల్ విజయ్ గౌడ్, మంకాల భాస్కర్, కళ్లెం నరేష్ గౌడ్, కుమ్మరి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

లారీ, ద్విచక్ర వాహనం ఢీ కొని తల్లి కూతురు మృతి





నవతెలంగాణ-బడంగ్‌పేట్

లారీ, ద్విచక్ర వాహనం ఢీ కొన్న ఘటనలో తల్లి కూతురు మృతి చెందిన ఘటన పహడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బుధవారం ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మరాసుపల్లి గ్రామం, ఎల్లికల్ మండలం, నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన చిత్తారి గోపాల్, చిత్తారి లక్ష్మమ్మ(32)లు భార్య భర్తలు. వీరి కూతురు చిత్తారి విజయలక్ష్మి(14)..ఈమెకు రక్త కణాలు తక్కువగా ఉండటంతో హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి ద్విచక్ర వాహనంపై ఓఆర్ఆర్ తుక్కుగూడ సమీపంలో నుంచి వెళ్తున్నారు. ఈ క్రమంలో అతివేగంగా వస్తున్న ఓ లారీ శంషాబాద్ విమానాశ్రయం సమీపంలో మలుపుతూ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొంది. ఈ ప్రమాదంతో తల్లి కూతురు తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. గోపాల్ కుడి చేతికి బలమైన గాయాలు అయ్యాయి. వెంటనే గోపాల్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. తల్లి, కూతురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

నిధులు మంజూరు చేయాలని వినతి



నవతెలంగాణ-నాగోల్

నాగోలు డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనులకు తగిన నిధులను మంజూరు చేయాలని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేంద్ర నాథ్ కోరారు. ఈ మేరకు బుధవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో వీధి దీపాలు, రోడ్లు, పార్కు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్‌ను కోరారు. వినతి అందజేసిన వారిలో రాక్‌టౌన్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వినోద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-దుండిగల్

నేడు టీజీ ఎయిమ్స్ లైన్ నిర్వహణ పనుల కారణంగా ఆర్‌జికే 2 ఫీడర్‌లో మధ్యాహ్నం 1.30గం నుంచి సాయంత్రం 4:30గం॥ వరకు ఆర్‌జికే బ్లాక్స్, తులసాయి కన్స్ట్రక్షన్స్, గ్రీన్ హిల్స్ కాలనీ మొదలైన ప్రాంతాలలో నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని..ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని డిపిపల్లి విద్యుత్ శాఖ ఏ.ఈ.సురేందర్ రెడ్డి తెలిపారు.

జగద్గిరిగుట్ట: ప్రాగా 11/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి అస్బెస్టాస్ కాలనీ ఫీడర్ల మరమ్మతుల, చెట్లకొమ్మల నరికివేత,ఏబి.స్విచ్ ల,ఇతరత్రా మరమ్మత్తుల కారణంగా గురువారం ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1 వరకు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని దీంతోపాటు, గిరినగర్ విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ.సిహెచ్.రాములు బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.ఆయా ప్రాంతాల్లో నివసించే వినియోగదారులు సహకరించాలని కోరారు.



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుగా గంగుల అంజలి యాదవ్‌ను నియమించిన నేపథ్యంలో.. బుధవారం బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా హనుమంత రెడ్డి ఆమెను శాలువాతో సత్కరించారు.
నవతెలంగాణ-దుండిగల్

మున్సిపల్ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలి



- కనీస వేతనం రూ.26,000 నిర్ణయించి అమలు చేయాలి
- సీఐటీయూ జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి మండల్ ఆఫీస్ వద్ద తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో.. అర్హులైన కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్, యూనియన్ నాయకులు నరసింహ ఎన్.ఎల్లమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చరన్నారు. అనంతర కాలంలో మున్సిపల్ కార్మికులను ప్రభు త్వ ఉద్యోగులుగా పరిగణిస్తూ.. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించకుండా కార్మికులకు అన్యాయం చేసిందని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చిందన్నారు. హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26,000 నిర్ణయించి అమలు చేయాలని పలు దఫాలుగా విన్నవిస్తూ నిరసనలు తెలియజేస్తున్న.. ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో.. రాష్ట్రవ్యాప్తంగా సమ్మె పోరాటం చేయటానికి కూడా కార్మికులు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. కార్మికులకు పారిశుధ్యనికి అవసరమైన పనిముట్లు సకాలంలో అందించటం లేదని, వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై మున్సిపల్ అధికారుల వేధింపులు అరికట్టాలని కోరారు. కార్మికులకు వారాంతపు సెలవులు ఎన్ని సార్లు విన్నవిం చిన అమలు కావటం లేదన్నారు. మున్సిపల్ కార్మికులకు పని ప్రాధాన్యతను బట్టి నిర్ణయించిన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంతోకాలంగా డ్రైవర్లుగా పనిచేస్తున్న కార్మికులకు వేతనం రూ.19500 అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూని యన్ నాయకులు టి.శ్రీను లక్ష్మీ వెంకటి, కే.లక్ష్మి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా



- పీఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పీఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్, హెచ్ఎంటీ హిల్స్, సమత నగర్ కాలనీలలో రూ.61.50 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం రూ.61.50 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానన్నారు. హైదర్ నగర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరంగా ఉందన్నారు. సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషిచేస్తానన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు ఆన్నారు.

దశలవారీగా మౌలిక వసతులకు కృషి



- కార్పొరేటర్ మొహమ్మద్ రషీదా రఫీ

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

చింతల్ డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో నెలకొని ఉన్న సమస్యలను దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ మొహమ్మద్ రషీదా రఫీ అన్నారు.ఈ మేరకు బుధవారం డివిజన్ పరిధి రోడమేస్త్రి నగర్-బిలో వివిధ విభాగాలకు చెందిన అధికారులతో పాటు, స్థానిక బస్తీ వాసులతో కలిసి పాద యాత్ర చేస్తూ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజల సహాయ సహకారాలతో ఒక్కొక్కటిగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. డివిజన్‌లోని కొన్ని ప్రాంతాల్లో రోడ్లు, మంచినీటి సరఫరా, డ్రయినేజీ వ్యవస్థలను మెరుగు పరిచే దిశగా తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్ డిఈ. .శిరీష, ఏఈ.నాగరాజు, జలమండలి మేనేజర్ ఝాన్సీ, ఏంట మలజీ ఏఈ.అరుణ్ కుమార్, ఈఎఫ్ఏ.అశోక్, సాయి, ఎస్ఎఫ్ఏ.గోపాల్, జీవన్,కాలనీ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యం పెంపొందించాలి



- విశ్రాంత ఐఏఎస్ జనార్దన్ రెడ్డి
- ట్రస్మా సమావేశంలో విద్యార్థులకు పలు సూచనలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట/మేడ్చల్

విద్యార్థులు నాణ్యమైన విద్యతోపాటు,వృత్తి నైపుణ్యతను పెంపొందించే విధంగా విద్యా విధానం కొనసాగాల్సిన అవసరం ఉందని విశ్రాంత ఐఏఎస్ అధికారి, పూర్వ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మెన్ జనార్దన్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం మేడ్చల్ సమీపంలోని గుండ్ల పోచంపల్లిలో జరిగిన ట్రస్మ మొదటి కౌన్సిల్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మ) అధ్యక్షులు ఎస్.ఎన్.రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న 30 సంవత్సరాలలో మన దేశాన్ని ప్రపంచ దేశాలలో మొట్టమొదటి స్థానం ఉండేటట్లుగా తీర్చిదిద్దడానికి పాఠశాల స్థాయిలోనే బీజం పడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ దేశాల్లో ఎక్కడలేని విధంగా మన దేశంలో యువత 60 శాతం కంటే ఎక్కువగా ఉందని ఇది హర్షించదగ్గ విషయం అన్నారు. ఇంగ్లీష్ విద్య నేర్చుకోవడం అవసరమే అయినప్పటికీ మాతృభాషను మర్చిపోవడం భావ్యం కాదని సూచించారు. మన మాతృభాషతో పాటు జర్మనీ, జపనీస్, ఇతర ఫారిన్ లాంగ్వేజెస్ నేర్చుకోవాల్సిన అవసరం భవిష్యత్తులో ఎంతైనా ఉందన్నారు. మరో అతిథి లీడ్ ఇండియా 2020 ఆచార్య ఎన్.బి.సుదర్శన్ మాట్లాడుతూ దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాం కలలు కన్నట్టుగా ప్రతి విద్యార్థిని శాస్త్రవేత్తలుగా తయారు చేయాలన్నారు. తధానుగుణంగా పాఠశాలను తీర్చి దిద్దుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం జిల్లా ఎగ్జిక్యూటివ్ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కే.అనిల్ కుమార్, కోశాధికారి కె.శ్రీకాంత్ రెడ్డి, అసోసియేషన్ ఫౌండర్ కందాల పాపిరెడ్డి, అధికార ప్రతినిధి లయన్ సి.రామచందర్, వివిధ జిల్లాల ప్రతినిధులు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కే.రామేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మీడియా సెల్ కన్వీనర్, మేడ్చల్ జిల్లా ట్రెజరర్ వేములకొండ సోమశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వాడీ వేడిగా 'దిశ' సమావేశం

- కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమీక్ష
- మీటింగ్‌కు హాజరు కాని జీహెచ్ఎంసీ అధికారులు
- అభ్యంతరం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి
- జిల్లా అభివృద్ధికి కృషి : 'దిశ' చైర్మెన్ ఈటల రాజేందర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 'దిశ' సమావేశం వాడీవేడిగా జరిగింది. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చైర్మెన్ హెూదాలో నిర్వహించిన ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ అధికారులు హాజరుకాకపోవడం పట్ల మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ అసంతృప్తి చెందారు. తర్వాతి మీటింగ్‌కు తప్పనిసరిగా జీహెచ్ఎంసీ అధికారులు హాజరయ్యేలా చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను కోరారు. జీహెచ్ఎంసీకి, జిల్లాకు మధ్య సమన్వయం కొరవడిందనీ, మల్కాజిగిరి నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించడంలో జీహెచ్ఎంసీ అధికారులు జాప్యం వహిస్తున్నారని మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలు, మల్కాజిగిరి జిల్లా హాస్పిటల్, అంగన్‌వాడీ సెంటర్లలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్‌రెడ్డి, కేపీ వివేకానంద్, బండారి లక్ష్మారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. నాగారంలోని పీహెచ్‌సీలో వైద్యులు లేరని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ప్రశ్నించారు. జిల్లాలో మూడున్నర డివిజన్లు ఉన్నాయనీ, అయినా తమ నియోజకవర్గాన్ని గుర్తించడం లేదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్కూల్స్, హాస్పిటల్స్‌లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రయివేటు స్కూళ్లపై పర్యవేక్షణ కొరవడిందనీ, చాలా స్కూళ్లలో పుస్తకాలు, యూనిఫాంలు అధిక ధరకు విక్రయిస్తుంటే జిల్లా విద్యాశాఖ అధికారులు నియంత్రించలేకపోతున్నారని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లు, హాస్పిటల్స్‌ను బాగు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

జిల్లాను అభివృద్ధి దిశగా నడిపిస్తా : ఎంపీ ఈటల రాజేందర్..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అమలు పరుస్తూ బలహీన వర్గాల ప్రజలకు చేయూతనందించడంతో పాటు, జిల్లాను అభివృద్ధి దిశగా నడిపించడమే కాకుండా సమస్యలను చర్చించడానికి కాకుండా పరిష్కరించడానికి సమావేశమవ్వాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ దిశ కమిటీ చైర్మెన్ ఈటల రాజేందర్ తెలిపారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా దిశ సమావేశానికి ఎంపీ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మెంబరు సెక్రెటరీ, జిల్లా కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మెన్ ఈటల రాజేందర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖల ద్వారా కేంద్ర, రాష్ట్ర పథకాల అమలును, పురోగతిని సమీక్షించామని తెలిపారు. జిల్లాలో సంక్షేమ శాఖల వారీగా నిర్వహిస్తున్న పథకాల ద్వారా ఎంత మందికి లబ్ది చేకూరుతుందో, అవసరమైన సలహాలను, సూచనలకు అధికారులకు తెలపారు. అధికారులు చేసే పనుల ద్వారా వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించాలన్నారు. ఎక్కువగా పరిష్కారం కాని సమస్యలపై దృష్టి కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అనే వ్యత్యాసం చూపకుండా ప్రజలకు సత్ఫలితాలు చేకూరేలా చూడాలన్నారు. తదుపరి జరిగే దశ సమావేశంలో జీహెచ్ఎంసీ అధికారులను కూడా భాగస్వామ్యులను చేయాలని సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా జిల్లాలో గ్రామణ పేదలకు 18,014 జాబ్ కార్డులు అందించి 19,378 మందికి రూ.144.62 లక్షల వేతనాలు అందించామని డీఆర్డీఓ పీడీ సాంబశివరావు వివరించారు. వన మహోత్సవంలో జిల్లా వందశాతం లక్ష్యం సాధించినట్లు తెలిపారు. దీన్ దయాల్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ కింద జిల్లాలో 50 మందికి ఎస్‌హెచ్‌జీ గ్రూపుల వారికి బ్యాంకు రుణాల ద్వారా రెడీ టూ ఈట్ భాగంలో పచ్చళ్లు, స్నాక్స్ ప్రాసెస్ మిషినరీ యూనిట్లను రూ.3.69 కోట్లతో అందజేశామన్నారు. జాతీయ సామాజిక సహాయ పథకం కింద వద్ధాప్య, వితంతు, వికలాంగుల వంట 11 కేటగిరీలకు గాను కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి నెలా 14.630 మందికి రూ.40,35, 550 ఫించన్లు అందిస్తున్నట్టు చెప్పారు. జిల్లాలో దుండిగల్, కండ్లకోయ, రాయలాపూర్, తుర్కపల్లిలో సంసద్ ఆదర్స్ గ్రామ్ యోజన కింద అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ పథకం కింద జిల్లాలోని 61 గ్రామాల్లో మరుగు దొడ్ల వినియోగంపై ప్రజల్లో అవగాహన, సెప్టిక్ ట్యాంక్‌ల నిర్వహణ, ప్లాస్టిక్ బహిష్కరణ వంటి అంశాలపై అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. జాతీయ పట్టణ జీవనోపాధ మిషన్ కింద మెప్మా ద్వారా పట్టణ పేదల పేదరికం తగ్గించేందుకు వీధి వ్యాపారాల పథకంలో 3,305 మందికి ఉపాధి కల్పిస్తున్నట్టు తెలిపారు. సమగ్ర శిక్షా అభియాన్ పథకం కింద జిల్లాలో 505 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 85,998 మంది విద్యార్థులు చదువుతున్నారనీ, వీరికి మధ్యాహ్న భోజనం, యూనిఫాం అందిస్తున్నట్టు తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం కింద జల్లాలో సూక్ష్మ పరిశ్రమలు సేవా, ఉత్పత్తి రంగంలో 86 యూనిట్లు పూర్తి చేశామనీ, 475.14 లక్షల రుణాలు సబ్సిడీతో అందించామని జిల్లా పరిశ్రమశాఖ అధికారి ప్రశాంత్ తెలిపారు. జిల్లాలోని వివిధ శాఖల పథకాల పురోగతి వివరాలు తెలిపిన అనంతరం చైర్మెన్ వారి వారి శాఖలకు సంబంధించిన సలహాలు సూచనలు అందజేస్తూ ఎలాంటి సమస్యలున్నా కలెక్టర్ ద్వారా తన దృష్టికి తీసుకురావాలనీ, అవసరమైన నిధులకు, పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా అధకారులకు సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రతి పేదవారికీ లబ్ది చేకూర్చేందుకు జిల్లా యంత్రాంగం అన్ని వేళలా కృషి చేయాలనీ, అందుకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని చైర్మెన్ ఈటల రాజేందర్ తెలిపారు. ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాల సమస్యలను చైర్మెన్, కలెక్టర్ దృష్టికి తీసుకొస్తూ తగిన సలహాలను సూచనలను వివరించారు. ప్రజా ప్రతినిధుల సలహాలను, సూచనలను తప్పక పరిగణిస్తూ, సమస్యలను పరిష్కరిస్తామని జిల్లాను అభివద్ధి దిశలో ముందుకు తీసుకెళ్తామని జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరికి కేంద్రం నిధులు సరిగా అందడం లేదు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి..

జిల్లాలో అత్యంత ప్రాధానత్య గల మల్కాజిగిరి నియోజకవర్గానికి కేంద్ర ప్రభుత్వ నిధులు కేటాయింపులు, పథకాల్లో అర్హత ఉన్నా సంఖ్యాపరంగా వెనుక బాటులో ఉందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. జిల్లా అభివృద్ధి సమన్వయ అండ్ పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో గల డిగ్రీ కళాశాల - అదనపు భవనల నిర్మాణం కోసం ఆర్‌యూఎస్‌ఏ నిధులు కావాలంటే సొంత స్థలం ఉండాలి అని తెలపడంతో, గతంలో తాము ఇచ్చిన అభ్యర్థనలు ఆధారంగా ఉత్తర్వులు ఇది వరకే జారీ చేశామనీ, త్వరలో రెండెకరాల ప్రభుత్వ భూమి మంజూరు కానుందని కలెక్టర్‌కు తెలిపినందుకు గాను ధన్యవాదాలు తెలిపారు

మౌలాలి పారిశ్రామికవాడ అభివద్ధి కోసం సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలనీ, నియోజకవర్గ సమస్యలనే కాకుండా జిల్లా పరిదిలో ఉన్న ప్రధాన అంశాలు వ్యవసాయం, మహిళల సంక్షేమం, ఐసీడీఎస్, ఎంఎస్ఎంఈ, స్వచ్ఛ భారత్, పెన్షన్లు, తాగునీటి సదుపాయాల ఏర్పాటు, ఇండ్ల నిర్మాణం, అమృత్ 2.0 కింద పట్టణాభివద్ధి చర్యలు, పీఎంఏవై, ఆర్‌యూబీ, ఆర్‌ఓబీల నిర్మాణ పనులు, ఇతర అంశాలను ఈ సమావేశంలో చర్చించారు.




డ్రైవర్ రాముకు వేతనం ఇప్పించిన రవిసింగ్..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఇండస్ట్రీ ఏరియాలో "మోనో తరిలం కంపెనీ"లో రాము అనే వ్యక్తి డ్రైవర్‌గా గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది. కొన్ని అనివార్య కారణాల వల్ల అతను డ్యూటీ మానేయడం జరిగింది. "మోనో తరిలం కంపెనీ" యజమాన్యం అతనికి రావలసిన సెప్టెంబర్ - అక్టోబర్ నెలల వేతనం రూ. 60 వేలు ఇవ్వకుండా దుర్భాషలాడి, బెదిరించి పంపించడంతో.. ఏం చేయాలో అర్థం కాక తనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తోటి మిత్రుల ద్వారా తెలుసుకున్నారు. బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కలిసి తనకు జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు. వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన కంపెనీ దగ్గరికి వెళ్లి ఓనర్ హరిలాల్‌తో మాట్లాడి... రాముకు రావలసిన రెండు నెలల వేతనం రూ.60, వేల ఇప్పించడం జరిగింది. తనకు న్యాయం చేసిన రవిసింగ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

అబాకస్, వేదిక్ మ్యాథ్స్ కాంపిటీషన్ 2024- 2025



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

డైరీ ఫారం రోడ్డు, ఇందిరమ్మ కాలనీలో గల "హైటెక్ మోడల్ స్కూల్"లో విశ్వనాథ్ ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో.. హైదరాబాద్ జోనల్ లెవెల్ అబాకస్, వేదిక్ మ్యాథ్స్ కాంపిటీషన్ -2024- 25 నిర్వహించారు. ఈ కాంపిటీషన్‌లో హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి దాదాపు 70 పాఠశాలల నుంచి 500 మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. మూడు కేటగిరిలో జరిగిన ఈ పోటీలో నేతాజీ హై స్కూల్‌కు చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనపరిచినారు. రెండవ తరగతి విద్యార్థి ఆయన సుమిత్ కుమార్‌కు స్టార్ జూనియర్ లెవెల్ -3 లో మొదటి స్థానం సాధించగా, 3 వ తరగతి చెందిన చార్విక్ 3 వ స్థానం సాధించి.. ఫిబ్రవరిలో జరిగే రాష్ట్ర స్థాయి పరీక్షకు అర్హత సాధించారు. సికింద్రాబాద్, హైదరాబాద్ జోనల్ ఇన్‌చార్జిలు రాజ్ కుమార్, రాకేష్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ చింతల మహేష్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ నందిని పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.

పార్కులు, చెరువులు తదితర ప్రాంతాల్లో ఫాగింగ్ చేయాలి

- నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత
- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వాటికి తక్షణ పరిష్కారాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. క్షేత్ర పరిధి సందర్శనలో భాగంగా బుధవారం జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కూకట్‌పల్లి జోన్‌లోని బాలా నగర్, అల్లాపూర్ వార్డులలో పలు ప్రాంతాలను సందర్శించి, ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను పరిశీలించి, సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటూ, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టామని, నగర మౌలిక సదుపాయాల అభివద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మేయర్ తెలిపారు. బాలానగర్ డివిజన్‌లోని వినాయక నగర్, రాజీవ్ గాంధీ నగర్ లలో పర్యటించి నాలాలు, జీహెచ్ఎంసీ పార్కును సందర్శించారు. వినాయక నగర్ నాలాలో డి-సిల్టింగ్ క్రమం తప్పకుండా చేయాలని సూచించారు. ప్రమాదాలను నివారించేందుకు భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. లోతట్టు ప్రాంత ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పార్కులు, చెరువులు తదితర ప్రాంతాల్లో ఫాగింగ్ చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణ సజావుగా జరగాలని, ఇంటింటికి వెళ్లి యాంటీ లార్వా ఆపరేషన్లు చేయాలని ఎంటమాలజీ అధికారులకు ఆదేశించారు. జీహెచ్ఎంసీ పార్క్ ఓపెన్ గ్రౌండ్‌లో మొక్కలు నాటడానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రాజీవ్ గాంధీ నగర్‌లో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని, పాత బ్రిడ్జిని వైయిండనింగ్ చేయాలని, కొన్ని చోట్ల వీధి లైట్లు వెలగడం లేదని కొత్తవి ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు మేయర్ దృష్టికి తిసుకురాగా, వైయిండనింగ్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అల్లాపూర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సప్దార్ నగర్ ఇ-బ్లాక్ సీవరేజ్ లైన్, రోడ్డు పనులు, రాజీవ్ గాంధీ నగర్ సి-బ్లాక్‌లో సీవరేజ్ పనులు, రోడ్డు మరమ్మత్తులు, ప్రహరీ గోడ, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. కూబా మజీద్ వద్ద స్టామ్ వాటర్ డ్రెయిన్ నిర్మించాలని కార్పొరేటర్ సబియా బేగం మేయర్‌ను కోంగా, స్టామ్ వాటర్ కాలువ నిర్మాణ పనులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు మేయర్ సూచించారు. స్ట్రీట్ లైట్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎలక్ట్రికల్ విభాగం అధికారులకు సూచించారు. ఆయా డివిజన్‌లలో అవసరమైన చిన్న చిన్న పనులను వెంటనే చేయాలని మేయర్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహన్, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, అల్లాపూర్ కార్పొరేటర్ సబియా బేగం, అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, రఘు ప్రసాద్, ఎస్.ఇ కోటేశ్వర రావు, డిప్యూటీ కమిషనర్లు, ఏ.ఎం.హెచ్.ఓలు, విద్యుత్, తదితర అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

చైనా మంజా అమ్మితే కఠిన చర్యలు

- సూరారం ఎస్ హెచ్ఓ ఎస్.భరత్ కుమార్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన చైనా మంజా అమ్మితే కఠిన చర్యలు తీసుకుం టామని సూరారం ఎస్ హెచ్ ఓ ఎస్.భరత్ కుమార్ బుధవారం హెచ్చరించారు. సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చైనా మంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహి స్తున్నట్టు తెలిపారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొం చి ఉందన్నారు. దాంతో తలెత్తే అనర్థాల పై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలతో పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని కలుగుతుందని, జాతీ య హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో చైనా మంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని పేర్కొన్నారు. దానిని అమ్మినా, అక్రమ రవాణా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. సంక్రాంతి పండగ సందర్భంగా ఇలాంటి ప్రమాదకరమైన చైనా మంజాను అమ్మినట్లయితే సూరారం పోలీస్ స్టేషన్‌కి లేదా 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్ హెచ్ ఓ కోరారు.

నోములలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవతెలంగాణ-ఓయూ

సితాఫలమండీలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 10వ తేదిన వైకుంఠ ఏకాదశిని పురస్కరానికి, ఉత్తర ద్వార దర్శనానికి ముఖ్య అతిధిగా హాజరు కావాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్‌ను ఆలయం నిర్వాహకులు బుధవారం ఆహ్వానించారు. ఈ మేరకు ఆలయం చైర్మన్ నోముల ప్రకాశ్‌రావు నేతృత్వంలోని బృందం పద్మారావు గౌడ్‌కు ఆహ్వాన పత్రిక అందించింది. ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ కార్యదర్శి రాజేష్ సింగ్, ఆలయం మేనేజర్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ఏడుగురికి పదోన్నతి.. ఆర్డర్స్ ఇచ్చిన ఓయూ వీసీ



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న ఏడు మంది సూపరిం టెండెంట్స్‌కు అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పదోన్నతి కల్పిస్తూ ఓయూ వీసీ ప్రొ.కుమార్ బుధవారం వారికి అడర్స్ అందజేశారు. వీరితో పాటుగా ఒకరికి అసిస్టెంట్ రిజిస్ట్రార్ నుంచి డిప్యూటీ రిజిస్ట్రార్‌గా పదోన్నతి పొందారు. వారికి గత ఏడాది సెప్టెంబర్ 14న, పరీక్ష నిర్వహించారు. ఇంటర్వ్యూలను డిసెంబర్ 6న నిర్వహించారు. దీనిలో ఓయూ ఎన్‌జీఓఎస్ అధ్యక్షుడు బియ్యాన్ని జ్ఞానేశ్వర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పదోన్నతి పొంది సికింద్రా బాద్ పీజీ కళాశాలకు బదిలీ ఐయ్యారు. పలువురు ఓయూ వీసీ ప్రొ.కుమార్‌కు కృతజ్ఞతలు చెప్పారు.

పేదల వైద్య సేవలకు సహకారం అందిస్తా..



- సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

నవతెలంగాణ-ఓయూ

నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన కే.రాముకు వైద్య సహాయానికి రూ.లక్ష మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధుల మంజూరు పత్రాలను బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజలకు మంచి వైద్యం ఖరీదైన వ్యవహారంగా మారిన ప్రస్తుత రోజుల్లో వివిధ మార్గాల్లో వారిని ఆదుకుంటున్నామని తెలిపారు. ప్రజలు అత్యవసర సందర్భాల్లో సితాఫలమండీలోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని, ఎవరికీ లంచాలు చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాలనీ వాసులతో కార్పొరేటర్ సమావేశం



- సమస్యలు పరిష్కరిస్తామని హామీ

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ బుధవారం తిరుమల హోమ్ కాలనీ ప్రజలతో సమావేశం అయ్యారు. ప్రతినిధుల పిలుపు మేరకు ఆయన శ్రీ తిరుమల హోమ్ సందర్శించి ప్రతినిధి చర్చించినట్టు తెలిపారు. ప్రతినిధులు కార్పొరేటర్‌ను ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల హోమ్ వాసులు కుక్కల బెడద, పారిశుధ్య సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వేణుగోపాల్, సెక్రెటరీ నితీష్ సుజన్ దీపక్, సునీల్, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలన, ఉద్యోగ కల్పనే హెచ్ఐహెచ్ లక్ష్యం



నవతెలంగాణ-బేగంపేట్

సామాజిక సేవా దృక్పథంతో హ్యాండిల్ హ్యాండ్ ఇండియా(హెచ్ఐహెచ్) 2004 నుంచి పేదరికం నిర్మూలించేందుకు కృషి చేయడంతోపాటు ఉపాధి అవకాశాల కల్పనలో హెచ్ఐహెచ్ ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 530 లాభాపేక్ష లేని ప్రాజెక్టులను పూర్తి చేసిందని హ్యాండ్ ఇండియా ట్రస్ట్ మేనేజర్ కిషన్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో హ్యాండిల్ హ్యాండ్ ఇండియా ఆధ్వర్యంలో హైటెక్ సిటీలో ప్రస్తుతం చేపట్టవలసిన సామాజిక సేవా కార్యక్రమాలు, వాలంటరీ వ్యవస్థ ప్రాముఖ్యత అనే అంశాలపై కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థల సభ్యులతో ఒక్కరోజు సదస్సు నిర్వహించారు. సదస్సును హ్యాండ్ ఇండియా ట్రస్ట్ మేనేజర్ కిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా టీహబ్ మాజీ సీఈవో సామాజిక సేవా దృక్పథంతో చేపట్టే సేవా కార్యక్రమాలపై కీలక ఉపన్యాసం చేశారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన బిలియన్ హార్ట్స్, బీటింగ్ ఫౌండేషన్ హెడ్, అపోలో హాస్పిటల్స్ సిఎస్ ఆర్ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ హెడ్ జేసుదా జిజారియా మాట్లాడుతూ.. రూరల్ ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, బిలియన్ హార్ట్ టు బీట్ అనే ప్రత్యేక కార్యక్రమం, సీపీఆర్‌పై పోలీసు ఇతర సిబ్బందికి ఉచితంగా శిక్షణ వంటి కార్యక్రమాలు చేపడుతూనే తిరుపతి అయోధ్యలో ఉచిత ఎమర్జెన్సీ ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అనంతరం హెచ్ఐహెచ్ అడ్వైజర్ సందీప్ ముఖర్జీ మాట్లాడుతూ.. హెచ్ఐహెచ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా దృక్పథంతో పేదరిక నిర్మూలనకు చైల్డ్ లేబర్ ఎడ్యుకేషన్, ఉమెన్ ఎంపోవర్‌మెంట్ కార్యక్రమాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో భాగంగా విలేజ్ ఆఫ్ లిఫ్ట్ కార్యక్రమాలను చేపడుతూ.. మూడు లక్షల 75 వేల బాండెడ్ లేబర్ నుంచి విముక్తి కలిగించి పిల్లల్ని ఎడ్యుకేషన్ వైపు తీసుకొచ్చామన్నారు. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా శ్రీలంక సౌత్‌ఆఫ్రికా, స్విట్జర్లాండ్ తదితర దేశాలలో 530 లాబా పేక్ష లేని ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసినట్టు తెలిపారు. 2025లో 10,000 మిలియన్ల ఉద్యోగుల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఈ సదస్సులో హెచ్ఐహెచ్ చీఫ్ మేనేజర్ జాన్ క్రిస్టఫర్, సోషల్ వెంచర్ పార్ట్నర్ అమరపాలి శర్మ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని వారి సలహాలు సూచనలు చేశారు.

పదవి విరమణ వయస్సు పెంచొద్దు



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలోని యూనివర్సిటీలో పనిచేస్తున్న ప్రొఫెసర్స్ పదవీ విరమణ వయస్సును పెంచొద్దని బుధవారం ఓయూ జేఏసీ ఓయూలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు నోటిఫికేషన్లు వెంటనే జారీ చేయాలని, ప్రభుత్వ యూనివర్సిటీలలో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసును 65 సంవత్సరాలకు పెంచడం అనే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని, రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసు పెంచడం వలన అది నిరుద్యోగులకు తీవ్రమైన నష్టం అని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వం విరమించుకొని వెంటనే అన్ని యూనివర్సిటీలలో అసిస్టెంట్ ప్రొఫెసర్లను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు వేల్పుల సంజయ్, భూపెల్లి నారాయణ, అందే కృష, జీడీ అనిల్, రమేష్, భాస్కర్, సైదులు, సత్యనారాయణ పాల్గొన్నారు.

వంద మార్కులు వచ్చేలా పనిచేయాలి

- ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు ఇండ్లు ఇస్తుంది
- బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ఎమ్మార్వో కార్యాలయం ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3లోని షేక్‌పేట్ ఎమ్మార్వో కార్యాలయంను రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి, హైదరాబాద్ నగర ఇన్‌చార్జి పొన్నం ప్రభాకర్ గౌడ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది సమయానికి హాజరు అవుతున్నారా.. వారి పని విధానాలు, రిజిస్టర్లను, రిజిస్ట్రేషన్ ఫైళ్లను పరిశీలించారు. తాహశీల్దార్ కార్యాలయంలో ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న వివిధ అంశాలు భూరికార్డులు కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ అప్లికేషన్లను ఎమ్మార్వో అనితరెడ్డిని అడిగి తెలుసుకోవడంతో పాటు ఫైళ్లను తనిఖీ చేసి స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన అప్లికేషన్‌లు ఆన్‌లైన్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యపై ఆరా తీసారు. ప్రజా ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందని సర్వే, కేటాయింపు పారదర్శకంగా జరగాలని తాహశీల్దార్‌కు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అను దురిశెట్టిను ఆదేశించారు. ఇన్‌వార్డు, ఔట్‌వార్డు రిజిస్టర్ సరిగా లేదని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. గత సంవత్సరం పెండింగ్‌లో ఉన్న రికార్డులు ఈ మాసం చివరికల్లా క్లియర్ చేయాలని సూచించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాలని అవసరమైతే కలెక్టర్ సహకారం తీసుకుని ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎమ్మార్వోనీ కోరారు. రెవిన్యూ పరంగా షేక్‌పేట్ ఎమర్వో కార్యాలయానికి 90 మార్కులే ఉన్నాయని 100 మార్కులు వచ్చేలా కృషి చేయాల్ని సూచించారు.

ఎమ్మార్వో కార్యాలయం ప్రాంగణంలో ఖాళీగా ఉన్న భవనాన్ని అంగన్‌వాడి లేదంటే ఇతర అవసరాల కోసం ఉపయోగించాలని కలెక్టరుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్‌పేట్ రెవెన్యూ అధికారులతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతోనే పిల్లలకు బంగారు భవిష్యత్తు

- ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేస్తా
- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్
- 30 మంది విద్యార్థులతో ప్రారంభమై నేడు 617 మంది..



నవతెలంగాణ-బేగంపేట్

పిల్లల భవిష్యత్‌కు విద్య ఎంతో ప్రధానమని, వారికి బంగారు భవిష్యత్‌ను అందించాలనే లక్ష్యంతోనే స్కూల్ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేస్తూ వస్తున్నానని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. వచ్చే విద్యా ఏడాది నుంచి బన్సీలాల్ పేట డివిజన్‌లోని మేకలమండి ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాల (హైస్కూల్)గా అప్‌గ్రేడ్ చేయించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బుధవారం మేకలమండి పాఠశాలలో రూ.1.80 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జీ ప్లస్ 2 విధానంలో 16 తరగతి గదుల నిర్మాణం చేపట్టగా, పనులు ముగింపు దశకు చేరుకున్నాయని అధికారులు వివరించారు. ప్రస్తుతం ఏడో తరగతి వరకు ఉన్న పాఠశాలలో 614 మంది వరకు విద్యార్థులు ఉన్నారని, హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేస్తే విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందని అందుకు సహకరించాలని, అదనంగా మరో 6 తరగతి గదులు మంజూరు చేయించాలని స్కూల్ డెవెలప్‌మెంట్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకువినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పిల్లల భవిష్యత్‌కు విద్య ఎంతో ప్రధానమని, వారికి బంగారు భవిష్యత్‌ను అందించాలనే లక్ష్యంతోనే స్కూల్ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేస్తూ వస్తున్నానని పేర్కొన్నారు. 30 మంది విద్యార్థులతో ప్రారంభమైన స్కూల్‌లో విద్యార్థుల సంఖ్య నేడు 617 మందికి చేరుకోవడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ స్కూల్ పరిసరాలలో ఉండే వారంతా నిరుపెదలేనని, వేలాది రూపాయలు చెల్లించి తమ పిల్లలను ప్రయివేట్ బడులకు పంపించే స్తోమత వారికి లేదని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని స్కూల్ అభివృద్ధిలో భాగంగా 16 తరగతి గదుల నిర్మాణం కోసం సర్వ శిక్ష అభియాన్ నుంచి రూ.1.15 కోట్ల మంజూరు చేయించానని, ఆ నిధులు సరిపోవని నా దృష్టికి తీసుకురాగా తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.65 లక్షల మంజూరు చేసినట్టు వివరించారు. ఏడో తరగతి అనంతరం విద్యార్థులకు ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రాథమికోన్నత పాఠశాలను హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న జిల్లా విద్యా శాఖ అధికారి రోహిణిని ఎమ్మెల్యే ఆదేశించారు. తల్లిదండ్రులు కూడా తరచుగా స్కూల్‌కు వస్తూ తమ పిల్లల అటెండెన్స్, వారు చదువుతున్న తీరు గురించి టీచర్స్‌ను అడిగి తెలుసుకోవాలని కోరారు. స్కూల్ అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తున్న స్కూల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులను, మాజీ ప్రధానోపాధ్యాయుడు మల్లిఖార్జున్‌రెడ్డిని ఆయన అభినందించారు. స్కూల్ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా సహకరిస్తున్న ఎమ్మెల్యేకు స్కూల్ డెవలప్‌మెంట్, కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్స్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి, TSEWIDC ఈఈ షఫీ, డీసీ సమ్మయ్య, డిప్యూటీ డీఈఓ శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు స్వరూప, మల్లిఖార్జున్ రెడ్డి, స్కూల్ డెవలప్‌మెంట్, కమిటీ సభ్యులు చంద్రశేఖర్, శేషగిరిరావు పాల్గొన్నారు.

ఓయూలో అంతర్జాతీయ హిందీ సదస్సు



నవతెలంగాణ-ఓయూ

హిందీ విభాగం ఉస్మానియా విశ్వవిద్యాలయం, వివేకానంద ప్రభుత్వ కళాశాల, ప్రభుత్వ కళాశాల సీతాఫల్‌మండి, ఓయూ ఆర్ట్స్ కళాశాలలో అనువాదం-మారుతున్న దృక్పథాలు, అభివృద్ధి చెందుతున్న అవకాశాలు అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సెమినార్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రొ.ఎం.రామచంద్రం, ప్రొ.ప్రభు, ఉస్మానియా హిందీ విభాగ అధ్యక్షులు ప్రొ.మాయాదేవి అతిధులకు స్వాగతం పలికి సెమినార్‌కు దిశానిర్దేశం వివరించారు. ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రొ.జి యాదగిరి, జాయింట్ డైరెక్టర్ సీసీఈ తెలంగాణ ప్రభుత్వం, గౌరవ అతిథి, జాయింట్ డైరెక్టర్ సీసీఈ తెలంగాణ ప్రభుత్వం, ప్రొ.బాల్ భాస్కర్, ఏజీఓ సీసీఈ విశిష్ట అతిథి ప్రొ. ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్. ప్రొ. సి. కాసిం, ప్రొ. సర్రాజు, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు, కేంద్రీయ హిందీ శిక్షణ మండల్, ఆగ్రా, ప్రముఖ విద్యావేత్త ప్రొ. సెమినార్‌ని రిషభదేవ్ శర్మ మొదలైన ప్రముఖులు సెమినార్ నిర్వాహకులను అభినందిస్తూ సదస్సు యొక్క ప్రాముఖ్యత, ఔచిత్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ద్రవిడ యూనివర్సిటీ వీసీ ప్రొ. తుమ్మల రామకృష్ణ రచించిన మట్టి పొయ్య హిందీ అనువాద గ్రంథ ఆవిష్కరించారు. ఈ సదస్సుకు దేశంలోని వివిధ యూనివర్సిటీల ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, కవులు, రచయితలు హాజరయ్యారు.

బెస్ట్ సర్వీస్ అవార్డు అందుకున్న ఆర్ఐ కిరణ్‌రాజ్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఖైరతాబాద్ మండల స్పెషల్ ఆర్ఐ కిరణ్‌రాజ్ బెస్ట్ సర్వీస్ అవార్డును, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో కలెక్టర్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యూసుఫ్‌గూడాలోని స్టేట్ హోమ్ శిశు విహార్ కేంద్రంలో ఉన్న సుమారు 40 మంది అనాధలకు అన్ని వయసుల వారికి కులము, వికలాంగులకు సదరం సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులను ఆర్ఐ కిరణ్ రాజ్ అందరికీ అందించారు. ఈ సందర్భంగా బెస్ట్ సర్వీస్ అవార్డు ఇచ్చినట్టు తెలిపారు

వీసీ భవనం ఎదుట అధ్యాపకుల ధర్నా

- కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
- వీసీకి వినతిపత్రం ఇచ్చిన కాంట్రాక్ట్ అధ్యాపకులు



నవతెలంగాణ-ఓయూ

విశ్వవిద్యాలయ అధ్యాపకుల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాల ఉపకులపతుల భవనాల ఎదుట ధర్నా కార్యక్రమాల నిర్వహణలో భాగంగా బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ వీసీ భవనం ఎదుట కాంట్రాక్ట్ అధ్యాపకులు ధర్నా చేశారు. అనంతరం అధ్యాపకులు వీసీ ప్రొ.కుమార్‌కి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయేందర్ రెడ్డి, డాక్టర్ ఉపేందర్, సిహెచ్ వెంకటేష్‌లు మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాలపై సీఎంతో అన్ని విశ్వవిద్యాలయాల ఉపకులపతుల భేటీలో కాంట్రాక్ట్ అధ్యాపకుల స్కేల్స్ అమలుపరచుట గురించి మాట్లాడాలని వీసీని కోరారు. స్కేల్స్ అమలు చేసే ప్రక్రియ ముగిసిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని వారు కోరారు. ఏన్నో ఏండ్లుగా విశ్వవిద్యాలయాలను నమ్ముకుని కాంట్రాక్ట్ అధ్యాపకులుగా కొనసాగుతున్న వారిని విస్మరించి ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తే వారి జీవితాలు అర్ధాంతరంగా రోడ్డుమీద పడతాయని అది సమంజసం కాదని వాపోయారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉన్నప్పటికీ కొందరు విశ్వవిద్యాలయ అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరించడం తగదని హితవు పలికారు.కాంట్రాక్ట్ అధ్యాపకుల సేవలను గుర్తించి ఇప్పటికైనా న్యాయం జరిగేలా విశ్వవిద్యాలయ అధికారులు సహకరించాలని కోరారు. విశ్వవిద్యాలయాలన్నీ కేవలం కాంట్రాక్ట్ అధ్యాపకుల సేవలతోనే ముందుకు పోతున్నాయని అన్నారు. బోధన పరిశోధనలతో పాటు వర్సిటీ పాలనలో సైతం పాలుపంచుకుంటున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన వారికి భవిష్యత్తు లేకుండా చేయటం ముమ్మాటికీ న్యాయసమ్మతం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది రోజుల్లో జరగబోయే సీఎం మీటింగ్‌లో వారికి న్యాయం చేసే విధంగా సీఎంతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు. అలా జరగని పక్షంలో విశ్వవిద్యాలయాలను స్తంభింప చేసే విధంగా నిరవధిక సమ్మెకు పోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.రేష్మ రెడ్డి, డా.తాళ్లపల్లి వెంకటేష్, డా.సనత్, డా.సత్యం, డా.కృష్ణవేణి, డా.సంతోషి, డా.మహేశ్వర్ రెడ్డి, డా.ప్రవీణ్, డా.చిరంజీవి, డా.రామలింగం, డా.అశోక్, చెన్నాగౌడ్, డా.రవి, డా.సుజిత్ పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు ఎక్కడ..?



- వెంటనే కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయాలి
- సీపీఐ(ఎం) నాయకుల డిమాండ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

వివాహాలు జరిగి పిల్లల పుట్టిన కళ్యాణ లక్ష్మీ చెక్కులు ఇంత వరకు ఇవ్వలేదని సీపీఐ(ఎం) నాయకులు సాయి శేషగిరిరావు అన్నారు. లబ్ధిదారులతో కలిసి బుధవారం బోరబండ డివిజన్, సైట్-3లోని బ్రాహ్మణవాడి బస్తీ ప్రధాన రహదారిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసి ఏడాది దాటి పిల్లలు పుట్టి నాలుగు నెలలు అవుతున్న ఇంతవరకు కళ్యాణ లక్ష్మి చెక్కులు రాలేదన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పుట్టిన చంటి బిడ్డల తోటి, రోడ్డు మీద నిరసన తెలియజేస్తున్న లబ్దిదారులు. పెండ్లయి పిల్లలు పుట్టి ఏడాది పైనే దాటుతున్న, ఇంతవరకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందకపోవటం లేదు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని, వెబ్సైట్లో పరిశీలిస్తే ఆరు నెలల క్రితమే వీరికి, ఆర్డిటపీడీ అకౌంట్లో డబ్బులు జమ చేసిన విషయం కనపడుతుందని, కానీ ఇంతవరకు చేతికి చెక్కులు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సంతకం పెట్టడంలో ఆలస్యమైందా, లేకపోతే రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారా.. అనే విషయంపై జిల్లా అధికారులు పర్యవేక్షించాలని, ఇటువంటి విషయాలు, కాంగ్రెస్ ప్రభుత్వం మీద చెడ్డ పేరు తెచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. తులం బంగారం కూడా వస్తుందని ఆశపడ్డారని, తులం బంగారం ఇవ్వకపోయినా, రెగ్యులర్‌గా వచ్చే చెక్కులు కూడా రావటంలో అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అప్లై చేసుకున్న లబ్దిదారులందరికీ, తప్పనిసరిగా తులం బంగారంతో కలిపి కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇస్తానన్న ప్రభుత్వ వాగ్దానాలు నెరవేర్చుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే వీరికి కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేయాలని లేదంటే దరఖాస్తు చేసుకున్న ప్రజలతో కలిసి కలెక్టర్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున పోరాటం చేయటానికి కూడా వెనుకాడమని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మోహన్ రాథోడ్, శివమ్మ మీరా, గోపాల్, గమ్మి బాయ్, సునీత, మోహన్ నాయక్, రుక్మిణి బాయి, సరోజా, లఖన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



బేగంపేట సర్కిల్‌లో నాలుగు వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహిస్తున్నారు. బుధవారం డివిజన్‌లో బేగంపేటలో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బేగంపేట్‌లో మొత్తం 26049 అప్లికేషన్స్ వచ్చాయని, ఇప్పటివరకు 14300 ఇండ్లలో సర్వే జరిగిందని, ఈ సర్వేలో ఎవరైనా డబ్బులు అడిగినచో మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నవతెలంగాణ- బేగంపేట

అన్ని పార్టీల నాయకులతో డీసీ సమావేశం




నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జీహెచ్‌ఎంసీ సర్కిల్-19 డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తాన్ యూసుఫ్‌గూడలోని ఆఫీసులో అన్ని పార్టీల నాయకులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రజా పాలనలో వచ్చిన అర్జీలను, 50 మంది అధికారులు నియోజకవర్గంలో ఇంటింటికి తిరిగి అర్జీదారుల వివరాలు సేకరిస్తున్నారని, వారికి అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వే అధికారులకు ప్రజలు సహకరించకుండా, కొన్ని పార్టీల నాయకులు అడ్డుపడుతున్నారని, నాయకులు సహకరించి సర్వే విజయవంతం చేయుటకు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈనెల 20న ఓటర్సడే ఉన్నందున ఆరోజు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్క ఓటర్‌తో ఓటు వేసేలాగా ప్రతిజ్ఞ చేయిస్తామని, అదేవిధంగా కొత్త ఓటర్లు చేర్చుటకు అవకాశాలు కల్పిస్తామని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అత్యధికంగా ఓటర్స్ ఉన్నారని తెలిపారు. పురుషులు 2,03,187, స్త్రీలు 1,86,793 ఇతరులు 24 మంది ఉన్నారని తెలిపారు. యూసుఫ్ గూడా డివిజన్లో సర్వే అధికారులను సర్వే చేయకుండా కొంతమంది నాయకులు అడ్డుకుంటున్నారని డిప్యూటీ కమిషనర్ సమావేశంలో నాయకులకు తెలిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్, సీపీఐ(ఎం) నాయకులు సాయి శేషగిరిరావు పాల్గొన్నారు.

ఐఎస్‌ఓ కళాశాల

ఉపాధి కల్పన, క్రమశిక్షణకు పెద్దపీట



- ఐఎస్‌ఓ కళాశాల చైర్మెన్, డైరెక్టర్

నవతెలంగాణ-ఓయూ

మహిళ సాధికారిత, ఉపాధి కల్పన, క్రమశిక్షణ కలిగిన విద్యాను అందించడానికి మా విద్యా సంస్థలు కృషి చేస్తున్నట్టు ఐఎస్ఓ ఇంటర్ అండ్ డిగ్రీ కళాశాల చైర్మెన్, రిటైర్డ్ అడిషనల్ కమిషనర్ టిఎస్. వెంకట స్వామి, డైరెక్టర్ అండ్ సెక్రెటరీ డా.వినోద వెంకట స్వామి అన్నారు. బుధవారం తార్నాకలోని ఐఎస్ఓ కళాశాలలో వారు నవతెలంగాణ క్యాలెండర్, డైరీను నవతెలంగాణ సీనియర్ రిపోర్టర్, ఓయూ పీహెచ్డీ స్టూడెంట్ తలారి.శ్రీనివాసరావుతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు తమ విద్యా సంస్థల అధికారులకు, అధ్యాపకులకు, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, నవతెలంగాణ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గత కొన్ని ఏండ్లుగా కార్పొరేట్ దృష్టితో కాకుండా సామాజిక దృష్టితో విద్యా విధానం అందజేస్తున్నట్టు చెప్పారు. కేవలము విద్యా మాత్రమే కాకుండా మానసిక ఉల్లాసం కోసం, ఒత్తిడి మాయం చేసేందుకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ.. తమ విద్యార్థుల ఉన్నతికి తోడ్పాటు ఇస్తున్నట్టు చెప్పారు. విద్యా వికాసం, పరిశోధనలు, నూతన ఇన్నోవేషన్స్ ద్వారానే దేశ రాష్ట్రల ప్రగతి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.ఉమ కొంపల్లి, మనోహర్, రాజశ్రీ, నవీన్, ప్రసాద్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
గురువారం | జనవరి 09, 2025 | www.navatelangana.com

డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకట్‌కు అభినందనలు





నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.వెంకటని ప్రోగ్రాం అధికారులు, ఎస్పీహెచ్ఓలు, వైద్యులు, సిబ్బందిని వివిధ రాష్ట్రాల ప్రతినిధులు అభినందించి ప్రశంసించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని లియోనా రిసార్ట్‌లో రెండు రోజులపాటు నేషనల్ వర్క్ షాప్ నాన్ కమ్యూనికేబుల్ డిసీజ్‌పైన సమావేశం జరుగుతున్నది. ఈ మేరకు దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి 150 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. వివిధ రాష్ట్రాల హెల్త్ సెక్రెటరీలు, ఎన్‌హెచ్ఎం మిషన్ డైరెక్టర్లు, ఐఏఎస్ ఆఫీసర్లు, స్టేట్ నోడల్ ఆఫీసర్లు ఎన్సీడీ, జీఓఐ, ఎన్‌హెచ్ఎస్ఆర్సీ ప్రతినిధులు, కన్సల్టెంట్స్, ప్రోగ్రాం ఆఫీసర్స్ పాల్గొంటున్నారు. రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు బుధవారం హైదరాబాద్ జిల్లాలోని తిలక్‌నగర్‌లోని యూపీహెచ్‌సీ, బస్తీ దవాఖానాను, నిమ్స్ హాస్పిటల్, ప్రభుత్వాస్పత్రి కింగ్ కోఠి, తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను రెండు బందాలు సందర్శించాయి. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవలు, నాన్ కమ్యూనికేబుల్ డిసీసెజ్ నియంత్రణ కోసం ప్రజలకు అందుతున్న సేవల గురించి సందర్శనలో ఆ కేంద్రాల్లోని వైద్యాధికారులను, సిబ్బందిని, రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న మేలైన సేవల గురించి ప్రతినిధుల బందం మరింత ఆరా తీయగా.. సేవలు భేష్‌గా అందుతున్న ప్రతినిధులు గుర్తించి డీఎంహెచ్ఓ వెంకట్‌ను అభినందించారు.

100 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపండి

- మంత్రి పొన్నం ప్రభాకర్
- అమీర్‌పేట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శన



నవతెలంగాణ-సిటీబ్యూరో

అమీర్ పేట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను వంద పడకల ఆస్పత్రిగా ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు సమర్పించాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం అమీర్‌పేట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను మంత్రి సందర్శించారు. ఆస్పత్రిలో సర్జరీ వార్డ్, గర్భిణీల వార్డ్, ఫార్మసి, చిన్నపిల్లలకు మందులు ఇచ్చే గది, రిజిస్టర్ లను పరిశీలించారు. ఆస్పత్రిలో ఉన్న డాక్టర్లు , రోగులు, వారి బంధువులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి ప్రతిరోజూ వస్తున్న ఒపీలెన్ని ,ల్యాబ్, ఎమర్జెన్సీ కేసులెన్నీ, ప్రతి నెలలో జరుగుతున్న గర్భిణీ ప్రసూతులెన్ని తదితర వాటిపై ఆస్పత్రి సూపరిటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు విశ్వాసం కల్పించేలా పని చేయాలని వైద్యులకు సూచించారు. అనంతరం బయో మెడికల్ వేస్టేజ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో పని చేసే శానిటేషన్ సిబ్బందికి కొన్ని నెలలుగా జీతాలు రావడం లేదని మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే వైద్య శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేశారు. ఆస్పత్రికి రోగులు అధికంగా వస్తున్నారని స్థానికులు మంత్రికి విజ్ఞప్తి చేయగా.. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టియనాను అదనంగా 50 పడకలు పెంచాలని కోరగా.. జిల్లా కలెక్టర్‌కు అదనంగా పడకలు పెంచేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ఎస్‌డీఎఫ్ ఫండ్స్ కింద జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఆస్పత్రికి లిఫ్ట్ ఏర్పాటు చేస్తున్నానని మంత్రి తెలిపారు. ప్రభుత్వం వైద్యంలో అనేక సంస్కరణలు చేపట్టిందన్నారు. అమీర్ పేట్ ఆస్పత్రి లో 24 గంటలు ఆస్పత్రిలో విద్యుత్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటా మన్నారు. 108 అంబు లెన్స్ ఆస్పత్రికి ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని, 10 డయాలిసిస్ బెడ్స్ ఏర్పాటు చే యాలని వైద్య శాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఆస్పత్రి న వా ప రిం డె ం ట్ మహమ్మద్ రావుఫ్, ఆడియో సాయిరాం, వైద్యులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను జీరోస్థాయికి తగ్గించాలి

- బ్లాక్ స్పాట్‌లను గుర్తించి ప్రమాద రహిత చర్యలు తీసుకోవాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను జీరోకి తగ్గించడానికి బ్లాక్ స్పాట్‌లను గుర్తించి ప్రమాద రహిత చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం ఎస్ఆర్ నగర్‌లోని ఉమేష్ చంద్ర ఐపీఎస్ విగ్రహం వద్ద నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్‌లను పోలీస్, ట్రాఫిక్, రవాణా శాఖ అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా కారణాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ఎస్ఆర్ నగర్ నగర్ చౌరస్తా వద్ద డిజిటల్ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు, జీబ్రా క్రాసింగ్ క్లియర్‌గా కనిపించేలా మార్క్ వేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జాతీయ రహదారుల మాసోత్సవాలను రాష్ట్రంలోని అన్ని డిపార్టుమెంట్‌లు నిర్వహించాలన్నారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామనీ, ట్రాఫిక్ ను తగ్గించడానికి కొత్త నిర్మాణాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, హైదరాబాద్ జేటీసీ సి.రమేష్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన డీఈవో



- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్‌యూటీఎఫ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి రోహిణిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీఈవోకు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సింహాచలం, రాష్ట్ర మహిళా కమిటీ కన్వీనర్ శారద, జిల్లా అధ్యక్షులు రాజారావు, ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షులు రేణు, నాగరాజు, జిల్లా కార్యదర్శులు రమేష్ బాబు, బాషా, మధుసూదన్ రావు, విశాలి, విద్య, రామస్వామి, ప్రసాద్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వంశీ, జిల్లా కమిటీ సభ్యులు షహనాజ్, లక్ష్మణ్ సంఘం డైరీ, క్యాలెండర్‌లను అందజేసి ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి డిప్యూటీ ఐవోఎస్ విశ్వనాథ్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో రోహిణికి టీఎస్ యూటీఎఫ్ నాయకులు పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. గత వేసవిలో పదవ తరగతి పరీక్షల నిర్వహణ, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూ రు చేయాలని, కుటుంబ సర్వే, దసరా సెలవులలో ఓపెన్ స్కూల్ విధులు, డీఎస్సీ సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్, అమ్మ ఆదర్శ పాఠశాల పనులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సీసీఎల్‌లు ఇవ్వాలని వారు కోరారు. షేక్‌పేట్ ఉపాధ్యాయుల వేతనాలు త్వరగా వచ్చేలా చూడాలని, 2019 డీఎస్సీ ఉపాధ్యాయుల రెగ్యులరైజేషన్ త్వరగా అయ్యేలా చూడాలని డీఈవోను వారు కోరారు.

పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా డైరీని ఆవిష్కరించిన డీఈవో



నవతెలంగాణ-సిటీబ్యూరో

పీఆర్‌టీయూ టీఎస్ నూతన క్యాలెండర్, డైరీని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి డిప్యూటీ ఐవోఎస్ విశ్వనాథ్ గుప్తా, పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు మందడి వెంకట్ రెడ్డి, వి.అశోక్, మన్సూర్, కొండల్ రెడ్డి, అశోక్ కుమార్, నటరాజ్, ఏ. వేణుమాధవ్, ఎం.సురేష్ కుమార్, రంజిత్ రెడ్డి, ఇస్రత్ సుల్తానా, రానా సలీం, పి. వెంకట్ రెడ్డి, రాజేందర్, అంజనేశ్వర్, ఎంబీ. రవీందర్, అసద్ పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్‌యూటీఎఫ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా డైరీ, క్యాలెండర్‌ను బుధవారం తన కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయకుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ సమాజ మార్పులో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం అనీ, ఉపాధ్యాయులుగా మనందరం సమసమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్ఈఈఈపీసీ కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అర్హత గల రోజులకు సీసీఎల్ ఇవ్వడానికి, పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డీఈఓకు యూటీఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కె.జయసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.మదన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జి.రాకేష్, జిల్లా కోశాధికారి గొడుగు శ్రీనివాస్, కార్యదర్శులు కుమారస్వామి, సత్యనారాయణ, దేవుజనాయక్, సుధాకర్, కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, దుండిగల్ మండల ఉపాధ్యక్షులు ఎం. జై ఈస్వర్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ బాధ్యులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఐఐఎంసీలో డిజిటల్ ఇన్నోవేషన్స్ పై నేషనల్ కాన్ఫరెన్స్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఐఐఎంసీ 2025 జనవరి 9, 10 తేదీల్లో కళలు, సామాజిక శాస్త్రాలు, పరిశోధన, సాంకేతికతలో డిజిటల్ ఆవిష్కరణలపై ఐఐఎంసీ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ లో రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్నది. వ్యక్తిగతంగా, వర్చువల్ భాగస్వామ్యంతో దేశంలోని ప్రఖ్యాత పండితులను ఒకచోట చేర్చడం లక్ష్యంగా పెట్టుకుంది. విద్యావేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు వివిధ విద్యా విభాగాలపై డిజిటల్ టెక్నాలజీల రూపాంతర ప్రభావాన్ని అన్వేషించడానికి.ఈ సదస్సును చైర్మన్ ప్రొఫెసర్ వి.విశ్వనాథం ప్రారంభించనున్నారు. ఈ ఈవెంట్‌లో విభిన్న రంగాలకు చెందిన ప్రముఖ నిపుణులచే ప్యానెల్ చర్చలు, కీలక ప్రసంగాలు, పేపర్ ప్రెజెంటేషన్‌లు ఉంటాయి, డిజిటల్ సాధనాలు కళలు, సామాజిక శాస్త్రాలు మరియు పరిశోధన పద్ధతుల్లో ఎలా విప్లవాత్మక మార్పులు చేస్తున్నాయో హైలైట్ చేస్తుంది.

రెండు రోజుల సదస్సులో దేశవ్యాప్తంగా పరిశోధకుల అనేక పత్ర సమర్పణలు ఉంటాయి. "సాంస్కృతిక వారసత్వ సంరక్షణపై డిజిటల్ మీడియా ప్రభావం" నుండి "సామాజిక శాస్త్ర పరిశోధనలో బిగ్ డేటా పాత్ర" వరకు అంశాలు ఉంటాయి. పేదరికం, లింగ అసమానత, మానసిక ఆరోగ్యం వంటి సమకాలీన సామాజిక సమస్యలను పరిష్కరించడానికి మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్ మరియు వర్చువల్ రియాలిటీ వంటి డిజిటల్ సాధనాలు ఎలా ఉపయోగించబడుతున్నాయో ఈ ప్రదర్శనలు చూపుతాయి. ఇందులో పాల్గొనే వారందరికీ వారి సహకారానికి గుర్తింపుగా సర్టిఫికెట్లు పంపిణీ చేస్తారు. ఉత్తమ పత్ర సమర్పణకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా వరుసగా రూ.4000/-, రూ.3000/- , రూ.2000/- నగదు బహుమతులు అందుతాయి.

ప్రిన్సిపాల్ కె.రఘు వీర్ మాట్లాడుతూ, "డిజిటల్ టెక్నాలజీలు కళలు, సామాజిక శాస్త్రాలు, పరిశోధనలను ఎలా పునర్నిర్మిస్తున్నాయనే దానిపై అర్థవంతమైన సంభాషణలను పెంపొందించడం ఈ సదస్సు లక్ష్యం. ఇది పాల్గొనేవారికి వారి జ్ఞానాన్ని పంచుకోవడానికి, సహకరించడానికి ఒక వేదికను అందిస్తుంది. డిజిటల్ యుగంలో కొత్త అవకాశాలను అన్వేషించడం,దేశవ్యాప్తంగా ఉన్న విద్వాంసులను సమర్థవంతంగాపాల్గొనేలా చేస్తుంది. వివిధ విభాగాలలో డిజిటల్ సాంకేతికతల అభివృద్ధి చెందుతున్న పాత్రపై విలువైన అంతర్దృష్టులను అందించడం ద్వారా ఒక ముఖ్యమైన విద్యావిషయక కార్యక్రమంగా వాగ్దానం చేస్తుంది. పాల్గొనేవారిని వారి విద్యా మరియు వృత్తిపరమైన సాధనలలో ఈ సాధనాలను ఏకీకృతం చేయడానికి ప్రోత్సహిస్తుంది" అని తెలియజేశారు

IN THE COURT OF THE HONBLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM VIII AJMFC. RANGA REDDY DISTRICT. AT: KUKATPALLY,
O.S.NO. 107 OF 2023
BETWEEN
UNION BANK OF INDIA
its branch at Serilingampally Branch Hyderabad.
... Plaintiff
AND
1). 3 SEASONS FURNITURE
Prop: Mrs. Mahebooba Anjum 2-5-36/1/18, Chintalmet X Road, Upparpally Opp: Origin Hospitalrajender Nagar, Hyderabad 500 048
2).MRS. MAHEBOOBA ANJUM
Prop: M/S 3 Seasons Furniture Father's name not known to Plaintiff Major R/o 2-5-36/1/18, Chintalmet X Roadupparpally Opp:Origin Hospital Rajender Nagar, Hyderabad 500 048
...DEFENDANTS
Please take notice that the Plaintiff has filed above suit against Defendants for passing Judgment and Decree for recovery of **Rs.9,51,943.00/-** and future interest and the same is coming up for your appearance on 24-01-2025 at 10.30 A.M. The Honble Principal Junior Civil Judge-cum-VIII AJMFC Ranga Reddy District. At. Kukatpalli. You are hereby directed to appear before the Hon'ble Court either in person or through Advocate on **24-01-2025 at 10.30 A.M.** failing which the matter will be decided in your absence.
By the order of the court
P. BALAJI& M. PRADEEP
ADVOCATES
6-1-289/14, Padmarao Nagar, Secunderabad. 500 025.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT CHOUTPPAL
I.A.No. 455 of 2021
IN
OS.NO. 477 OF 2021
(Old OS No. 127of 2020)
Between:
Arijala@Miryala Sumathamma & 2 others
...Petitioners/Proposed/Plaintiff No. 3 to 6
AND
Arijala Anji Reddy and anothers
...Respondents/Plaintiff
And
V.Chandra Shekar And others
.....Respondent/Defendants
NOTICE
To
1.Valavala Chandrashekar S/o Purna Chandra Shekar Rao. R/o H.No.16-2-67/87, Plot No.97, CBCID Officers Colony, Ramurthy Nagar, Kukatpally, Ranga reddy District.
2.Nippuleti Hari Krishna S/o Tataiah Naidu, R/o Plot,No.60, Road No.2, Sainicpuri, Secunderabad.
Take notice that the above named Proposed/plaintiff filed the above IA, against defendants, Suit for Declare Registered Sale deed No.2958 /1988 and 2959/1988 S.R.O. Ramannapeta are Null and void of suit schedule property and same was pending for Defendant No. 1 & 2 their appearance. Hence you are hereby directing to appear before the Hon'ble Court either in person or through advocate on 24/01/2025 at 10:00 a.m. other wise the matter will be decided against you in your absence.
(By order of the Court)
M.Narsimha Goud
Advocate
Choutuppal (v) & (m), Yadadri Bhongir District. Cell No.9959859697

IN THE COURT OF THE HON'BLE IX ADDL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: LB NAGAR
E.P.No.1589 OF 2022
IN
Arbitration Proceedings Case OP.1239/12
Between:
M/s. Manapuram Finance Ltd.
...Decree Holder/Claimant
And
Narasimulu & another
..... Judgement debtor
To,
Narsimulu S, S/o.Ramaswami, R/o. H.No.6-16, Indra Reddy Nagar, Chevella, Nanicheru, Ranga Reddy District, Pin No.501503
NOTICE
Please take notice that the above named Decree Holder had filed the above EP to get a order of Civil Imprisonment under Order XXI Rule 37 of C.P.C and the said EP is posted to 29.1.2025 for your appearance before the Hon'ble Court. Therefore, you are hereby directed to appear before the Hon'ble Court on 29.1.2025 at 10.30 AM either in person or through an Advocate, failing which the matter will be decided as per law.
BY ORDER OF THE COURT
(SK AHMED SHAREEF)
(T SHAM KUMAR)
ADVOCATES
104, Yashasree Apartments, Vidya Nagar, Hyderabad-44 Cell No. 9949218284

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE SANGAREDDY DISTRICT, AT: SANGAREDDY
IA NO. 984 OF 2023
IN
O.S. No. 203 OF 2023
Between :
Sri.Y.Pandarinath Goud & others
... Petitioners/Plaintiffs
AND
Sri. N.Ashok Kumar Goud & others
... Respondents/Defendants
To,
R12. M/s Starchem Industries Limited,Secundrabad,Rep by its director D.S.Prasad Reddy S/o D.V.Ramana Reddy,Off 5-9-88/1&2, Basement sapphire complex,Chapel Road, Hyderabad-500001
NOTICE
Please take notice that the Plaintiff have filed the above suit vide I.A No. 984 of 2023 IN O.S. NO. 203 of 2023 against you and other Respondents on the file of the Hon'ble IV Addl. District Judge at Sangareddy and the Hon'ble Court was pleased to order substituted service of summons/notices on you through this news paper for your appearance on 20-01-2025 at 10:30 AM., and if you fail to appear before the Hon'ble Court on the above said date and time, the matter will be decided in your absence.
//By order of the Hon'ble Court//
M. SRIKANTH BANARJEE,
B. PRASAD GOUD
Advocates
SANGAREDDY

మహారాజ శ్రీ సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు
ఎట్ : సూర్యాపేట సమక్షంలో
ఓ.ఎస్. నెం. **16 OF 2016**
బిట్వీన్ :
కట్ట సరిత మరియు ఇతరులు
... పిటీషనర్స్
మరియు
కేసగాని మారయ్య మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్
టు
దుబ్బ సంపత్ తండ్రి వెంకటయ్య, వయస్సు : 62 సంవత్సరాలు, వృత్తి : బిజినెస్, నివాసం: ఇంటి నెం : 12-1-132/16 న్యూ అజైయ్ నగర్ కాలనీ, నాగోల్, రంగారెడ్డి జిల్లా . పిన్: 500068.(రెస్పాండెంట్ నెం. 6)
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా! పైన తెలిపిన ఓ.ఎస్. 16/2016లో మీ హాజరుకై తేదీ: 20-01-2025 నాడు ఉదయం గం. 10-30 ని.లకు పైన తెలిపిన గౌరవ శ్రీ మహారాజ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు సూర్యాపేట వారి సమక్షంలో వాయిదా కలదు. కావునా మీరు వ్యక్తిగతంగా కానీ లేక న్యాయవాది ద్వారా కానీ హాజరై మీ అభ్యంతరాలు/ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేనిచో తదుపరి చర్యలు గౌరవ శ్రీ మహారాజ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు చట్ట ప్రకారముగా చేపట్టుదురు.
(గౌరవ శ్రీ మహారాజ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి అనుమతితో)
ఇట్లు
నూకల సుదర్శన్‌రెడ్డి
అడ్వకేట్
ఇం.నెం. సీ/11, రోడ్ నెం.3
విద్యానగర్ కాలనీ, సూర్యాపేట.
సెల్ : 9848398224.
తేదీ:07.01.2025
సూర్యాపేట.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. JUNIOR CIVIL JUDGE, CUM IV ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR.
O.S. NO:174 OF 2024.
BETWEEN:
M/S. NEERU'S ENSEMBLES PRIVATE LIMITED, REP. BY ITS AUTHORIZED OFFICER AND GENERAL MANAGER, MR. SHAIK ALI, S/o.Shaik Abdullah, Age: 64 Years, Occ: Business Regd. Office at H.No: 3-5-784/6/ 4, Rekha House, King Koti, Hyderabad-500001.
...PLAINTIFF
AND
MR.KADAMANCHI SUBHASH ANAND, S/o.Late Yellaiah, Aze: 63 years, Occ: Business, R/o. H.No: 16-1-545/6/8, Saidabad, Hyderabad.
...DEFENDANT
PUBLIC NOTICE
Please take notice that, the Plaintiff has filed the above Suit against the Defendant for Perpetual Injunction and the same is posted to 14.02.2025 for appearance of the Defendant. The Defendant should be present either by himself or through his counsel on the above mentioned date, failing which the Defendant will be set ex-parte and appropriate orders will be passed by the Hon'ble Court as per the law.
BY ORDER OF THE COURT
ANOOP KUMAR
P.SURYA PRAKASH
ABHIJAY JHAWAR
OFFICE AT: 3-6-313, BASHEERBAGH, HYDERABAD-29 PHONE NO: 9949399492.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE SANGAREDDY DISTRICT, AT: SANGAREDDY
O.S. No. 203 OF 2023
Between :
Sri.Y.Pandarinath Goud & others
... Plaintiffs
AND
Sri. N.Ashok Kumar Goud & others
... Defendants
To,
D12. M/s Starchem Industries Limited,Secundrabad,Rep by its director D.S.Prasad Reddy S/o D.V.Ramana Reddy,Off 5-9-88/1&2, Basement sapphire complex,Chapel Road, Hyderabad-500001
NOTICE
Please take notice that the Plaintiff have filed the above suit vide O.S. NO. 203 of 2023 against you and other Defendants on the file of the Hon'ble IV Addl. District Judge at Sangareddy and the Hon'ble Court was pleased to order substituted service of summons/notices on you through this news paper for your appearance on 20-01-2025 at 10:30 AM., and if you fail to appear before the Hon'ble Court on the above said date and time, the matter will be decided in your absence.
//By order of the Hon'ble Court//
M. SRIKANTH BANARJEE,
B. PRASAD GOUD
Advocates
SANGAREDDY

IN THE COURT OF HONBLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S.No. 84 of 2025
Between:
Veerubhotla Sridevi and others
...Plaintiffs
And
All concerned and another
...Defendants
To (1)All concerned
Public notice
Please take notice that the Plaintiffs have filed the above suit for declaration praying this Hon'ble Court that they are the only legal heirs of deceased Veerubhotla Bhavanarayana who expired on26-03-2014. If any one have any objection may appear on 10-02-2025 before the above said court by 10.30 A.M. failing which necessary orders will be passed. Take notice accordingly.
(by order)
Vasantrao Deshpande
Advocate
FlatNo.301-B, Gautam Towers Opp: Me-Seva, Chikkadpally Hyderabad-500020
COUNSEL FOR THE PLAINTIFFS

IN THE COURT OF THE HON'BLE ADDL. JUDGE - CUM - VI SENIOR CIVIL JUDGE, CITY SMALL CAUSES COURT, AT HYDERABAD
I.P.No.26 of 2020
Between:
Smt.Mankala Balakumari
...Petitioner
And
Smt.K.Karuna and 9 others
...Respondents
To
Smt.M.V.Lakshmi, R/o.LIG-139/1, Near Durga Temple, Backside of Idly Tree Hotel, KPHB Colony, Kukatpally, R.R District - 500 072 (Now Medchal - Malkajgiri District).
Take notice that the above named Petitioner had got filed the above Insolvency Petition in I.P. No. 26 of 2020 against the Respondents herein, wherein you are shown as Respondent No.8 before the Hon'ble Addl. Judge - cum - VI Senior Civil Judge, City Small Causes Court, Hyderabad, which is pending. That on 23.12.2024, the above Hon'ble Court was pleased to order publication of notice upon you being Respondent No.8 therein in Nava Telangana News Paper and was further pleased to adjourn the above I.P. No. 26 of 2020 for your appearance on 29.01.2025. As such you are required to be present as either party-in person or through an authorized representative on the above said date before the above said Hon'ble Court.
(By order of the Court)
A.SURYANARAYANA
Advocate
Flat No.11, 2nd Floor, Block No.26, MIG Phase - II, Baghlingampally, Hyderabad-500 044 Cell: 9848487412

IN THE COURT OF THE HON'BLE MACT CUM III ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.P.NO.2679 of 2021
Between:
M.Sujatha and others
...Petitioners
And
Best Infra and others
...Respondents
To,
R1 to R4
1. Best Infra, Rep. by Alluri Bhanu Prakash Varma, Owner of lorry bearing No.AP 28 TC 1119,R/o. Survey No.127-131/P, Narsingi(V), Rajendra nagar, Ranga Reddy District.
2.Mangaiahgari Raji Reddy S/o. Rami Reddy, Age: Major, Occ: Purchased of lorry bearing No. AP 28 TC 1119, R/o. H.No. 305, RK Satya, Kousalya colony, Bachupally.
3.Rayaj Singh S/o. Not Known to petitioners, Age: Major, Occ: Driver of lorry bearing No.AP 28 TC 1119, R/o. H.No. 305, RK Satya, Kousalya colony, Bachupally.
4.Dinesh Kumar Singh S/o. Sudarshan Prasad singh, Age: Major, Occ: Supervisor, R/o. Pipeline road, Miyapur, Hyderabad N/o. Dumritikuliya (V), Dorigunj Thana, Saran District, Bihar State.
Whereas the above named petitioner filed the above O.P. for seeking Compensation U/s. 166 of MV ACT against You and others regarding he sustained injuries in a road accident and the matter is pending before this Hon'ble court and posted for appearance and counter, if any. Hence you are hereby required to appear before this Hon'ble Court on 03-02-2025 at 10.30 A.M. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.
// By order of the Court //
M/s.D. RAVI KUMAR
ADVOCATE
Bhavani Nilayam, IIIrd Floor, Flat No. 302, Plot No. 01, H. No. 17-1-382/N/1, Nagarjuna Colony, Opp Focus Hospital, Charmpapet, Hyd-79

PUBLIC NOTICE
We are hereby instructed by our client REPCO Home Finance, Habsiguda Branch, Hyderabad to inform the public in general, that our client is proposing to grant loan to Kottoru Suvarna, W/o.K. Amarnath, on the basis of the schedule mentioned property which was offered as security for the loan going to be granted by our client. The said proposed borrower purchased the schedule property under Regd. Sale Deed bearing No.8672/2009, dt.18.12.2009. Our client is going to sanction loan to the proposed borrower on the security of the schedule property and hence if any person got any objection for the same or any claim over the property they has to inform the same either to our client or to us within 7 days from the date of this publication. If we did not receive any objection in time our client will proceed with the loan process as there are no claims and the property is free from all disputes and any claim made after 7 days will not bind our client. SCHEDULE All that the place and parcel of the Plot No.32/Eastern Part in Survey No.89 admeasuring 71 Sq.yds., or 59.35 Sq.mts. situated at Bodduppal Village and Gram Panchayat, Ghatkesar Mandal, Ranga Reddy District, under S.R.O. Uppal and bounded by: North: 25' Wide Road; East: Neighbours Land; South Plot No.31; West: Plot No.32/Western Part;
SRAVAN KUMAR MANNAVA,
ADVOCATE,
"APARAJITHA" 1-8-702/33/7, Padma Colony, Veg. Market Road, Nallakunta, Hyderabad-44.

IN THE COURT OF THE HON'BLE 1st ADDL DISTRICT AND SESSIONS JUDGE: AT BHONGIR
I.A.No. 67 of 2021
IN
O.S.NO. 202 OF 2018
Between:
V. Sampath Kumar and others
...Petitioner/Plaintiff
AND
Nedula Yadaiah and Others
.....Respondent/Defendants
NOTICE
To
1.Padmati Srinivas Reddy S/o Late Padamati Malla Reddy
2.Padamati Ravinder Reddy S/o Late Padamati Malla Reddy
3. Padamati Dayakar Reddy S/o Late Padamati Malla Reddy R/o Kuntloor (vi) Hayathnagar (M) Ranga Reddy (Dist)
Please Take the notice that the above named Petitioner /plaintiff filed the above named suit against Respondents No. 10,11,12 and said case posted to 24-01-2025 for appearence of Respondent inspite of this notice if you the above named Respondent, not fails to appear before mentioned Hon'ble court on 24-01-2025 at 10:30 A.M. either in personal or through an Advocate otherwise you will be set exparte and the Hon'ble court will passend appropriate orders on merits.
(By order of the Court)
CH. Naredra Prasad
P. Sreedhar,
I. Kistaiah
N.Mahendra,
Advocates
Bhongir.
Cell:9247121003

PUBLIC CAUTION NOTICE
On the instructions of my client KAILA MAHESHWAR REDDY, S/o K. Mohan Reddy, residing at H.No. 3-1-170, Hyderguda, Rajendra nagar Municipal Circle, Ranga Reddy District, Telangana, this notice is hereby issued to inform the general public that my client entered into an oral Agreement of Sale with the following individuals: 1. Akram Ahmed, S/o Late Awad Ahmed, Permanent Resident of H.No. 10-4-38/C, C/1103, Ahmed Residency, Masab Tank, Hyderabad, Telangana, presently residing at 6702, Space Drive, Fieldstone, Burr Ridge, Illinois-60527, USA, acting through his GPA Holder (File No. 11592/E/2024, dated 19-09-2024) Mr. Mir Nadeem Ali, S/o Late Mir Ifteghar Ali, residing at H.No. 11-1-454, Aghapura, Nampally, and 5-183/1, Gundla Pochampally Village, Ranga Reddy District, Telangana. 2. Raoofunissa, W/o Mir Nadeem Ali, residing at Flat No. 402, 4th Floor, Zahoor Residency, Happy Homes Colony, Puppalaguda, Ranga Reddy District, Telangana. This agreement pertains to the purchase of Plot Nos. C-13 and C-14, in Survey Nos. 96/2 and 96/3, admeasuring a total of 417.5 square yards, situated at P&T Colony, Bandlaguda Jagir Village, under Bandlaguda Jagir Municipal Corporation, Gandipet Mandal, Ranga Reddy District, Telangana. Any person(s) having any objection, claim, or concern regarding the above-mentioned property is hereby requested to submit their objections along with valid documentary evidence to the undersigned within five (5) days from the date of publication of this notice. If no objections are received within the stipulated time, it will be presumed that there are no objections whatsoever, and my client will proceed with the execution of the sale deed in his favor or in favor of his nominees. Objections received after the stipulated period will not be entertained. This public notice is issued in the interest of all concerned.
SRINIVAS BOYENI
ADVOCATE
O/o.9-1-43/53/17/C, Prashanth Nagar, Langar House, Hyderabad. Ph: 9848797792

IN THE COURT OF THE XXII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD
O.S.NO. 1114 OF 2023
BETWEEN:
CANARA BANK
HSE Branch
Himayathnagar, Hyderabad
.... Plaintiff
AND
Mr.Varuguru Kranthi Kumar and another
... Defendants
TO
1.Mr.VaruguruKranthi Kumar, S/o. Sri. Varuguru Ramaiah, Aged about 40 years,Occ: Software Engineer, R/o.H.No.213 SRT, Near BK Guda Park, S.R.Nagar, Hyderabad-500 038.
2.Mr. Mashshwar Yeligishetti, S/o. Y.Veeraiah, Aged about 39 years, Occ: Software Engineer, R/o. H.No.SRT-64, Sanathnagar, Hyderabad-500038.
Take notice that the Plaintiff filed Suit against you for recovery of Rs.2,23,138-51ps. The suit stands posted to 21-01-2025 for your appearance before the above Court and if you fail to appear in person or by an Advocate on 21-01-2025 at 10-30 A.M before the above Court, you will be set exparte and the suit will be decided in your absence.
//BY ORDER OF THE COURT//
R.MANI KUMAR & P.SUSEELA
Advocates
H.No.3-4-376/6/2
Basanthnagar Colony,
Lingampally, Kachiguda,
HYDERABAD-27
Mobile:98491 88516

వ్యాపార దుకాణాల తనిఖీ.. పలువురికి జరిమానా



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్ ఆదేశాల మేరకు పారిశుధ్య విభాగం సిబ్బంది హెచ్‌బీ కాలనీలోని పలు వ్యాపార షాపులను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాయి దుర్గ వైన్స్ ఫుట్‌పాత్‌ను ఆక్రమించడంతో రూ.2వేలు జరిమానా విధించారు. శ్రీ సాయి దుర్గ టిఫిన్ సెంటర్ కిచెన్ అపరిశుభ్రంగా ఉండడంతో రూ.4వేలు పెనాల్టీ విధించారు. రాజస్థానీ జిలేబి షాప్‌లో నాణ్యతలేని నూనె వాడడం, కిచెన్ అపరిశుభ్రంగా ఉన్నందుకు రూ.3వేల పెనాల్టీ విధించారు. ఈ సందర్భంగా కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆహార పదార్థాలు విక్రయించే ప్రతి షాపు యజమాని విధిగా పరిశుభ్రత పాటించాలన్నారు. లేని యెడల భారీ పెనాల్టీతో పాటు జీహెచ్ఎంసీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, జవాన్ యాదగిరి, ఎస్ఎఫ్ఏ లక్ష్మీనరసయ్య పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్‌లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, జిల్లా ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్‌కో సీఎండీ కష్ణ భాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రజక ఆత్మగౌరవ భవనం స్థలం కబ్జా..!

- పార్టీ మారిన నేత కనుసన్నాల్లోనేనా!
- చర్యలు తీసుకుంటారా.. అధికార పార్టీ ఒత్తిడిలకు తలొగ్గుతారా





నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబరు 103లో బీఆర్ఎస్ ప్రభుత్వం కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల కోసం కేటాయింపులో భాగంగా 'రజక ఆత్మగౌరవ' భవనానికి 2 ఎకరాలకుపైగా కేటాయించింది. కేటాయింపులు జరిగి ఏండ్లు గడుస్తున్నా ఎలాంటి ప్రహరీ గోడ ఏర్పాటు చేయకపోవడంతో ఆ భూమి రోజుకింతా అన్యాక్రాంతం అవుతోంది. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు రజక ఆత్మగౌరవ భవనం స్థలాన్ని కాపాడుతారా? లేక అధికార పార్టీ నేతల వత్తిడిలకు తలొగ్గి ఉరుకుంటారా చూడాలి.

పార్టీ మారిన నేతే కబ్జాకు సూత్రధారి..

బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే ఆ స్థలంపై పీర్జాదిగూడ కార్పొరేషన్‌కు చెందిన ఒక ప్రజాప్రతినిధి భర్త కన్నేసి ఆ భూమిలో కొన్ని పట్టాలు చేసి పేదలకు పట్టాకో రేటు అని విక్రయాలు చేసినట్టు బోగాట్టా. గత ప్రభుత్వంలోనే అతను కన్నేసిన భూమిని పూర్తిగా ఊడ్చేందుకు సిద్ధం కాగా కార్పొరేషన్‌లో చిన్నపాటి తేడాలు రావడంతో ఆ నాయకుడి పన్నాగం ముందుకు సాగలేదు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన అనంతరం మారిన రాజకీయ పరిణామాలతో సదరు నేత కూడా తన భార్యతో కలిసి పార్టీ మారి అధికార పార్టీలో చేరిపోయారు. ఆయన పార్టీ మారింది కేవలం ఈ స్థలం కోసమేననే గుసగుసలు వినిపిస్తున్నాయి.

అనుకున్నది అయ్యిందొక్కటి..

పట్టాలైతే రేడి చేశాడు.. కానీ ఇంటి నిర్మాణాలు చేయించటంలో ఆయన వల్ల కాలేకపోయింది. దానికి తోడు సదరు స్థలాన్ని 'రజక ఆత్మగౌరవ' భవనం కోసం కేటాయింపు చేసినట్లు గత సర్కారు జీవో జారీ చేసింది. ఎలాగైనా ఇండ్లు కట్టుకోవచ్చని అనుకున్న కొనుగోలు దారులకు ఆ విషయం తెల్వడంతో పట్టాలు విక్రయించిన వ్యక్తిని ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు నిలదీయడం మొదలు పెట్టారు. అయితే అక్కడ రజక ఆత్మగౌరవ భవనం కోసం కేటాయించిన స్థలాన్ని ప్రభుత్వం రద్దు చేసింది.. ఇబ్బంది ఏమీ లేదు.. ఇక మనమే ఇండ్లు కట్టుకోవచ్చు అని కొత్త నాటకానికి తేర లేపాడు సదరు ఖద్దరు నేత. ఈ సమయంలోనే గెలిచిన పార్టీని వీడి ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీలో చేరారు. పెద్ద మనుషుల ప్రాపకం కోసం రోజు దర్శనం చేసుకోవడం అదిగో.. ఇదిగో అంటూ కాలయాపన చేస్తూ ప్రజలను నమ్మిస్తున్నాడు.

ఆ నిర్మాణాల సంగతేంటి

103 సర్వే నెంబరులో తప్పుడు ధ్రువ పత్రాలతో చేపట్టిన నిర్మాణాల విషయం రెవెన్యూ అధికారులు పాత్ర ఉండకుండా వేరే సర్వే పేరుతో న్యాయస్థానం నుండి ఒక స్టే తీసుకువచ్చాడు. ఇలా అయితే రెవెన్యూ అధికారులు ఎవరూ తన నిర్మాణం జోలికి రారనేది ఆయన అభిప్రాయం. కానీ ఇంటి నిర్మాణం కోసం కార్పొరేషన్ అనుమతి అవసరం లేదా అనేది మాత్రం సదరు నేత మర్చిపోయాడు. మరీ ఇప్పుడు సదరు నిర్మాణాలపై ఏ శాఖ వారు చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

రజక ఆత్మగౌరవ భవనం స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అన్ని కుల సంఘాలకు ఇచ్చినట్టుగానే రజక ఆత్మగౌరవ భవనం కోసం మేడిపల్లి మండలంలో స్థలం కేటాయించింది. కానీ అధికారుల అలసత్వం, బీసీ కార్పొరేషన్ నిర్లక్ష్యంతో నిధులు కేటాయించలేదు. భూమి కేటాయించారు. కానీ ఆ స్థలాన్ని రక్షించడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో ఆ స్థలంపై కన్నేసిన "ఖద్దరు" నేత తప్పుడు పత్రాలతో పట్టాలు సృష్టించి అమాయకులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాడు. దీనిపై గతంలోనే మేడిపల్లి రెవెన్యూ, మేడిపల్లి పీఎస్, కీసర ఆర్డీవో, మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాం. ఇప్పటికైనా కబ్జా చేసిన స్థలంలోని నిర్మాణాలను తొలగించి రజక ఆత్మగౌరవ భవనం స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు పిలుపునిస్తాం.

-కొన్నే సంపత్, రజక సంఘం రాష్ట్ర నాయకులు

కబ్జాలపై చర్యలు తీసుకుంటాం

మేడిపల్లి మండలం, మేడిపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 103లోని ప్రభుత్వ స్థలం, రజక ఆత్మగౌరవ భవనం కోసం కేటాయించిన స్థలంలో కొందరు కబ్జాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు వచ్చాయి. వాటిపై దర్యాప్తు జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

-ఎస్ కే హసీనా, మేడిపల్లి తహశీల్దారు

సికింద్రాబాద్ నుంచి చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు ప్రతి 10 నిమిషాలకో బస్సు



నవతెలంగాణ-బోడుప్పల్

సికింద్రాబాద్ నుంచి చర్లపల్లి రైల్వే టెర్మినల్ వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సు నడుపుతున్నట్టు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో బుధవారం ఆమె మాట్లాడుతూ నూతనంగా చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభమైనందున రైల్వే ప్రయాణికులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు 10 నిమిషాలకో బస్సు నడుపుతున్నామన్నారు. రూట్ నెంబర్ 250సీ సికింద్రాబాద్ బ్లూసీ పాయింట్ నుంచి ఉదయం 4.30 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు వయా హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, హెచ్ పీసీఎల్ మీదుగా ప్లాట్ ఫాం నెంబర్ 1 చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు, అక్కడి నుంచి సికింద్రాబాద్‌కు బస్సు సౌకర్యం ఉందని చెప్పారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ నుంచి చెంగిచెర్ల, ఉప్పల్, రామంతాపూర్ మీదుగా బోరబండకు ప్రతి రోజు 40 నిమిషాలకు ఒక్క బస్సు కొత్తగా ప్రారంభించినట్టు చెప్పారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా అదనంగా నడిపే ప్రత్యేక రైళ్లలో ప్రయాణించే ప్రయాణికుల కోసం ప్రతి రోజు ఉదయం, సాయంత్రం, రాత్రి వేళలో ఉప్పల్ నుంచి ప్లాట్ ఫాం నెంబర్-9 చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు అదనంగా బస్సులు నడుపుతున్నట్లు చెప్పారు. ఈ సౌకర్యాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆమె కోరారు.



- విద్యార్థి, యువజన సంఘాల నేతల డిమాండ్
- కాప్రా మండల విద్యాశాఖాధికారికి వినతి

నవతెలంగాణ-కాప్రా

కాప్రా మండల పరిధిలోని ఈసీఐఎల్, ఏఎస్‌రావు నగర్‌లోని సదాశివ హైస్కూల్ ప్రిన్సిపాల్ బొర్రా నాగేంద్రరావును అరెస్టు చేయాలని విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ నాయకులు డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్ బొర్రా నాగేంద్ర రావు పదో తరగతి విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ విద్యార్థి, యువజన, మహిళా సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర,ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివానంద్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి లింగం, ఎన్ఎస్‌యూఐ ఉప్పల్ అసెంబ్లీ అధ్యక్షుడు కిషోర్‌లు మాట్లాడుతూ.. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు ఆ గురుతర బాధ్యతను మర్చి సభ్యసమాజం తలదించుకునేలా ప్రవర్తించడం సిగ్గు చేటన్నారు. దేశంలో చట్టాలు రోజురోజుకూ కఠినతరం అవుతున్నా ఇలాంటి ఘటనలు పునరావృతం అవ్వడం బాధాకరమన్నారు. ఉత్తమ ఫలితాల పేరుతో స్పెషల్ క్లాసుల నిర్వహిస్తూ విద్యార్థినుల పట్ల వ్యవహరించిన తీరు దారుణం అన్నారు. ఇప్పటికైనా నాగేంద్రపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోని బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కాప్రా మండల విద్యాశాఖ అధికారి బాపు రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నేతలు స్వప్న, బిందు, తరుణ్,రవి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

'మహా మనిషి డాక్టర్ ఏఎస్‌రావు' చిత్ర బృందానికి అభినందన సభ




నవతెలంగాణ-కాప్రా

పూలే, అంబేద్కర్ స్ఫూర్తి గ్రూప్, ఎన్ఎఫ్‌సీ వారిచే ఆధ్వర్యంలో నిర్మించిన 'మహా మనిషి డాక్టర్ ఏఎస్‌రావు' డాక్యుమెంటరీ చిత్రానికి ఇంటర్నేషనల్ ఫీలింగ్ ఫెస్టివల్ విశాఖపట్నం వారిచే ఉత్తమ డాక్యుమెంటరీ ఫిల్మ్‌గా అవార్డు రావడానికి కారణమైన చిత్ర బృందాన్ని, డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక కార్యవర్గాన్ని అభినందించారు. కమలానగర్ సీఐటీయూ ఆఫీసు కాన్ఫరెన్స్ హాల్లో చేనేత వస్త్రాలతో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమానికి కే.మల్లేశం అధ్యక్షత వహించారు. ముందుగా డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి పి.బి చారి డాక్టర్ ఏఎస్ రావు జీవిత విశేషాలను, చిత్ర నిర్మాణానికి తోడ్పడిన కారణాలను విపులంగా వివరించారు. ఈసీఐఎల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆర్థికంగా సహకారం అందించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం వినయ్ కుమార్ సహకారంతో దాశరథి ఫిలిం సొసైటీ బాధ్యులుగా ఉన్న బీడీఎల్ సత్యనారాయణ, డైరెక్టర్ రఘురామచంద్ర వారి ఆధ్వర్యంలో ఎటువంటి కాంప్రమైజ్ కాకుండా చిత్ర నిర్మాణం జరిగిందని చెప్పారు. ఈ చిత్రానికి ఇంటర్నేషనల్ ఫీలింగ్ ఫెస్టివల్ ఒడిస్సా వారు ఉత్తమ బయోపిక్‌గా అక్టోబర్ 17వ తేదీన ఒడిస్సా భువనేశ్వర్‌లో ఇచ్చారని తెలిపారు. డిసెంబర్ 29వ తేదీన ఇంటర్నేషనల్ ఫీలింగ్ ఫెస్టివల్ విశాఖపట్నం వారిచే ఉత్తమ డాక్యుమెంటరీ ఫిల్మ్‌గా అవార్డు ప్రదానం చేశారని గుర్తు చేశారు. దీనికంతటికి సహకరించిన శ్రేయోభిలాషులు, డైరెక్టర్ రఘు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బీడీఎల్ సత్యనారాయణ, నటులు సాంకేతిక నిపుణులు కారణమని వారికి అందరికీ ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ ఎస్ రావు విజ్ఞాన వేదిక అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ ఈ చిత్ర నిర్మాణానికి కర్త కర్మ క్రియ పూర్తిగా తన భుజాన వేసుకొని పీబీ చారి కృషి చేశారని అన్నారు. ఉపాధ్యక్షుడు జి శివరామకృష్ణ మాట్లాడుతూ.. ఈచిత్ర నిర్మాణంలో నావంతు కృషి చేశానని అందులో విక్రమ్ సారాభాయ్ పాత్ర నాతో వేయించినందుకు ఆనందపడ్డాను అని చెప్పారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ చల్లా లీలావతి మాట్లాడుతూ..ఈ చిత్రం చాలా గొప్పగా తీయబడ్డదని, అందరికీ స్ఫూర్తిదాయకంగా ఉందని చెప్పారు. సీనియర్ స్ఫూర్తి నాయకులు శ్రీమన్నారాయణ చిత్ర నిర్మాణం అద్భుతంగా జరిగిందని చెప్పారు. ప్రధాన కార్యదర్శి పిబీ చారిని మల్లేశం , ఉపాధ్యక్షులు శివరామకృష్ణను రవి ఆనంద్, సహాయ కార్యదర్శి కర్రె మల్లేశంను కమలాకర్‌రావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ చల్లాలిలావతిని నరసింహారావు, అధ్యక్షులు గొడుగు యాదగిరిని బాలకృష్ణ చేనేత వస్త్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా గోవిందరావు వ్యవహరించారు. భవిష్యత్తులో మరిన్ని డాక్యుమెంట్రీ ఫిలిమ్స్ నిర్మాణం చేయాలని, అందులో హెూమీ జే బాబా లాంటి వారిని జీవితాలను తీయాలని మల్లేశం కోరారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలేకు నివాళులర్పించారు.

వ్యక్తిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు

- నిందితుడిని రిమాండుకు తరలింపు



నవ తెలంగాణ - జవహర్ నగర్

నాలుగు సంవత్సరాల చిన్నారి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఓ వ్యక్తి పై జవహర్ నగర్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలాజీ నగర్ వికలాంగుల కాలనీలో మంగళవారం సాయంత్రం ఇంట్లో ఆడుకుంటున్న నాలుగేండ్ల బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన షేక్ ఓమర్ (46) పై బుధవారం పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అతడిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది



- మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి
- మూడుచింతలపల్లి మండల వ్యవసాయ సేవా సహకార సంఘం భవనం ప్రారంభం

నవతెలంగాణ - శామీర్ పేట

రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని మాజీ ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి అన్నారు. బుధవారం శామీర్ పేట సొసైటీ పరిధిలో మూడుచింతలపల్లి మండల కేంద్రంగా లక్ష్మాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో నూతనంగా నిర్మించిన వ్యవసాయదారుల సేవా సహకార సంఘం నూతన కార్యాలయాన్ని, అగ్రిబోట్ లెట్లను సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సిములు యాదవ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం శామీర్‌పేట సొసైటీ చైర్మెన్ మధుకర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోతహశీల్దార్ వెంకట నర్సింహా రెడ్డి, నర్సింహా రెడ్డి, భాస్కర సుబ్రహ్మణ్యం, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య యాదవ్, మాజీ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి , మాజీ సర్పంచులు సింగం ఆంజనేయులు, జాం రవి, మాజీ ఎంపీటీసీ నాగరాజు, సొసైటీ డైరెక్టర్లు విష్ణు, కొండా భిక్షపతి, భూమి రెడ్డి, వంగ దీప, భావ్ సింగ్, ప్రతాప్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్, చంద్రకళ, నర్సిములు, నాయకులు వంగ లక్ష్మారెడ్డి, బండి జగన్నాధం లక్ష్మణ్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, కిసరి నర్సిములు, కటికెల గోపి, లక్ష్మణ్, యూసుఫ్, శశిదర్ రెడ్డి, సొసైటీ సీఈఓ నర్సింహులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్‌పై హైడ్రా ఫోకస్

- చింతల చెరువును సందర్శించిన కమిషనర్ ఏవీ రంగనాథ్



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రభుత్వ భూముల పరిరక్షణకు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా బోడుప్పల్ కార్పొరేషన్ లో ఫోకస్ పెంచింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగానథ్ బుధవారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని చింతల చెరువు దిగువ భాగంలో చేపట్టిన బహుళ అంతస్తుల భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు చింతల చెరువు కట్టను కబ్జా చేసి చేపట్టిన బహుళ అంతస్తుల భవనం నిర్మాణం గురించి వివరించారు. అనంతరం బోడుప్పల్ మేయర్, డిప్యూటీ మేయర్లు మాట్లాడుతూ చింతల చెరువు కట్టను అనుకోని ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా గత పాలక పార్టీలో పెద్దమనిషిగా చెలామణి అయిన మాజీ ఎమ్మెల్యే చెరువు స్థలంతో పాటు, పార్కుకు కేటాయించిన స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మించాడని తెలిపారు. దాంతో చెరువు దిగువ భాగాన ఉన్న కాలనీ వాసులు తీవ ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ చెరువు స్థలం, పార్క్ స్థలం కబ్జాకు గురైనట్లు మాకు ఫిర్యాదులు వచ్చాయని, దీనిపై అన్ని శాఖల అధికారులతో సంయుక్త విచారణ జరిపి వచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివశంకర్, కొత్త విక్రం గౌడ్,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పతంగులకు చైనా మంజాను వాడొద్దు

- షర్మిల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు కాలేషా షర్మిల
- పిల్లలకు పతంగుల పంపిణీ



నవతెలంగాణ - జవాహర్ నగర్

పతంగులకు ప్రమాదకరమైన చైనా మంజాను వాడొద్దని, అది మనుషుల ప్రాణాలు తీస్తుందని షర్మిల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు కాలేషా షర్మిల అన్నారు. బుధవారం జవహర్ నగర్‌లో ఆమె నివాసంలో 500 మంది పిల్లలకు బరెల్లి మాంజా, పతంగులను షర్మిల చారిటబుల్ ట్రస్ట్‌కు సహాయకారి నాగసూర్య కుమారి, పిల్లలు సంకీర్త్, లలితాధిత్య పేర్లతో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిల్లలకు, పెద్దలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పిల్లల మానసిక ఎదుగులకు పతంగీ(కైట్స్)లు ఎంతోగానో ఉపయోగ పడుతాయన్నారు. వారి ఆనందం పెద్దలకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని గుర్తు చేశారు. సంక్రాంతి కుటుంబ సమేతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పతంగుల ఆట మమతానురాగాలు తెస్తుందన్నారు.

ప్రతీ షాపు ముందు చెత్త డబ్బాలు ఏర్పాటు చేయాలి

- ఉప కమిషనర్ జి.రాజు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

స్వచ్ఛ భారత్‌లో భాగంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి షాపు, వాణిజ్య సముదాయాల ముందు ప్రజలకు ఉపయోగపడేలా చెత్త డబ్బాలు ఏర్పాటు చేయాలని మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జి రాజు సూచించారు. సర్కిల్ పరిధిలోని మల్కాజిగిరిలో ఓ షాపు దగ్గర సహాయక వైద్యాధికారి డా. మంజుల కలిసి చెత్త డబ్బాను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ డబ్బా కనీసం 30 లీటర్ల సామర్థ్యం కలిగి ఉండాలన్నారు. అస్సలు లేకపోవడం కానీ, చిన్న డబ్బా, పాత బకెట్లు, పెయింట్ డబ్బాలు, థర్మాకోల్ డబ్బాలు, తట్టలు వంటివి అనుమతించబోమన్నారు. డబ్బాలను వెంటనే ఏర్పాటు చేయకపోతే సదరు షాపుకు కనీసం రూ.5 వేలు జరిమానా లేదా షాపు లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. చెత్తను బాధ్యతగా స్వచ్ఛ ఆటోలకు మాత్రమే ఇవ్వాలని సూచించారు. దీనితో రహదారుల పై పడే చెత్త 70 శాతం తగ్గుతుందన్నారు. సర్కిల్ పరిధిలో ఉన్న వ్యాపారులు చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం పర్యావరణాన్ని కాపాడుదామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదాల్లో మధ్య వయస్సు వారే అధికంగా మృతి



- హెల్మెట్ ధరించడంతో ప్రమాదం నుంచి బయటపడొచ్చు
- మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ- మేడ్చల్

రోడ్డు ప్రమాదాల్లో మధ్య వయస్సు వారే అధికంగా మృతి చెందుతున్నారని మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024ఏడాదిలో మధ్య వయస్సు వారే అధికంగా మృతి చెందారని తెలిపారు. 113 ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. వాహనదారులు వ్యతిరేక దిశలో ప్రయాణించకుండా మేడ్చల్ 44 జాతీయ రహదారిపై యూటర్న్‌లను పెంచామని చెప్పారు. మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలపై 70కి పైగా అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. కుటుంబ పెద్ద మృతి చెందితే కుటుంబాలు వీధిన పడతారని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాల బారినపడకుండా ఉండవచ్చని సూచించారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా ప్రయాణించిన వారిపై, వ్యతిరేక దిశలో వాహనం నడిపిన ఘటనలపై 32 కేసులు నమోదు చేశామన్నారు. జాతీయ రహదారిపై 7బ్లాక్ స్పాట్లు ఉండగా వాటిని 5కు తగ్గించామన్నారు. సమావేశంలో ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్ పాల్గొన్నారు.

అలియాబాద్ రైతు వేదికను సందర్శించిన రాజస్థాన్ వ్యవసాయ శాఖ సెక్రటరీ రాజన్ విశాల్



నవతెలంగాణ -శామీర్ పేట

మండలంలోని అలియాబాద్ రైతువేదికను బుధవారం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రాజస్థాన్ రాష్ట్ర వ్యవసాయ సెక్రటరీ రాజన్ విశాల్ ఐఏఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని రైతువేదికల పనితీరు తెలుసుకోవటానికి వచ్చినట్టు తెలిపారు.అందులో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ పని తీరుని చూసి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయ డీడీఏ సింగారెడ్డి, ఏడీఏ వినోద్ కుమార్, మేడ్చల్ ఏడీఏ వెంకట్రామ్ రెడ్డి, ఏఓ రమేష్, ఏఈఓలు రవి కుమార్, సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

యాద్గార్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో సౌచాలయాలు ప్రారంభం



నవతెలంగాణ-కీసర

యాద్గార్‌పల్లి ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం అమ్మ ఆదర్శ పాఠశాల, ఎంపీటీసీ నిధులతో నిర్మించిన సౌచాలయాలను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ లక్మపావుల ప్రేమలత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్పకళ మాట్లాడుతూ విద్యార్థుల అవసరాల మేరకు సౌచాలయాలు ఎంపీటీసీ, అమ్మా ఆదర్శ పాఠశాల నిధుల నుండి నిర్మించడం అభినందనీయం అన్నారు. సౌకర్యాలు కల్పించినప్పుడే విద్యార్థులు చదువులో రాణిస్తారన్నారు. పాఠశాలల్లో వివిధ సౌకర్యాల కల్పనలో సమాజం బాధ్యతగా పాలుపంచుకున్నప్పుడే పాఠశాలలు బాగుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చీర యాదగిరి ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి ఆయలంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో జనవరి 10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా జరిగే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లును స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 10వ తేది వైకుంఠ ఏకాదశి, బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహణ కార్యక్రమాలు ఏ విధంగా జరుపుకోవాలి, భక్తులకు ఏ విధమైన అసౌకర్యం జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయాలపై ఆలయ కమిటీ సభ్యులతో కలిసి చర్చించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉల్లెం బాలరాజ్, విక్రమ్, అశోక్ రెడ్డి, రాజశేఖర్, రామకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి స్పెషల్‌గా...

ముచ్చటగా మూడు రోజులు జరుపుకునే సంక్రాంతి పండుగంటే అందరికీ ఇష్టమే. రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో ఇళ్లన్నీ సందడిగా ఉంటాయి. ఇక గ్రామాల్లో అయితే వారం రోజుల ముందు నుంచే పిండి వంటలతో పండుగ మొదలవుతుంది. ఒకప్పుడు పది రకాల వంటలు చేసుకుంటే... ఇప్పుడు మూడు, నాలుగు వంటలతో సరిపెట్టుకుంటున్నారు. ఎందుకంటే గంటలు, రోజుల తరబడి పొయ్యి ముందు కూర్చునే తీరిక, ఓపిక ఎవ్వరికీ ఉండట్లేదు. అందుకే పిండి వంటల సంఖ్య రోజురోజుకీ తగ్గిపోతోంది. కానీ ప్రతి ఇంట్లో సంక్రాంతికి కచ్చితంగా చేసుకునే కొన్ని వంటలు ఉన్నాయి. అవేంటో చూద్దాం...

అరిసెలు

కావలసిన పదార్థాలు: బియ్యం - కిలో, బెల్లం తరుము - అరకిలో, నువ్వులు - వంద గ్రాములు, నీరు - తగినంత, యాలకులు: రెండు నుండి నాలుగు(మెత్తగా పొడిచేసుకోవాలి), నెయ్యి - అర కేజీ, నూనె - వేయించడానికి సరిపడా

తయారుచేయు విధానం: ముందుగా బియ్యాన్ని శుభ్రంగా కడిగి 24 గంటలు



నానబెట్టుకోవాలి. ఉదయం చిల్లులగిన్నెలో వడవేసి పిండి పట్టించుకోవాలి. పిండి తడి ఆరిపోకుండా మూత పెట్టి ఉంచుకోవాలి. తర్వాత స్టౌ మీద మందపాటి గిన్నె పెద్దది పెట్టుకుని అందులో చిదిమిన బెల్లాన్ని వేసి కొద్దిగా నీరు పోసి పాకం పట్టుకోవాలి. (అరిసెలు గట్టిగా కావాలంటే ముదురుపాకం, మెత్తగా కావాలంటే లేతపాకం) పాకం రాగానే నువ్వులు, నెయ్యి, యాలకుల పొడి వేసి కలుపుకోవాలి. తర్వాత బియ్యం పిండి ఒకరు వేస్తుంటే మరొకరు ఉండ చుట్టకుండా కలపాలి. ఉండలు చేసుకోవడానికి వీలుగా ఉండేంతవరకూ పిండి పోసి కలపాలి. ఇలా పిండి పాకంతో తయారు చేసుకొన్న తర్వాత స్టౌపై ఫ్రైయింగ్ పాన్ పెట్టుకోవాలి. అందులో నూనె వేసి కాగనివ్వాలి. ఈలోపు పిండిని చిన్న చిన్న ఉండలు చేసుకొని ప్లాస్టిక్ కవర్ మీద అరిసెలు వత్తుకొని కాగిన నూనెలో వేసి వేయించుకోవాలి. బంగారు వన్నె రాగానే వాటిని తీసి అరిసెల పీటపై (గరిటెలు కూడా ఉంటాయి) ఉంచి వత్తుకోవాలి. దీనివల్ల అరిసెల్లో అదనంగా ఉన్న నూనె పోతుంది. వీటిని ఆరబెట్టుకోవాలి. ఆరిన తర్వాత భద్రపచుకోచ్చు. ఇవి ఒక నెల రోజుల పాటు నిల్వ ఉంటాయి. అంతే నోరూరించే అరిసెలు రెడీ..!

కొబ్బరి బూరెలు

కావాల్సిన పదార్థాలు: బియ్యం - 1 కేజీ, పచ్చి కొబ్బరి ముక్కలు - ఒకటిన్నర నుంచి రెండు కప్పులు, బెల్లం - 600 గ్రాములు, యాలకుల పొడి - టీస్పూను, నెయ్యి - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - డీప్ ఫ్రైకి తగినంత.

తయారీ విధానం: ముందుగా ఒక గిన్నెలో బియ్యాన్ని తీసుకొని శుభ్రంగా కడిగి కనీసం 20 గంటలపాటు నానబెట్టుకోవాలి. అయితే, ఇలా బియ్యాన్ని నానబెట్టుకున్నప్పుడు మధ్యమధ్యలో నీరు మారుస్తుండాలి. లేదంటే బియ్యం వాసన వచ్చే అవకాశం ఉంటుంది.(రేషన్ బియ్యం అయితే బూరెలు మరింత రుచికరంగా, సాఫ్ట్‌గా వస్తాయి) ఆవిధంగా బియ్యాన్ని నానబెట్టుకున్న తర్వాత నీళ్లు లేకుండా వడకట్టి ఫ్యాన్ కింద ఒక పొడి గుడ్డపై పలుచగా పరచి ఆరబెట్టుకోవాలి. మరీ, డ్రైగా ఆరబెట్టుకోకుండా చేతితో పట్టుకుంటే కాస్త తడి తగిలేవిధంగా ఉండాలి. తర్వాత మిక్సీ జార్‌లో ఆరబెట్టుకున్న బియ్యాన్ని వేసుకొని మెత్తని పిండిలా గ్రైండ్ చేసుకోవాలి. ఒక వెడల్పాటి ప్లేట్ తీసుకొని అందులో మిక్సీ పట్టుకున్న పిండిని జల్లించుకొని చేతితో చక్కగా అదిమి పక్కనుంచాలి. ఇప్పుడు మరో మిక్సీ జార్ తీసుకొని అందులో సన్నగా కట్ చేసుకున్న పచ్చి కొబ్బరి ముక్కలు వేసుకొని తురుములా మిక్సీ పట్టుకొని పక్కన పెట్టుకోవాలి. తర్వాత పాకం కోసం స్టౌపై గిన్నె పెట్టుకొని బెల్లం, పావు లీటర్ నీరుపోసి మరిగించుకోవాలి. బెల్లం పూర్తిగా కరిగాక మరో బౌల్‌లోకి దాన్ని వడకట్టుకోవాలి. అనంతరం వడకట్టుకున్న బెల్లం నీళ్ల గిన్నెను మళ్లీ స్టౌపై ఉంచి మీడియం ఫ్లేమ్ మీద పాకం వచ్చేంత వరకు కలుపుతూ ఉడికించుకోవాలి. పాకం ఎలా రావాలంటే ఉండకట్టకూడదు, అలాగని లేతపాకం కాకుండా కాస్త ఉండకడుతున్నట్లు ఉండాలి. అయితే పాకం సరిగ్గా వచ్చిందని ఎలా తెలుసుకోవాలంటే ఒక చిన్న బౌల్‌లో కొద్దిగా నీరు తీసుకొని అందులో గరిటెతో కొద్దిగా పాకాన్ని వేసుకుంటే అది మరీ ఉండకట్టకుండా చేతితో తీసుకుంటే కాస్త జారుడుగా ఉండాలి.



ఆవిధంగా పాకం వచ్చాక మరో రెండు నిమిషాల పాటు మీడియం ఫ్లేమ్ మీద ఉడికించుకోవాలి. ఆ తర్వాత మిక్సీ పట్టుకున్న కొబ్బరి తురుము, యాలకుల పొడి వేసి బాగా కలిపి 5 నుంచి 10 నిమిషాల పాటు ఉడికించాలి. అనంతరం అందులో నెయ్యి వేసుకొని కలుపుకోవాలి. పాకంలో వేసిన కొబ్బరి ఉడికి, కాస్త చిక్కగా మారాక స్టౌ ఆఫ్ చేసుకొని దింపుకోవాలి. ఇప్పుడు ఆ పాకంలో ముందుగా మిక్సీ పట్టుకున్న తడి బియ్యప్పిండిని కొద్దికొద్దిగా వేసుకుంటూ కలుపుకోవాలి. అయితే పిండి సాఫ్ట్‌గా, జారుతూ ఉండాలని గుర్తుంచుకోవాలి. ఆ విధంగా పిండిని సిద్ధం చేసుకున్నాక దానిపై కొద్దిగా నెయ్యి చల్లుకొని మూతపెట్టి 10 నిమిషాల పాటు చల్లార్చుకోండి. అంటే పిండి చేతితో పట్టుకోవడానికి వీలుగా ఉండాలి. ఇప్పుడు స్టౌపై కడాయి పెట్టుకొని ఆయిల్ వేసి వేడి చేసుకోవాలి. అనంతరం చల్లారిన పిండిని కొద్దిగా తీసుకొని పాలిథిన్ కవర్ లేదా బటర్ పేపర్ మీద కాస్త నెయ్యిని అప్లై చేసి అరిసెల మాదిరిగా వత్తుకోవాలి. ఆపై నెమ్మదిగా కాగుతున్న నూనెలో వేసుకోవాలి. తర్వాత గరిటెతో బూరె మీదికి కొద్దిగా ఆయిల్ తోస్తుండాలి. అప్పుడు అది చక్కగా పొంగుతుంది. అలా పొంగిన తర్వాత మరో సైడ్‌కి తిప్పుకోవాలి. రెండు వైపులా చక్కగా వేగిన తర్వాత ప్లేట్‌లోకి తీసుకోవాలి. ఇలా పిండి మొత్తాన్ని ప్రిపేర్ చేసుకోవాలి. అంతే ఎంతో రుచికరంగా ఉండే కొబ్బరి బూరెలు రెడీ!

అయితే ఆయిల్‌లో వేసుకునేటప్పుడు కొబ్బరి బూరెలు విరిగిపోతున్నాయి, పాకం సరిగ్గా రాలేదనుకుంటే ఈ టిప్ ఫాలో అవ్వండి. అదేంటంటే మీరు పిండి మిక్స్ చేసుకున్న గిన్నెను మళ్లీ స్టౌపై పెట్టి సన్నని సెగ మీద గరిటెతో కలుపుతూ 10 నిమిషాల పాటు ఉడికించండి. అలా చేయడం వల్ల అందులో ఉండే తేమ అంతా పోయి పాకం కాస్త గట్టిపడుతుంది. ఆ తర్వాత పైన చెప్పిన విధంగా బూరెలు చేసుకుంటే సరిపోతుంది.

నువ్వుల లడ్డు

కావల్సిన పదార్థాలు: బెల్లం తురుము - ఒక కప్పు, నువ్వులు - ఒక కప్పు.

తయారు చేసే విధానం: నువ్వులను ఇసుక లేకుండా శుభ్రంగా జల్లెడ పట్టి, స్టవ్‌పై దోరగా వేగించాలి. ఒక పెద్ద గిన్నెలో బెల్లం తురుము, సరిపడా నీళ్లు పోసి మరిగించాలి. తీగ పాకం వచ్చాక నువ్వులను అందులో వేసి కలపాలి. తర్వాత



చేతులను తడుపుకుంటూ మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని ఉండలు కట్టాలి. ఈ నువ్వుల లడ్డూలను రెండు గంటల పాటు ఆరబెట్టాలి. ఆపైన గాలి దూరని డబ్బాలో నిల్వ చేసుకుంటే చాలా రోజులు తాజాగా ఉంటాయి.

సకినాలు

కావల్సిన పదార్థాలు: బియ్యం - రెండు కప్పులు, నువ్వులు - పావు కప్పు, వాము - రెండు టీ స్పూన్లు, నూనె - సరిపడా, ఉప్పు - తగినంత.



తయారు చేసే విధానం: బియ్యాని బాగా కడిగి నాలుగు గంటల పాటు నానబెట్టాలి. తర్వాత ఆ బియ్యాన్ని మిక్సీ లేదా గ్రైండర్‌లో రుబ్బాలి. ఆ టైమ్‌లో కొన్ని నీళ్ల చిలకరించాలి. అయితే పిండి మరీ గట్టిగా, మరీ పలుచగా లేకుండా చూడాలి. తర్వాత ఒక మెత్తటి గుడ్డను పరిచి, పిండితో గుండ్రంగా మెలితిప్పుతూ మూడు, నాలుగు చుట్లు చుట్టాలి. వాటి తడి పూర్తిగా ఆరాక నూనెలో వేగించాలి.

ముగ్గులు మరింత అందంగా....

పండగ వేళ ముగ్గులతో అందరూ ఇంటి ముందు అలకరిస్తుంటారు. సులభంగా ముగ్గులు వేసి కూడా వాటిని ఎంతో అందంగా చేయొచ్చు... అవేంటో ఓసారి చూద్దాం...



- ముందుగా ముగ్గులు వేసాక..ఆకర్షణీయమైన రంగులను ఉపయోగించండి. నీలం, పసుపు, ఎరుపు రంగులు ముగ్గుల్ని మరింత అందంగా చేస్తాయి.
- ముగ్గుల్లో చిన్న దీపాలు, పువ్వులు, కుంకుమ లాంటివి పెట్టడం వల్ల వాటి అందం పెరుగుతుంది.
- పువ్వుల రెక్కలతో ముగ్గుని డెకరేట్ చేస్తే అవి ఎంతో అందంగా ఉంటాయి.
- లేదంటే పెద్ద పెద్ద బంతి పువ్వులు, చామంతి పువ్వులు పెట్టినా అందంగా కనిపిస్తాయి.
- ముఖ్యంగా పసుపు లేదా ఆరంజ్ బంతి పువ్వులు ఉపయో గించి.. అందమైన ముగ్గుగా తయారు చేసుకోవచ్చు. లేదంటే ఏదై నా చాలా సులభంగా ఉండే ముగ్గు వేసి.. దాని చుట్టూ దీపాలు, రోజా పువ్వులు పెట్టినా ఎంతో అందంగా ఉంటాయి.

ప్రభుత్వ భూముల్ని గుర్తించండి

(మొదటిపేజీ తరువాయి)



ఖరారు, బ్యాంకు రుణాలు వంటి అన్ని కార్యకలాపాలను వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. బుధవారంనాడాయన ప్రజాభవన్ నుంచి మంత్రులు దనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖతో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్‌హెచ్‌జీలకు సోలార్ పవర్ ప్లాంట్ల కేటాయింపుపై ఇప్పటికే ఇంధనశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖల మధ్య గత ఏడాది నవంబర్ 19న ఒప్పందం కుదిరిందనీ, దాన్ని వెంటనే అమల్లోకి తేవాలని చెప్పారు. ఐదేండ్లలో మహిళలను కోటీశ్వరుల్ని చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందనీ, అందుకోసం వారికి పెద్ద ఎత్తున వడ్డీలేని రుణాలను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ఆ సొమ్ముతో మహిళా స్వయం సమృద్ధి సంఘాలు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి, వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు కోసం ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలని సూచించారు. దీనికోసం టీజీరెడ్కో సంస్థ ఇప్పటికే టెండర్లు పిలిచిందనీ, త్వరలో వాటిని ఓపెన్ చేసి, ఖరారు చేస్తామన్నారు. ప్రధానంగా దేవాదాయ, ఇరిగేషన్ శాఖల ఆధీనంలోని భూములను గుర్తించాలని చెప్పారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ, స్తంభాలు వేసి విద్యుత్ లైన్ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికీ ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్ అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. కలెక్టర్లు ఆ దిశగా పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బ్రతుకుతారని చెప్పారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందనీ, పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం కూడా అధికారులు భూముల్ని సేకరించాలని ఆదేశించారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా, ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని వివరించారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలన్నింటినీ సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించేలా గిరిజన శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టలతో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయనీ, వాటి పైన సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను ఆదేశించారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు వల్ల ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. కేంద్రంలోని పీఎమ్ కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడిందనీ, ఆ దిశగా వారిని చైతన్యం చేయాలని చెప్పారు. టీజీ రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గిరిజనులకు భూమి లభ్యత ఎక్కువగా ఉన్నా, ఆదాయం తక్కువగా వస్తున్నదనీ, అందువల్ల అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు ప్రత్యేక దృష్టిపెడితే వారికి ప్రయోజనం జరుగుతుందని చెప్పారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ కృష్ణ భాస్కర్, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

విస్తరిస్తున్న పోస్టల్ సేవలు

(మొదటిపేజీ తరువాయి)

కరెక్షన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. దీనితో ప్రజలు, విద్యార్థులకు అనేక సమస్యలకు పరిష్కారం లభించినట్టు అయ్యింది.

పోస్టల్ ఇన్సూరెన్స్‌కు ఆదరణ

పోస్టల్ ఇన్సూరెన్స్‌కు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుంది. ఇప్పటి వరకు ఇన్సూరెన్స్ అంటే ఎల్ఐసీ లేదా ప్రయివేటు కంపెనీలే గుర్తుకొచ్చేవి. ఇప్పుడు పోస్టల్ ఇన్సూరెన్స్ మరింత మెరుగైన సేవల్ని అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఏజెంట్లను నియమించుకుంది. దీనివల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి కూడా లభిస్తుంది. ఏటా పాలసీలపై బోనస్‌ను ప్రకటిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24)లో నవంబర్ వరకు గ్రామ్ సురక్ష హోల్ లైఫ్ అష్యూరెన్స్ పాలసీలు 1,63,975 జారీ అయ్యాయి. గ్రామ్ సంతోష్ ఎండోమెంట్ అష్యూరెన్స్ పాలసీలు 14,94,549, గ్రామ్ సువిధ కన్వర్టబుల్ హోల్ లైఫ్ అష్యూరెన్స్ పాలసీలు 34,896 జారీ అయ్యాయి. ఇవి కాకుండా గ్రామీణ ప్రజల అవసరాలు, వారి ఆర్థిక స్థోమతను బట్టి చిన్న మొత్తాలతో పలు జీవిత బీమా పాలసీలను అందుబాటులోకి తెచ్చారు.

ఆదర్శవంతంగా...

బాలికల కోసం ప్రత్యేకంగా రూపొందించిన సుకన్య సమృద్ధి యోజన పథకం రాష్ట్రంలో విజయవంతమైంది. ప్రత్యేకించి తెలంగాణ సర్కిల్ అధికారులు ప్రతి పోస్టాఫీసులోనూ లక్ష్యాలను నిర్దేశించి, దేశంలోనే ఎక్కువ మంది బాలికలకు ఈస్కీంను అందుబాటులోకి తెచ్చారు. కీసర వంటి పలు గ్రామీణ ప్రాంత పోస్టాఫీసుల్లో అక్కడి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు సుకన్య సమృద్ధి యోజన పథకం కోసం ప్రత్యేక ఖాతాల్ని తెరిపించారు. పోస్టల్ సిబ్బంది, ఆయా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల సంయుక్త కృషితో పేద కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా దాతల ద్వారా బాలికలకు ప్రీమియం కట్టించారు. పోస్టల్ సిబ్బంది నిత్యం ప్రజలతో మమేకం కావడం వల్లే ఇది సాధ్యమైంది.

అన్ని సేవలు ఒకేచోట...

పోస్టాఫీసుల ద్వారా ప్రజలకు లభించని సేవ అంటూ లేదు. పాస్‌పోర్టుల్ని కూడా పోస్టాఫీసుల ద్వారానే జారీ చేస్తున్నారు. తాజాగా గ్రామీణ ప్రాంతాల్లో విదేశాలకువెళ్లే వారి సంఖ్య పెరగడంతో పాస్‌పోర్ట్ స్లాట్ల సంఖ్యను కూడా పెంచారు. పాస్‌పోర్టుల కోసం మారుమూల ప్రాంతాల ప్రజలు హైదరాబాద్‌కు రాకుండా, పోస్టాఫీసుల ద్వారానే దరఖాస్తుల స్వీకరణ, పోలీస్ వెరిఫికేషన్ సహా అన్ని సేవల్ని పక్కాగా అందిస్తున్నారు.

ఆర్డీల్లో రికార్డు

పోస్టల్ రికరింగ్ డిపాజిట్లను (ఆర్డీ) సేకరించడంలో తెలంగాణ సర్కిల్ రికార్డును సాధించింది. సాధారణ బ్యాంకులకంటే పాయింట్ 5 శాతం నుంచి 1 శాతం వరకు అధిక వడ్డీ రేట్లు పోస్టల్ ఆర్డీ ఖాతాల ద్వారా లభిస్తున్నాయి. సామాన్య, మధ్యతరగతి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, పోస్టల్ సేవింగ్స్ ఖాతాలను నిర్వహిస్తున్నారు. ప్రజలు పోస్టాఫీసులకు రాకుండా, పోస్టల్ సిబ్బందే గ్రామాలకు వెళ్లి, వారికి సేవలు అందిస్తుండటం గమనార్హం.

ఫ్రాంచైజీలు...

గ్రామీణ ప్రాంతాల్లో పోస్టల్ సేవల్ని విస్తరించేందుకు చదువుకున్న యువతీ యువకులకు పోస్టల్ ఫ్రాంచైజ్ కేంద్రాలను ఇస్తున్నారు. పోస్టాఫీసుల్లో లభించే సేవలన్నీ ఇక్కడ అందుబాటులో ఉంటాయి. స్టాంపుల విక్రయం మొదలు రికరింగ్ డిపాజిట్లు, సేవింగ్స్ ఖాతాలు, మనీఆర్డర్లు, కొరియర్, కార్గో, ఇన్సూరెన్స్ సేవలతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ ఇక్కడ ప్రజలకు లభిస్తుండటం విశేషం. తెలంగాణ సర్కిల్ పరిధిలోని 6,208 పోస్టాఫీసులకు తోడు ఈ ఫ్రాంచైజీలు అదనంగా సేవల్ని అందిస్తున్నాయి.

పేదల విశ్వాసమే మా విజయ రహస్యం
జీ హైమవతి, సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, హైదరాబాద్ సౌత్, ఈస్ట్ డివిజన్



ఆధార్ సహా అన్ని సేవల్ని పోస్టల్ శాఖ ఒకేచోట అందిస్తుంది. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో ఆధార్ సేవలకు విశేష స్పందన కనిపిస్తుంది. ప్రజలు స్వచ్ఛందంగా పోస్టాఫీసులకు వచ్చి ఇన్సూరెన్స్, రికరింగ్ డిపాజిట్ సహా పలు సేవల గురించి అడిగి తెలుసుకుంటున్నారు. ఒకప్పటి పోస్టాఫీసు సేవలకు, ఇప్పటి సేవలకు చాలా వ్యత్యాసం ఉంది. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ, ప్రజలకు మరింత చేరువుగా, వేగంగా సేవల్ని అందిస్తున్నాం. పేద, మధ్య తరగతి ప్రజల విశ్వాసంమే మమ్మల్ని నిలబెడుతుంది. మా సిబ్బంది కూడా వారితో స్నేహపూర్వకంగా, గౌరవంగా మెలగడమే మా విజయాల వెనుకున్న విజయ రహస్యం.

ఆధార్ తిప్పలు తప్పాయి
జీటీ జ్యోతి, ప్రధానోపాధ్యాయురాలు, బీఆర్ఆర్ గర్ల్స్ హైస్కూల్, బర్కత్‌పుర.



పోస్టల్‌శాఖ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు. స్కూల్లో విద్యార్థినుల ఆధార్ కరెక్షన్స్ కోసం వారికి లెటర్ రాయగానే మూడు రోజులు మా స్కూల్‌లోనే ప్రత్యేక క్యాంప్ నిర్వహించారు. దానివల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. మా స్కూల్ యాజమాన్యం కూడా మమ్మల్ని అభినందించింది. ఆధార్ సేవలు అందించిన సిబ్బంది చాలా ఓపిగ్గా, విద్యార్థులకు అర్థమయ్యేలా అన్ని విషయాలు వివరించారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులకు చాలా మేలు జరిగింది. యూడైస్ సహా ప్రభుత్వ రికార్డుల్లో విద్యార్థుల పేర్లు, డేట్ ఆఫ్ బర్త్, తల్లిదండ్రుల పేర్లు తప్పులు లేకుండా నమోదు చేయగలిగాం.

ఏపీ అక్రమ ప్రాజెక్టులపై అమీతుమీ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ అక్రమ ప్రాజెక్టులపై ఇక అమీతుమీ తేల్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది ఈ మేరకు కసరత్తు ప్రారంభించింది. రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇందుకు రంగం సిద్ధం చేస్తున్నది. ఎలాంటి అనుమతులు లేకుండా ఇప్పటికే అనేక ప్రాజెక్టులను ఏపీ చేపట్టిందనీ, తాజాగా బనకచర్ల ప్రాజెక్టును సైతం నిర్మించేందుకు సన్నాహాలు చేయడాన్ని ప్రభుత్వం తప్పుబడుతున్నది. కేంద్ర జల సంఘం, ఎన్‌జీటీ, సీడబ్ల్యూసీ అనుమతులు లేకుండా చేపడుతున్న పలు సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు అధ్యయనం చేస్తున్నారు. పాత వాటితోపాటు కొత్తగా చేపట్టిన ప్రాజెక్టులను పరిశీలిస్తున్నారు. శాటిలైట్ చిత్రాలతో ఈనెల 21, 22 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) సమావేశంలో ఏపీని నిలదీయాలని అధికారులు సమాలోచనలు చేస్తున్నారు. ఇందుకోసం ఆయా ప్రాజెక్టులకు చెందిన శాటిలైట్ చిత్రాలను సేకరించే పనిలో నీటిపారుదల శాఖ ఉంది. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలోనూ రాష్ట్రానికి రావాల్సిన గోదావరి, కృష్ణాజలాల్లో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. అంతేగాక అక్రమ ప్రాజెక్టులపై కేంద్రానికి, సీడబ్ల్యూసీకి లేఖలు రాయాలని ఆదేశించారు. ఈమేరకు నీటిపారుదల శాఖ ఈఎన్సీ జి అనిల్‌కుమార్ పర్యవేక్షణలో కొన్ని రోజులుగా ఈ విషయమై దృష్టిపెట్టారు. తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు తరహాలోనే ఏపీలో బనకచర్ల ప్రాజెక్టు నిర్మించడానికి అక్కడి చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. అవసరం లేకున్నా ఏపీ, ఈ ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నది. ఇప్పటివరకు కేంద్రం నుంచి గానీ, సీడబ్ల్యూసీ నుంచి గానీ ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో భారీ ప్రాజెక్టులు నిర్మించే క్రమంలో అనేక సవాళ్లు ఎదురవుతున్న సంగతి తెలిసిందే. వాటికి పరిష్కారాలు చూపకుండా ప్రభుత్వాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. గతంలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును అనుమతులు లేకుండానే ఏపీ చేపట్టింది. 2022లోనే దీనిపై తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. అలాగే గాలేరు నగరి, హంద్రినీవా ప్రాజెక్టుల నిర్మాణాలపై కూడా ఇబ్బందులు ఉన్నాయని తెలంగాణ విమర్శిస్తున్నది. వీటిని రూ.5 వేల కోట్లతో ఏపీ చేపట్టిన విషయం విదితమే. ప్రస్తుతం బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.

పోలవరంపై లేఖ

ఏపీ ప్రాజెక్టు పోలవరం మూలానా తెలంగాణకు నష్టం జరుగుతున్న సంగతి తెలిసిందే. పోలవరం, బనకచర్లపై ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష చేశారు. వరద జలాల ఆధారంగా గోదావరిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు ఎలాంటి అనుమతులు లేవని చెబుతూ లేఖ రాసేందుకు నీటిపారుదల శాఖ సన్నాహాలు చేస్తున్నది. పోలవరంతో భద్రాచలం ముంపునకు గురవుతున్న సంగతి తెలిసిందే. రెండు రాష్ట్రాల నీటివాటాలు తేలే వరకు బనకచర్ల పనులు ఆపాలని లేఖ రాసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విషయమై ఈఎన్సీ అనిల్‌కుమార్‌ను సంప్రదించగా త్వరలో లేఖ రాస్తామని చెప్పారు. ఏపీ అక్రమ ప్రాజెక్టులపై త్వరలో జరిగే కేఆర్ఎంబీ సమవేశంలో ప్రస్తావిస్తామని తెలిపారు. పోలవరం బనకచర్లపై లేఖ రాయాలని సీఎం ఆదేశించారని వివరించారు.

మందు బాబులకు తిప్పలు

రాష్ట్రానికి కింగ్ ఫిషర్ బీర్ల సరఫరా నిలిపివేత
రూ.900 కోట్ల బకాయిలు..ఉన్నాయని కంపెనీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మందు బాబులకు యునైటెడ్ బేవరీస్ కంపెనీ (యూబీఎల్) షాకిచ్చింది. తమకు చెల్లించాల్సిన బకాయిలు పేరుకుపోవడంతో తెలంగాణకు కింగ్ ఫిషర్ బీర్ల సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం బీర్ల ధరలను పెంచినా, తయారీదారులకు చెల్లించే బేస్ ధరను పెంచకపోవడంతో భారీ నష్టాలు వస్తున్నాయని యూబీఎల్ తెలిపింది. రాష్ట్రం నుంచి తమ కంపెనీకి రూ. 900 కోట్లు రావాల్సి ఉందని పేర్కొంది. ఈ జాప్యం కూడా కంపెనీ నష్టాలకు కారణమైందని వెల్లడించింది. ఈ మేరకు తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్‌కు యూబీఎల్ లేఖ రాసింది. బుధవారం నుంచే సరఫరాను నిలిపి వేస్తున్నామని ప్రకటించింది. కింగ్ ఫిషర్, కింగ్ ఫిషర్ స్ట్రాంగ్, కింగ్ ఫిషర్ అల్ట్రా, కింగ్ ఫిషర్ అల్ట్రా మ్యాక్స్‌తో పాటు ఇతర బ్రాండ్లను నిలిపివేస్తున్నట్టు ఈ లేఖలో పేర్కొంది. తెలంగాణలో బీర్ల అమ్మకాల్లో కింగ్ ఫిషర్ బ్రాండ్ల వాటా దాదాపు 60 నుంచి 70 శాతం ఉంటుందని గణాంకాలు చెబుతున్నాయి. ఈనేపథ్యంలో రానున్న ఎండాకాలంలో మందు బాబులకు తిప్పలేనని భావిస్తున్నారు.

రేట్లు పెంచనందుకే బీర్ల సరఫరా నిలపివేత
బకాయిల విషయంలో యూబీఎల్ తప్పుడు ప్రచారం
బేవరేజ్ కంపెనీల ఒత్తిళ్లకు లొంగం : ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



యునైటెడ్ బేవరీస్ కంపెనీ (యూబీఎల్) అడిగినట్టు బీర్ల రేట్లు పెంచనందుకే తెలంగాణకు ఆ కంపెనీ కింగ్‌ఫిషర్ బీర్ల సరఫరాను నిలిపి వేసిందని ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలోని మీడియా పాయింట్ వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సదరు కంపెనీ 33 శాతం ధరలు పెంచమని అడుగుతోందని తెలిపారు. ఇలా పెంచితే రూ.150గా ఉన్న బీర్ రూ.250కి పెరుగుతుందని అన్నారు. బేవరేజ్ సంస్థలు అడిగినట్టు రేట్లు పెంచితే ప్రజలపై భారం పడుతుందని మంత్రి వివరణ ఇచ్చారు. వాస్తవం ఇలా ఉంటే బకాయిల కోసమే సరఫరా ఆపామని యూబీఎల్ తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి ఆరోపించారు. రేట్లు పెంచేందుకు రిటైర్డ్ జడ్జితో కమిటీ వేశామనీ, నివేదిక వచ్చాక దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. "గత ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేసింది. వాటికి నెలకు రూ.6,500 కోట్లు నెలవారీగా అసలు, వడ్డీలు చెల్లిస్తున్నాం వివిధ సంస్థలకు సంబంధించి రూ. 40 వేల కోట్ల పెండింగ్ బిల్లులు పేరుకుపోయాయి. ఇందులో ఎక్సైజ్ శాఖకు సంబంధించి రూ. 2.500 కోట్ల వరకు ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రూ.1130.99 కోట్లు చెల్లించాం. యూబీఎల్ సంస్థ చెబుతున్నట్టుగా రూ.900 కోట్లు పెండింగ్‌లో లేవు. రూ.658.95 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉంది" అని మంత్రి వివరణ ఇచ్చారు. కర్నాటకలో రూ.190, ఏపీలో రూ.180 బీర్ల ధరలుంటే, తెలంగాణలో రూ.150 మాత్రమే ఉందని గుర్తు చేశారు. బేవరేజ్ కంపెనీల ఒత్తిళ్లకు ప్రభుత్వం లొంగబోదని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

బీర్ల నిలిపివేతలో కుట్ర కోణం

స్థానిక బ్రాండ్ల అమ్మకాల కోసమే సర్కార్ నాటకాలు : మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యునైటెడ్ బేవరీస్ కంపెనీ (యూబీఎల్) తమ ఉత్పత్తులైన కింగ్‌ఫిషర్ బీర్ల నిలిపివేతలో కుట్ర కోణం దాగుందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా విమర్శించారు. బీర్ల సరఫరాకు సంబంధించి బకాయిలు చెల్లించడంలో టీజీబీసీఎల్ విఫలమవడంతోనే సదరు సంస్థ ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. స్థానిక బీర్ల బ్రాండ్లైన 'భూమ్.. భూమ్, బిర్యాని బీర్' కంపెనీలను ప్రమోట్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం యూబీఎల్‌కు బకాయిలు చెల్లించడం లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ సర్కార్ ప్రాధాన్యతా క్రమంలో బేవరేజెస్ కంపెనీలకు బకాయిలు చెల్లించేదనీ, అదే విధానాన్ని పాటించాలని రేవంత్ సర్కార్‌కు ఆయన సూచించారు.

రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత



ఏపీ ప్రజల సేవే మా సంకల్పం

- మీ ఆశీర్వాదంతోనే కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం
- విశాఖలో ప్రధాని మోడీ
- రూ.2 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

విశాఖపట్నం : ఏపీలోని విశాఖలో ప్రధాని మోడీ బుధవారం పర్యటించారు. రెండు లక్షల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనల, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గురువారం విశాఖకు చేరుకున్న ప్రధాని ముందుగా రోడ్ షో ద్వారా ఏయూ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభ వేదికకు చేరుకున్నారు. అక్కడ రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి మోడీ మాట్లాడారు. 'మీ ఆశీర్వాదం వల్లే కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చింద'న్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం సహకరిస్తామని మాటిచ్చిన ప్రధాని.. విశాఖ ప్రజల చిరకాల కోరిక విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ నెరవేరబోతుందన్నారు. ఏపీ ప్రజల సేవే మా సంకల్పమని సభా వేదిక ద్వారా తెలియజేశారు. ఏపీకి అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తామని మోడీ హామీనిచ్చారు. ఏపీ ప్రజల ప్రతిభతో ఐటీకి ఏపీ కేంద్రంగా మారబోతోందని చెప్పారు.విశాఖకు చేరుకున్న ప్రధానికి ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆ రాష్ట్ర గవర్నర్ నజీర్‌లు ఘనస్వాగతం పలికారు. విశాఖలో రోడ్ షో ద్వారా ఏయూ కాలేజీలో బహిరంగసభకు చేరుకొని ముందుగా ఏపీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి చెందడానికి అన్ని అవకాశాలు మెండుగా ఉన్న రాష్ట్రం ఏపీ అని మోడీ చెప్పారు.రాష్ట్రాభివద్ధి కోసం ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి సహాయ, సహకారాలు అందిస్తుందని మోడీ తెలిపారు. ప్రధాని విశాఖ పర్యటనకు వచ్చి ఏపీలో చేపట్టబోయే రూ.2లక్షల కోట్ల ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్రాభివృద్ధికి మోడీ అందిస్తున్న సహాయానికి ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎంలతో పాటు మంత్రులు లోకేశ్, అనిత, టీజీ భరత్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

తిరుపతిలో విషాదం

(మొదటిపేజీ తరువాయి)

అందించారు. రుయా ఆస్పత్రికి కలెక్టర్ వెంకటేశ్వర్, తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు చేరుకొని వైద్య సేవలను పర్యవేక్షించారు. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, సత్యనారాయణపురం బైరాగిపట్టెడ రామానా యుడు స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాల్లో భక్తుల మధ్య తోపులాట చోటు చేసుకున్నది.

గేట్ తెరవటంతో ప్రమాదం

గురువారం ఉదయం 5 గంటల నుంచి తిరుపతిలోని తొమ్మిది కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 94 కౌంటర్ల ద్వారా వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లు జారీ చేయాలని దేవస్థానం నిర్ణయించింది. అయితే, టోకెన్ల కోసం బుధవారం సాయంత్రమే భక్తులు భారీగా తరలివచ్చారు. ఆ సమయంలో ఒకరు అస్వస్థతకు గురయ్యారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులను బయటకు తరలించేందుకు గేట్ ఓపెన్ చేశారు. దీంతో ఒక్కసారిగా అంతా దూసుకురావడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్టు తెలుస్తున్నది. తొక్కిసలాటలో గాయపడిన బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. తోపులాట జరిగిన ప్రాంతాలకు విజిలెన్స్, పోలీసు బలగాలు భారీగా చేరుకున్నాయి. మరోవైపు, ఘటనా స్థలం వద్ద పరిస్థితి అదుపులోకి వచ్చినట్టు నగర పాలక కమిషనర్ తెలిపారు.

ఈ నెల 10, 11, 12 తేదీల్లో వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి మొదటి మూడు రోజులకు 1.20 లక్షల టోకెన్లను గురువారం ఉదయం జారీ చేయనున్నారు. మిగిలిన రోజులకు సంబంధించి ఆయా తేదీల్లో తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం, భూదేవి కాంప్లెక్స్‌లలో ఇవ్వనున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం తెలిపింది.

ఫార్మసిస్టుల సమస్యలపై స్పందించిన మంత్రి : బత్తిని సుదర్శన్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫార్మసిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను నెల రోజుల్లో పరిష్కరించేందుకు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించారని తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ (టీజీపీఏ) రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల ఫార్మసిస్టులపై మంత్రి అధికారికంగా నిర్వహించిన సమావేశంలో సమస్యలన్నింటినీ ప్రస్తావించి పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించినట్టు తెలిపారు. ఫార్మసీ యాక్ట్ 1948, సెక్షన్ 42ను కఠినంగా అమలు చేసి, వైద్యారోగ్యశాఖలో మందులున్న ప్రతి విభాగంలో ఫార్మసిస్ట్ పోస్టులు మంజూరు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-ఔషధి ప్రోగ్రాం విజయవంతంగా అమలయ్యేందుకు వీలుగా ముందు ఈ-హెచ్ఎంస్ అమలు చేయాలని సూచించారు.

ఫార్మసిస్టులను బ్రాంచ్ వన్ మెడికల్‌గా ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 3 ఫార్మసిస్ట్ పోస్టులు, డీఎంహెచ్ఓ స్టోర్స్, డీఐఓ, స్టేట్ వ్యాక్సిన్ స్టోర్స్, డీఎంఓ, టీబీ, లెప్రసీ, పల్లె దవాఖాన, బస్తీ దవాఖానాల్లో రెగ్యులర్ ఫార్మసిస్ట్ పోస్ట్స్ మంజూరు చేయాలన్నారు.

సెంట్రల్ మెడిసిన్స్ స్టోర్లలో ఫార్మసీ సూపర్ వైజర్, ఫార్మసిస్ట్ గ్రేడ్ 1, ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 రెగ్యులర్ పోస్టులు, 33 జిల్లాల్లోని డీఎంహెచ్ఓ ఫార్మసీ స్టోర్స్‌లో ఫార్మసీ సూపర్‌వైజర్ పోస్టులు మంజూరు చేయాల్సిన అవసరముందని సూచించారు. ప్రతి జిల్లా సీఎంఎస్ లేదా డీఎంహెచ్ఓ స్టోర్ల నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మెడిసిన్స్ రవాణా కొరకు వాహనం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టోర్‌లో ఏసీ సౌకర్యం ఉండాలనీ, ఫార్మసిస్ట్‌కు ల్యాప్‌టాప్‌లు ఇవ్వాలనీ, ఇతర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఆయుష్ డిపార్ట్మెంట్ నోటిఫికేషన్‌లో ఇచ్చిన 308 ఫార్మసిస్ట్స్ పోస్ట్‌లను డి.ఫార్మ్, బి.ఫార్మ్, ఎం.ఫార్మ్ చేసిన వారికే మాత్రమే ఇవ్వాలని కోరారు. ఇటీవల రెగ్యులర్ ఫార్మసిస్ట్స్ పోస్టుల భర్తీ కొరకు పరీక్ష వ్రాసిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఫార్మసిస్టులకు 30 శాతం వెయిటేజీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు ఫార్మసిస్టులకు సంబంధించి మంజూరు చేయాల్సిన పోస్టులు, పదోన్నతులు, ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఫార్మసిస్టుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు.

సీఎంను కలిసిన బ్యాడ్మింటన్ కోచ్ గోపీచంద్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల విషయంపై సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పూనుకోవడం శుభ పరిణామని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా సీఎంకు తెలిపారు.

అంతర్జాతీయ క్రికెట్‌కు గప్తిల్ గుడ్‌బై



వెల్లింగ్టన్ : న్యూజిలాండ్ స్టార్ క్రికెటర్ మార్టిన్ గప్తిల్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. 2009లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం 38ఏళ్ల గప్తిల్ 2022 అక్టోబర్‌లో చివరిసారిగా న్యూజిలాండ్ తరఫున ఆడాడు. మూడు ఫార్మాట్‌ల్లో కలిపి మొత్తం 367 మ్యాచ్‌లు ఆడాడు. కెరీర్‌లో 23 సెంచరీలు సాధించాడు. పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లోనూ తన సత్తా చాటుకున్నాడు. న్యూజిలాండ్ తరఫున టి20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు గప్తిల్ మాత్రమే. 122 టి20ల్లో 31.81సగటుతో 3,531 పరుగులు.. 198 వన్డేల్లో 7,346 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో న్యూజిలాండ్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. గప్తిల్ కంటే ముందు రాస్ టేలర్(8,607పరుగులు), స్టీఫెన్ ఫ్లెమింగ్(8,007) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. అరంగేట్రం చేసిన తొలి వన్డేలోనే సెంచరీ సాధించిన తొలి న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్‌గా ఘనత సాధించాడు. 47టెస్టుల్లో 29.38సగటుతో కేవలం 2,586పరుగులు మాత్రమే చేశాడు. ఈ క్రమంలో 2009 నుంచి 2016 వరకు పేలవఫామ్‌తో టెస్టుల్లో చోటు కోల్పోయాడు. 2009లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ, 2015 వన్డే ప్రపంచ కప్ క్వార్టర్‌ఫైనల్‌లో వెస్టిండీస్‌పై డబుల్ సెంచరీ సాధించాడు. వన్డేల్లో డబుల్ సెంచరీ కొట్టిన తొలి న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్‌గా రికార్డులు సృష్టించాడు. టి20లో రెండు సెంచరీలు నమోదు చేశాడు.

సత్తా చాటిన రిషభ్

ఐసిసి టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో చోటు



దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) ప్రకటించిన తాజా టెస్ట్ బ్యాటర్ల జాబితాలో టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్ సత్తా చాటాడు. ఐసిసి బుధవారం ప్రకటించిన టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో రిషబ్ పంత్ టాప్-10లో చోటు దక్కింది. ఆస్ట్రేలియాతో సిడ్నీ టెస్టులో రాణించిన పంత్.. ఏకంగా మూడు స్థానాలు మెరుగుపరుచుకొని 739 రేటింగ్ పాయింట్లతో 9వ స్థానంలో నిలిచాడు. సిడ్నీ టెస్టులో పంత్ తొలి ఇన్నింగ్స్‌లో 40, రెండో ఇన్నింగ్స్‌లో 61 పరుగులు చేశాడు. ఐసిసి తాజాగా వెల్లడించిన బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో టాప్-5లో ఎలాంటి మార్పులు లేవు. జో రూట్, హ్యారీ బ్రూక్, కేన్ విలియమ్సన్, యశస్వి జైస్వాల్, ట్రావిస్ హెడ్ వరుసగా మొదటి ఐదు స్థానాల్లో ఉన్నారు. దక్షిణాఫ్రికా కెప్టెన్ తెంబా బవుమా మూడు స్థానాలు మెరుగుపరచుకొని ఆరో ర్యాంకులో నిలిచాడు. పాక్ బ్యాటర్ బాబర్ అజామ్ ఐదు స్థానాలు ఎగబాకి 12వ ర్యాంక్‌లో ఉన్నాడు. భారత బ్యాటర్లు శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ మూడేసి స్థానాలు పడిపోయి 23వ, 27వ ర్యాంకులకు పరిమితమయ్యారు. ఆసీస్‌తో చివరి టెస్టుకు దూరంగా రోహిత్ శర్మ రెండు స్థానాలు దిగజారి 42వ ర్యాంకులో ఉన్నాడు. ఇక బౌలర్ల జాబితాలో ఆస్ట్రేలియా పేసర్ స్కాట్ బోలాండ్ ఏకంగా 29 స్థానాలు ఎగబాకి టాప్-10లోకి దూసుకొచ్చాడు. 745 పాయింట్లతో రవీంద్ర జడేజాతో కలిసి బోలాండ్ 9వ స్థానాన్ని పంచుకున్నాడు. భారత్‌తో జరిగిన చివరి టెస్టులో బోలాండ్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. మరోవైపు, జస్‌ప్రీత్ బుమ్రా భారత్ తరఫున అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన బౌలర్‌గా నిలిచాడు. గత వారం 907 పాయింట్లతో ఉన్న బుమ్రా ఈ వారం ఒక పాయింట్ మెరుగుపర్చుకుని టాప్‌లోనే కొనసాగుతున్నాడు. 2016లో అశ్విన్ 904 రేటింగ్ పాయింట్లు సాధించగా.. బుమ్రా దాన్ని గత వారం అధిగమించిన విషయం సంగతి తెలిసిందే.

సిడ్నీ పిచ్‌కు ఐసిసి రేటింగ్.. :

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్‌లో భాగంగా జరిగిన ఐదు టెస్ట్ మైదానాల రేటింగ్స్‌నూ ఐసిసి ప్రకటించింది. పెర్త్, అడిలైడ్ ఓవల్, గబ్బా, మెల్‌బోర్న్ పిచ్‌లకు 'వెరీ గుడ్' అని, సిడ్నీ పిచ్‌కు 'సంతప్తికరం' అనే రేటింగ్ ఇచ్చింది. ఇంతకుముందు పిచ్ రేటింగ్ విధానం ఆరు కేటగిరీలుగా ఉండేది. 2023లో దీన్ని నాలుగుకు (వెరీ గుడ్, సంతప్తికరం, అసంతప్తికరం, అన్‌ఫిట్) కుదించిన సంగతి తెలిసిందే.

పల్లెల వెనుకబాటుకు రోడ్లు లేకపోవడమే

- రోడ్డు సదుపాయం లేని ఆవాసాలు, గ్రామాలుండొద్దు
- ఆ లక్ష్యంతో పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం పని చేయాలి : మంత్రి సీతక్క



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సరైన రహదారి సౌకర్యాలు లేకపోవడంతోనే పల్లెలు వెనుకబాటుకు గురవుతున్నాయనీ, ప్రజా ప్రభుత్వంలో ప్రతి గ్రామానికీ రోడ్లు వేయాలనే లక్ష్యంతో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) ఆదేశించారు. ప్రజాప్రభుత్వంలో రోడ్డు సదుపాయం లేని ఆవాసాలు, గ్రామాలు ఉండకూడా చూడాలని నొక్కి చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లోని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ కార్యాలయంలో రూరల్ ఇంజినీర్లతో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. అందులో పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఈఎన్సీ కనక రత్నం, చీఫ్ ఇంజినీర్లు, సీఈలు, ఈఈలు పాల్గొన్నారు. 2.60 కోట్ల మంది ప్రజలకు పంచాయతీరాజ్ శాఖ ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. సీఎం ఆదేశాల మేరకు ప్రతి ఆవాసం నుంచి గ్రామపంచాయతీకి, అక్కడ నుంచి మండలానికి, జిల్లా కేంద్రానికి రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. రూ.2,600 కోట్లతో గ్రామీణ రహదారులను నిర్మిస్తున్నామన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గుండివాగు బ్రిడ్జి పదేండ్లుగా పూర్తికాలేదనీ, దానివల్ల దానివల్ల 40 మంది ప్రజలు వాగు దాటలేక చనిపోయారని గుర్తుచేశారు. గతంలో తన నియోజకవర్గంలోనూ సరైన గ్రామీణ రోడ్లు లేక ఎంతో మంది ఆత్మీయులను రోడ్డు ప్రమాదంలో కోల్పోయానని ప్రస్తావించారు. 30 మెట్రిక్ టన్నుల వాహనాలు నడిచేలా రోడ్ల సామర్థ్యాన్ని మెరుగుపరచాలని సూచించారు. కొత్త రహదారుల నిర్మాణ అంచనాలు పక్కాగా ఉండాలని ఆదేశించారు. ఇంజనీర్లే ఈ దేశ నిర్మాతలనీ, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, కాకతీయుల కాలం నాడు కట్టిన కట్టడాలు ఇంకా పటిష్టంగా ఉన్నాయని చెప్పారు. అదే రీతిన రూరల్ ఇంజనీర్లు కట్టే నిర్మాణాలు 10 తరాలకు పనికిరావాలని కోరారు. ప్రజలే మన బంధువులన్న విషయాన్ని గుర్తించి ఇంజనీర్లు పనిచేయాలని సూచించారు. పనులు సరిగా చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెడతామనీ, నాసిరకం పనులకు ఎన్‌ఓసిలిచ్చే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహానగరాల్లో రోడ్లు మెరిసినట్టుగానే పల్లెల్లో రహదారులు మెరవాలని సూచించారు. జిల్లా స్థాయిలో రూరల్ ఇంజినీర్లు ప్రతి 15 రోజులకు సమీక్ష నిర్వహించాలనీ, పనుల పురోగతి నివేదికలను ప్రతి 15 రోజులకు ఒకసారి నివేదించాలని ఆదేశించారు.

భాగ్యంగా అలరిస్తా..




ఐశ్వర్య రాజేష్

'ఇప్పటి వరకూ నేను చాలా సినిమాలు చేశాను. 'సంక్రాంతికి వస్తున్నాం' మాత్రం నాకు చాలా స్పెషల్. 'గోదారి గట్టు..' పాట అందరికీ రీచ్ అయ్యింది. నేను ఎయిర్‌పోర్ట్‌లో కనిపిస్తే, ప్రతి ఒక్కరూ నాతో ఫొటో తీసుకుంటు న్నారు. అది ఆ పాటకి వచ్చిన రీచ్. ఆ సాంగ్ ఒక వైల్డ్ ఫైర్‌లా పాకింది' అని ఐశ్వర్య రాజేష్ అన్నారు.

వెంకటేష్, అనిల్ రావి పూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కలయికలో వస్తున్న చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటించారు. ఈనెల 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ మీడియాతో ముచ్చటించారు.

- 'సుడల్' వెబ్ సిరిస్ షూటింగ్‌లో ఉన్నప్పుడు డైరెక్టర్ అనిల్ రావిపూడి నుంచి కాల్ వచ్చింది. ఓ క్యారెక్టర్‌కి లుక్ టెస్ట్ చేయాలని అన్నారు. నేను చాలా సర్‌ప్రైజ్ అయ్యాను.
- దర్శకుడు అనిల్ నెరేషన్ వింటూ పడిపడి నవ్వుకున్నాను. నా కెరీర్‌లో ఇంత ఎంజాయ్ చేసి విన్న స్క్రిప్ట్ ఇదే. నేను పోషించిన భాగ్యం పాత్ర నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను.
- వెంకటేష్‌తో యాక్ట్ చేయడం బిగినింగ్‌లో చాలా భయం వేసింది. ఎందుకంటే భాగ్యం.. మామూలు క్యారెక్టర్ కాదు. కత్తిమీద సాములాంటి క్యారెక్టర్. కొంచెం బ్యాలెన్స్ తప్పినా కష్టమే. ప్రేక్షకులు చూస్తున్నప్పుడు జాలి పుట్టే క్యారెక్టర్. చాలా క్రూసియాల్ రోల్. ఈ పాత్ర చేయటంలో వెంకీ, అనిల్ సపోర్ట్ మర్చిపోలేను.
- భాగ్యం లాంటి క్యారెక్టర్ ఐదారేళ్ళుగా తెలుగు సినిమాల్లో చూడలేదు. చాలా ఫ్రెష్ రోల్.
- ఇలాంటి ఫీల్ గుడ్ ఫ్యామిలీ సినిమా వచ్చి చాలా రోజులైంది. అందరూ కనెక్ట్ చేసుకునే సినిమా ఇది. దర్శకుడు అనిల్ చాలా క్రియేటివ్‌గా ఈ కథని చెప్పారు. మీనాక్షి చౌదరితో యాక్ట్ చేయడం చాలా హ్యాపీగా ఉంది.
- తెలుగులో నాకు ఇప్పటివరకూ సరైన డ్యూయెట్ సాంగ్ పడలేదు. ఆ లోటు 'గోదారి గట్టు..' పాటతో తీరింది. వెంకీ లాంటి బిగ్ హీరోతో ఇంత అద్భుతమైన సాంగ్ చేయడం, అది వైరల్ హిట్ కావడం ఆనందంగా ఉంది. అలాగే పాటలన్నీ చార్ట్‌బస్టర్ హిట్ అయ్యాయి. పాటలు హిట్ అయితే సగం పాసైపోయినట్లే. అందరూ ఎంజాయ్ చేసే సినిమా ఇది.



బెల్లంకొండ సాయి శ్రీనివాస్

నవచిత్రం

సరికొత్త బ్యాక్‌డ్రాప్‌లో 'హైందవ'

హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నూతన దర్శకుడు లుధీర్ బైరెడ్డి దర్శకత్వంలో నటిస్తున్న చిత్రానికి 'హైందవ' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. మూన్‌షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై మహేష్ చందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సంయుక్త ఫీమేల్ లీడ్‌గా నటిస్తున్న ఈ కథ శతాబ్దాల నాటి దశావతార ఆలయం చుట్టూ ఉంటుంది.

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పోస్టర్‌తోపాటు గ్లింప్స్ ద్వారా సినిమా టైటిల్‌ను లాంచ్ చేశారు. ప్రస్తుతానికి ఈ సినిమా చిత్రీకరణ 35% పూర్తయింది.

'ఒక దట్టమైన అడవిలో ఉన్న పవిత్రమైన దశావతార ఆలయానికి కొంత మంది దుండగులు నిప్పు పెట్టి, నాశనం చేయడానికి ప్రయత్నిస్తుంటారు. వారిని అడ్డుకునేందుకు హీరో సాయి శ్రీనివాస్ బైక్‌తో ఇచ్చే ఎంట్రీ, అలాగే హీరో చేతిపై ఉన్న పచ్చబొట్టు ఆలయంలోని నాగదేవత (ఆదిశేష అవతారం)కి అద్దం పట్టడం వంటి తదితర అంశాలతో టైటిల్ గ్లింప్స్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది. అంతేకాకుండా ఆకాశంలో శ్రీ విష్ణువు బహుళ రూపాలు కనిపిస్తాయి. చివరగా, హిందూయిజం సారాంశంతో ప్రతిధ్వనించే 'హైందవ' టైటిల్‌ను రివీల్ చేశారు.

రీ-లోడెడ్ రిలీజ్ వాయిదా..

దాదాపు 20 నిమిషాల నిడివి గల సన్నివేశాలను జతచేసి 'పుష్ప 2 : ది రూల్' చిత్రాన్ని రీ-లోడెడ్ వర్షెన్‌తో ఈనెల 11న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించిన విషయం విదితమే. కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఈ రిలీజ్‌ని వాయిదా వేస్తున్నామని, ఈనెల 17 నుంచి రీ-లోడెడ్ వర్షెన్‌ని థియేటర్లలో ప్రేక్షకులు చూడవచ్చని సోషల్ మీడియా వేదికగా మేకర్స్ తెలిపారు.

నా ప్రతిభని చూపించే పాత్ర..

'నేను ఇప్పటివరకు పలు భిన్న సినిమాలు చేశాను. అయితే 'డాకు మహారాజ్' మాత్రం ఒక పూర్తి ప్యాకేజ్‌లా ఉంటుంది. ఇలాంటి సినిమాని నేను ఇప్పటి వరకు చేయలేదు. కామెడీ, యాక్షన్, ఎమోషన్.. అన్నీ ఉంటాయి. పైగా బాలకృష్ణ సినిమా అంటే ఎక్కువ మంది ప్రేక్షకులకు నా ప్రతిభను చూపించే అవకాశం ఉంటుంది' అని కథానాయిక శ్రద్ధా శ్రీనాథ్ చెప్పారు.

బాలకృష్ణ నటించిన చిత్రం 'డాకు మహారాజ్'. బాబీ కొల్లి దర్శకుడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రంలో శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్ కథానాయికలు. సంక్రాంతి కానుకగా ఈనెల 12న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో కథానాయిక శ్రద్ధా శ్రీనాథ్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

- ఇందులో నా పాత్ర పేరు నందిని. చాలా సాఫ్ట్‌గా ఉంటుంది. ఎంతో ఓపిక ఉంటుంది. అదే సమయంలో ఎప్పుడు మాట్లాడాలో స్పష్టంగా తెలుసు. నా పాత్రలో ఎంతో డెప్త్ ఉంటుంది. నటనకు కూడా మంచి ఆస్కారముంది. ఈ సినిమా, ఇందులో నేను పోషించిన నందిని పాత్ర మీద ఎంతో నమ్మకంగా ఉన్నాను. నందిని పాత్రతో ప్రేక్షకులకు మరింత చేరువ అవుతాను.
- నటిగా ఈ సినిమా నుంచి ఎంతో నేర్చుకున్నాను. ముఖ్యంగా డైలాగ్‌లు కరెక్ట్ మెజర్‌లో ఉంటాయి. అందుకే టైమ్ పట్టినా నాతో చాలా జాగ్రత్తగా డబ్బింగ్ చెప్పించారు.
- పాత్ర పరంగా 'జెర్సీ', 'డాకు మహారాజ్' సినిమాల్లో వేటికవే ప్రత్యేకం. 'జెర్సీ'లో నేను పోషించిన సారా పాత్ర నా మనసుకి బాగా నచ్చిన పాత్ర. ప్రేక్షకులు కూడా ఎంతో ఆదరించారు. ఇప్పుడు ఈసినిమాలోని నందిని పాత్రని కూడా ప్రేక్షకులకు అదే స్థాయిలో ఆదరిస్తారనే నమ్మకం ఉంది.
- ఎన్నో ఏళ్ళ నుంచి సినీ పరిశ్రమలో ఉన్నాను, నేనొక బిగ్‌స్టార్‌ని అనే అహం బాలకృష్ణలో కనిపించదు. అందరితో సరదాగా ఉంటారు.
- బాబీ ప్రతిభగల దర్శకుడు. సినిమా పట్ల ఆయనకు ఎంతో ప్యాషన్ ఉంది. అలాగే, ఆయనలో మంచి నటుడు కూడా ఉన్నాడు. అద్భుతమైన సూచనలు ఇస్తూ, నటీనటుల నుంచి మంచి నటనను రాబట్టుకుంటారు. నా పాత్ర బాగా రావడానికి ఆయనే కారణం.



శ్రద్ధా శ్రీనాథ్

'షష్టిపూర్తి' సినిమా కాదు.. జీవితం



రాజేంద్ర ప్రసాద్, అర్చన

రూపేష్ హీరోగా మా ఆయి ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించిన సినిమా 'షష్టిపూర్తి'. రాజేంద్రప్రసాద్, అర్చన ఇందులో ప్రధాన తారాగణం.

ఆకాంక్షా సింగ్ ఇందులో రూపేష్ సరసన కథానాయికగా నటించారు. పవన్ ప్రభ దర్శకుడు. రూపేష్ చౌదరి నిర్మాత. ఈ చిత్ర గ్లింప్స్‌ని మేకర్స్ బుధవారం విడుదల చేశారు.

ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ,' 'నిజ జీవితంలో నాకు అరవై దాటిన తర్వాత షష్టి పూర్తి పెట్టకుండా తప్పించుకున్నాను. కానీ భగవంతుడు ఊరుకుంటాడా? ఇదిగో ఇలా షష్టిపూర్తి చేశాడు. ఇది సినిమా కాదు.. జీవితం. అందరూ గర్వపడే సినిమా. ఈ సినిమాను అందరూ థియేటర్లలో చూడాలి. తల్లిదండ్రుల పెళ్లి చూసే అవకాశం బిడ్డలకు ఉండదు. కానీ పిల్లలు చూడగలిగిన పెళ్లి ఏదైనా ఉందీ అంటే అది షష్టిపూర్తి ఒక్కటే. ప్రతి మనిషికి షష్టిపూర్తి చాలా ముఖ్యం. ఒక అద్భుతమైన సినిమా చేసే అవకాశాన్ని నాకు కల్పించాడు దర్శకుడు పవన్. ఫస్ట్ టైమ్ నిర్మాత అయినా కూడా.. ఎక్కడా చిన్న తేడా కూడా జరగకుండా చూసుకున్నారు' అని తెలిపారు. 'చాలా గ్యాప్ తర్వాత మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. మా ఆయి ప్రొడక్షన్ ప్రొడ్యూసర్ రూపేష్ చౌదరి, డైరెక్టర్ పవన్ ప్రభ వీళ్లిద్దరూ కలిసి నాకు ఈ సినిమా ప్రపోజ్ చేసినప్పుడు.. సినిమా పేరు ఏంటి? అని అడిగాను. 'షష్టిపూర్తి' అని అన్నారు. రాజేంద్ర ప్రసాద్, ఇళయరాజా, తోట తరణి... ఇంత మంచి కాంబినేషన్‌లో సినిమా చేయటం చాలా ఆనందంగా ఉంది. మంచి విలువలు ఉన్న సినిమాతో మరోమారు మీ ముందుకు వస్తున్నాను' అని నటి అర్చన చెప్పారు. హీరో రూపేష్ మాట్లాడుతూ, 'ఇది నా మొదటి సినిమా. సినిమాను అందరూ ఆదరించి, ఆశీస్సులు అందజేస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.

'రాజేంద్రప్రసాద్, అర్చన, ఇళయరాజా..ఇలాంటి మహామహులతో సినిమా చేసే అవకాశాన్ని ఇచ్చిన మా నిర్మాతకి రుణపడి ఉంటాను. అలాగే మంచి విలువలు ఉన్న సినిమాని తీయడం సంతోషంగా ఉంది. చైతన్య ప్రసాద్ నాకు బంగారం లాంటి గిఫ్ట్ ఇచ్చారు. ఆ గిఫ్ట్ ఎవరో కాదు కీరవాణి. రెహమాన్ ఇక్కడకు రాలేదు కానీ.. ఆయన కూడా రెండు మంచి పాటలు రాశారు. ఇందులోని పాటలు, మాటలు, విజువల్స్.. ఇలా ప్రతీదీ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతాయి' అని దర్శకుడు పవన్ ప్రభ అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

పిచ్చి మొక్కలతో సాగునీటి కాలువలు

కొండపోచమ్మలో నిలిచిపోతున్న సాగునీరు | పట్టించుకోని పాలకులు, అధికారులు | ప్రాజెక్టుల్లో నీటి సామర్థ్యం ఉన్నా, పంట పొలాలకు నీరు లేదాయే

నవతెలంగాణ-గజ్వేల్

సాగునీటి కాలువల్లో ఎటుచూసినా పిచ్చిమొక్కలు, మట్టి, ఇసుక నిండిపోయి నీళ్లు నిలిచిపోతున్నాయి. దాంతో పంట పొలాలకు నీరు అందక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని మర్కుక్ మండలం ఎర్రవల్లి సమీపంలో నిర్మించిన కొండపోచమ్మ ప్రాజెక్టు నుంచి పంట పొలాలకు సాగునీరు అందించేందుకు నిర్మించిన కాలువలు పూర్తిగా పిచ్చి మొక్కలతో నిండిపోయాయి.

దాంతో సాగునీరు పంటపొలాలకు అందని పరిస్థితి ఉంది. కాలువల నిర్మాణం చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు కాలువలను పరిశీలించండంలోనూ, శుభ్రంగా ఉంచడంలోనూ సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దాంతో ప్రతి కాలువలో పెద్ద ఎత్తున పిచ్చి మొక్కలు, గడ్డి పెరిగిపోయి సాగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోతుంది.

15 టీఎంసీల సామర్థ్యంతో కొండపోచమ్మ, 50 టీఎంసీల సామర్థ్యంతో మల్లన్న సాగర్ ప్రాజెక్టులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. వాటికి అనుసంధానంగా నిర్మించిన కాలువలను మాత్రం సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రతి సంవత్సరం ఎత్తిపోతల ద్వారా ప్రాజెక్టులను నింపి అక్కడి నుంచి కాలువల ద్వారా ఆయా గ్రామాలకు సాగునీరు అందిస్తున్నారు. కొండపోచమ్మ సాగర్ నుంచి గజ్వేల్‌కు నీటిని విడుదల చేసే క్రమంలో గజ్వేల్ మండలం ధర్మారెడ్డి పల్లి, కొలుగూరు, ముట్రాజ్ పల్లి, జాలిగామ తదితర గ్రామాల్లోని కాలువలు పూర్తిగా మట్టితో నిండిపోయాయి. వాటిల్లో పూడిక ఇప్పటి వరకు తీయలేదు. కొన్నిచోట్ల ఇసుక పై దాకా కనిపిస్తోంది. జగదేవపూర్ వైపు సైతం చాలా చోట్ల ఇదే దుస్థితి ఉంది. గజ్వేల్ పట్టణంలో మల్లన్న సాగర్ కాలనీ సమీపంలో నిర్మించిన కాలువలు పూర్తిగా నాచుమొక్కలతో నిండిపోయి సాగు నీరు ఆగిపోయింది. గజ్వేల్ మండలం బురుగుపల్లి వద్ద నాచు గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగి చాలా చోట్ల పగుళ్లు వచ్చాయి. అధికారులు అటువైపు చూడకపోవడం వల్ల రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. సిద్దిపేట జిల్లాలో యాసంగిలో సుమారు 3 లక్షల ఎకరాల్లో వరి సాగు చేసే అవకాశాలు ఉన్నాయి. అందులో ప్రధానంగా గజ్వేల్, దుబ్బాక వ్యవసాయ డివిజన్ పరిధిలో 1.50 లక్షల ఎకరాల వరి సాగుకు అవకాశం ఉంది. కాలుల ద్వారా వచ్చే సాగునీటిని వాడుకుందామని అనుకున్న రైతులు.. కాలువల్లో నీరు రాక ఆందోళన చెందుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి కాలువలను శుభ్రం చేసే ప్రయత్నం చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



కాలువలను శుభ్రం చేయండి : సాయిలు, రైతు, దాతర్ పల్లి



కొండపోచమ్మ మల్లన్న సాగర్ కాలువలను శుభ్రం చేయాలి. పిచ్చి మొక్కలు, ఇసుక మేటలతో నిండి పై నీరు ముందుకు రావడం లేదు. కాలువలపై ఇరిగేషన్ అధికారులు దృష్టి పెట్టాలి. గజ్వేల్ మండలంలో అంతా ఇదే పరిస్థితి నెలకొంది.

సర్కారు కాల్వలను పట్టించుకోవాలి : బీడ శ్రీశైలం, రైతు, దాతర్ పల్లి



సాగునీటి కాలువల శుభ్రతపై అధికారులు దృష్టి పెట్టాలి. సాగునీరు వస్తున్నప్పటికీ పెరిగిన గడ్డి తాసు పూర్తిగా కాలువలోనే ఉండిపో తుండటంతో ఎక్కడ నీరు అక్కడనే నిలిచిపోతుంది. ఏడాదికి ఒక్కసారయినా వాటిని శుభ్రం చేయాలి.

ఇప్పట్లో కొత్త నోటిఫికేషన్లు లేవు

- మార్చి 31లోపు ఖాళీల జాబితా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరాం
- 11న బెంగుళూరు పీఎస్సీల సమావేశం : టీజీపీఎస్సీ చైర్మెన్ బుర్రా వెంకటేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మార్చి 31లోపు వివిధ శాఖల్లో ఖాళీ పోస్టుల జాబితాను అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) చైర్మెన్ బుర్రా వెంకటేశం అన్నారు. కొత్త నోటిఫికేషన్లు ఇప్పట్లో లేవని స్పష్టం చేశారు. ఏప్రిల్ తర్వాతే కొత్త నోటిఫికేషన్లను విడుదల చేస్తామని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 11న బెంగుళూరులో జాతీయస్థాయిలో అన్ని పీఎస్సీల సమావేశం జరుగుతుందని వివరించారు. యూపీఎస్సీలో ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు. ఆ తర్వాత అవసరమనుకుంటే పరీక్ష నిర్వహిస్తారని చెప్పారు.

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ)లో ఇంటర్వ్యూ లేదనీ, పరీక్ష ఆధారంగానే నియామకాలు జరుగుతున్నాయని అన్నారు. ఢిల్లీ పర్యటన తర్వాత పరీక్షల నిర్వహణతోపాటు ఫలితాలను వేగంగా విడుదల చేయడంపై దృష్టి పెట్టామని వివరించారు. ఏండ్లకు ఏండ్లు అభ్యర్థుల ఎదురుచూపులకు చెక్ పెడతామని అన్నారు. గ్రూప్-3 ప్రాథమిక కీని విడుదల చేశామని చెప్పారు. శుక్రవారం గ్రూప్-2 కీని విడుదల చేస్తామన్నారు. అభ్యర్థుల్లో టీజీపీఎస్సీ పట్ల విశ్వాసాన్ని పెంపొందిస్తామని అన్నారు. ఆలస్యం కావడానికి ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. యూపీఎస్సీ ఎప్పుడూ కీ ఇవ్వదని గుర్తు చేశారు. ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలుంటే ఏడాదిలోపు నియామకాల ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పారు. ఒక పరీక్ష మాత్రమే ఉంటే ఆర్నెళ్ల నుంచి తొమ్మిది నెలల వ్యవధిలో పూర్తి చేస్తామన్నారు. ధ్రువపత్రాల పరిశీలన, కుల ధ్రువీకరణ పత్రం టీజీపీఎస్సీ చేయకుండా ఉద్యోగం వచ్చాక ఆయా శాఖలు చూసుకుంటే బాగుంటుందని సూచించారు. ప్రశ్నాపత్రాల తయారీలో పారదర్శకత ఉండేలా చూస్తామన్నారు. లీకేజీకి ఆస్కారం లేకుండా పరీక్ష రోజు లేదా ముందు రోజు ఇచ్చేలా క్వశ్చన్ బ్యాంక్ సిద్ధం చేస్తామని చెప్పారు. టీజీపీఎస్సీలో 87 మంది ఉద్యోగులను నియమిస్తామని వివరించారు.

వెదురు గ్రీన్‌గోల్డ్

- దాని సాగుపై ప్రజలకు అవగాహన కల్పించాలి :వెదురు సాగుపై వర్క్‌షాప్ లో మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వెదురు గ్రీన్‌గోల్డ్ లాంటిదనీ, ఎకరంలోపు భూమిలోనే ఏటా కనీసం లక్ష రూపాయల ఆదాయాన్ని సంపాదించొచ్చని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) చెప్పారు. వెదురు సాగుపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని నొక్కి చెప్పారు. జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్రస్థాయి వెదురు వర్క్ షాప్‌కు బుధవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో మహిళా సంఘాల ద్వారా వెదురు సాగును ప్రోత్సహించి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే కార్యాచరణతో వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. అందులో సెర్ప్ సీఈఓ దివ్యదేవరాజన్, పంచాయతీరాజ్ శాఖ అడిషనల్ కమిషనర్ షఫీఉల్లా, ఐటీడీఏ పీఓలు, డీఆర్‌డీఓలు, హార్టికల్చర్, వ్యవసాయ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. వెదురు సాగు, ఉత్పత్తులు, మార్కెటింగ్ మెలుకులు నేర్పిస్తున్న ఇండస్ట్రీస్ ఫౌండేషన్ ప్రతినిధులను సీతక్క సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..సెర్ప్‌తో కలిసి పని చేసేందుకు ముందుకు వచ్చిన బెంగళూరు కు చెందిన వెదురు వస్తువుల మార్కెటింగ్ సంస్థ 'ఇండస్ట్రీ'ని అభినందించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వీలైనంత మేర వెదురు వాడేలా చర్యలు చేపట్టే దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని తెలిపారు. దేశంలో తగినంత వెదురు సాగు లేక చైనా నుంచి వెదురు వస్తులను దిగుమతి చేసుకోవాల్సి వస్తున్నదన్నారు. వచ్చే నాలుగేండ్లలో కనీసం లక్ష మంది మహిళలను వెదురు సాగు దిశగా ప్రోత్సహిస్తామన్నారు. ఆదిలాబాద్ కు చెందిన అన్ను బాయి అనే మహిళ 15 గుంటల్లో వెదురు సాగు చేసి ఏటా 75 వేల రూపాయల ఆదాయాన్ని పొందుతున్నదని చెబుతూ ఆమెను ప్రశంసించారు. 40 ఏండ్ల పాటు ఎలాంటి డోకా లేకుండా వెదురు సాగు ద్వారా ఆదాయం పొందొచ్చన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ స్థానంలో వెదురు వస్తువులను ఉపయోగించాలని సూచించారు. ఐటీడీఏ పిఓలు ఏజెన్సీ ప్రాంతాల్లో వెదురు సాగును ప్రోత్సహించాలనీ, దాని ద్వారా వచ్చే లాభాలను ప్రజలకు వివరించాలని సూచించారు. వెదురు సాగు చేసేవారికి విత్తనాలతో పాటు అన్నీ ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఉపాధి హామీ నిధులను కూడా వెదురు పంటకు వినియోగించుకోవచ్చునన్నారు. వెదురుతో వస్తులను తయారు చేసేందుకు ఆసక్తి గలవారికి శిక్షణ ఇస్తామని చెప్పారు. నగరవాసులు ప్రకృతికి ఆస్వాదించాలనీ, సమయం దొరికినప్పుడు అటవీ ప్రాంతాలను, ఏజెన్సీని సందర్శించాలని సూచించారు. సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ..వెదురు సాగుతో భూమికి భద్రత, కుటుంబానికి ఆర్థిక భరోసా ఉంటుందని భరోసానిచ్చారు. వెదురు గడ్డి జాతి మొక్క అనీ, అది ఎంత కట్ చేస్తే అంత ఎత్తుకు పెరుగుతుందని చెప్పారు. దాన్ని నాశనం చేయడం చాలా కష్టమనీ, వెదురు సాగుతో ఎన్నో లాభాలు గడించ వచ్చునని చెప్పారు. ఉన్న భూమిలో కనీసం 20 గుంటల్లో వెదురు సాగు చేస్తే కుటుంబ ఆర్థికంగా పరిపుష్టమవుతుందని సూచించారు.

హైదరాబాద్‌లో బ్రిగేడ్ గేట్‌వే ప్రాజెక్టు

- 10 ఎకరాల్లో రూ.4500 కోట్ల పెట్టుబడులు
- వాల్డ్ ట్రేడ్ సెంటర్ ఏర్పాటు



నవ తెలంగాణ - హైదరాబాద్

దిగ్గజ రియాల్టీ కంపెనీ బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్ రూ.4500 కోట్ల పెట్టుబడులతో హైదరాబాద్‌లో కొత్త ప్రాజెక్టును చేపడుతున్నట్లు ప్రకటించింది. కోకపేట్‌లోని నియోపోలిస్ సమీపంలో 10 ఎకరాల్లో 'బ్రిగేడ్ గేట్‌వే' పేరుతో నివాస, వాణిజ్య అవసరాలను తీర్చేలా నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ఆ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమర్ మైసోర్ వెల్లడించారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే నగరంలో రెండు ప్రాజెక్టులను పూర్తి చేశామని.. తాజా బ్రిగేడ్ గేట్‌వేలో నివాసాలు, వాణిజ్య సముదాయాలు, హోటళ్లను అందుబాటులోకి తేనునామన్నారు.

"45 లక్షల చదరపు అగుడుల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టును అందుబాటులోకి తెస్తున్నాము. ఇందులో 25 లక్షల చదరపు అడుగుల్లో లగ్జరీ నివాసాలను అందుబాటులోకి రానున్నాయి. భూమి, నిర్మాణం కోసం రూ.4,500 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాము" అని అమర్ మైసోర్ తెలిపారు. ఈ నిధులను ఈక్విటీ, ఫైనాన్స్, కొనుగోలుదారుల నుంచి సమీకరించనున్నామన్నారు. 600 ఫ్లాట్లను అందుబాటులోకి తేనున్నామని.. 3,4,5 పడక గదుల శ్రేణీలోని వీటి ధరలను రూ.4 కోట్లు - రూ.12 కోట్ల మధ్య ఉంటాయన్నారు. నివాస టవర్లు 212 మీటర్ల ఎత్తులో ఉంటాయని తెలిపారు. అదే విధంగా మరో 20 చదరపు అడుగుల విస్తీర్ణంలో వాణిజ్య టవర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో 6 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో మాల్, 10 లక్షల చ.అ ల్లో ఆఫీసు స్పేస్, 300 కీస్ ఇంటర్నేషనల్ హోటల్‌లు అందుబాటులోకి రానున్నాయి. ఈ ఆఫీసు స్పేస్‌ను వాల్డ్ ట్రేడ్ సెంటర్ బ్రాండ్‌పై ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాణిజ్య స్పేస్‌ను విక్రయించడం లేదని కార్పొరేట్లకు అద్దెకు మాత్రమే ఇవ్వనున్నామని బ్రిగేడ్ హాస్పిటాలిటీ డైరెక్టర్ వినీత్ వర్మ పేర్కొన్నారు. బ్రిగేడ్ గేట్‌వేతో 10వేల మందికి ఉపాధి లభించనుందన్నారు. ఈ సంస్థ కొచ్చి, బెంగళూరు, మైసూర్, చెన్నయ్, హైదరాబాద్, గిఫ్ట్ సిటీలో కార్యకలాపాలను కలిగి ఉంది.

ఐటీడీఏకూ 'ముక్కోటి' కళ

- గిరిజనాభివృద్ధి సంస్థను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న పీవో రాహుల్
- సంస్థ ప్రాంగణంలో కళాకృతులు, గిరిజనోత్పత్తుల ప్రదర్శనశాల
- అధ్యయనోత్సవ భక్తులను ఆకర్షించేలా భద్రాద్రి ఐటీడీఏ ముస్తాబు
- అటవీబిడ్డలకు ఆంగ్ల ఉద్దీపకము.. క్రీడల్లోనూ రాణించేలా వసతులు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

గిరిజన సంస్కృతీ సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఐటీడీఏను ఆధునిక దిశగా.. ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నారు ప్రాజెక్టు డైరెక్టర్ రాహుల్. ఆచార వ్యవహారాలు, ఆహార అలవాట్లు, సాగు పనిముట్లు, పంటలు, అటవీ ఉత్పత్తులు, కళా సామగ్రితో భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాంగణాన్ని సందర్శక కేంద్రంగా మార్చారు. ముక్కోటి వేడుకల్లో భాగంగా ఆదివాసీ ప్రదర్శనశాలను అందుబాటులోకి తెస్తున్నారు. అంతేకాదు ఉద్దీపకము ద్వారా అటవీబిడ్డలు ఆంగ్లంపై పట్టుబిగించేలా విద్యాబోధన గావిస్తున్నారు. క్రీడల్లోనూ రాణించేలా కోచ్‌లను నియమించడంతో పాటు ఆధునిక క్రీడా పరికరాలనూ సమకూర్చారు. ఇలా ఒక్కటేమిటీ ప్రతి అంశంలోనూ భద్రాచలం ఐటీడీఏ ఆదర్శంగా నిలిచేలా పీవో రాహుల్ చర్యలు ప్రశంసలు అందుకుంటున్నాయి. ఐటీడీఏకూ ముక్కోటి శోభను తీసుకొస్తున్నాయి.

ఆదివాసీ మ్యూజియం..

ప్రాజెక్టు ఆఫీసర్ పరిధిలోకి 2002లో భద్రాచలం ఐటీడీఏ వచ్చింది. నాడు పెద్దగా వ్యాప్తిలో లేని సంస్థ ప్రతిష్టను పెంచేందుకు ప్రస్తుత పీవో రాహుల్ చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా అధ్యయనోత్సవాలకు వచ్చే భక్తులు ఐటీడీఏనూ సందర్శిస్తే ఆదివాసీల జీవనవిధానానికి సంబంధించి అనేక విషయాలను తెలుసుకునేలా ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. కోయ, నాయకపోడు, కొండరెడ్ల సంస్కృతిని చాటేలా ఈ మ్యూజియంలో కళాకృతులను ఉంచారు. ఆదివాసీ ఆచారాలకు నిదర్శనమైన కొమ్ములు, కొమ్ము తలపాగలు, దుస్తులు, సంగీత పరికరాలు, నగలు, దేవతామూర్తుల బొమ్మలు, గుడిసెలు, వెదురు ఇండ్లు అనేకం ఉన్నాయి. మ్యూజియం ఆవరణలోని చెరువుల్లో బోటింగ్ ఏర్పాట్లు సైతం చేశారు. ఆదివాసీ తలపాగలు ధరించి ఫొటోలు దిగేలా సెల్ఫీ పాయింట్లు, ఫొటో షూట్‌కూ ఏర్పాట్లు ఉన్నాయి. అటవీ ఉత్పత్తులు, వనమూలికలను సైతం సిద్ధంగా ఉంచారు. వేట, పంటల సాగుకు వినియోగించిన ఆదివాసీ నాగళ్లు, బండ్లు, మంచె, విల్లంబులు, చేపలను వేటాడే ఊతలు, ఎత్తెలు, మావులు ఉన్నాయి. పశువులకు వినియోగించిన మందుగొట్టాలు, అలంకరించే గంటలు, ఇంట్లో వినియోగించే గంపలు, గుల్లలు, రోళ్లు, గురుగులు, కుండలు, ఇంటిపేరుకో దేవత ఉండగా వారి చరిత్రను చాటే పడిగెలను సైతం మ్యూజియంలో ఉంచారు.

దుమ్ముగూడెంలో ఆర్ట్ స్కూల్..

దుమ్ము గూడెం మండలం బొజ్జిగుప్ప గ్రామంలో గిరిజన సంప్రదాయం ప్రకారం వీకెండ్‌లో గడిపేలా ఏర్పాట్లు చేశారు. ఇక్కడో ట్రైబల్ ఆర్ట్ స్కూల్‌ను సైతం నెలకొల్పారు. గిరిజన ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహించి డోలి, కొమ్ముకోయ, రేలా నృత్యాలతో అలరించేలా ఏర్పాట్లు చేశారు. పచ్చజొన్నలు, రాగులు, అరికలు, కొర్రలు, ఊదలతో కూడిన రుచికరమైన ఆహార పదార్థాలను సైతం అందుబాటులో ఉంచారు. జొన్న పేళాలు, బొబ్బర గుగ్గిళ్లు, జొన్న గుగ్గిళ్లు, సీజనల్ పండ్లు, రాగిజొన్న సంకటి, లడ్డూలు, పచ్చకూర, బొద్దుకూర, చెంచల కూర, నాటుకోడి, రొయ్యల పులుసు, ఎండుచేపల పులుసు, బొంగు చికెన్ వంటి ఎన్నో ఆహార పదార్థాలను సైతం సమకూర్చుతున్నారు.

జాతీయస్థాయిలో ఐటీడీఏ క్రీడాపాఠశాల సత్తా..

పాల్వంచలోని కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌ను సైతం అభివృద్ధి చేశారు. 2019 వరకు గురుకుల పాఠశాలగా ఉన్న దీన్ని క్రీడాపాఠశాలగా మార్చారు. ఐదో తరగతిలో ప్రవేశం పొందేందుకు దశలవారీగా పరీక్షలు నిర్వహిస్తారు. క్రీడా సామర్థ్యాన్ని బట్టి ప్రవేశం కల్పిస్తారు. వివిధ రాష్ట్రాల నుంచి నిష్ణాతులైన కోచ్‌లను తీసుకొచ్చి ఇక్కడ నియమించారు. విద్యార్థులు పలు క్రీడల్లో ప్రావీణ్యం కనబరిచేందుకు వీలుగా సౌకర్యాలు కల్పించారు. రూ.25 లక్షలతో ఈ పాఠశాలను అభివృద్ధి చేశారు. ఐటీడీఏ పరిధిలోని పాఠశాలకు రూ.6 లక్షలతో క్రీడాసామగ్రిని సమకూర్చారు. ఫలితంగా జోన్ స్పోర్ట్స్‌లో ఓవరాల్ చాంపియన్ షిప్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సాధించింది. ఆర్చరీలో నేషనల్ ప్లేయర్స్‌ను సైతం ఈ క్రీడాపాఠశాల నుంచి ఉండటం గమనార్హం.

గిరిజన సంస్కృతులు, ఆచార వ్యవహారాలు చాటేలా సుందరీకరణ



విద్యాభివృద్ధికి ఉద్దీపకము.. వేదిక్

విద్యార్థుల కోసం వేదిక్, ఉద్దీపకము అనే పుస్తకాలను అందుబాటులోకి తెచ్చారు. 3,4,5 తరగతుల పిల్లలు ఆంగ్లం, గణితంపై పట్టు సాధించేందుకు ఉద్దీపకం, 6,7 తరగతి పిల్లలకు గణితంపై పట్టుకోసం వేదిక్‌ను ప్రవేశపెట్టారు. దాదాపు 16వేల పుస్తకాలను ముద్రించి పిల్లలకు అందజేశారు. పదో తరగతి చదివే 2,500 మంది పిల్లల ఉత్తీర్ణత మెరుగు కోసం వందరోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించారు. పోటీతత్వాన్ని పెంపొందిస్తూ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా స్కూల్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్‌ను నియమించారు. విద్యార్థుల అటెండెన్స్ కోసం వాట్సాప్ గ్రూప్‌ను సైతం పెట్టారు.

ఆదివాసీ ఉద్ధరణకు చర్యలు



భద్రాచలం రాములవారి దర్శనానికి వచ్చే భక్తులందరూ గిరిజన మ్యూజియాన్ని సందర్శించాలనే ఉద్దేశంతో దీన్ని నెలకొల్పాం. కొండరెడ్లు, నాయకపోడు, కోయల సంస్కృతిని ప్రతిబింబించేలా దీన్ని ఏర్పాటు చేశాం. ఎన్నో పోషక విలువలున్న కోయ ఆహారాన్ని సైతం సమకూర్చుతున్నాం. సంస్కృతి పునరుద్ధరణకు ప్రయత్నం చేస్తున్నాం. ప్రకృతి వ్యవసాయంపైనా దృష్టి సారించాం. పామాయిల్, మిల్లెట్స్ సాగు దిశగా ప్రోత్సహిస్తున్నాం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లకు ఆరోగ్య కేంద్రంగా ఉన్న భద్రాచలం ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి తోడ్పడుతున్నాం. డయాగ్నస్టిక్ ల్యాబ్‌ను మంజూరు చేయించుకున్నాం. కల్చర్, అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, హెల్త్‌పై దృష్టిపెట్టి పనిచేస్తున్నాం.

-బి.రాహుల్, పీవో, భద్రాచలం ఐటీడీఏ

బిజినెస్

పట్టణ డిమాండ్ మందగింపు

- హెచ్చు ధరల దెబ్బ
- తక్కువ ఉద్యోగాల కల్పన ఎఫెక్ట్
- మీరే అసెట్ షేర్‌ఖాన్ రిపోర్ట్

ముంబయి : దేశ ఆర్థిక వ్యవస్థలో మందగింపు చోటు చేసుకోంటుందని రేటింగ్ ఎజెన్సీలు, విత్త సంస్థలు ఇటీవల పదేపదే హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. 2024 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో వినిమయ ఉత్పత్తుల రంగం వృద్ధి బలహీనంగా చోటు చేసుకుందని తాజాగా ప్రముఖ స్టాక్ బ్రోకర్, ట్రేడింగ్ వేదిక మీరే అసెట్ షేర్‌ఖాన్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. గ్రామీణ డిమాండ్‌లో కొంత రికవరీ ఉన్నప్పటికీ.. పట్టణ డిమాండ్ మందగించిందని పేర్కొంది. దీనికి ప్రధాన కారణం అన్ని విభాగాల ఉత్పత్తుల ధరలు పెరగడమేనని విశ్లేషించింది. మీరే అసెట్ షేర్‌ఖాన్ రిపోర్ట్ ప్రకారం.. అధిక ద్రవ్యోల్బణం, తక్కువ ఉద్యోగావకాశాల ప్రభావంతో పట్టణ వినియోగంలో నిరంతర తగ్గుదల చోటు చేసుకుంటుంది. అదే విధంగా మెరుగైన రుతుపవన పరిస్థితులు, వ్యవసాయ ఉత్పత్తి ద్వారా గ్రామీణ వృద్ధి మెరుగ్గా ఉంది. ఈ సవాళ్లు ఉన్నప్పటికీ, కంపెనీల ఆదాయాలు సంవత్సరానికి 6 శాతం పెరుగుతాయని అంచనా వేసింది. ఇది ప్రధానంగా ధరల పెరుగుదల వల్ల మాత్రమే వాటి ఆదాయాలు పెరుగుతున్నాయి తప్పా.. డిమాండ్ పెరగడం ద్వారా కాదు. అధిక ముడిసరుకు ఖర్చులు, పెరిగిన ప్రకటనల ఖర్చులు, బలహీన నిర్వహణ పరపతి. స్థూల మార్జిన్లలో ఒత్తిడి వల్ల కూడా డిమాండ్ తగ్గింది.

ఆర్థిక సేవల్లోనూ స్తబ్దత

ఆర్థిక రంగం కూడా మందగమన వృద్ధిని ఎదుర్కొంటుందని మీరే అసెట్ షేర్‌ఖాన్ వెల్లడించింది. బ్యాంకింగేతర విత్త సంస్థల రుణాల జారీల్లోనూ తగ్గుదల చోటు చేసుకుంటుంది. ముఖ్యంగా అసురక్షిత వ్యక్తిగత రుణాలు, మైక్రోఫైనాన్స్ విభాగాలలో. వాణిజ్య వాహనాలకు డిమాండ్ తక్కువగా ఉఉంది. ప్యాసింజర్ వాహనాలు, ట్రాక్టర్లు, ఉపయోగించిన వాహనాలు కొంత రికవరీ సంకేతాలను చూపుతున్నాయి. బీమా కంపెనీలు మాత్రం వార్షిక ప్రీమియంలో సమాన వృద్ధిని నమోదు చేసే అవకాశాలున్నాయి. డాలర్‌తో రూపాయి కరెన్సీ క్షీణత కారణంగా అంతర్జాతీయ వ్యాపార ఆదాయ వృద్ధి మధ్యస్థంగా ఉంటుందని ఆ సంస్థ అంచనా వేసింది.

రూపాయి నూతన రికార్డ్ పతనం

- డాలర్ @ 85.87



ముంబయి : రోజుకో రికార్డ్ స్థాయిలో రూపాయి విలువ పతనం కొనసాగుతూనే ఉంది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ మరింత క్షీణించి నూతన రికార్డ్ కనిష్టానికి పడిపోయింది. బుధవారం డాలర్‌తో రూపాయి విలువ 13 పైసలు పతనమై డాలర్‌తో 85.87 కనిష్ట స్థాయికి దిగజారింది. భారత కరెన్సీ చరిత్రలోనే ఇది మరో రికార్డ్ కనిష్ట స్థాయి కావడం ఆందోళనకర అంశం. రూపాయి విలువ పడిపోవడం ద్వారా అనేక దిగుమతి ఉత్పత్తులు భారం కానున్నాయి. విదేశీ చెల్లింపులు పెంచాల్సి వస్తుంది. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్చేంజ్ మార్కెట్‌లో 85.82 వద్ద తెరుచుకున్న రూపాయి విలువ.. ఇంట్రాడేలో ఏకంగా 85.89 కనిష్ట స్థాయిని తాకింది. ఇది భారత దేశ చరిత్రలోనే రూపాయి ఆల్‌టైం పతనం. స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడం, ఇతర దేశీయ బలహీన ఆర్థికాంశాలు రూపాయి విలువను చతికిల పడేలా చేస్తున్నాయి. ఇంతక్రితం మంగళవారం సెషన్‌లోనూ 6 పైసలు కోల్పోయి 85.74 వద్ద ముగిసింది. గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు బ్యారెల్ ధర 0.90 శాతం పెరిగి 77.74 డాలర్ల వద్ద ట్రేడింగ్ అయ్యింది. ఎఫ్ఐఐలు వరుసగా తరలిపోవడానికి తోడు భారత విదేశీ మారకం నిల్వలు డిసెంబర్ 27తో ముగిసిన వారంలో 4.122 బిలియన్ డాలర్లు తరిగి 640.279 బిలియన్ డాలర్లకు పడిపోవడం భారత కరెన్సీపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. మరోవైపు భారత జీడిపి 2024-25లో 6.4 శాతానికి పరిమితం కానుందనే కేంద్ర గణంకాల అంచనాలు రూపాయిపైనా ఒత్తిడిని పెంచుతున్నాయని నిపుణులు భావిస్తున్నారు.. అంతర్జాతీయ మార్కెట్లో మిశ్రమ సంకేతాలతో బుధవారం భారత మార్కెట్లు స్వల్ప నష్టాలను చవి చూశాయి. బీఎస్ఇ సెన్సెక్స్ 50 పాయింట్ల నష్టంతో 78,148కు చేరగా.. నిఫ్టీ 18 పాయింట్ల నష్టంతో 23,688 వద్ద ముగిసింది. ఐటి, ఎఫ్ఎంసిజి, గ్యాస్ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది.

ఓలా ఎలక్ట్రిక్ సెబీ హెచ్చరిక

ముంబయి : విద్యుత్ వాహన తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ సిఇఒ భవీష్ అగర్వాల్‌కు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ హెచ్చరిక జారీ చేసింది. కంపెనీ విస్తరణ ప్రణాళికలను రెగ్యులేటరీ, స్టాక్ ఎక్స్చేంజీలకు ముందుగా సమాచారం ఇవ్వకుండా.. సోషల్ మీడియా వేదికగా వెల్లడించడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. మరోసారి ఆ విధంగా ప్రకటనలు చేయరాదని హెచ్చరిక లేఖ జారీ చేసింది. డిసెంబర్ 2న ఉదయం భవిష్ అగర్వాల్ తమ స్టోర్లను 800 నుంచి 4,000కు విస్తరిస్తున్నామని ఎక్స్‌లో ప్రకటించారు. ఆ తర్వాత మధ్యాహ్నం 1:36 గంటల నుంచి 1:41 గంటలకు స్టాక్ ఎక్స్చేంజీలకు సమాచారం ఇచ్చారు. ఇది నిబంధనలకు విరుద్ధమని సెబీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా.. మరోసారి అలాంటి పొరపాటు జరగకుండా చూసుకుంటామని ఓలా ఎలక్ట్రిక్ సెబీకి వివరణ ఇచ్చింది.

మార్కెట్‌లోకి షావోమీ రెడ్‌మీ 14సి 5జి

- ప్రారంభ ధర రూ.9,999

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ కంపెనీ షావోమి కొత్తగా రెడ్‌మీ 14సి 5జిని విడుదల చేసింది. బుధవారం హైదరాబాద్‌లో దీనిని ఆ కంపెనీ ప్రతినిధి సందీప్ శర్మ ఆవిష్కరించారు. ఈ స్మార్ట్‌ఫోన్‌ను జనవరి 10న ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో అమ్మకానికి అందుబాటులో ఉంచనున్నామని చెప్పారు. భారత్‌లో 5జీ స్మార్ట్‌ఫోన్ల వినియోగం వేగంగా పెరుగుతున్నప్పటికీ ఇప్పటివరకూ కేవలం 16 శాతం మంది వినియోగదారులు మాత్రమే 5జి ఫోన్లు కలిగి ఉన్నారని తెలిపారు. ఈ విభాగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 ఎంపి ఏఐ-డ్యుయల్ కెమెరాతో పాటు 8 ఎంపీ సెల్ఫీ కెమెరాతో అందుబాటులోకి తెచ్చామన్నారు. 4జిబి ర్యామ్, 64జిబి స్టోరేజీ కలిగగిన ప్రాథమిక మోడల్ ధరను రూ.9,999గా, 6 జిబి మెమరీ, 128జిబి స్టోరేజీ ఉన్న ఫోన్ ధరను రూ.11,999గా నిర్ణయించామన్నారు.

టీపీబీవో అభ్యర్థుల ఎంపిక

- టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖలో టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్ (టీపీబీవో) పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చామని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల వివరాలు షష్.ంజూం౧.స్రశీఙ.ఱఅ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని వివరించారు. 175 టీపీబీవో పోస్టుల భర్తీకి 2022, సెప్టెంబర్ ఏడో తేదీన టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే.

నకిలీ వైద్యుని వద్ద మందుల స్వాధీనం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరంగల్ జిల్లా ఖిలా వరంగల్, ఉర్సుదర్గాకు చెందిన నకిలీ వైద్యులు అడ్లూరి దిలీప్ కుమార్ నిర్వహిస్తున్న క్లినిక్‌పై డ్రగ్ కంట్రోల్ అధికారులు దాడి చేశారు. ఈ మేరకు బుధవారం డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ కమలాసన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఎలాంటి అర్హత లేకుండా క్లినికల్ ప్రాక్టీస్ నిర్వహిస్తూ డ్రగ్ లైసెన్స్ లేకుండా అమ్మేందుకు మందులను నిల్వ ఉంచుకున్నట్టు అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా రూ.10 వేల విలువైన మందులను స్వాధీనం చేసుకున్నారు.